ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


బుధవారము, ఫిబ్రవరి 14, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- I నంబరు --2

శక సంవత్సరము - 1928, మాఘం - 25

**WEDNESDAY, THE 14th FEBRUARY, 2007**

**12 L.A. IX S. VOL-- I No. - 2**

**25 - Magh, 1928 - S.E.**


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( తొమ్మిదవ సమావేశము : రెండవ రోజు )**

**బుధవారము, ఫిబ్రవరి 14, 2007**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)
3. జీరో అవర్
4. అర్జీ సమర్పణ
5. గవర్నరు గారి ప్రసంగముపై ధన్యవాదములు తెలిపే తీర్మానముపై – చర్చ
   (కొనసాగింపు) (రెండవరోజు)

------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment motion notices have been received today. The adjournment motion given notice of by Sri E. Dayakar Rao Garu and others regarding hardship faced by the farmers due to failure of the Government to supply power atleast for four or five hours a day has been disallowed.

The adjournment motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the supply of uninterrupted power atleast nine hours a day to the agriculturists in Telangana area has been disallowed.

The adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the failure of the Government to supply power for agriculture atleast three or four hours a day has been disallowed.

The adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the problems of the farmers due to non-supply of power atleast for seven hours a day has been disallowed.

The adjournment motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the losses sustained by the farmers due to failure of the electricity department to supply power atleast for seven hours a day has been disallowed.

The adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding increasing supply of L.P.G. in rural areas has also been disallowed.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు విద్యుత్‌ఘాతానికి మృత్యులైన రైతులకు ఎక్స్‌గ్రేషియా 2 లక్షల రూపాయలు చెల్లించాలని ప్లకార్డులు ప్రదర్శించారు)

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు నాటి హైటెక్ కరెంటు షాకే నేటి రైతులకు షాకు (ముఖ్యమంత్రి) ఇంకాషాకా? అని ప్లకార్డులు ప్రదర్శించారు)

డా.ఎన్.జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూలు):అధ్యక్షా, రాములు గారు ఏ పార్టీ సర్, పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సిఎల్‌పి ఆఫీస్‌లో వెళ్లి కూర్చొంటున్నారు.

మిస్టర్ స్పీకర్: ధన్యవాదాల తీర్మానం మధ్యలో ఉన్నాము. ధన్యవాదాల తీర్మానంపై మాట్లాడే సమయం మీకు వుంది కాబట్టి ఆ మాట్లాడే సందర్భంలో ఈ అంశాలన్ని లేవనెత్తడానికి అవకాశాలు ఉన్నాయి ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. ఆ తరువాత ప్రభుత్వం రిప్లయి వస్తుంది.

Now, I will take up the question hour.

నరసింహయ్యగారు, వెంకటరెడ్డిగారు, విజయరామారావుగారు, మీ ముగ్గురు మీ పార్టీల వారు ఈ రోజు మీరు మాట్లాడబోతున్నారు. మీరు మాట్లాడే అవకాశాన్ని ఉపయోగించుకోండి, మీరు ఇప్పుడు సమయం ఎంత కాపాడుకొంటే అప్పుడు అంత ఎక్కువ సమయం మాట్లాడుకోవచ్చు. మీరు దయచేసి ఆ సమయాన్ని ఉపయోగించుకోండి, వాడుకోండి. మీరు ఈ సమస్యపై మీ అభిప్రాయాలు, సూచనలు, మీ విమర్శలను మీరు చెప్పాలనుకున్నా మీ ప్రసంగంలో, దయచేసి మీరు మాట్లాడేటప్పుడు ఉపయోగించుకోండి.

We are in the midst of Motion of Thanks to Governor's Address. This is an excellent opportunity, which has to be availed. Through this discussion on Motion of Thanks to Governor's Address, you can make suggestions. I would like to make it clear that through disrruptions you will not gain any benefit. During the course of discussion you kindly express your points of view, then the Government would give its reply. After the reply if you have anything more you may raise your questions. Kindly understand.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నా మనవి ఏమంటే సభ్యులందరికి కూడా మీ ద్వారా వారి ప్రసంగంలో ప్రస్తావన చేసే అవకాశం ఉన్నప్పుడు ఆ అవకాశాన్ని వినియోగించుకొని మాట్లాడడం ఒక పద్దతి. లేదు మరి కొన్ని విషయాలు మీరు మాట్లాడేదానికి అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. దీనిలో ప్రస్తావించకపోయినా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు పవర్ సప్లయి దానికి ఉన్నటువంటి మంచి చెడ్డలు ఇవాళ ఉన్నటువంటి పరిస్థితి నివారణ కోసం తీసుకున్నటువంటి చర్యలు గురించి వివరంగా వారి ప్రసంగంలో వుంటుంది. కనుక దయచేసి ఎడ్జర్నమెంటు మోషన్ పేరు చెప్పి ఇప్పుడు మరల మన సమయాన్ని............

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

MR. SPEAKER: Let him continue.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇప్పుడు గవర్నర్ అడ్రస్‌లో వారు మీ మాట్లాడిన తరువాత జవాబు చెప్పడం, ఇంకా అదీ చాలకపోతే గవర్నర్ అడ్రస్, బడ్జెట్ అయిపోయిన తరువాత ఆ అంశాలు చూద్దామని అనుకున్నాము, బిఎసిలో కూర్చొన్నప్పుడు జనార్ధనరెడ్డిగారు,మీతోపాటు వారు ఉన్నారు, అందరం ఉన్నాము కదా? బిఎసిలో ఏమి అనుకున్నాము. ఏఏ అంశాలు అనుకున్నామో ఇప్పుడు షార్టు డిసికషన్ కాదు అట్లాగే చూద్దాము మాకు ఏమి అభ్యంతరం లేదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విశాఖపట్టణం జిల్లాలోని డి.ఎల్.పురంలో దళితులు కాని వారికి భూమి రిజిస్ట్రేషన్

ప్రశ్న నెం.11 (6976)

సర్వశ్రీ/శ్రీమతి సిహెచ్.వెంకటరావు(పాయకరావుపేట), సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), బిసి గోవిందప్ప (కళ్యాణదుర్గ), ఎల్.లలితకుమారి (పలమనేరు), జి.సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), పి.సుజాత (ఆచంట), ఎ.శ్రీదేవి (ఆసిఫాబాద్) –గౌరవనీయులైన రెవెన్యూశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి మండలం, డిఎల్.పురంలోని సర్వే నెం .85లోని దళితుల స్వాదీనంలోని 102 ఎకరాలు సీలింగు భూమి దళితులకు కాకుండా వేరే వ్యక్తులకు రిజిస్టరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) చాలాకాలం నుంచి దళితుల స్వాదీనంలో ఆ భూమి వున్నందున వారికి యాజమాన్య హక్కులను కల్పించడానికి, సదరు రిజిస్ట్రేషన్లను రద్దు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)**:

అ) డి.ఎల్.పురం సర్వే నెం .85 లోని 123 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి సేల్ అగ్రిమెంట్ కమ్-జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పేరున డాక్యుమెంట్లను, రిజిస్టరు చేయడమయింది.

ఆ) సదరు డాక్యుమెంట్లను రద్దు చేయడానికి సంబంధించి ప్రభుత్వం న్యాయ పరమైన అంశాలను పరిశీలిస్తున్నది అర్హులైన వ్యక్తులను గుర్తించి, హద్దులను నిర్దేశించిన తర్వాత, దళితులకు యాజమాన్య హక్కులను కల్పించే విషయాన్ని పరిశీలించడమవుతుంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ సిహెచ్.వెంకటరావు: అధ్యక్షా, పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలం, డి.ఎల్.పురంలోని సర్వే నెం .85లో గత 20 సంవత్సరాల నుంచి అక్కడ ఉన్నటువంటి 102 ఎకరాలను దళితులు, మత్స్యకారులు పొసిషన్‌లో వుంటున్నారు. కాకపోతే దురదృష్టవశాత్తు అది 10వ నెలలో వేరే వ్యక్తులకు 102 ఎకరాలను కూడా రిజిస్ట్రేషన్ చేయడం అయినది. దానిమీద అక్కడ ఉన్నటువంటి దళితులు, మత్స్యకారులు, అందరు కూడా ఆందోళనకు గురైనారు. ఇది ల్యాండ్ సీలింగ్ భూమి అని 1999లో డిక్లేర్ చేసినారు. కాకపోతే రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు అక్కడ ఉన్నటువంటి 102 ఎకరాలు రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో అది జిరాయితీ భూమి అని వుంది. కాకపోతే రిజిస్ట్రేషన్ ఎట్లా జరిగింది, ఎట్లా రిజిస్ట్రేషన్ చేశారు అధికారులను అడిగినప్పుడు మా ఎంఆర్ఓకి నేను ఒక లెటరు పంపించాను. 23-2-2006లో ఎసైన్‌మెంటు ల్యాండ్ కాని గవర్నమెంటు ల్యాండ్ కాని ఏమైనావుంటే దానికి సంబంధించిన రికార్డ్సు పంపించమని ఎంఆర్ఓ ఆఫీసుకు పంపించాము. ఎంఆర్ఓ స్పందించలేదు కాబట్టి మేము ఇది జిరాయితి భూమి అని మేము రిజిస్ట్రేషన్

చేయడం జరిగిందని చెప్పడం కూడా జరిగింది. ఇక్కడ వుండేటటువంటి మత్స్యకారులు, దళితుల భూములను ఎంఆర్ఓ, అక్కడ రిజిస్ట్రేషన్ అధికారులు , కుమ్మక్కై రిజిస్ట్రేషన్ చేశారు. ఈ ప్రభుత్వం రెండు పేపర్లు చదవరు. ఇది వార్తా పేపరుల్లో వచ్చినటువంటి ఐటమ్. మీ ప్రభుత్వం తాలుకా పేపర్. 3 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వం తాలుకా భూమిని ఒక అధికార పార్టీ ఎంఎల్ఏ తాలుకా సంబంధించి హస్తం వుందని క్లియర్‌గా రాశారు. దీని మీద వాళ్లు అందరు ఆంధోళనకు గుర్తైనారు . మాకు పట్టాలు ఇవ్వాలని వారి దృష్టికి తీసుకొనిరావడం జరిగింది. ఇవ్వాల్టివరకు కూడా దళితులకు అయితే పట్టాలు ఇవ్వలేదు. ఎంఆర్ఓ బాధ్యుడుగా ఉన్నారు, వారి మీద తగిన చర్య తీసుకోవాలి. ఒక కార్డు ముక్క రాసినట్లయితే ఆ అధికారుల మీద చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఆ ప్రకటన చూసి చాలా సంతోషించాను. ఇది దళితులకు సంబంధించిన భూమి 5,6 నెలలు జరుగుతున్న కూడా ఇవ్వాల్టివరకు కూడా పట్టాలు ఇచ్చే పరిస్థితి లేదు. నేను ప్రజలతో ఎంఆర్ఓ ఆఫీస్‌కు వెళ్లి న్యాయం చేయమని అడిగితే ఈ ప్రభుత్వం నా మీద 8 కేసులు నాన్‌బెయిల్‌బుల్ సెక్షన్సు పెట్టి ఈ రకంగా హెరాస్‌మెంటు చేయాలని చూస్తుంది.
ఉ.8.40

నాయొక్క డిమాండ్ ఏమంటే తక్షణమే ఈ దళితులు, మత్స్యకారులందరికీ పట్టాలిచ్చే ఏర్పాటుచేయాలి. ఏ అధికారి, ఏ ఎమ్.ఆర్.ఓ. అయితే తప్పు చేశాడో ఆ అధికారిమీద తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, డి.ఎల్.పురంలో 102 ఎకరాల 7 సెంట్లు భూమి సర్‌ప్లస్‌క్రింద ప్రభుత్వానికి సరెండర్ చేయటం జరిగింది. ఇది 1999లో జరిగింది. అప్పుడు ఎమ్.ఆర్.ఓ.నుండి సరైన సమాచారం లేనందువల్ల జి.పి.ఎ. కమ్ సేల్ అగ్రిమెంట్ చేయటం జరిగిందనేది అధికారులు ఇచ్చిన సమాచారం. తరువాత ఎమ్.ఆర్.ఒ. నుండి ల్యాండ్ సీలింగ్ ఎక్సెస్ అని సమాచారం వచ్చిన తరువాత దీనిని కేన్సిల్ చేయటానికి వెంటనే చర్యలు తీసుకోవటం జరిగింది. నిన్న ఉదయాన్నే ఆ జి.పి.ఎ. అగ్రిమెంట్‌ను కేన్సిల్‌చేసి ఎమ్.ఆర్.ఒ., నక్కపల్లి ప్రొసీడింగ్స్ ఇష్యూ చేశారు. లీగల్‌గా అటువంటివి రాకూడదు. అసైన్డ్ భూములు, ఇతర ప్రభుత్వ భూములలో సేల్ అగ్రిమెంట్ జరిగినప్పటికీ అసైన్‌మెంట్ యాక్ట్ ప్రకారం అసలు టైటిల్ అనేది ట్రాన్స్‌ఫర్ కాదు. వారు దానికోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఆ చట్ట ప్రకారం టైటిల్ ట్రాన్స్‌ఫర్ కాదు. ఇది 1999లో సరెండర్ చేసిన భూమి. గౌరవసభ్యులం దరికీ ఉత్తరాలు వ్రాశాను. భూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మీ మీ ప్రాంతాలలో ఉన్న భూములు పంపిణీచేయటానికి చర్యలు తీసుకోండి. భూ పంపిణీకి శాసనసభ్యులే అధ్యక్షులుగా ఉంటారు కనుక శ్రద్ధ తీసుకోమని చెప్పాను. 1999లో సరెండర్ చేశారు, ప్రభుత్వం స్వీకరించినది. 1999 నుండి ఇప్పటివరకు పంపిణి చేయలేదు. మీ మీ ప్రాంతాలలో ఉన్న భూములు రెవ్యూ చేసి ఉన్న భూమి బయటకుతీయకపోతే, 1999 నుండి ఇప్పటివరకు చేయకపోతే ఇటువంటి ప్రాబ్లమ్స్ వస్తాయి. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే కేన్సిల్‌చేశాము. ఈ భూములు పంపిణి చేయటానికి ఉన్న అవరోధాలు అధిగమించమని చెప్పాను. భూపంపిణి మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకుని బి.సి.లు, ఎస్.సి.లు, ఎస్.టి.లకు ఈ ల్యాండ్ సీలింగ్ భూములను పంపిణి చేయమని ప్రభుత్వం ఆర్డర్ చేసింది.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూస్తుంటే రాష్ట్రంలో నెలకొన్న విచిత్రమైన పరిస్థితి అర్థమౌతుంది. ఎక్కడైతే సాగుకు అనుకూలమైన దళితుల భూములు ఉన్నాయో అవన్నీ తీసుకుని పెద్దలకు కట్టబెట్టటం, ఈ రాష్ట్రంలో ఉన్న కొండలు, గుట్టలు పేదవారికి పంపిణిచేసే

కార్యక్రమం రాష్ట్రంలో జరుగుతోంది. 1999లో ఈ ఎక్సెస్ ల్యాండ్స్ గవర్నమెంట్‌కు సరెండర్ చేయటం జరిగిందని, మా టైమ్‌లో పంపిణీ చేయలేకపోయాము కాబట్టి మీరు వాటన్నింటినీ పెద్దవారికి ధారాదత్తం చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. మేము గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు ఒక్క సెంటు ప్రభుత్వ స్థలంగాని, ఎక్సెస్ ల్యాండ్‌గాని ఇతరులు ఆక్యుపై చేయకుండా వాటికి కంచెలుకట్టి రక్షణ కల్పించాము. అది తెలుగుదేశం ప్రభుత్వంయొక్క గొప్పతనము. మేము చంద్రబాబునాయుడుగారితో అంటూంటాము. కాంగ్రెస్‌వారు వాటన్నింటినీ ధారాదత్తం చేసుకుంటున్నారని మేము అంటూంటాము. దళితులు, మత్స్యకారుల అధీనంలో ఉన్న భూములన్నీ ప్రైవేటు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. మంత్రిగారు చెబుతూ ఉంటారు. ఎవరి భూములో ఏమో రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో రికార్డ్ ఉండదు కాబట్టి కావాలంటే చార్మినార్‌ను కూడా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని మంత్రిగారు చెబుతూ ఉంటారు.

ఇక్కడ రిజిస్ట్రార్ ఆఫీస్‌వారు ఎమ్.ఆర్.ఒ. ఆఫీస్‌కు లెటర్ వ్రాశారు. ఇది ఎక్సెస్ ల్యాండ్ అని, దీనిని రిజిస్ట్రేషన్ చేసుకోవటానికి అవకాశం లేదు కాబట్టి వాస్తవ పరిస్థితులను తమకు తెలియచేయండని లెటర్ వ్రాశారు. లెటర్ వ్రాసినప్పటికీ ఎమ్.ఆర్.ఒ.గారు సరైన సమాచారం రిజిస్ట్రార్ ఆఫీస్‌కు సరైన సమయంలో ఇవ్వనందున ఇది రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది. వెంటనే ఎమ్.ఆర్.ఓ. మీద యాక్షన్ తీసుకోవాలి. వారిపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు. ఎమ్.ఆర్.ఒ. వద్దకు మా ఎమ్.ఎల్.ఎ., దళితులందరూ వెళ్లి వారు సమాచారం ఇవ్వకపోవటంవలననే ఇదంతా జరిగిందని అడిగితే మా ఎమ్.ఎల్.ఎ. మీద 8 కేసులు పెట్టారు. ఒక దళిత ఎమ్.ఎల్.ఎ. మీద 8 కేసులు పెట్టారంటే ఈ ప్రభుత్వానికి దళితులమీద ఎంత ప్రేమ ఉన్నదో అర్థమౌతుంది. మంత్రిగారు సమాధానం చెబుతూ నిబంధనలకు అనుగుణంగా ఎక్సెస్ ల్యాండ్ గుర్తించి పంచుతామని అంటున్నారు. ఇది ఆల్‌రెడీ దళితులు, మత్స్యకారుల అధీనంలో ఉన్న భూమి. మరల మీరు తీసుకుని పంచటం భావ్యం కాదు. రిజిస్ట్రేషన్స్ అన్నీ రద్దుచేసి గతంలో ఇవి ఎవరి చేతుల్లో ఉన్నాయో ఆ దళితులకు, మత్స్యకారులకు ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ఆ అధికారిమీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ వేదికను రాజకీయ ఉపన్యాసాలు చేయటానికి వాడుకుంటున్నారు. 1999లో భూములు సరెండర్‌చేస్తే 2004 వరకు కొనసాగిన ప్రభుత్వం ఎందుకు ఆ భూములను పంపిణీ చేయలేదు? ఈ ప్రభుత్వం భూ పంపిణీ చేయటానికి పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టింది కనుక అన్ని ప్రాంతాలనుండి భూ పంపిణీ చేయాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. గతంలో భూ పంపిణీ కార్యక్రమాలు చేసినట్లుగా మీకు గుర్తేమైనా ఉన్నదా? రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ప్రొహిబిటరీ రిజిస్టర్ అనేది ఒకటి ఉంటుంది. ఆ రిజిస్టర్‌లో సర్‌ప్లస్ ల్యాండ్స్, దేవాలయ భూములు, ఇతర ప్రభుత్వ భూములు అన్నీ నమోదై ఉంటాయి. సంబధిత ల్యాండ్ విషయం రెవెన్యూవారు కమ్యూనికేట్ చేయలేదు. దీని విషయంలో సేల్ కమ్ అగ్రిమెంట్ రిజిస్టర్ అయినది. దాని తరువాత ఎమ్.ఆర్.ఒ.నుండి కమ్యూనికేషన్ వెళ్లిన వెంటనే రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారు అప్పీలు చేశారు. దానిపై ఒక ప్రొవిజన్ తెచ్చాము. ఇటువంటి రిజిస్ట్రేషన్స్ జరిగినప్పటికీ కేన్సిల్ చేయవచ్చునని చట్టంలో ఉన్నది. నిన్న ఉదయమే ఆర్డర్ వచ్చింది. ఆన్సర్ చేసిన తరువాత ఆర్డర్ వచ్చింది కాబట్టి దానిని గౌరవసభ్యులకు కమ్యూనికేట్ చేయలేదు. ఆ భూములను దళితులకు కేటాయించాలని అంటున్నారు. సర్‌ప్లస్ ల్యాండ్‌ను ఎక్కడైతే పంపిణీ చేయటానికి అవకాశం ఉంటుందో ఆ ప్రాంతాలలో 50% దళితులకు ఇవ్వాలనే మార్గదర్శకాలను తెచ్చాము. వారు కోరటం ఏమిటి, అర్థంలేదు. వారు పంపిణీ చేయకపోగా ఇప్పుడు మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు. శాసనసభ్యులే భూ పంపిణీ కార్యక్రమానికి

అధ్యక్షులు. 1999 నుండి ఇప్పటివరకు వారేమి చేశారు? బాధ్యత లేకుండా ప్రవర్తిస్తేనే ఇటువంటి పొరపాట్లు జరుగుతాయి. సంబధిత శాసనసభ్యులను, ఇతర శాసనసభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. మీ మీ ప్రాంతాలలో ఉన్న భూ పంపిణీ రెవ్యూ కమిటీకి మీరే అధ్యక్షులు. మీరు రెవ్యూ చేయండి, మార్గదర్శకాలు ఇచ్చాము. ప్రభుత్వం ఫలానా వారికి భూమి ఇవ్వమని ఇవ్వదు. ప్రభుత్వం మార్గదర్శకాలను మాత్రమే ఇస్తుంది. భూ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం బుల్‌డోజ్ చేస్తుంది. భూ పంపిణీ కార్యక్రమం ఎవరు చెప్పినా, ఎవరు వద్దన్నా ఆగేది లేదు. ఈ కార్యక్రమం నిరంతరం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. వెంకటరావు: సర్, సబ్‌రిజిస్టర్‌గారు 22-03-2006 నాడు ఎమ్.ఆర్.ఒ.కు ఒక లెటర్ పంపించారు. ఆరోజు ఆ ల్యాండ్ అసైన్డ్ ల్యాండ్ అని ఎమ్.ఆర్.ఒ. రిపోర్ట్ పంపి ఉన్నట్లయితే పదవ నెలలో ఆ ల్యాండ్ రిజిస్ట్రేషన్ జరిగి ఉండేది కాదు. అధికార కాంగ్రెస్‌పార్టీ ఎమ్.ఎల్.ఎ.వద్ద ఎమ్.ఆర్.ఒ. డబ్బులు తీసుకుని ఆవిధంగా చేశారు. అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్ జరిగినప్పటికీ అది చెల్లదని మంత్రిగారు చెబుతున్నారు. ఒక్కసారి రిజిస్ట్రేషన్ అయిన తరువాత ఎవరైతే కొనుక్కున్నారో ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ పెట్టారు. కోర్టులో కేవియెట్ కూడా వేశారు. మరో రెండు, మూడు రోజులైతే కోర్టునుండి ఇంటెరిమ్ ఆర్డర్ వస్తుంది. ఇస్యూ డిస్ట్రిక్ట్ కోర్టునుండి హైకోర్ట్‌కు, అక్కడనుండి సుప్రీంకోర్ట్‌కు వెళ్లి అన్యాయం జరుగుతుంది. అసైన్డ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్ వారికి చెల్లదని ఏవిధంగా చెబుతారో అర్థంకావటంలేదు. ఇప్పటికైనా ఎమ్.ఆర్.ఒ. మీద చర్య తీసుకోవాలి.

ఉ.8.50

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ఈ పర్టికులర్‌ల్యాండ్‌కు సంబంధించి జిపి.ఎ. ఇచ్చిన వారికి టైటిల్ లేదు. కాబట్టి కొనుక్కున్న వారికి ట్లాంటి భూములు ట్రాన్స్‌ఫర్ కావు. కాబట్టి ఎందుకు ఆవేదన అంటున్నాను. చట్టాలు తెలియకపోతే తెలుసుకోండని మనవిచేస్తున్నాను. అసలు జిపిఎ ఇచ్చిన వారికే టైటిల్ లేదు కాబట్టి ఎవరి భూమికి ఎవరో రిజిస్ట్రేషన్ చేస్తే ఏమవుతుందని అడుగుతున్నాను. అయినప్పటికీ ఈ ఆర్డర్‌ను మనం క్యాన్సిల్ చేయటం జరిగింది. ఎక్కడైనా ఏ అధికారి తప్పు ఉంటే చర్య తీసుకోవటానికి ప్రభుత్వానికి ఏ అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. అల్టిమేట్‌గా ప్రభుత్వం లక్ష్యం ఏమంటే పేదలకు చెందాల్సిన భూమి ఎవరివద్ద ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేసేది లేదు. ఉపేక్షించేదీ లేదు. ఎవరికీ తలొగ్గేది లేదు. అలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం బుల్‌డోజ్ చేస్తుందని మరొకసారి జ్ఞాపకం చేస్తున్నాను. ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER: The matter has been very clear అండీ. మినిస్టర్‌గారు సమాధానం చెప్పారు కదా! చంద్రబాబు నాయుడు గారూ, ఏమిటో చెప్పండి. This is the last supplementary from the Leader of Opposition.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం ): అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా విచిత్రంగా ఉంది. ఆయనేదో బుల్‌డోజర్స్ పెట్టి తొక్కిస్తామంటున్నారు. ఇక్కడికి కూడా తెచ్చారేమో నాకు అర్థం కావటం లేదు. ఆ విధంగా ఆయన బిహేవ్‌చేస్తున్నారు. ఆయన దౌర్జన్యం చూస్తే చాలా దారుణంగా ఉంది. ఈ హౌస్‌లో జరిగే ప్రొసీడింగ్స్ రాష్ట్ర ప్రజానీకం మొత్తం వాచ్ చేస్తున్నారు. ఆ విషయం మరచిపోకూడదు వీళ్లు. మేం

అడిగిందేమిటి? ఈ రోజు దళితులకు చెందాల్సిన భూమి కొంతమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రెవిన్యూ మినిస్టర్ గారు అది మాకు చెబుతున్నారు. ఇలాంటివన్నీ రెవిన్యూ రికార్డుల్లో చాలా స్పష్టంగా ఉన్నాయి. అదేమాదిరిగా తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడే రెవిన్యూ రికార్డ్స్ అన్నీ అప్‌డేట్ చేశాం. ఆన్‌లైన్‌పెట్టాం. ఇటీవల మీరు మంత్రిగా వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి ల్యాండ్స్‌లో ఏదో రిజిస్ట్రేషన్స్ జరిగితే అవన్నీ కూడా మేం డాక్యుమెంట్స్ తీసుకుంటే ఆన్‌లైన్ కూడామీరు తీసేశారు. అంటే మీ ట్రాన్స్‌పరెన్సీ ఎంత బ్రహ్మాండగా ఉందో తెలిపేపరిస్థితికి ఈ రోజు రాష్ట్రం వచ్చింది. ఈ ల్యాండ్ విషయానికి సంబంధించి ఎప్పుడైతే రిజిస్ట్రార్ ఎమ్ ఆర్‌ఒను అడిగారో, దానికి ఎమ్ఆర్‌ఒ సమాధానం ఇవ్వకపోతే ఎందుకు మీరు ఆయనపైన యాక్షన్ తీసుకోలేదు? మీరిద్దరూ ఎందుకు కొల్యూడ్ అయ్యారు? ప్రభుత్వం ఆయనను ఎందుకు రక్షిస్తున్నది? పేదవారికి భూములు ఎమ్ఎల్‌ఏ చేస్తారని చెబుతున్నారు. ఒక దళిత ఎమ్ఎల్ ఆ భూముల్ని దళితులకు ఇవ్వాలంటే ఎనిమిది కేసులు పెట్టి మరల ఈ రోజు ఆ కేసులను విత్‌డ్రా చేసుకుంటామనే మాట కూడా చెప్పకుండా దౌర్జన్యం చేసే పరిస్థితిలో మంత్రి గారు మాట్లాడుతున్నారు. మనందరం కూడా సిగ్గుతో తల వంచుకోవాలి. ఎందుకంటే పేదలకు భూములు పంచబోతే అన్యాక్రాంతమైన భూముల్ని వారికి కావలసిన వారు ఆకుపై చేసుకుంటే, దానిపై పోరాడితే కేసుల్ని విత్‌డ్రా చేసుకుంటామనే మాట కూడా లేకుండా ఈ మంత్రి సమాధానం చెబుతుంటే ఏం చెప్పాలి అధ్యక్షా? పేదవారికి భూముల్ని మీరు కావాలని కబ్జా చేస్తూ ఈ ప్రభుత్వం వాళ్లకి ఇవ్వకుండా పోతోంది..... (కొంత సేపుమైక్ కట్ అయిమళ్లీ వచ్చింది) 20 ఏళ్ల నుంచి భూమి పేదవారి ఆకుపెన్సీలో ఉంటే, వారు సాగు చేసుకుంటూ వుంటే వారికివ్వకుండా మళ్లీ మా ఇష్ట ప్రకారం ఇస్తామని మాట్లాడుతున్నారు ఇదేనా సార్ మీరు పంచే భూములు? నాకు అర్థం కావడం లేదు. మీరేమి చేశారని మాట్లాడుతున్నారు. అంటే..... మేం చేయకపోతే మీరు అన్యాక్రాంతం చేసుకుంటారా? భూములు ఎవరైతే ఆకుపేషన్ ఉన్నాయో వాళ్లకిస్తామని నిర్దిష్టంగా మంత్రి గారు చెప్పాలి. ఎమ్ఎల్ఏ గారిపైన కేసులు విత్‌డ్రా చేసుకొని ఆ అధికారులు ఆయనకు క్షమాపణ చెప్పాలి.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, అవి 1999లో సరెండర్ చేసిన భూములు. అంటే ఆరు, సంవత్సరాల పాటు వాటిని పంపిణీ చేయకుండా గడచిన ప్రభుత్వం తన దగ్గర పెట్టుకొని కూర్చుంది. అది కొంతమంది ఆక్రమించుకున్నారు ఆక్రమించుకున్నా సరే అర్హులైన వారికివ్వడానికి ఈ ప్రభుత్వానికి ఏలాంటి అభ్యంతరం లేదు. ఈ రాష్ట్రంలో మిగులు భూముల్ని పంపిణీ చేయటానికి ఉన్న రూల్స్ ఏమిటో సభ్యులందరికీ తెలియనివి కావు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా లబ్దిదారులను గుర్తించదు. అది అందరు సభ్యులకూ తెలుసు కదా? ప్రభుత్వం మార్గదర్శకాలు మాత్రమే ఇస్తుంది. ఆ విధంగా ఏయే కేటగిరి వారున్నారో ఐడెంటిఫై చేసి ఇవ్వాలి. ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేసింది. ఇదివరకు వారు ఎందుకు పంపిణీ చేయలేదని అడుగుతున్నా. వారు మమ్మల్ని అడుగుతున్నారా? 1999లో వచ్చిన మిగులు భూముల పంపిణీ నేటికి కూడా పంపిణీ చేయకపోవడం గురించి నన్ను అడుగుతారేమని ప్రశ్నిస్తున్నాను. భూముల పంపిణీకి సంబంధించిన మార్గదర్శకాలు ఇప్పటికే ఇచ్చాము. సంబంధిత శాసనసభ్యులే ఆ సంఘాలకు అధ్యక్షులు. వారే చేసుకోవచ్చు దీనిని ఎలాంటి అభ్యంతరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఫలానా వ్యక్తికి ఇవ్వమని ఎక్కడా, ఏకాన్‌స్టిట్యుయన్సీలో కూడా చెప్పదు. ఆ కాన్‌స్టిట్యుయన్సీలో ఎలిజిబుల్ పర్సన్స్‌కి సంబంధిత శాసనసభ్యులే ఇవ్వాల్సి వుంటుంది. ఈ కేసులో కూడా అగ్రిమెంట్ రిజిస్టర్‌చేయబడ్డది. రిజిస్టర్ చేయబడిన ప్రభుత్వ భూములు ఎవరికి ఎవరు అమ్మినా సరే ట్రాన్స్‌ఫర్ కావు. ఇది కూడా చట్టంలో ఉంది. ఒక ప్రొవిజన్ తీసుకొని అపీల్ చేయటం జరిగింది. నిన్ననే రద్దు చేసే కార్యక్రమం కూడా జరిగింది. ప్రభుత్వం ఎంత ఎఫెక్టివ్‌గా ఉందో ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఉన్న భూమిని పంపిణీ చేయటానిక అక్కడున్న భూమిని బట్టి దళితులకు ఎంత, బిసిలకు ఎంత అది నిర్ణయించవలసివుంటుంది.

స్థానిక శాసనసభ్యులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అసైన్‌మెంట్ కమిటీ సభ్యులు అక్కడున్న రెవెన్యూ అధికారులు చెయ్యవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా తప్పిదం జరిగిందని ఏ అధికారి అయినా బ్యాడ్ ఇంటెన్షన్‌తో చేశారని తెలిస్తే చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఇంత ప్రధానమైన కార్యక్రమం చెయ్యడం జరుగుతుంది కనుకనే ఇట్లాంటివి ఎక్కడున్నా బయటకి వస్తున్నాయి. ఇలాంటి వాటి పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు ఎవరు మాట్లాడాలో నిర్ణయం తీసుకోండి. What is this? The House cannot function like this. Even during First Hour you are trying to throw the House into pandemonium. Let me make an Appeal first. నేను నిన్ననే చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. ఈవెన్ టు మినిట్స్ కూడా నన్ను మాట్లాడనివ్వకుండా కంటిన్యుయస్‌గా ఇంటరప్ట్ చేస్తున్నారు. Is this proper? స్పీకర్ మాట్లాడే సమయంలో కూడా మీరు ఈ విధంగా అల్లరి చేస్తే How can the House come to order? ఇది ఫస్ట్ క్వశ్చన్. ఫస్ట్ క్వశ్చన్‌లో మీరు కొన్ని సప్లిమెంటరీస్ రెయిజ్ చేశారు. నిన్న బి.ఎ.సిలో కూడా చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. పది పేర్లు ఉన్నప్పటికీ ఇద్దరి సభ్యుల పేర్లే పిలవడం జరుగుతుంది. అది పార్లమెంటరీ సాంప్రదాయం. అన్ని ప్రశ్నలకు సమాధానం కావాలి కాబట్టి ప్రతి ప్రశ్నను సమారు అయిదారు నిమిషాలలో పూర్తి చేసుకోవాలి. మీరు సంతృప్తి చెందకుంటే దానిపైన మీకు అవకాశాలున్నాయి. మీ నిరసన తెలపడానికి, లేకుంటే దానిని ఇంకా వివరంగా చర్చించాలనుకుంటే వేరే రూపంలో ఈ హౌస్‌లో చర్చించడానికి మార్గాలున్నాయి. కాని, ఫస్ట్ క్వశ్చన్‌ను గంట సేపు నడిపించుకుంటే మిగతా క్వశ్చన్స్ అన్నింటినీ కూడా డీమ్డ్ ఆన్సర్ చెయ్యడం వల్ల మిగతా ప్రశ్నలకు న్యాయం జరగడం లేదు. ఈ స్పెసిఫిక్ క్వశ్చన్‌లో మీరు అడిగారు. మినిస్టర్ గారు ఏమి చెప్పారు? The concerned MLA is the Chairman of the Assignment Committee. ఈ ల్యాండ్ ఏదైతే ఉందో కబ్జాలో ఉన్నా దళితులకే ఇవ్వాలని అన్నారు. క్లియర్‌గా ఈ ల్యాండ్ విషయంలో గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఎంత శాతం ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు ఇవ్వాలో ఆ ప్రకారం ఎవరు ఎలిజిబుల్ పర్సన్స్ ఉంటే లోకల్ ఎం.ఎల్.ఏనే ఉంటారు కాబట్టి he will decide and finalise it. As regards the lapses of any delinquent officer, he will look into it and enquire the matter. మీరు ఇద్దరు, ముగ్గురు సభ్యులు మాట్లాడారు. Where is the ambiguity in this? The House should continue with its business. Kindly understand this. ...

ఉ.9.00

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచించండి. మీరు కోపానికి వస్తే కష్టం సార్. సభాపతి కోపానికి వస్తే కష్టం సార్. చాలా ప్రమాదం వస్తుంది.

మిస్టర్ స్పీకర్ : నాకు కోపం కాదు, నేను కోపానికి రానే రాను. నా బాధ ఏమిటంటే ఒక్క నిమిషం వినండి. ఎజెండా సూచించినది నేను కాదు, మీరు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మీరు నిర్ణయించుకున్న నిర్ణయాలను అమలు చేసే బాధ్యత నాది. ఆ బాధ్యతలు నెరవేర్చడంలో దయచేసి నాకు సహకరించండి. మీ సహకారం నాకు కావాలి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : పూర్తిగా సహకరిస్తాము. ఇదే అసెంబ్లీలో మంత్రి దగ్గర నుండి సమాధానం కొరకు స్పీకరు గారు డైరెక్ట్ చేసి సరైన సమాధానం చెప్పించిన సందర్భాలు చాలా వున్నాయి. నేను

ముఖ్యమంత్రిగా వునప్పుడు ఇదే హౌస్‌లో ఒక మంత్రి సరిగా సమాధానం చెప్పనప్పుడు డెఫినిట్‌గా పుల్‌అప్ చేసిన సందర్భాలు వున్నాయి. మేము అడిగింది ఏమిటి? ఆ దళితుల భూమి దళితులకు ఇవ్వాలి. వేరే వారికి రిజిస్టర్ చేశారు. ఎవరి ఆధీనంలో వుంటే వారికి పట్టాలు ఇవ్వమని అన్నాము. వారు గైడ్‌లైన్స్ మాట్లాడుతున్నారు. పేదవారి ఆధీనంలో గాని, యస్‌సి.,ల ఆధీనంలో గాని భూములు వుంటే వారికి ఇవ్వొద్దు అని గైడ్‌లైన్స్‌లో వుంటాయా? ఎవరి ఆధీనంలో వుంటే వారికి ఇస్తామని మంత్రిగారు క్లియర్‌గా చెబితే ఇది ఇస్యూ కాదు కదా సార్. ఇది నెంబర్ 1. నెంబర్ 2 ఏమిటంటే దానిని బట్టే మీకు అర్థమవుతుంది. మీకు వేరే ఆలోచన వున్నందునే ఇవన్నీ జరిగాయి. ఒక దళిత యంయల్‌ఏ., దాని పైన పోరాడినప్పుడు కనీసం ఆ యంయల్‌ఏ., పైన ఎనిమిది కేసులు పెట్టినప్పుడు విత్‌డ్రా చేయాలి కదా, ఎందుకు విత్‌డ్రా చేయలేదు. మూడవ ప్రశ్న ఏమిటంటే ఎవరైతే యంఆర్‌ఓ., సరైన సమాచారం పంపించలేదని మీరు ఒప్పుకుంటున్నారో, అటువంటి అధికారులను ఎందుకు మీరు ఉపేక్షించారు, ఎందుకు చర్యలు తీసుకోలేదు? దీనిని బట్టే అర్థమవుతుంది కదా? మీ పైన వత్తిడి వుంది. మీ ప్రభుత్వం కొల్యూడ్ అయి ఇవన్నీ చేశారు. ఎందుకు మీరు యాక్షన్ తీసుకోవడం లేదు. అందుకని ఈ మూడు నిర్దిష్టమైన డిమాండ్స్ గురించి అడిగాము. దయచేసి ఎదురు దాడి మానండి. మూడు సంవత్సరములు అయిన తరువాత ఇప్పుడు మీరు ఇవన్నీ మాట్లాడడం కరెక్ట్ కాదు. అందుకనే నిర్దిష్టమైన క్వొశ్చన్స్‌ని మేము అడిగాము. ఒక వేళ మంత్రి గారు చెప్పలేకపోతే ముఖ్యమంత్రి గారు వున్నారు. వారిని చెప్పమనండి. మాకు కావలసింది సమాధానం తప్ప ఇంకొకటి కాదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే క్వొశ్చన్స్‌కి సమాచారం కావాలని కోరుకుంటారో లేక దీనిని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటారో నాకు అర్థం కావడం లేదు. అసలు మిగులు భూమిని పంపిణీ చేసింది ఎవరు? దళితులకు ఇస్తారా, లేదా అని మీరు అడుగుతున్నారు. దళితులకు 50 శాతం ఇవ్వమని ఇప్పటికే ప్రభుత్వం గైడ్‌లైన్స్‌ను ఫ్రేం చేసి ఇచ్చింది. సంబంధిత శాసన సభ్యులే ఆ పంపిణీ కమిటీకి అధ్యక్షులు. ఇప్పుడు మీ శాసనసభ్యులే ఆ పర్టిక్యులర్ భూమికి, ఆ శాసనసభ నియోజక వర్గానికి అధ్యక్షులు. దయచేసి ఆ శాసనసభ్యులే దానిని పంచుకోవచ్చు. ఈ విషయాన్ని మీరు నాకు చెప్పవలసింది లేదు. ఈ విషయాన్ని మీ శాసనసభ్యులకు చెప్పండి. చెప్పి మీరు చేయించండి. రెండవది ఈ సమాచారంలో కేసుల రిజిస్ట్రేషన్ అనేది వుండదు. ఈ సందర్భములో కేసుల రిజిస్ట్రేషన్‌కి సంబంధించి ఎవరెవరి మీద వున్నాయో, ఏమిటనేది మీరు సపరేట్‌గా కేసు వేస్తే సంబంధిత మంత్రి సమాధానం చెబుతారు. మీరు అలాంటి విజ్ఞప్తి చేస్తే అర్థం వుంటుంది. దీనికి అర్థం లేదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భములో కేసులు విత్‌డ్రా చేయాలంటే మీరు అడిగిన సమాచారం ప్రకారం ఒక పర్టిక్యులర్ సర్వే నెంబరులో వున్నటువంటి ఆక్యుపేషన్స్ గురించి అడిగారు. రిజిస్ట్రేషన్స్ మీరు చేయించి ఇచ్చారని అంటున్నారు. రిజిస్ట్రేషన్స్ మేము చేయడం కాదు. ఒక వ్యక్తి అతనికి వున్న హక్కులను ఇంకొకరికి జిపిఏ., ఇచ్చారు. దాని పైన ఇప్పటికే అధికారులు చర్యలు తీసుకొని క్యాన్సిల్ చేశారు. ఈ చర్యను మీరు అభినందించక పోగా, దీని మీద ఏదో ఆపాదించాలని ప్రయత్నించడంలో అర్థం లేదు. దయచేసి దీనిని రాజకీయం చేయవద్దు. తప్పకుండా సంబంధిత దళితులకు, బి.సి.లకు గైడ్‌లైన్స్ ప్రకారం పంపిణీ చేసే కార్యక్రమం అక్కడ వున్న శాసనసభ్యులు, ఆ కమిటీనే చేయండని మనవి చేస్తున్నాను.

( '' ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు, వారిని సమాధానం చెప్పమనండి సార్ ''
తెలుగుదేశం శాసనసభ్యులు పై విధంగా మాట్లాడుతూ సభకు అంతరాయం కలుగజేశారు )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వున్న వాస్తవాన్ని గురించి ఏదైనా మాట్లాడితే చంద్రబాబు నాయుడు గారు మామీద దాడి చేస్తున్నారని అంటున్నారు. నిన్నగాక మొన్న జరిగిన బిఏసి.,లో మీరు కూడా హాజరై అన్ని ప్రశ్నలూ వచ్చేలా చూద్దామని అన్నారు. ఇప్పటికే టైం అయింది. దయచేసి మీరు ఒకసారి ఆలోచించండి. మీరు ఇంత బాధ్యత కలిగిన వారు. ముఖ్యమంత్రిగా చేసినటువంటి వారు. ఈ రోజున ప్రతిపక్ష నాయకులుగా వున్నటువంటి వారు. బిఏసి.,లో అనుకున్నటువంటి మాటను ఒక్క దానిని అమలు చేసే దానికి ప్రయత్నం చేయకుండా, ప్రశ్నకు సమాధానం చెప్పిన తరువాత, దానికి తదుపరి ఏమైనా వుంటే ఇంకొక రూపంలో తీసుకురండి. ఇంకొక ప్రశ్న రావడానికి వీలు లేకుండా, ఇంకొక సభ్యుడి జవాబు వినడానికి వీలు లేకుండా ఈ వాతావరణం వాంఛనీయం కాదు. దయచేసి మీరు సర్దుబాటు చేయాలని కోరుతున్నాను.

( అంతరాయం )

MR. SPEAKER ; Please go back to your seats. The issue is over. The matter is closed. Please go back. ఇప్పుడు పది ప్రశ్నలు వున్నాయి. దీని పైన ఇప్పుడు చర్చించాలంటే వేరే నోటీసు ఇవ్వండి. Please resume your seat. The matter is now closed. వెంకటరావు గారూ, మీరు దాని పైన ఇంకా చర్చించాలంటే నాకు వేరే నోటీసు ఇవ్వండి. Under different rule, I will provide it. Nothing more now. Go back to your seats. What is this? నేను ఏమి చెబుతున్నానో వినండి మీరు. నేను చెప్పేది వినరా? This is not proper. మీరు చర్చించాలంటే please resume your seats.

( " సభ్యులకు వున్న హక్కులను ఈ ప్రభుత్వం హరిస్తుంది.
దళితుల ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలి ''
పై విధంగా నినాదాలు చేస్తూ తెలుగుదేశం శాసన సభ్యులు సభకు అంతరాయం కలుగజేశారు. )

MR. SPEAKER : I am making an Appeal. I am trying to find a way out. What is this behaviour? Please go back your seats. You give me a notice. I will permit you in a different form. Please resume your seats. What is your suggestion Mr. Gaffoor?

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూలు) : సజెషన్ కాదు సార్. మేము కూడా హౌస్‌లో కూర్చున్నాము. మంత్రిగారు ఏమంటారంటే అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా లోకల్ యంయల్ఏ., వుంటారని, వారికి గైడ్‌లైన్స్ ఇచ్చాము, పంచుకోవచ్చని అన్నారు. అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా నాకు న్యాయం జరగడం లేదని వారు అంటున్నారు. ఇప్పుడు మాకు అర్థం కావలసింది ఏమిటంటే ఒక యంయల్ఏ., అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా వుంటారని గైడ్‌లైన్స్ వున్నాయి. ఆ డిస్ట్రిబ్యూషన్ చేయడానికి వీలులేని పరిస్థితి స్థానిక అధికారులకు ......

( అంతరాయం )

ఏమి సార్ ఇది. వినే ఓపిక లేదా వారికి. ఏమి మాట్లాడుతున్నారండి. వినే ఓపిక లేదు వారికి. కూర్చోండి. వినే ఓపిక లేకపోతే ఎట్లా? ఈ రోజున ఒక అపోజిషన్ పార్టీ యంయల్ఏ.,కి ఈ దుస్థితి వస్తే రేపు ఎవరి పరిస్థితి ఏమిటని నేను ఇక్కడ అడుగుతున్నాను. కాని అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా నన్ను రానివ్వడం లేదు, నా పైన ఎనిమిది కేసులు పెట్టారు. అధికారులు కుమ్మక్కు అయ్యారని వారు చెబుతున్నారు. నేను అడిగేది ఏమిటంటే ఆ అధికారుల పైన యాక్షన్ తీసుకోండి. అధికారుల మీద యాక్షన్ తీసుకొని, నిజంగా అటువంటి కేసులు వుంటే పరిశీలిస్తామని చెప్పండి. అది కూడా చెప్పకపోతే ఎట్లా సార్.

ఉ.9.10

లోకల్ ఎమ్ఎల్ఏగా ఉండే అతను, నాకు అన్యాయం జరిగిందని, నామాట చెల్లడం లేదని, నన్ను రానివ్వడం లేదని అంటుంటే గవర్నమెంట్ స్పందించకపోతే ఎలా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గౌరవసభ్యులు గఫూర్ గారికి మనవి చేస్తున్నాను. ఈ భూమి 1999లో సరండర్ చేసిన భూమి. ఇప్పుడున్న శాసనసభ్యులే గడిచిన శాసనసభలో కూడా ఉన్నారు. అప్పుడు కూడా వారిని అధికారులు రానివ్వలేదా? మీరు అర్థం చేసుకోవాలి. నేడు ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ఇది పంపిణీ చేయడానికి కట్టుబడి ఉన్నాము. అధికారులకు ఆదేశిస్తాము. స్థానికంగా ఎమ్ఎల్ఏగా ఉన్న వ్యక్తి శాసనసభ కమిటీ గైడ్‌లైన్స్ ప్రకారం పంపిణీ చేయండి. అర్థం అవనట్టు యాక్షన్ చేస్తే నేను ఏమి చేయను? తప్పు ఎవరి దగ్గర ఉందో తెలుసుకోవాలని కోరుతున్నాను.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: The Minister is of the view that the Member concerned being the Chairman of the Assignment Committee can distribute the lands to the eligible persons in accordance with the guidelines framed by the Government. మీకు ఏమి కావాలో చెప్పారు కదా. But, you cannot take the entire House to ransom.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట) : మీరు గట్టిగా అడిగారు కాబట్టి సమాధానం చెప్పారు. వి వాంట్ టు ప్రొటెస్ట్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఈ ప్రభుత్వం ఏవిధంగా చేస్తుందో ఇది ఒక స్పష్టమైన ఉదాహరణ. ఎందుకంటే గఫూర్‌గారు చెప్పినట్లుఎమ్ఎల్ఏగారు అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్. ఆయనకు అధికారం ఉంది. అక్కడున్న ఎమ్ఆర్ఓ తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. ఈ ల్యాండ్ ఇవ్వమంటే మూడుసార్లు ఎనిమిది కేసులు పెట్టాడు. అదే విధంగా రిజిస్ట్రార్ అడిగినా సమాధానం చెప్పకుండా డీటెయిల్సు పంపించలేదు. దాని వల్ల తప్పుడు రిజిస్ట్రేషన్ జరిగింది. ఇన్ని జరిగినా ఎమ్ఆర్ఓ పైన యాక్షన్ తీసుకోలేదు. భేషరతుగా ఎమ్ఎల్ఏ పైన పెట్టిన కేసులు తీసివేయాలి. ఒక పద్ధతి ప్రకారం చేయాలంటే తప్పకుండా ఆన్సర్ చెప్పేవారు. మీరు కావాలని రాజకీయం చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. ఈ ల్యాండ్‌ను ఎమ్ఎల్ఏ సపోర్టు చేశారని అన్నారు, దానిని మీరు కన్‌ఫర్మ్ చేస్తున్నారు. గతంలో ఇల్లీగల్‌గా మీ వాళ్లు పట్టా చేసుకున్నారు. కాబట్టి మీ పైన, మీ ముఖ్యమంత్రి పైన ఒత్తిడి ఉంది. దాని కోసం ఒక దళిత ఎమ్ఎల్ఏ చెప్పిన దానిని వినే పరిస్థితిలో లేరు. చాలా దారుణం, బాధాకరము. ఎమ్ఎల్ఏపైన కేసులు తీసి వేయనందుకు నిరసనగా, పేద దళితులకు భూమి ఇవ్వనందుకు నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

( ఈ దశలో టిడిపి సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ భూమి 102 ఎకరాల ఏడు సెంట్సు ఉంది. 1999లో దీనిని ఎక్సెస్ ల్యాండ్ క్రింద సరండర్ చేయడం జరిగింది. సరండర్ చేసిన భూమిని ఇప్పటి వరకు పేదలకు పంపిణీ

చేసే కార్యక్రమం చేయలేదు. ఏ శాసనసభ్యులైతే ఈ ప్రశ్న వేశారో అదే శాసనసభ్యులు గడచిన సభలో కూడా శాసనసభ్యులుగా ఉన్నారు. పంపిణీ కమిటీకి అధ్యక్షులుగా ఉన్నారు. గడచిన ప్రభుత్వంలో ఎక్సెస్ ల్యాండ్ అని తెలిసినప్పటికీ పంపిణీ చేయకుండా ఉండడం వల్ల ఇప్పుడు బయట పడిందని మనవి చేస్తున్నాను. ఐదు సంవత్సరాలు పంపిణీ చేయకుండా ఉండడం వల్ల ఇది వెలుగులోకి వచ్చింది. దీనిని ఇప్పుడు రాజకీయం చేస్తున్నారు. వెంటనే సంబంధిత రెవిన్యూ అధికారి చట్టంలో ఉన్న ప్రొవిజన్ తీసుకుని దానిని రద్దు చేసే కార్యక్రమం చేశారు. ఈ 102 ఎకరాల భూమిని హక్కు లేని వ్యక్తి ఇంకొకరికి జిపిఎ ఇచ్చారు. అది ఎంతమాత్రం చెల్లదు. నిజానికి సరండర్ చేసిన వ్యక్తి , మరల అమ్మితే అలాంటి ట్రాన్సాక్షన్ చెల్లదు. టైటిల్ ట్రాన్స్‌ఫర్ కాదు. ఎలాంటి సంధర్భంలో కూడా పేదలకు వ్యతిరేకంగా చేయడానికి అవకాశం ఇందులో లేదు. పంపిణీ చేసే కార్యక్రమం ఆ శాసనసభ్యులకు శ్రద్ధ లేకపోతే ప్రభుత్వమే నేరుగా చేస్తుంది. దళితులకు యాభై శాతం అందులో ఇవ్వవలసి ఉంది. ఎవరు అడ్డుకున్నా ఆగేది లేదు. ఈ ఒక్క భూమే కాదు. రాష్ట్రంలో ఉండే మిగులు భూమి, ప్రభుత్వ భూమి రకరకాల భూములు పేదలకు ట్రాన్స్‌ఫర్ చేసే కార్యక్రమం . ఈరాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలుగా నాలుగు లక్షల 37 వేల ఎకరాల భూమి పంపిణీ చేసే ఘనత రాజశేఖర్ రెడ్డిగారికి దక్కింది. దీనిని ఎవరైనా డైల్యూట్ చేస్తే ఈ కార్యక్రమం బుల్డోజ్ చేస్తుంది. దానికి అడ్డు వచ్చిన వారినందరినీ తొలగిస్తూ ముందుకు సాగుతుంది.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: ఇది చాలా దురదృష్టకరము. నిన్న గాక మొన్న బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం మీ సమక్షంలో జరిగింది. దానిలో అన్ని పార్టీలకు చెందిన నాయకులందరూ మాట్లాడడం జరిగింది. క్వశ్చన్ అవర్‌కు సగటున ఆరు నిమిషాల కంటే ఎక్కువ సమయం ఇవ్వకూడదని, ఆ విధంగా మేనేజ్ చేయమని చెప్పి అక్కడకు వచ్చిన సభ్యులందరూ చెప్పడం జరిగింది. మిమ్ములను రెక్వెస్ట్ చేసిన తరువాత ఒక్క రోజు కూడా పూర్తి కాలేదు. మొట్టమొదటి క్వశ్చన్‌కే పొలిటికల్ అడ్వాంటేజ్‌గా తీసుకుని చేసే ప్రయత్నం అసెంబ్లీ ద్వారా మీ కళ్ల ముందు జరుగుతుంది. చాలా క్లియర్‌గా మూడు నాలుగుసార్లు చెప్పారు. దీనిలో సమస్య లేనే లేదు. It was not part of the question at all. ఒక ఎమ్ఎల్ఏ మీద కేసులు పెట్టారు. అది తీసివేస్తారా లేదా? తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన పెద్ద మనిషి అలా అడగడం బాగాలేదు. కేసులు ఏమిటో తెలియదు. '' మా ఎమ్ఎల్ఏ మీద కేసులున్నాయి. తీసి వేస్తారా, లేదా? మా దళిత ఎమ్ఎల్ఏ మీద వివక్షత చూపిస్తున్నారు'' అంటారు.

ఉ.9.20

అసలు కేసు సంగతి తెలియదు. అసలు ఏ కేసు అధ్యక్షా? ఇది ఆత్మహత్య కేసా? సినిమాలు తీసి, సినిమాలలో నష్టము వస్తే హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న కేసా? ఏ కేసు ఇది? మమ్ములను అడగాలి కదా? ఇది ఏమి పద్ధతి? మరలా మనవి చేస్తున్నాను. తొమ్మిది సంవత్సరములు ముఖ్యమంత్రిగా పనిచేసిన పెద్ద మనిషి నిన్న స్పీకరు గారితో మాట్లాడిన పద్ధతి పూర్తిగా గర్హనీయం. ఎంత గర్హనీయమంటే అధ్యక్షా ఏమిటిది అని ఇంటిలో ఆడవాళ్లు అడుగుతున్నారు. ప్రతిపక్ష నాయకుడు ఇంత డైరెక్ట్‌గా స్పీకర్‌ని బెదిరించుతున్నాడేమిటని అడుగుతున్నారు. ఇది ఎక్కడి పద్ధతి? పద్ధతా ఇది? ఎవరో దారిలో పోయేవారు బెదిరించినా, ఇంకొకటి చేసినా చట్టము తన పని తాను చేసుకోవాలి గాని అసెంబ్లీలో తొమ్మిది సంవత్సరములు ఇక్కడ కూర్చొని, మూడు సంవత్సరములు అక్కడ కూర్చున్న పెద్ద మనిషి My wife asked me, she does not know politics at all. . ఇది ఏమి పద్ధతి? ప్రతిపక్ష నాయకుడిగా వుండి, స్పీకరు గారిని బెదిరిస్తున్నారని అంటే ఇదేమి పద్ధతి? ఇది పద్ధతి కాదు. I request you Sir, మీరు స్ట్రిక్ట్‌గా వుండండి. మేము తప్పు చేస్తే

చేశామని చెప్పండి. వాళ్లు తప్పు చేస్తే, తప్పు చేశారని చెప్పండి. ఇంకొకటి అధ్యక్షా, అసలు హౌస్ నడిపించుకోవాలనే ఉద్దేశ్యము ప్రతిపక్ష నాయకుడికి లేకపోతే మీకు ఎందుకు బాధ? హౌస్ నడిపించుకోవాలని, క్వొశ్చన్‌లు రావాలని వారికి లేనే లేదు. మీరు ఒక్క ఐదు నిమిషాలు చూడండి. ఆరవ నిమిషంలో ఎడ్జర్న్ చేయండి, లేదా మమ్ములను ఆదేశించండి. వారు తప్పు చేశారని అనుకున్నప్పుడు ఒక్క క్వొశ్చన్ అవర్ వరకే సస్పెండ్ చేయాలనుకుంటే మాకు అభ్యంతరం లేదు. రోజంతా సస్పెండ్ చేయవలసిన అవసరం కూడా మాకు లేదు. క్వొశ్చన్ అవర్‌లో ప్రతి రోజూ ఇదే కదా. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకువస్తారు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌లో గాని, ఇంకొకటి గాని ఇది ఎక్కడి పద్ధతి? ఏ ఒక్క రోజు అయినా రెండు క్వొశ్చన్స్ కంటే ఎక్కువ జరుగుతున్నాయా? నేను మనవి చేసేది ఏమిటంటే పద్ధతి ప్రకారం ప్రతిపక్షానికి హౌస్ జరపాల్సిన అవసరం వుందని అనుకొని, వాళ్లు ఏమైనా ప్రాపర్‌గా క్వొశ్చన్‌లు వేసి, ప్రాపర్‌గా మేము జవాబులు చెప్పకపోతే మమ్ములను కూడా ఆదేశించండి. కాని మేము చెప్పిన జవాబులు వారికి సంతృప్తి కలిగించే విధంగా రావాలంటే ఎలా వీలవుతుంది? మేము అడిగిన మేరకు మీరు జవాబులు ఇవ్వాలని వారు అంటున్నారు. మీ జవాబు మాకు సంతృప్తి కరంగా వుండాలి. మాకు సంతృప్తికరంగా లేనంత వరకూ మేము హౌస్ జరగనివ్వమని అంటే that is not correct. వాళ్లకు పూర్తిగా సంతృప్తి ఇచ్చే విధంగా జవాబు చెప్పగలుగుతామా, లేదా అనేది ప్రజలు చూస్తున్నారు. ప్రజలకు మేము జవాబులు చెప్పాలి గాని, We are answerable to the people. In a democratic set-up, people will elect us. మేము ఏమి చేస్తున్నాము, ఏ విధంగా వ్యవహరిస్తున్నారనేది ప్రజలు పూర్తిగా చూస్తున్నారు. ఎంత అన్యాయమైన క్వొశ్చన్ ఇది? అంతకుముందు 1999వ సంవత్సరము నుండి 2004వ సంవత్సరము వరకు ఈ భూమి హేండోవర్ అయినప్పుడు, ఈ భూమి 1999వ సంవత్సరములో అగ్రికల్చర్ ల్యాండ్ ఎక్సెస్ ల్యాండ్ అని గవర్నమెంట్‌కు హేండోవర్ అయినప్పుడు ఆ ఐదు సంవత్సరములు యంయల్ఏ.,గా వుంది ఎవరు? వారి శాసనసభ్యుడే యంయల్ఏ.,గా వున్నారు. ఈ రోజున యంఆర్ఓ., ఎవరైనా వినలేదని అనుకుందాము. యంఆర్ఓ., వినకపోతే అసైన్‌మెంట్ కమిటీలో అది వీలవుతుందా? కలెక్టర్ లేరా? కలెక్టర్ దృష్టికి దీనిని ఎప్పుడైనా తీసుకువచ్చారా? I am really pained. ప్రతి దానికి ఏదో అంటే ఏదో మాట్లాడుతున్నారు. When the issue was brought to my notice, immediately I had ordered for an enquiry and the Police also acted very effectively and immediately. నిన్న, మొన్న ఈ హౌస్‌లోనే దేవేందర్ గౌడ్ గారు అన్నారు. హౌస్‌లో అన్నారో, బయట అన్నారో నాకు తెలియదు. బయటకు వెళ్లిన తరువాత అన్నట్లున్నారు. పేపర్లో వచ్చింది. కడప డియస్‌సి.,కి సంబంధించిన ఉద్యోగాలను ముఖ్యమంత్రి అమ్ముకుంటున్నారని అన్నారు. కడప డియస్‌సి.,లో మిస్‌అప్రాప్రియేషన్, లేక అవినీతి జరిగిందనే విషయం నా దృష్టికి వస్తూనే వెంటనే ఎంక్వయిరీకి ఆర్డర్ చేశాను. పిల్లల దగ్గర, స్టూడెంట్స్ దగ్గర నుండి లంచాలు వస్తున్నాయని అన్నారు. ఒక డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ దగ్గర దొరికిన డబ్బు పూర్తిగా బయటకు వచ్చింది. ఇంకా కూడా ఎక్కడెక్కడైనా, ఏమైనా వున్నాయేమోనని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఎగ్జామిన్ చేయిస్తున్నారు. దీనికి సంబంధించి లోకల్ పేపర్స్‌లో వచ్చిన ఈ కటింగ్స్, ఇది ఒక పర్టిక్యులర్ పేపర్‌లో వచ్చింది. దయచేసి మీరు వినాలి. '' ఎవరా ఆ ఆరుగురు '' అని కాప్షన్ పెట్టి కడప రూరల్ న్యూస్ టుడేలో వచ్చింది. అయితే ఈ వ్యవహారంలో మూడు కోట్ల రూపాయల వరకూ చేతులు మారాయని విశ్వసనీయ సమాచారం. పోలీసులు చెబుతున్నట్లుగా 93 లక్షల, 63 వేల రూపాయలు కేవలం రెండు దశలలో జరిగిన అక్రమాల విలువని తెలుస్తుంది. మిగతా మొత్తాన్ని ఒక ఐఏయస్ అధికారితోబాటు జిల్లాకు చెందిన ఆరుగురు ప్రజా ప్రతినిధులు వున్నట్లుగా ఆరోపణలు వినవస్తున్నాయి. ఏమిటి ఈ కథలు అధ్యక్షా ? ఐఏయస్ అధికారిని రక్షించేందుకు పోలీసు ఉన్నతాధికారి ఒకరు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆ ఐఏయస్ అధికారి ఎవరు? ఆ పేర్లు ఏమిటి? అవేవీ వుండవు. తెలుస్తోంది,

అనుకుంటున్నారు అని వుంటాయి. డియస్సి., కుంభకోణానికి తెరవెనుక వుండి బీజం వేశారనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో సౌమ్యుడిగా పేరు పొందిన ఒక ప్రముఖ నేత , ప్రముఖ నేత ఎవరనేది చెప్పవలసిన అవసరం లేదు. జిల్లాలో సౌమ్యుడిగా పేరు పొందిన ప్రముఖ నేత కడప రెడ్డి వివేకానంద రెడ్డి. కడప నగర రాజకీయాలను శాసిస్తున్న ఒక ప్రజాప్రతినిధి నా బావమరిది కడప మేయర్. ఇవన్నీ వారి లెక్కల ప్రకారం అధ్యక్షా. జమ్మలమడుగుకు చెందిన ఒక అధికార పార్టీ నేత, కమలాపురానికి చెందిన ఒక అధికార ప్రజాప్రతినిధి, అదే ప్రాంతానికి చెందిన అధికార పార్టీ నాయకులు, ఒక మహిళా ప్రజా ప్రతినిధి భర్త ఈ వ్యవహారంలో చురుకైన పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది.

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు సభలోకి ప్రవేశించారు)

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : The Chief Minister is in the midst of giving answer. Please have patience. మీరు వాకౌట్ చేసి వచ్చారు. Please sit down, it is not proper. కూర్చోండి. మీరు వినండి. After you staged a walk-out, the Government is very much entitled to give its reply. నిన్నా, మొన్నా మీరు నాకు చెప్పింది ఏమిటి? మరలా మాట్లాడుతూ అల్లరి చేస్తున్నారు. నేను చెప్పాలంటే మొదట మీరు కూర్చోండి. But, you cannot threaten the Chair. It is not proper. I request you to please resume your seats.

ఉ.9.30

MR. SPEAKER : After a walk out, the Government is entitled for reply. Yes, they are entitled. You cannot threaten the Chair like this. Do I run the House as per your directions? I go by the rules and the rules are very clear. మీరు మధ్యలో వచ్చి ఏమి అవుతుంది అని ఇట్లా ప్రశ్నలు వేస్తే ఎట్లాగండీ ? మీరు వినాలంటే చెబుతాను .

DR.N. JANRDHAN REDDY (Nagar Kurnool): This House does not belong to both of you.

MR. SPEAKER: Yes, the House belongs to all the Members. If you want to sit down and listen, listen. This is not proper. What did I say Janardhan Reddy Garu? Will you please sit down. If all the norms are thrown to winds, it will not be allowed.

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, సభ నడవడానికి సహకరించాలని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను . వారి ఆలోచనలో మార్పు రాకపోగా, సభ నడవవద్దు అనే ధోరణితో వ్యవహరిస్తున్నారు . వారు మాట్లాడింది మాట్లాడారు . తిరిగి ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రిగారు లేచి జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు . ప్రయత్నం చేస్తున్నపుడు మిమ్మలను వాకౌట్ చేయమని ఎవరు చెప్పారు ? మీ అంత మీరే వాకౌట్ చేశారు . మీరు లేనంత మాత్రాన , మీరు వాకౌట్ చేసినంత మాత్రాన సభా కార్యక్రమాలు నడవవద్దు అనే నిబంధన లేదు . సభ జరుగుతుంది . దయచేసి సభ నడవడానికి మీరు ప్రయుత్నం చేయండి . లేని పక్షంలో నాకు అనుమతించితే, సభ నడపించడానికి కావలసిన చర్యలు ఇష్టం ఉన్నా లేకపోయినా తీసుకోవలసి వస్తుంది .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నిన్న కూడా ఈ విధంగా ఒక పత్రికలో నేను మళ్లీ చెబుతున్నాను . కడప రూరల్ న్యూస్ టుడే . ఒక పత్రికలో తెలుస్తుంది, విన వస్తునాయి, ఒకరు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది . ఆరోపణలు విన వస్తున్నాయి . ఈ విధంగా ........

( తెలుగుదేశం పార్టీ గౌరసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు )

మిస్టర్ స్పీకర్ : వన్ మినిట్ , ఒక నిముషం కూర్చోండి . The first question started at 8.35 a.m. and you walked out at almost 9.15 a.m. For almost, 35-40 minutes, మొదటి ప్రశ్నే నడుస్తున్నది . మొదటిరోజు బిఎస్‌సిలో నిర్ణయం తీసుకున్న దాని ప్రకారంగా 6 నిముషాలు ఒక ప్రశ్నకు అనుకున్నాము, సంతృప్తి పొందకపోతే వేరే రూపంలో రావడానికి రూల్స్, రెగ్యులేషన్స్ స్పష్టంగా ఉన్నాయి . That has not been followed. You were not satisfied. In spite of my repeated pleas, you continued and I allowed. 35 నిముషాల తరువాత మీ నిరసన తెలిపి మీరు వాకౌట్ చేశారు . వాకౌట్ అయిన తరువాత, there is a very clear direction that the Government is entitled because నిరసన తెలిపిన సభ్యులు ఎప్పుడయితే బయటకు వెళతారో వారు చెప్పిన వ్యక్తులపై ఈ సభ నడిపించడంలేదు . If a suggestion can be made from the Government side, there was a direction issued long back by the then Hon'ble Speaker. As a part of that, the Minister has replied and then the Chief Minister has only been expressing himself of the way the incidents took place yesterday and today. ఇది రెండవ రోజు, మొన్న బిఏసి జరిగి తరువాత ఈ విధంగా నడుస్తుంటే, రాబోయే 40 రోజులలో, we have to conduct the House and he is quoting a few incidents. As part of that, he is entitled not only from the fact that after a walk out, the Government is, but he being the Leader of the House is also entitled. So, వాకౌట్ చేసిన సందర్భంలో వారు మాట్లాడుతున్నారు . మీరు మధ్యలో వచ్చారు. Well you are entitled. I have allowed. You wanted to come in. You can. ముఖ్యమంత్రిగారు ప్రారంభించిన తరువాత, we will take up the next agenda. ముఖ్యమంత్రిగారు ఏ సందర్భంగా ఏమి మాట్లాడుతున్నారనేది, I made it very clear. After the BAC, how incidents have taken place, he is quoting a few references. Basing on that, the Chief Minister is on his legs and when the Leader of the House is on his legs, it is the primary responsibility of the Hon'ble Members to be seated. It is a normal common parliamentary practice which we all need to adhere. But unfortunately, there has been a lot of pandemonium. మీరు రాగానే ఎవరిపైన మాట్లాడుతున్నారు అని అంటే, వారు మాట్లాడేది స్పీకర్‌గారి అనుమతితో మాట్లాడుతున్నారు . You cannot dictate like this. If you have any objection, you can always come to me. I will let you know. But let him complete. After that, I will allow you. But this is not proper.

DR.N. JANARDHAN REDDY : I am on a Point of Order.

మిస్టర్ స్పీకర్ : పాయింటాఫ్ ఆర్డరు ఏముంది జనార్ధన రెడ్డిగారూ, మీకు పాయింటాఫ్ ఆర్డరు రాదు . అయామ్ సారీ, మీరు హౌస్‌లో కూర్చుని డిబేట్‌లో పార్టిసిపేట్ కండి . Now, there is no question of Point of Order in the question hour. Also, `your Point of Order does not stand when I made things very clear. I have made it very clear. I have quoted the directions given by the then Hon'ble Speaker. You see Janardhan Reddy Garu, continuously, you cannot interfere. స్పీకర్‌గారు మాట్లాడే సమయంలో ఇంటెర్‌ఫియర్ కావద్దని

రూల్స్ ఉన్నాయి . డైరెక్షన్ కాదు . నేను మాట్లాడేప్పుడు మీరు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు . I am sorry. I will not allow the Point of Order. If you want the House to continue, if you want to continue in the House, please be seated. I want you to be seated and continue and participate in the debate. See, if you obstruct the Chair from speaking, how can the House be in order? This is not proper. Please sit down. నేను మీకు సజెషన్ ఇచ్చాను . When I am telling Narendra Garu, this is not proper. Continuously you are interrupting. I am only trying to bring the House into order. I told you, ఆరు నిముషాలు మొదటి ప్రశ్న ఉంటుంది . If you are not happy with the reply, you come in a different form. I will allow half an discussion అని చెప్పాను . These are the opportunities for you to avail. This is not proper. Kindly let us continue. Kindly cooperate.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, మళ్లీ నేను మనవి చేస్తున్నాను . ఒక పర్టిక్యులర్ పత్రిక కడప రూరల్ న్యూస్ టుడే , దీనిలో ప్రత్యేక కథనం అని వాళ్ల ఇష్టం వచ్చినట్లు రాసి, తెలుస్తుంది, తెలిసింది, ఆరోపణలు వినవస్తున్నాయి అని ఇష్టం వచ్చినట్లు ప్రత్యేక కథనం రాస్తే, ఆ కథనం పట్టుకుని ఇక్కడ ప్రతిపక్ష నాయకుడు నిన్న హౌస్‌లో ఏమన్నారు అధ్యక్షా ? 6 మంది ఎంఎల్‌ఏలు ~~ఈ~~ కడప డిఎస్‌సి కుంభకోణంలో ఒక్కొక్కరు రు . 3 లక్షలు తిన్నారు అంటూ అన్నారు . పేపర్లో వచ్చింది ............

( తెలుగుదేశం పార్టీ గౌరసభ్యులు మరల తమస్థానాల నుండి లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు )

MR. SPEAKER : I have made it very clear. After your walk out, the Chief Minister is quoting references. You have to understand. మీరు 35 నిముషాలు మాట్లాడిన తరువాత, you were not happy. You have registered your protest and you have gone out. After you have walked out, we are still in the first question. The Government was replying to it and also quoting references of the incidents. Yes, the Chief Minister has bringing it to the notice of the House. On that only, I am talking. The Chief Minister is speaking with the permission of the Chair.

( తెలుగుదేశం పార్టీ ఉప నాయకుడు శ్రీ టి దేవేందర్ గౌడ్ తమ స్థానంలో నిలబడి మాట్లాడడానికి ప్రయత్నం చేయసాగారు )

Devender Goud Garu, this is not correct. I have clarified very abundantly, very clearly and I have also quoted the directions.

(INTERRUPTIONS FROM SRI T. DEVENDER GOUD, CONTINUED)

One moment. There are lot of things I have to clarify to the House.

SRI T. DEVENDER GOUD (Medchal) : Mr.Speaker, As a Member, I have got every right. I want one clarification.

MR. SPEAKER : The attitude that if it is convenient for me, I will do it and if it is not convenient for me, I will not allow the House to run. ఏ సభ్యుడైనా అట్లా చేస్తే, it cannot go

on like that. Rules are applicable to everyone and everybody has to adhere. మనం బిఏసిలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం జరిపే బాధ్యత నాకుంది. When it does not go in accordance to that, then definitely, I seek everyone's cooperation. But what has happened?
ఉ.9.40

ఇప్పుడు మనం రెండవ రోజులో ఉన్నాము. రెండవ రోజునే ఇటువంటి పరిస్థితి ఉంటే సభ ఎలా నడుస్తుంది. దేవేందర్‌గౌడ్‌గారూ, మీరు సీనియర్ శాసనసభ్యులు. ఇప్పటిదాకా నేను ఏమి మాట్లాడుతున్నాను. Should I complete or not? I have to complete. My completion will satisfy you.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

SRI T. DEVENDER GOUD : We want to assist you.

MR.SPEAKER: I am very clear. There is no ambiguity. ముఖ్యమంత్రిగారు ఎందుకు మాట్లాడుతున్నారు? ఏ సబ్జెక్ట్ పైన మాట్లాడుతున్నారనేది మీ అంశం . I will tell you.

(INTERRUPTIONS FROM SRI T. DEVENDER GOUD CONTINUED)

దానిపైన మీరు చెబితే నేను వినాలా? మీరు ఏమి మాట్లాడుతున్నారు? Don't you know the rules? What are you quoting to me? Yes, what is this non-sense? You cannot dictate to the Chair like that. I am not here to run the House as per your dictum. ఇదేమిటి తమాషాలాగా, మీరు చెప్పినట్లు సభ నడవడానికి. What is this? It will not be allowed. ఇప్పుడు మనం రెండవ రోజులో ఉన్నాం . I am sorry. This is the Ruling. Janardhana Reddy Garu, please sit down. From day one, I have been saying that we have to run the House through Rules and Procedures. మొదటి రోజు నుంచి స్పష్టంగా చెబుతున్నాను. హౌస్ మీరు తీసుకున్న నిర్ణయం ప్రకారం నడవాలని. ఈరోజు ఏమి జరుగుతున్నది. మీరు తీసుకున్న నిర్ణయంలో ఏముంది?

(INTERRUPTIONS FROM MEMBERS, TDP CONTINUED)

రూల్స్ అండ్ ప్రొసీజర్స్ పుస్తకం ఉంది. ఇది కాకుండా కౌల్ అండ్ షక్దర్ పుస్తకం సుమారు వెయ్యి పేజీల పుస్తకం ఉంది. దీనిలో యాంబిగ్యుటీ ఉంటే అధ్యక్షస్థానం నుంచి 1995 నుంచి 1999 వరకు అధ్యక్ష స్థానంనుంచి ఇచ్చిన రూలింగ్స్ ఉన్నాయి when Mr.Ramakrishnudu was the Speaker. It says very clearly, "If any allegation of defamatory or incriminatory nature is made while registering the protest before walkout, the Chief Minister or Ministers or any Member affected by such remarks has a right to rebut; comment; elicitate or expected to make the record straight even though the Member who made such comments is not present in the House. See, this is a Ruling from the Chair. ఇప్పుడు మీరు నిరసన తెలిపి బయటికి వెళ్లిపోయారు.

(INTERRUPTIONS CONTINUED)

Now, will you please listen to me?

(శ్రీ టి.దేవేందర్ గౌడ్ మరియు ఇతర తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు సీట్లనుంచి లేచి నిలబడి స్పీకర్‌తో వాగ్యుద్ధానికి దిగారు)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః మీరు మాట్లాడుతుంటే మేము వినుకుంటూ కూర్చోవాలా. సభలో మాట్లాడే హక్కు నాకూ ఉంది.

మిస్టర్ స్పీకర్ః మీరు మధ్యన వచ్చి నేను మాట్లాడడానికి టైం ఇవ్వాలని, మీరు ఎట్లా ఇవ్వరని how can you gesticulate like that to the Chair? Is this the way? No, if the Chief Minister has made a comment on you, yes, you will be given a chance. But let him complete. He is in the midst of it. The Chief Minister has not yet completed.

(INTERRUPTIONS)

నేను మాట్లాడతాను అంటే you will be given opportunity. Without it being completed, మీరు మధ్యన వచ్చి నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలంటే ఎట్లా? Yes, it applies to everyone. Please sit down.

(తెలుగుదేశం సభ్యులు సీట్ల నుంచి లేచి స్పీకర్‌తో వాగ్యుద్ధానికి దిగారు)

SRI T. DEVENDER GOUD : I have every right to raise my voice in this House.

MR. SPEAKER : Who is stopping you? ఎవరు మిమ్మల్ని ఆపుతున్నారు. Why are you so agitated?

SRI T. DEVENDER GOUD : Why are you so partial?

MR. SPEAKER: Where is the question of partiality? The Chief Minister is speaking. After that, you will be given a chance. That is the way the House runs. But not like this. నేను వాకౌట్‌చేసి ఇప్పుడే వచ్చాను, నాకిప్పుడే మైక్ ఇవ్వండి అంటే, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు, మధ్యలో ఉన్నారు, వారు పూర్తిచేసిన తరువాత you can ask for it and I would allow. Let the Chief Minister complete. It is already 9.45 a.m.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP CONTINUED FURTHER)

Janardhan Reddy Garu, I am telling you, there is no Point of Order. Will you allow me to continue to run the House or not? The ruling is very clear. There is no Point of Order involved in it. We are in the midst of the question hour. You first stage a walk out. Then you come in between and then you intricate like this. Please sit down. The Chief Minister will complete now.

(INTERRUPTIONS)

I am trying to repeatedly bring the House into order. I am sorry. This is wrong. I have been very clear. If this is the way we have to go, it will be difficult to run the House. I am sorry. You have taken almost 40 minutes time.

( సభ్యులు శ్రీ చాడా వెంకటరెడ్డి, శ్రీ గఫూర్, శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, డా.జి.విజయరామారావు తమ సీట్ల నుంచి లేచి నిలబడ్డారు)

డా.జి.విజయరామారావు (స్టేషన్ ఘనపూర్)ః అధ్యక్షా, మేము ఎంత సేపు ఎదురు చూడాలి సార్.

MR.SPEAKER : They have come in between. If they have objection, they should wait till the reply is completed. I am only quoting the rules given by the then Chair that they are permitted. I am sorry. If this is the way, we cannot function. I know, we have lost so much of time. We have lost almost 1 ½ hours on the first question. Let us not complicate this. We will run through some cooperation. This is bad. Now, I am

requesting the Minister for Legislative Affairs and also the Floor Leaders to kindly assist me with procedures; rules and regulations. The House has to run through that. నేను నా అనుభవంతో చెబుతున్నాను. గత పది, పదిహేను సంవత్సరాలలో Kaul and Shakdher వందల సందర్భాలలో దీనిని కోట్ చేశాము. గత రెండు సంవత్సరాల నుంచి this book has been quoted to the minimum. దానిపైన చాలా తక్కువగా మాట్లాడాము. The reason was that we wanted to run the House taking into account the spirit of the House and going by the mood of the House and tried to accommodate majority of the Members. That was the intention. But ultimately, if each one of you feel aggrieved by my conducting the House going by the spirit of it, then please guide me with the Practices and Procedures. Please guide me with the Rules and Regulations and kindly guide me with the Rulings from the Chair. The House has to run from today as per Rules and Regulations and Procedures. Please guide me through that.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, నేను ఇష్యూను మరొక యాంగిల్‌లోకి తీసుకవెళ్లడానికి ప్రయత్నం చేయడంలేదు. Right from the beginning, I am making an appeal to all the Members irrespective of the party affiliations. దయచేసి మనకున్నటువంటి సమయాన్ని సద్వినియోగం చేసుకొందాం. నిబంధనావళి ప్రకారం నడుపుకుందాం . సరే, తమరు ఎంత ప్రయత్నం చేసినా కూడా దారిలోకి రావడంలేదు. అధ్యక్షా, ప్రభుత్వానికి సభలోని కొంతమందిని బయటికి పంపించి సభను వెలితిచేసి కార్యక్రమాలు నడపాలనే దుర్బుద్ధి ఏ కోశానా ఉండదు. కానీ సభను సమావేశపరచిన తరువాత సమావేశాలు అర్థవంతంగా నడపవలసిన బాధ్యత స్పీకర్‌గా తమపైన ఉంటుంది. ప్రభుత్వం పైన ప్రధానంగా ఉంటుంది, ప్రతిపక్షంపైన కూడా ప్రధానమైన బాధ్యత ఉంది. ఈ బాధ్యతల్లో ఎవరి బాధ్యత వారు నిర్వహించాలి. అధ్యక్షా, It is my only submission. కౌల్ అండ్ షక్దర్ పుస్తకంలో పేజి నంబరు 121, రూల్స్ ఆఫ్ ది స్పీకర్ కింద రెండవ పేరాలో చూడండి. It is as follows.

"The Speaker may direct any Member guilty of disorderly conduct to withdraw from the House and name a Member for suspension, if the Member disregards the authority of the Chair and persists in obstructing the proceedings of the House. He may also adjourn or suspend the Business of the House in case of grave disorder".

మీరందరూ కూడా నాకంటె ఎక్కువగా చదువుకున్నవారు. అందరమూ రూల్స్‌గురించి తెలిసినవారమే . కానీ దయచేసి నేను అడుగుతున్నాను. ఇంత స్పష్టంగా రూల్ ఉండడమే కాకుండా నిన్న కొంత జరిగింది.

ఉ.9.50

ఇక దాని గురించి నేను మళ్లా ప్రస్తావన చేయను. ఎలా బిహేవ్ చేశారు ఏమిటి అనే దానిని కూడా ఒకసారి ఎవరికి వాళ్లు ఆలోచించుకోండి. రెండవది, ఈ రోజు ఉదయం దగ్గర నుండి అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు. మనం అనుకున్న రీతిలో అయిదారు నిమిషాలు లేదూ, మీ డిస్క్రీషన్ ఉపయోగించి ఒక ప్రశ్నకు రెండు నిమిషాలు ఎక్కువ ఇచ్చినా ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు రావాలి అనేది అనుకున్నాం. గవర్నమెంట్ సహజంగా ప్రశ్నలకు జవాబులు లేకుండా ఉంటే హాయిగా ఉంటుంది అనే ధోరణిలో ఉంటుంది. మేము అలా ఉండటం లేదు. మేమే ఇన్‌సిస్ట్ చేస్తున్నాము--ప్రతి రోజూ ప్రశ్నలు ఎక్కువ వచ్చేటట్లు చూడండి, ఇటు కాని అటు కాని మొట్టమొదటిసారిగా 143 మంది యువకులు ఎమ్.ఎల్.ఏ.లు అయి వచ్చారు, వారు వేసిన ప్రశ్నలకు ఆన్సర్స్ రావడానికి వీలు లేనటువంటి వాతావరణంలో రెండున్నర ఏళ్లు సాగిపోయింది. ఇక ముందు

కూడా ఇదే కొనసాగిస్తే, చెడ్డ పేరు వస్తుంది అని పదే పదే ప్రాధేయపడుతున్నాము. కాని దానికి విలువ లేకుండా చేస్తున్నారు. వన్ సైడెడ్‌గా గవర్నమెంట్ కాని, స్పీకర్ కాని బిహేవ్ చేస్తే మీరు మరొక పద్ధతిలో ప్రశ్నించవచ్చు. అందరం కూర్చొని, డిస్కస్ చేసుకుని తీసుకున్న నిర్ణయాన్ని అందరం గౌరవించి అమలు చేయవలసిన వాళ్లం. దానికి భిన్నంగా నడవడం ఎలా? దేవేందర్ గౌడ్‌గారూ, ప్రత్యేకంగా మీరు ఆలోచించాలి. సి.ఎం.గారు నా పేరు చెప్పారు కాబట్టి నేను ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలని మీరు అన్నారు. ఎస్.....ముఖ్యమంత్రిగారు చెప్పవలసింది పూర్తి అయిన తరువాత మీరు లేచి, I want to explain అని మీరు అడగవచ్చు. మీకు అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే మీ పేరు చెప్పి చెప్పారు కాబట్టి. దానికి తప్పు లేదు. కాని మీరు ఒక్కరు అడగవలసిన దాని గురించి ఒకేసారి మీ పార్టీకి చెందిన పది మంది లేచి గందరగోళంగా మాట్లాడటం ఎట్లా? అసలు ఏమైనా సరే ఇప్పుడు ఇది రిలవెంటా కాదా అనేది మీరు కూడా ఆలోచించండి దేవేందర్ గౌడ్‌గారూ. ఎందుకంటే మీరు హోమ్ మినిస్టర్‌గా చేశారు. మీరు అన్నీ తెలిసిన వారు. మొదటి ప్రశ్న శాసనసభ్యుని పైన ఎన్ని కేసులు, ఏయే కేసులు ఉన్నాయి, ఆ కేసుల్ని విత్‌డ్రా చేయాలి, చేస్తారా లేదా అనేటటువంటి అంశం మీద లేనే లేదు. ఇష్యూ మీద ఉంది. కేసులకు సంబంధించి హోమ్ మినిస్ట్రీ డీల్ చేస్తుందనే విషయం మీ కంటే ఎక్కువ తెలిసిన వారు ఇక్కడ ఎవరు ఉన్నారు చెప్పండి. ఇక్కడికిక్కడే చెప్పండి అంటున్నారు. అదొకటి. రెండవది వారు చెప్పారు-- ఫలానా అతని మీద మీరు కేసులు పెడుతున్నారు, ఇది దుర్మార్గం, కేసుల్ని విత్‌డ్రా చేస్తారా లేదా అంటున్నారు. ఏ కేసులు, ఏమిటి అనేది తెలుసుకోకుండా ఎలా చెపుతాం? ఉన్న కేసుల్ని తీసేయండి అన్నది తప్పు. అలాగే కొనసాగిస్తారా లేదా అని అడగటం కూడా తప్పు. రెండూ కరెక్టు కాదు. మీరు అటువంటి వాతావరణం కల్పించడం మంచిది కాదు. దయచేసి ఇప్పటికైనా మనం చేసుకున్న నిర్ణయాన్ని మనం గౌరవించే దానికి ప్రయత్నం చేద్దాము. లేని పక్షంలో అధ్యక్షా, సభా సమయాన్ని వృధా చేయడానికి ప్రభుత్వం అంగీకరించదు. తమరు తగినటువంటి చర్య తీసుకుంటే, మీ ఆదేశాన్ని ప్రతి ఒక్కరు శిరసావహించవలసిందే. శాసనసభ్యులు కాని, బయటి వారు గాని అంటున్నారు--శాసనసభ సమావేశాలు మరో 45 రోజులు పాటు జరగవలసి ఉంటే, మూడు రోజులకే ఇట్లా ఉందే ఏమిటి కుంపటి అని. కాబట్టి దయచేసి హౌజ్‌ను ఆర్డర్‌లో తీసుకుని రావాలి. మా వైపు నుండి కూడా సంపూర్ణమైన మద్ధతు ఉంటుంది....

శ్రీ ఇ. దయాకర్‌రావు : గంట తీసుకున్నారు...

శ్రీ కె. రోశయ్య : గంట అయిందా? అసలు మొదలు పెడితేనా? మీరు గంట దాకా రానిచ్చారా? వస్తూ వస్తూనే గోల. మీరు వాకౌట్ చేసిన తర్వాత, వారు జవాబు చెప్పడానికి ప్రయత్నిస్తుంటే, మళ్లీ రయ్యిన వస్తూ ఉంటిరి. ఈ పద్ధతి మంచిది కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : అధ్యక్షా ...

MR. SPEAKER : I will come to you .

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈ విధంగా ఒక పేపర్లో వచ్చిన కథనాన్ని......

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా లేచి నిలబడ్డారు )

MR. SPEAKER : I will come to you . మీరు దయచేసి కూర్చోండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ప్రతిపక్ష నాయకుడుగారు కోట్ చేసి మాట్లాడుతూ .......

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు నుండి అంతరాయం )

MR. SPEAKER : I will give you an opportunity, please sit down.

డా.వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి : ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ అన్నాడు -- ఆరు మంది ఎమ్.ఎల్.ఏ.లు ఒక్కొక్కరు మూడు లక్షల రూ.లు తిన్నారు అని. ....

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా పట్టుబట్టసాగారు)

MR. SPEAKER : I will give you an opportunity. మీకు అవకాశం ఇస్తాను అని చెప్పాను కదా ! ముఖ్యమంత్రిగారు మధ్యలో ఉన్నారు. After the Hon'ble Chief Minister concludes, I will give you an opportunity. Please be seated.

(శ్రీ డి. నరేంద్ర కుమార్ నుండి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : సార్, యువ మిత్రులు నరేందర్‌గారికి నేను చెప్పిన మాటలు వినిపించినట్లుగా లేవు. అక్కడి సభ్యులు అని కాదు, ఇక్కడి సభ్యులు అని కాదు, సభ మొత్తానికి చెప్పాను. కాని వారు ఉద్రేకంగా ఊగిపోతూ నేను చెప్పినవి వినకుండా, ముఖ్యమంత్రిగారికి కూడా సలహా చెప్పమంటున్నారు. ముఖ్యమంత్రిగారు సభలో ఉండగానే నేను చెప్పాను. అందరికీ సంబంధించిన మాట చెప్పాను. సభను నడుపుకునే బాధ్యత అందరం తీసుకుందాము అని అప్పీలు చేశాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఆ విధంగా మాట్లాడుతూ, పత్రికల్లో ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. కడప రూరల్ న్యూస్ టుడే అంటే ఈనాడు వార్తా పత్రికకు సంబంధించిన పత్రిక అనుకుంటా ఇది, అందులో ఈ విధమైన వార్త రాస్తే, ఆ వార్తను పట్టుకుని ప్రతిపక్ష నాయకుడు ఆరు మంది ఎమ్.ఎల్.ఏ.లు ఒక్కొక్కరు మూడు లక్షల రూ.లు తిన్నారు అని ఆరోపణలు చేస్తే, అధ్యక్షా, ఇక్కడ ......

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

నా తమ్ముడు గురించి కూడా అదే పేపర్‌లో ఇన్‌డైరక్టుగా మెన్షన్ చేస్తూ, జిల్లాలో సౌమ్యుడిగా పేరొందిన ఒక ప్రముఖ నేత అని చెప్పడం జరిగింది. అధ్యక్షా, నా తమ్ముడు మామూలు తమ్ముడు కాదు. మామూలుగా పేరు అయితే వివేకానంద రెడ్డి. చాలా మంది అంటారు వివేకానంద రెడ్డి అని పేరు కంటే స్వామి వివేకానంద అని పెట్టి ఉంటే బాగుండేది అని. అటువంటి వాడిని పట్టుకుని, ఇంకొక ఆరు మంది ఎమ్.ఎల్.ఏ.లు ఒక్కొక్కరు మూడు లక్షల రూపాలు తిన్నారు అని అంటే అధ్యక్షా, నాకు నిజంగానే నిన్న కోపం వచ్చింది. నాకు కోపం వచ్చినపుడు ఎక్కువుగా తిట్టేది --పనికి మాలిన వాడా, బుద్ధి ఉందా అని. ఆ రెండు మాటలే నేను నిన్న వాడాను. నేను అన్నది ఒక్క పర్టిక్యులర్ పేపర్ గురించి. ఒక పనికి మాలిన పేపర్ గురించే అన్నాను. అన్ని పేపర్లు గురించి అనలేదు. మరి ఆ పేపర్‌కు సంబంధించిన పరిస్థితి ఏమిటంటే, ఆ వార్తా పత్రిక అధినేత హైకోర్టులో అఫిడవిట్ ఫైల్ చేస్తూ, that is a sworn enemy of Congress party. గడిచిన 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి తనకు పడదు అని అందులో వ్రాశాడు. 1982-83లో ఎన్టీ రామారావును రాజకీయాల్లోకి తీసుకుని వచ్చిన కారణంగా తనకు కాంగ్రెస్ పార్టీకి పడదు అని చెప్పిన వ్యక్తికి చెందిన పేపర్లో

వ్రాసిన దానిని పట్టుకుని, ఇక్కడ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడితే, కనీసం నాకు నోటీసు కూడా ఇవ్వకుండా, తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే, దాని గురించి కోపగించుకుని ఒక మాట అన్నాను. అయితే వెంటనే ఆ మాటలు తప్పు అని ఒప్పుకున్నాను. వెంటనే విత్‌డ్రా చేసుకున్నాను. ఈ పర్టిక్యులర్ affair లో నాకు గుర్తు ఉన్నంత వరకు దేవేందర్ గౌడ్‌గారు బయట ఎక్కడో నేను ఉద్యోగాలు అమ్ముకున్నాను అని చెప్పినట్లుగా వార్తా పత్రికలో వచ్చిన దానిని నేను చూశాను.

అధ్యక్షా, కడప డిఎస్‌సికి సంబంధించి ఉద్యోగాలు అమ్ముకోవలసిన ఖర్మ నాకు పట్టిందా? ఈవేళ కాదు, 1978లోనే మొట్టమొదటిసారి ఎమ్.ఎల్.ఏ. అయినపుడే, ఆ రోజుల్లో బ్యాంకుల్లో ఎవరైనా డబ్బులు డిపాజిట్ పెడితే ఉద్యోగాలు ఇచ్చే అలవాటు ఉండేది. అటువంటి సందర్భంలో కరూర్ వైశ్యా బ్యాంక్‌లో నేను ఒక్కొక్క ఉద్యోగానికి 5 లక్షల రూ.లు డిపాజిట్ పెట్టి మా ఊరికి సంబంధించిన వాళ్లకు కొంత మందికి ఉద్యోగాలు ఇప్పించాను. అధ్యక్షా, నేను హైస్కూల్‌లో ఉన్నప్పుడే income tax assesse ని.
ఉ.10.00

నా పరిస్థితి చంద్రబాబునాయుడుగారికి తెలుసు. అటువంటివారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఏమయినా పద్ధతి ఉందా? కాబట్టి కోపం వచ్చి అన్నాను. ఎప్పుడయినా పొరపాటుగా ఒక మాట అసెంబ్లీలో అంటే again it is our responsibility to see to it that we set it right. నేను మళ్లీ విత్‌డ్రా చేసుకున్నాను. వెనుకకు తీసుకున్నాను. కానీ వీరు చేసే పని ఏమిటి? ప్రతిపక్ష నాయకులు నిన్న మామూలుగానే అంత సేపు మాట్లాడారు. నిన్న మామూలుగా ఎంతో సేపు మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులకు బి.ఏ.సి.లో ఇచ్చిన సమయం ఒక గంట సేపు. గంట సేపు సమయం ఇస్తే ఆ గంట సేపూ కాదు, ఎక్కువ మాట్లాడారు. బి.ఏ.సి.లో చాలా క్లియర్‌గా చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రెండు గంటల సమయం, ప్రధాన ప్రతిపక్షానికి గంట సేపు అన్నారు. అది సక్రమంగా వాడుకోకుండా స్పీకర్‌గారిని బెదిరించే కార్యక్రమం ఏమిటి? ఇష్టం వచ్చినట్లు బెదిరించి మాటి మాటికి నువ్వు కూర్చుంటావా? కూర్చోవాలా లేదా, తమరు చెప్పండి, ఇలా మాట్లాడడం ఏమిటి? Can you hold the House for ransom? అపోజిషన్ లీడర్‌గా అంతకుముందు మీకు ఎక్కువ సమయం ఇచ్చామని చెప్పారు. అంతకుముందు ఇచ్చిన సమయం అంటే అప్పుడు మాకు ఉన్న స్ట్రెంగ్త్ ఇప్పుడు వారున్న స్ట్రెంగ్త్‌కి డబుల్. మేము ఆ రోజు 45 మంది లేము. 90 మంది ఉన్నాము. 45 మంది ఉన్న వారికి గంట సేపు ఇస్తే, 90 మంది ఉన్న మాకు గంట సేపు ఇవ్వడం నాచ్యురల్. ఆ విధంగా జరిగింది తప్ప మరొకటి కాదు, that is but natural. దయచేసి తమరు చాలా స్ట్రిక్ట్‌గా ఉండాలి. హౌజ్‌ని కొద్దిగా ఆర్డర్‌లో నడపండి. ఏ ఒక్కరు తప్పు చేసినా, నేను తప్పు చేసినా ప్రతిపక్ష నాయకులు తప్పు చేసినా సభలో ఏ ఒక్కరు తప్పు చేసినా you immediately point out. We will rectify or else బయటకు పంపించే కార్యక్రమం చేయండి. The House will have to run in order and in strict compliance with the Rules.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఈ హౌజ్‌లో మేము కూడా ఒక బాధ్యతగల సభ్యులం.

( గౌరవ కాంగ్రెస్ పార్టీ నుండి ' ఆ, ఆ, ఆ ' అని అనసాగారు )

మాకు దేవుడు ఇంత బుర్ర ఇచ్చాడు. చదువుకోలేకో, తెలియకో సభలో లేము. తమ ద్వారా అడిగేదేమంటే, ముఖ్యమంత్రిగారిని రెండు ప్రశ్నలను అడుగుతాను. kindly enlighten me. మాకు

తెలియకపోవచ్చు. నేర్చుకోవడంలో తప్పు లేదు. Life long I am a student. I would like to learn anything. మనకు క్వశ్చన్ అవర్ ఈ రోజు ప్రారంభమయింది. క్వశ్చన్ అవర్‌లో ఒక ప్రశ్న పైన మేము ప్రొటెస్ట్ చేశాము. సరైన సమాధానం రాలేదు కాబట్టి మనకున్న సాంప్రదాయం ప్రకారంగా ప్రొటెస్ట్‌చేసి వాకౌట్ చేసి వెళ్లాము. గతంలో స్పీకర్ రూలింగ్ ప్రకారంగా తమరూ చెప్పారు. తమరు చేసిన దానిలో ఏదైనా క్వశ్చన్ మీద అపోజిషన్‌వారు వాకౌట్ చేసిన తరువాత ప్రభుత్వంవారు గతంలో జరిగినవి చూస్తే, ఇంతకుముందు మేము అధికారంలో ఉన్నప్పుడు వివరణ ఇచ్చేవారము. ఆ పద్ధతి చూస్తే మాకు అభ్యంతరం లేదు. వాకౌట్ చేయడం జరిగింది. ఆ సమయంలో అంత సేపు చెప్పడానికి అవకాశం ఉన్నా, ఆ విధంగా చెప్పిన తరువాత ఈ రోజు ఉదయం ఇక్కడకు వచ్చిన తరువాత నిన్న అయిన క్వశ్చన్ తీసుకొని దాని మీద ఈరోజు ముఖ్యమంత్రిగారు చెప్పడం దానిని తమరు అలౌ చేయడం ఎంతవరకూ సమంజసం? ఏ రూల్ క్రింద అలౌ చేశారో తమరు చెప్పండి? ముఖ్యమంత్రి ఒక విషయం చెబుతున్నారు. నేను వాకౌట్ చేసిన తరువాత బయటకువెళ్లి పోస్టులు ముఖ్యమంత్రిగారు అమ్ముకున్నారని చెప్పానని అన్నారు. నేను ఆ విధంగా విమర్శించినట్లు వారు చెప్పారు. అన్ని టి.వీలు ఉన్నాయి, న్యూస్ పేపర్లవారందరూ ఉన్నారు. నేను అన్నదాని మీద ఒక్కసారి స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఏదయితే న్యూస్ పేపర్లో వచ్చిందో దాని ప్రకారంగా, ముఖ్యమంత్రిగారి బంధువులు అమ్ముకున్నట్లు ఎలిగేషన్స్ ఉన్నాయి. ఎం.ఎల్.ఏలు అమ్ముకున్నట్లు వార్తాపత్రికలలో వచ్చాయి. ఆ విధంగానే చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఉద్యోగాలు అమ్ముకున్నారు అన్నది తప్పు, ఆ విధంగా అనలేదు. వారికి ఏ విధమైన కొటేషన్స్ ఉంటే వాటిని కోట్ చేయమనండి. ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పాలి. మేము ఈ రోజు అపోజిషన్‌లో ఉన్నాము. మాకు ఉన్న సమాచారం మేరకు కొత్త సంప్రదాయం ఇందులో ప్రవేశపెట్టారు. వారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఎన్ని సార్లు ఎన్ని సందర్భాల్లో వార్తా పత్రికలను పట్టుకొని ప్రశ్నలు అడగలేదా? ఎన్నో విషయాలు నిలదీయలేదా? వాటన్నింటికి సమాధానాలు మేము చెప్పాము. అసలు వార్తాపత్రికల్లో వచ్చిన దానిని పనికి మాలిన న్యూస్ పేపర్లో వచ్చిన దానినిఅని పదే పదే వారు ఏదైతే చెబుతున్నారో, అటువంటి పనికిమాలిన న్యూస్ పేపర్ ఆ రోజు వారికి పనికి వచ్చింది. మేము కోట్ చేస్తే అది ఈ రోజు పనికి మాలిన న్యూస్ పేపర్ అవుతాయా? అపోజిషన్ పార్టీగా మేము న్యూస్ పేపర్ కటింగ్స్‌ని సభలో రైజ్ చేస్తున్నాము. Is it not your duty to clarify? దానిని వారు క్లారిఫై చేయకుండా ఎదురుదాడి చేయడం ఏమిటి? అపోజిషన్ పార్టీగా ఎలా ఉండాలో చెప్పమనండి. ఒక డోలు, డప్పును ఇప్పిస్తే వారు చేసిన వాటిని ఆ డోలు పట్టుకొని, డప్పు పట్టుకొని, సన్నాయి వాయించుకుంటూ వారు రాజాధిరాజుఅని వాయిస్తాము. ఇది మేము చేసేదా?, అపోజిషన్ పార్టీ చేసేదా? Yes, we will definitely criticize you. We will question you. We will definitely raise our voice against the county people, the actions of this Government. మేము అడిగినదానికి సమాధానం చెప్పమనండి, లేదంటే విమర్శించమనండి. తప్పుఅని అనమనండి. మీరు మాట్లాడరాదు, మేము చెప్పేపద్ధతిలోనే మాట్లాడాలంటే అది ఏమి పద్ధతి? మీరు రూల్స్ కోట్ చేస్తున్నారు. కౌల్ అండ్ షక్ధర్ కోట్ చేస్తున్నారు. Under what Rule you have permitted the Hon'ble Chief Minister to speak? Kindly enlighten me. ముఖ్యమంత్రిగారు అపోజిషన్ పార్టీ లీడర్‌గా ఉన్నప్పుడు ఏ విధంగా పేపర్ కటింగ్స్ ప్రస్తావించారు? మేము ఎందుకుప్రస్తావించరాదు. ఈ విషయం వారు క్లారిఫై చేయాలి.

MR. SPEAKER : Let me just clarify one issue. I am very much pleased by your attitude. You said you are a student of Legislature. That's good. Learning is an experience, which is life long. No man is perfect. Keep learning. To err is human. The first question you have put is under what Rule you allowed the Hon'ble Chief Minister to speak? First thing I would like to enlighten the Members is మీరు మాట్లాడుతూ ఉన్నప్పుడు

స్పీకర్‌గారుమాట్లాడితే మీరు విత్‌డ్రా కావాలి. ఇది రూల్ ఉంది. డైరెక్షన్ కాదు. This is Rule No.1. To begin with, Speaker's direction cannot be questioned. The 2nd aspect is just to enlighten you because you said you want to learn, it is not that I am a teacher, with my little experience I am trying to enlighten the House that I have allowed the Chief Minister and you are also aware that the Leader of the House is entitled to intervene and speak at any point of time because of his status as Leader of the House. That is a well practiced parliamentary practices and more so on today's issue. The 2nd aspect is once the opposition or any particular party has staged ఒకసారి నిరసన తెలిపి వాకౌట్ తెలిపిన తరువాత the direction of the then Speaker is very clear. Aggrieved party that is today being the Government, మంత్రిగారు లేచి సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రిగారు దాని గురించి చెప్పారు. Yesterday's incidents and today's incidents are in the context of the B.A.Cs. decision. నిన్న బిఏసిలో డిసీషన్ తీసుకున్నాము. ఒక ప్రశ్నకి 6 నిమిషాలు పెట్టుకుంటే 10 ప్రశ్నలకు ఒక రోజు అవుతాయి. 10 గంటలకు షార్ప్ హౌజ్ అడ్జర్న్ అవుతుంది. ఈ రోజు మొదటి ప్రశ్న ఇంత సమయం తీసుకుంటే మిగతా ప్రశ్నల పరిస్థితి ఏమిటి? What will be the fate of the other questions? మిగతా పార్టీల సభ్యులు కూడా ఉన్నారు. Everybody has been agitating. ఈ విధమైన నిర్ణయాలు మనం తీసుకున్నాము. బి.ఏ.సి.లోని డిసీషన్స్ ఫ్లెక్సిబుల్‌గా అడాప్ట్ చేస్తూ నిన్న లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ మాట్లాడే సమయం ఒక గంట సేపు అని అనుకున్నాము. కానీ వారు రెండు గంటల ఒక్క నిమిషం మాట్లాడారు. ప్లస్ 17 నిమిషాలు ఇంటరప్షన్ అయింది. రెండు గంటల పద్దెనిమిది నిమిషాలు మీరు మాట్లాడారు.

ఉ.10.10

Yes. . As the Leader of the Opposition you can go beyond the scope of the B.A.C. I allowed the Leader of the Opposition. That is how the spirit of the House continues. ఆ పద్ధతిలో చేశారు. When the Leader of the House is on his legs it is binding on the Members and it is the duty of the Members to allow him to complete. After he completes if you have anything objectionable you will be given chance. That is why, Devender Goud garu, you have been given chance. మీరు క్లారిఫై చేశారు.నిన్న మీరు మాట్లాడినది, పత్రికలలో వచ్చింది, ముఖ్యమంత్రిగా చెప్పారని అన్నారు. దాని మీద మీరుమాట్లాడారు. వారూ మాట్లాడారు. ఇప్పుడు దాని మీద ప్రభుత్వాన్ని నిలదీస్తారా, ఏమి చేస్తారు? అది మీ ఇష్టం. ప్రభుత్వం ఏమి చెబుతుందో అది వారి ఇష్టం. కానీ నా బాధ్యత మాత్రం ఈ లిస్టెడ్ అజెండా సమయం ప్రకారంగా పూర్తి చేయాలి. I leave it because ultimately, the Opposition will, definitely, have its say. There is no second opinion on that.

SRI CH. RAJESWARA RAO: Sir, one thing.

MR. SPEAKER: Let me complete Rajeswara Rao garu. You are a senior-most Member. I will allow you later. I will look forward for your advice. But, at the same time, today being the second day I once again appeal to the entire House that we have a very long Session. There is a very long listed agenda. There is a very heavy agenda.ఒక్కసారి బి.ఏ.సిలో తీసుకొన్న నిర్ణయాలు వివరిస్తాను. మీముందు ఉంచుతాను. క్వశ్చనవర్ 8.30 నుండి 9.30 వరకూ కావాలి. ఈ సమయాన్ని ప్రపోర్షనేట్‌గా 10 ప్రశ్నలకు రెండు సప్లిమెంటరీస్‌ను అలౌ చేస్తాము ఏ పార్టీవారికయినా. Which we have told in the B.A.C. రెండవది, All the questions should be completed before 9.30 A.M.కొన్ని కారణాల వల్ల ప్రశ్నలుమిగిలితే సింగిల్ సప్లిమెంటరీతో మిగతా ప్రశ్నలు

పూర్తి చేయాలి. The postponed questions and the Short Notice Questions will be taken up after 10.15 A.M. The adjournment Motions will be taken up after the Question-Hourఅనే సూచనకు అంగీకరించలేదు. అది నేను అలా చేస్తున్నాను. అడ్జర్న్‌మెంట్ మోషన్ మొదలే అలా చేస్తున్నాను. I have allowed it. Presentation of Petitions will be from 10.35 A.M to 10.45 A.M. If you have Petitions you will have time for them. On Rule 304 one person will be allowed to speak. మంత్రిగారు సమాధానం ఇచ్చిన తరువాత ప్రతి ఒక పార్టీ క్లారిఫికేషన్ తీసుకుంటారు. They will seek clarification on that. Ministers will make statements under Rule 74 and the Members will seek clarifications.దానిలో కొన్ని అంశాలు మీరు లేవనెత్తవచ్చు. The Ministers will give replies and the Members will be clarified. దానిలో ఐదుగురు సిగ్నిటరీస్ ఉంటారు. Time will be adjusted to each Party proportionate to their strength. సంఖ్యనుబట్టే కాకుండా, I said. For going by the spirit of House yesterday was an example. Zero-Hour will be taken up for 15 minutes from 10.15 A.M to 10.30 A.M. ఈ విధమైన నిర్ణయాలను అందరూ ఒప్పుకున్నారు. మీ మీ అభిప్రాయాలు చెప్పారు. అపోజిషన్‌పార్టీకి ఎక్కువ సమయం కావాలన్నారు. Yes. We will try to go by that. నిన్న కాక మొన్ననే మనం ఆ నిర్ణయం తీసుకున్నాము. నిన్న మొదటి రోజు. ఈ రోజు రెండవ రోజు. రెండవ రోజే ఈ సిట్యుయేషన్‌లో ఉంటే Then it will be very difficult for us to continue for the next 40 days. The Chief Minister has, also, referred to that matter of B.A.C. వారికి మాట్లాడే అవకాశం ఎందుకు ఇచ్చారని మీరంటున్నారు. On that particular reference in the course of it he must have referred to yesterday's incident. He must be referring to some other incident. Yes. He must have referred to the yesterday's incident. I am not disputing that. Even when you speak in the broader context you try to bring the incident. You quote the incident that has been allowed. గతంలోకూడా అలా చేశాము. To the best possible ability and keeping the time factor in view I tried to enlightened the House. Kindly understand and co-operate. I request all the Members to kindly co-operate. నాకు ఉన్న కొంచెం అనుభవాన్ని మీరు తీసుకున్న నిర్ణయాన్ని సభ ముందు పెడుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, ఈరోజు ఈ చర్చ సందర్భంగా, ముఖ్యంగా తమరు ఇచ్చిన వివరణ తరువాత ఒక విచిత్రమైన, ఒక ప్రత్యేకమైన, మనందరం అర్థం చేసుకోవలసిన అనుభవం మనకు దొరికింది. కౌల్ అండ్ షక్‌దర్ కానివ్వండి, మన రూల్స్ కానివ్వండి, పార్లమెంటరీ ప్రాక్టీసెస్ కానివ్వండి ఇవన్నీ కూడా మౌలిక సిద్ధాంతాలకి , శాసనసభలో అధ్యక్షులు, గౌరవ సభ్యులు, ముఖ్యమంత్రితోసహా అనుసరించవలసిన విధానాలు, నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. పదే పదే మేము దృష్టిలో పెట్టుకుంటాము. చాలా సందర్భాల్లో ఆయా కీలకమైన పరిస్థితులవల్ల వ్యక్తుల చైతన్యాన్నిబట్టి కొన్ని సమస్యలు అప్పటికప్పుడు ఉత్పన్నమవుతాయి. వాటిని ఇదివరకు ఉన్న నిబంధనలను దృష్టిలో పెట్టుకొని ,అనుభవ జ్ఞులైన స్పీకర్‌గారు వాటిని అనువర్తింప చేసి తమ స్వంత చొరవతో, తమ సొంత అభిప్రాయాలు జొప్పించి ఒక నూతన ఒరవడితో సభను నడిపించారు. గతంలో వున్నటువంటి అనేక స్పీకర్ రూలింగ్స్ కోవలో చేరాలని ,చేరుతున్నారని గంపెడు ఆశతో ఉన్నవాడిని నేను. ఈ రోజు, నిన్న చర్చ ఎంతో వాడిగా, వేడిగా జరిగింది. సహజమే. మేము అంతా అనుభవించాము. వారూ అనుభవించారు. తమ అనుభవం దృష్టిలో పెట్టుకుంటే చాలా సహనంతో కంట్రోల్ చేయగలుగుతున్నారు. ఈ రోజు ఆ సందర్భంలో ప్రశ్న వచ్చినప్పుడు దళితులకు, దళిత శాసనసభ్యులకు మా పార్టీవారికి సమస్య వచ్చినప్పుడు మేము గట్టిగా పట్టుబట్టి ప్రభుత్వంతో సమాధానం తీసుకోవాలని ఆక్రమణలోని దళిత భూములు అప్పగించాలని, దళిత నాయకుడు, దళిత శాసనసభ్యులకు న్యాయం జరగాలని గట్టిగా

పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసిన విషయం ఒక ప్రత్యేకమైన ఘటన. దానిని తమరు హ్యాండిల్ చేశారు. సంతోషం. మేము బయటకు వెళ్లిన తరువాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష సభ్యులందరూ బయటకు వెళ్లిన తరువాత, సామాన్యంగా జరిగేదేమంటే, రెండవ ప్రశ్న చేపట్టిన తరువాత అది చూసుకొని అంటే పర్దా చాటు నుండి చూసుకొనో, ఇప్పుడయితే బయట టి.వి.లో చూసుకొని రెండవ ప్రశ్నకు వస్తాము. అయితే ఇక్కడ రెండవ ప్రశ్న రాకుండానే మొదటి ప్రశ్నకు సంబంధించి సమాచారం వచ్చిన తరువాత మేము వాకౌట్ చేసిన తరువాత సబ్జక్ట్ క్లోజ్ అయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని నిన్నటి గవర్నర్ ప్రశ్నకు జరిగిన చర్చకు సంబంధించి వారి అభిప్రాయం మరొకసారి పునశ్చరణ చేయడానికి అలా చెప్పి ఉంటారు. నాకు అభ్యంతరం లేదు. కానీ గౌరవ స్పీకర్‌గారు నిన్నటి సందర్భం చూశారు. ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయం చూశారు. మేము వాకౌట్ చేశాము. చూశారు. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందరికి అభిప్రాయాలు ఉంటాయి. వాటిని వినవలసినదే. నిన్నటి వేడి, వాడి చర్చ మేముకూడా వినాలి కదా. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రశ్నోత్తరాల సమయం తరువాత స్పీకర్‌గారి అనుమతితో వారు ఎప్పుడయినా మాట్లాడాలని నిలబడితే మేమంతా కూర్చోవలసినదే. అలాగే స్పీకర్‌గారిపట్ల మాకు గౌరవం ఉంది. ముఖ్యంగా సభా నాయకులుగా ముఖ్యమంత్రిగారు మాట్లాడితే, కాంగ్రెస్ నాయకులే కాదు, మొత్తం శాసనసభలో ఉన్న సభ్యులందరూ, అందరు నాయకులు వారు చెప్పేది ప్రతిదీ తప్పకుండా వినవలసిన అవసరం ఉంది.
ఉ.10.20

కాని గౌరవ ముఖ్యమంత్రి గారు, మరి వారి ఆలోచన ఏ విధంగా ఉందో, ఎందుకు అలా తొందరపడవలసి వచ్చిందో, ప్రధాన ప్రతిపక్షం బయటకు వాకవుట్ చేశాక నిన్నటి విషయానికి సంబంధించి, అందులోనూ మా ప్రతిపక్షానికి సంబంధించిన విషయం పై వివరణ ఇవ్వడానికి సమయాన్ని ఎన్నుకున్నారు. వారి సమయాన్ని మీరు వెంటనే ఆమోదించారు.

నేను సగౌరవంగా మనవి చేస్తున్నాను. స్పీకరు గారు ఈ సభకు సర్వసత్తాక అధికారిగా ఉన్నవారు. ముఖ్యమంత్రి గారిని దయచేసి ప్రశ్నోత్తరాల తర్వాత, వీలుంటే నోటీసు ఇచ్చి, అవసరమైతే మాట్లాడండి అని చెప్పి వారించగలిగే శక్తి, సామర్థ్యం కలిగివున్నవారని మనవి చేస్తున్నాను. వారించడం అంటే అగౌరవపరచడం కానే కాదు. వారి ఉద్దేశ్యాన్ని క్లారిఫై చేయడానికి, వారి అభిప్రాయం అందరి చెవులలో పడటానికి, వారి ప్రయత్నం మొత్తం సభకు అర్థం కావడానికి. ఆ విధంగా అందరికీ ఉపయోగపడే విధంగా గౌరవ స్పీకరు గారు వారికి సలహా ఇచ్చి వుంటే, వారు దానిని గౌరవించి వుంటే ఇప్పుడింత చర్చ వచ్చేది కాదు. ఎందుకు తొందరపడి ముఖ్యమంత్రి గారు నిలబడి చెప్పాల్సి వచ్చింది?

అధ్యక్షా, నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఎవరిపైన, ఎలాంటి నింద వేయడానికి కాదు. సగౌరవంగా సాంప్రదాయాల సారాంశాన్ని, నేను 26-27 ఏళ్ల నుంచి కళ్లారా చూసిన సాంప్రదాయాల్ని మరొకసారి సభ దృష్టికి తీసుకువచ్చి, అందరినీ వేడుకుంటున్నాను. సాంప్రదాయాల్ని, నిబంధనల్నీ మనం పాటిద్దాము. ఒకరిని ఒకరు అర్థం చేసుకుందాము. ఒకరి ఉద్దేశ్యాలని మరొకరం అర్థం చేసుకుంటేనే కదా సమాధానం చెప్పగలిగేది. అందుకొరకే ఈ నాటి అనుభవం మనకు చెప్పేది, దయచేసి శాసనసభ నిబంధనలు, కౌల్ అండ్ షక్ధర్ నిబంధనలు, రూల్సు, ముఖ్యంగా స్పీకరు గారు ఎప్పటికప్పుడు ఇచ్చే నిర్ణయాలు మనకు శిరోధార్యం కాబట్టే, తమ అనుమతి లభించాకనే మాట్లాడదామని నిలబడ్డాను. రెండు మూడు సార్లు మాట్లాడటానికి ప్రయత్నించినా, మీరు చెప్పేరు కాబట్టి కూర్చుని, ఇప్పుడు మీ అనుమతితో మాట్లాడుతూ, ఈ

చర్చల సారాంశాన్ని, అనుభవాన్ని అందరం అర్థం చేసుకుని, శిరసావహించవలసిన కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా.

MR. SPEAKER: The House is very well enlightened. We will leave it here. సందర్భాన్ని బట్టి మాట్లాడండి. మీరందరూ వివరణ ఇచ్చారు. We will leave it here. No more. We will have Tea break for ten minutes.

(The House is adjourned at 10.24 A.M for Tea break.)

( టీ విరామానంతరం శాసనసభ తిరిగి ఉ . 10 . 36 లకు ప్రారంభమయింది )
( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

డా . ఎన్ జనార్థన రెడ్డి : అధ్యక్షా, మినిస్టర్సు ఎవ్వరూ లేరు . ఒక్క రోశయ్యగారు పరుగెత్తుకుంటూ వచ్చారు . వెనుక వెంకటేశ్వర రావుగారు వస్తున్నారు .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, నా మీద జనార్థన రెడ్డిగారికి ఉన్న ప్రేమ, అభిమానానికి ధన్యవాదాలు . పరుగెత్తుకు రాలేదు . సభ బెల్ మ్రోగింది, రావాలి కాబట్టి మంత్రిగా ఉన్నాను కాబట్టి వచ్చాను మంత్రులు సభలో లేరు అనే మాట న్యాయం కాదు .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

MR.SPEAKER: Except the postponed questions listed under Sl.Nos.13 (7030), 14 (6922), 15 (7406), 17 (7324) and 18 (6995), the rest of the questions are deemed to have been answered. Now we will take up Zero Hour.

డా ఎన్ జనార్థన రెడ్డి : సార్ ఈ ప్రశ్నలు డీమ్డ్ టు బి ఆన్సరా లేక పోస్ట్‌పోన్ చేశారా ?

MR.SPEAKER: Some are postponed and some are deemed to have been answered.

## జీరో అవర్

శ్రీ కె . మోహన రావు (పాతపట్నం) : అధ్యక్షా, మా శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గంలో రు . 2 . 5 కోట్లతో ప్రభుత్వం కొత్తగా 50 పడకల హాస్పిటల్ నిర్మాణం చేసింది . ఈ హాస్పిటల్‌కు ఇప్పటివరకు ఇద్దరే డాక్టర్లు ఉన్నారు . డాక్టర్లు వస్తున్నారు పోతున్నారు , ఉన్న డాక్టరు కూడా అనెస్టటిస్టు మాత్రమే . అది మారుమూల వెనుకబడిన ప్రాంతం, దళిత, గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతం, సరైన వైద్య సహాయం అందక అక్కడి ప్రజలంతా చాలా ఇబ్బందులు పడుతున్నారు . దయచేసి ఆరోగ్యశాఖ మంత్రిగారు డాక్టర్లను పోస్ట్ చేయాలని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ కె . రోశయ్య : సార్, నోట్ చేసుకున్నాను . తగిన చర్య తీసుకుంటాను.

ఉ.10.40

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) ః  అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఇరిగేషన్ శాఖకు సంబంధించింది, ఆ మంత్రి గారు లేరు.  ప్రభుత్వానికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, మా నల్గొండ జిల్లాకు సంబంధించి వర్షాలు పూర్తి స్థాయిలో పడలేదు, అలాగని పడకుండానూ లేదు.  త్రిశంకు స్వర్గంలో వున్నాము. ఎస్.ఎల్.బి.సి. ద్వారా 92 చెరువులను నింపాల్సి వుండగా నింపలేదు.  అందువల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.  ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు.  ఎ.ఎం.ఆర్. ప్రాజక్టుకు సంబంధించిన కాల్వల వివరాలు కాని, నాగార్జునసాగర్ ప్రాజక్ట్‌కు సంబంధించి తెగిపోయిన కాల్వలు, సాగు విస్తీర్ణం కాని, లిఫ్ట్ ఇరిగేషనుకు సంబంధించి రైతాంగం ఎదుర్కొంటున్న సాగు విస్తీర్ణం వివరాలు కాని, అధికారులను రెగ్యులేట్ చేసి, వారి నుంచి వివరాలను తెప్పించుకున్నట్లయితే కొంతైనా మేలు జరుగుతుంది.  మేము పదే పదే డి.ఆర్.సి. మీటింగ్‌లో చెబుతున్నాము. ఇక్కడ మా జిల్లా మంత్రి గారూ లేరు, మా జిల్లా ఇంచార్జ్ మంత్రి గారూ లేరు.

ఇది రైతు రాజ్యం, హరిత విప్లవమంటున్నాము.  మరొక వైపు చూస్తే వ్యవసాయోత్పత్తి రేటు 0.13 శాతానికి పడిపోయింది.  మనం ఆ పరిస్థితులలో వున్నాము.  అందువల్ల నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ఎ.ఎం.ఆర్. ప్రాజక్టు క్రింద వున్న 92 చెరువులను నింపాలని.  అందువల్ల మూసీకి కూడా కొంత వాటర్ వస్తుంది.  అట్లానే నాగార్జునసాగర్ ప్రాజక్ట్‌కు సంబంధించి తెగిపోయిన కాల్వలను రిపేర్ చేయాలని, మొత్తం సాగు భూమిని రెగ్యులేట్ చేయమని అధికారులకు డైరక్షన్ ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః  సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రి గారికి, అధికారులకు తెలియజేస్తాను.

శ్రీ కె.ప్రతాపరెడ్డి (చేర్యాల) ః అధ్యక్షా, 1998లో జి.ఒ. 107 ద్వారా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ చెర్యాలలో  మంజూరైంది.  6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ విద్యార్థులను అందులో అడ్మిట్ చేసుకోవలసి వుండగా, 400 మంది మంజూరైన విద్యార్థుల సంఖ్యతో 10 సెక్షన్లతో పాఠశాల తరగతులు 1999లో ప్రారంభించబడింది.  అప్పటి నుంచి ఇప్పటి వరకూ భవన వసతి లేక అదే విధంగా కొనసాగుతోంది. చాలా మంది విద్యార్థులు అడ్మిషన్లకు నోచుకోలేదు.  400 మంది విద్యార్థుల సంఖ్య మంజూరు చేయబడినప్పటికీ, 10 తరగతులు మంజూరు చేయబడినప్పటికీ, 267 మంది విద్యార్థులతో 7 సెక్షన్లను మాత్రమే నడిపిస్తున్నారు.  2005వ సంవత్సరంలో నేను కొంత చొరవ తీసుకుని, దాదాపు 6 ఎకరాల స్థలాన్ని ఖరీదు చేసి ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది.  అప్పటి నుంచి ఇప్పటి వరకూ భవన నిర్మాణం ప్రారంభం కాలేదు.  భవన నిర్మాణం కోసం రు.2 కోట్లు కూడా మంజూరయ్యాయి.  సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు 11-01-06 నాడు చెర్యాల వచ్చి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.

కాని దాదాపు సంవత్సర కాలం గడచినప్పటికీ, నేటి వరకూ భవన నిర్మాణానికి సంబంధించి ఎటువంటి చర్యలూ తీసుకోలేదు, టెండర్లను పిలవ లేదు, పనులను ప్రారంభించ లేదు.  అందువల్ల ఎస్.సి./ఎస్.టి. పిల్లలు చదువుకోడానికి ముందుకు వస్తున్నప్పటికీ, సరియైన భవన వసతి లేకపోవడం వల్ల ఆ పిల్లలను అడ్మిట్ చేసుకోలేక, 267 మంది పిల్లలతో, 7 సెక్షన్లతోనే తరగతులను నడిపిస్తున్నారు.  అదే విధంగా ఇంటర్మీడియట్ తరగతులలు కూడా 1999వ సంవత్సరంలోనే మంజూరైనప్పటికీ నేటి వరకూ తరగతులు మొదలు పెట్టనే

లేదు. కాబట్టి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేది, వెంటనే టెండర్లను పిలిచి, పనులను ప్రారంభించి, త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను. ఈ విద్యా సంవత్సరంలో అంటే, 2007-08 విద్యా సంవత్సరంలోనే ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభించాలని కోరుతున్నాను. చాలా జిల్లాలలో, ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలో ఎస్.సి. సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ నిర్మాణపు పనులు మొదలు పెట్టలేదు కాబట్టి వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వర రావు : సర్, నోట్ చేసుకున్నాను, తగు చర్య తీసుకుంటాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికి సంబంధించినది. అన్ని రాజకీయ పార్టీలూ హుస్నాబాదు పట్టణాన్ని దిగ్బంధనం చేస్తున్నారు. అక్కడ వుండే ఆర్.టి.సి. బస్ డిపోను ఎత్తివేసారు. డిపోను పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని, 24 గంటల పాటు హుస్నాబాదు పట్టణాన్ని దిగ్బంధనం చేసి ఆందోళన చేస్తున్నారు. హుస్నాబాదు చాలా వెనుకబడిన ప్రాంతం. కరీంనగర్, హన్మకొండ, సిద్ధిపేట, హుజూరాబాదు పట్టణాలకు సంబంధించి 40 కిలో మీటర్ల ప్రాంతం, 40 తాండాలు, 100 గ్రామాలతో కూడిన కూడలి. ఆ ప్రాంతం ఎటువంటి రవాణా సౌకర్యాలకూ నోచుకోనందువల్ల అనేక సంవత్సరాలుగా ఆ ప్రాంత ప్రజలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, అక్కడ ఆర్.టి.సి. డిపోను ఏర్పాటు చేయడం జరిగింది.

31 డిసెంబరు నాడు ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా ఆ డిపోను మూసివేయడం జరిగింది. అందుకు నిరసనగా చాలా ఆందోళనలు చేయడం జరిగింది, ముఖ్యమంత్రి గారి దృష్టికి, ట్రాన్స్‌పోర్ట్ మినిస్టరు గారి దృష్టికీ, సి.ఎం.డి. గారి దృష్టికీ తీసుకురావడం జరిగింది. ఇప్పుడు మాత్రం నామ మాత్రంగా 16 బస్సులను నడుపుతున్నారు.. పూర్తి స్థాయిలో డిపోను నిర్వహించకపోవడం వల్ల విద్యార్థులకు కళాశాలలకు వెళ్లడానికి ఇబ్బందవుతోంది, వికలాంగులకు, అన్ని తరగతుల ప్రజలకూ రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది అవుతోంది. ఆ ప్రాంత ప్రజల ఆందోళనను, ఆవేదనను, ప్రభుత్వం దృష్టిలో వుంచుకుని, పూర్తి స్థాయిలో హుస్నాబాదులో డిపోను పునరుద్ధరించాలని కోరుతున్నాము. తమరి ద్వారా ప్రభుత్వానికి ఒక లేఖను పంపిస్తున్నాము. తమరు కూడా హుస్నాబాదులో పూర్తి స్థాయిలో డిపోను తెరిపించేందుకు కృషి చేయాలని కోరుతున్నాను. దీనిని దయచేసి మిగిలిన అన్ని డిపోలతో ముడి పెట్టవద్దని కోరుతున్నాను. ఆర్.టి.సి. నష్టాలలో వుందనే నెపంతో దీనిని ఎత్తివేయడం కరెక్ట్ కాదు. ఆ ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం, రవాణా సౌకర్యానికి నోచుకోకుండా వుంది కాబట్టి అక్కడ పూర్తి స్థాయిలో డిపోను తెరిపించే విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సర్, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత అధికారులకు చర్యల కోసం పంపించడం జరుగుతుంది.

جناب سیّد احمد پاشاہ قادری۔ محترم اسپیکر صاحب میں الکٹرسٹی کے تعلق سے کہنا چاہتا ہوں کہ طلباء کے امتحانات کا زمانہ ہے۔ طلباء کو لائٹ بند ہو جانے کی وجہہ سے کافی دشواریوں کا سامنا کرنا پڑ رہا ہے۔ چھ چھ گھنٹے شہر میں لائٹ بند ہو جارہی ہے جس کی وجہہ سے لوگ اور طلباء کافی پریشان ہیں۔ الکٹرسٹی کے عہدیدار غیر قانونی طور پر میٹرس کو برقی پول پر لگا رہے ہیں۔ الکٹرسٹی قانون کے مطابق گھر میں ایک میٹر لگانا چاہیئے۔ برقی میٹروں کو کھمبوں پر نہ لگانے کا ہمیں مسٹر روشیا صاحب کی جانب سے تیقن ملا تھا۔ میٹرس پول پر لگانے کی وجہہ سے لوگوں کو کافی لائیکے بلس موصول ہو رہے ہیں۔ غیر ضروری لائٹ کے کنکشنس کٹ کردیئے جارہے ہیں۔ برقی بقایہ جات کے تعلق سے ہمارے فلور لیڈرس کی جانب سے چیف منسٹر کو ایک یادداشت پیش کی گئی تھی کہ پرانے شہر کے لوگ جو لائیٹ کے بقایہ جات دینے ہیں اُن کو معاف کردیا جائے۔ لائیٹ میں Break Down ہونے کی وجہہ سے پانی کو پمپ کرنے میں کافی دشواری ہو رہی ہے۔ برقی منقطع ہونے کی وجہہ سے پانی کی سپلائی میں کافی دشواریاں پیش آرہی ہیں اور لوگوں کو برابر پانی نہیں مل رہا ہے۔ حکومت کی جانب سے شہر میں 24 گھنٹے برقی سربراہ کرنے کا وعدہ کیا گیا تھا لیکن 12 گھنٹے بھی برقی سربراہ نہیں کی جارہی ہے۔ جس طریقہ سے کسانوں کے برقی بقایہ جات کو معاف کردیا گیا اُسی طریقہ سے پرانے شہر کے لوگوں کے برقی بقایہ جات بھی معاف کردیئے جائیں۔ ویجلنس والوں کی جانب سے غیر ضروری جھوٹے مقدمات درج کرتے ہوئے مرد و خواتین کی گرفتاری عمل میں لائی جارہی ہے۔ ویجلنس عہدیدار مرد حضرات کی عدم موجودگی میں عورتوں سے جبراً دستخط لے کر ہزاروں روپے جرمانے عائد کر رہے ہیں اور پولیس کی جانب سے لوگوں کی گرفتاریاں عمل میں لائی جارہی ہیں۔ ایم۔آئی۔ایم۔ کے ورکرس اور اس پارٹی سے تعلق رکھنے والے کونسلروں پر بھی مقدمات درج کئے جارہے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ برقی سربراہی پر خصوصی توجہہ دینے کی ضرورت ہے اور حیدرآباد میں 24 گھنٹے بغیر کسی وقفہ کے برقی کی سربراہی عمل میں لائی جائے۔ پرانے شہر کے لوگ جو برقی کے بقایہ جات دینے ہیں اُن کو معاف کردیا جائے اور برقی میٹروں کی جو تنصیب کھمبوں پر ہو رہی ہے اُس کو روکا جائے اور قانون کے مطابق کام کریں۔

...

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సర్, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.శశిధర్ రెడ్డి (మెదక్) : స్పీకర్ సర్, నేను ప్రస్తావించబోయే అంశం హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖకు సంబంధించింది, మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఇది 1104 మండలాలకు సంబంధించిన ఇష్యూ. రాష్ట్ర వ్యాప్తంగా వున్న అనేక ప్రైవేటు, డిగ్రీ మరియు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇ.బి.సి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఈ ప్రభుత్వానికి వుందా అని అడుగుతున్నాను.

చాలా మంది విద్యార్థులు మండల కేంద్రాలు, తాలూకా కేంద్రాలలో వున్న తమ జూనియర్, డిగ్రీ కళాశాలలకు ఉదయం 8.00 గంటలకల్లా రావాలంటే, వారు వారి గ్రామాలలో ఇంకా ఉదయమే ప్రారంభమవ్వాలి. అంత ఉదయాన్నే అక్కడ బయలుదేరాలంటే, వంటలు కావు. విద్యార్థులలో చాలా మంది రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే. అందువల్ల వారు ఉదయం కళాశాలకు వచ్చి, మళ్లీ లంచ్ టైమ్‌లో ఇంటికి వెళ్లి భోజనం చేసి తిరిగి కళాశాలకు రావాలంటే చాలా కష్టమవుతోంది కాబట్టి, తమరికి నేను ఒక సూచన

ఇవ్వదలచుకున్నాను. అటువంటి విద్యార్థులను సంబంధిత తాలూకా లేక మండల కేంద్రాలకు అటాచ్ చేస్తే అటెండెన్స్ పెరుగుతుంది, లంచ్ టైమ్‌లో వెనుకకు వెళ్లి తిరిగి రావడంలో కాలహరణం జరుగదు. లంచ్ కోసం ఇంటికి వెళ్లి రావాలంటే చాలా లేటయి ఇబ్బంది అవుతోంది.
ఉ. 10.50

దీన్ని దృష్టిలో వుంచుకొని, యిప్పుడు యిస్తున్న స్కాలర్‌షిప్స్ సరిపోవడం లేదు కనుక మండల్ హెడ్ క్వార్టర్స్‌లో, తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో వున్న గవర్నమెంట్ యస్‌సి, బిసి హాస్టల్స్‌కు ఎటాచ్ చేసి మిడ్ డే మీల్స్ పథకాన్ని ప్రారంభిస్తే విద్యార్థుల అటెండెన్స్‌తోబాటు , వారి చదువుకునే అవకాకాశాలు కూడా మెరుగ్గా వుంటాయనే విషయం తెలియజేస్తున్నాను. సభలో వున్న మంత్రిగారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: ఎవరు సమాధానం చెప్పినా జాయింట్ రెస్పాన్సిబిలిటీ వుంటుంది.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: నోట్ చేసుకున్నాను. ఆయన అడిగిన దానికి పూర్తి సమాచారం పంపిస్తున్నాను.

శ్రీమతి యస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత రైతులు స్వయంకృషితో పైకి రావాలని కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. రాజశేఖర రెడ్డి కూడా రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రయత్నంలో భాగంగా రైతులకు ఉచిత విద్యుత్, భూమి లేని నిరుపేదలకు భూములు యివ్వడం, సాగుకోసం ఆర్థిక సహాయం చేయడం జరుగుతోంది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం వాటిల్లితే నష్టపరిహారం చెల్లిస్తున్నారు. అన్ని విధాలా రైతులను ఆదుకోవడం జరుగుతోంది. నిరుపేద రైతులు మెట్టపైరు వేసుకుని నష్టపోతే ఖచ్చితంగా యిన్సూరెన్స్ కట్టాలని అంటున్నారు. ఇన్సూరెన్స్ చేసే పరిస్థితి రైతులకు వుండదు కాబట్టి సంబంధిత మంత్రిగారు వారికి తప్పక న్యాయం చేయాలని కోరుతున్నాను.
అధ్యక్షా, వ్యవసాయశాఖ మంత్రిగారు సభలో లేరు.

మిస్టర్ స్పీకర్: రెవిన్యూ మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, ఇది హైయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి సంబంధించిన విషయం . గత ఐదారు సార్లుగా ఈ సమస్యను గురించి ప్రస్తావించడం జరుగుతోంది కానీ సమస్య సమస్యగానే వుంటూ పరిష్కారం మాత్రం దొరకడం లేదు. ఇప్పటికైనా మంత్రిగారు స్పష్టమైన హామీ యివ్వాలని కోరుతున్నాను. నర్సపూర్ నియోజకవర్గంలో ని తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో , ఉర్దూ మీడియంలో ప్రజలు తమ పిల్లలను చదివించుకోవాలనే మంచి వుద్దేశంతో ప్రభుత్వం 2000 సంవత్సరంలో ఉర్దూ జూనియర్ కాలేజ్ శాంక్షన్ చేసింది. కానీ యిప్పటికీ ఒక్క లెక్చరర్ పోస్ట్ శాంక్షన్ కాలేదు. మంత్రిగారి దృష్టికి, కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లినా ఈ సమస్య పరిష్కారం కావడంలేదు. అక్కడి విద్యార్థుల పేరెంట్స్ కమిటీగా ఫార్మ్

అయి డొనేషన్స్ కలెక్ట్ చేసుకొని గత ఏడు సంవత్సరాలుగా ఆ కాలేజ్‌ని రన్ చేస్తున్నారు. ప్రస్తుతం డొనేషన్స్ రూపంగా డబ్బు కలెక్ట్ చేసి కాలేజ్ నడిపే పరిస్థితి లేదు. కంట్రాక్ట్ లెక్చరర్స్ శాలరీ ఎప్పుడిస్తారో, యివ్వరో తెలియని పరిస్థితుల్లో వారు కాలేజ్‌కి రావడం లేదు. ఆడపిల్లలు కాలేజ్ మానడంవల్ల డ్రాప్ అవుట్స్ ఎక్కువగా వున్నాయి. రిజల్ట్స్ కూడా పూర్‌గా వున్నాయి. ఈ ప్రభుత్వం కూడా విద్యపైన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందున వెంటనే ఈ కాలేజ్‌లో లెక్చరర్స్‌ను ఎపాయింట్ చేయవలసిందిగా , మీ ద్వారా మంత్రిగారిని స్పష్టమైన హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: ఈసంవత్సరం ఎకాడమిక్ యియర్ అయిపోయింది. వచ్చే ఎకాడమిక్ యియర్ నుండి గౌరవ సభ్యులు అడిగిన విషయంలో తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

## అర్జీ సమర్పణ

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, పిటిషన్ సమర్పించడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్: ఈరోజు నేను పిటిషన్స్ ఎలౌ చేస్తున్నాను. ప్రాపర్ ఫార్మ్‌లో రండి. హౌస్ ముందుకు ఏపద్ధతిలో తీసుకురావాలనే దానికి ఒక ప్రొసీజర్ వుంది. ఆ ప్రొసీజర్‌లో రండి. ఒక్కలైన్‌లో మెన్షన్ చేయండి.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మెట్‌పల్లి రైల్వే లైన్ వయా కరీంనగర్, నిజామాబాద్ రైల్వేలైన్ మోర్తాడ్, కమ్మరపల్లి కలుపుకొని వేయవలసిందిగా గతంలో తమరు, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా లేఖలు వ్రాశారు. బడ్జెట్‌లో వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

( పిటిషన్ గౌరవ సభాపతికి సమర్పించడం జరిగింది. )

## గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై - చర్చ (కొనసాగింపు) ( రెండవ రోజు )

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు టిఆర్‌యస్ వారికి అవకాశం యిస్తున్నాను. 30 నుండి 35 నిమిషాల్లో కంప్లీట్ చేయండి. పద్మ దేవేందర్ రెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీమతి యం . పద్మ దేవేందర్ రెడ్డి (రామాయంపేట): అధ్యక్షా, త్వరగానే ముగిస్తాను. మధ్యలో ' పూర్తి చేయండి, పూర్తి చేయండి' అనకండి అధ్యక్షా. కొంచెం డిస్టర్బ్ అవుతాను.

మిస్టర్ స్పీకర్: 35 నిముషాల తరువాత స్టాప్ చేస్తానంటే మధ్యలో యింటర్‌వీన్ కాను. 30 నిముషాల తరువాత వన్ రిమైండర్, ఓకె?

శ్రీమతి యం . పద్మ దేవేందర్ రెడ్డి: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం పై మాట్లాడడానికి నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తెలంగాణా ప్రజల మనోభావాలతో నిమిత్తం లేకుండా మూడున్నర కోట్ల తెలంగాణా ప్రజలను రెచ్చగొట్టే విధంగా , తెలంగాణా ఆస్తిత్వం కోల్పోయే విధంగా గవర్నర్ గారి ప్రసంగం మొదటి పేరాలోనే చెప్పబడింది. హిందీ భాష మాట్లాడేవారు ఎనిమిది రాష్ట్రాలలో వున్నా ఫరవాలేదు. తెలుగు భాష మాట్లాడే వారందరిని ఒక రాష్ట్రం క్రిందికి తెచ్చి మేము చాలా గొప్ప పని చేశాము అని ఈ ప్రసంగం ద్వారా మీరు గవర్నర్ గారితో చెప్పించడం జరిగింది. ఇది గాంధీ భవన్‌లో కూర్చుని చదవడానికి, ప్రసంగించడానికి మాత్రమే బాగుంటుంది. శాసనసభలో ఒక ప్రాంతం వారిని రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం దారుణమైన విషయమని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గవర్నర్ గారి ప్రసంగంలో దేశ స్వాతంత్ర్యం గురించి చెప్పారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు అవుతోందని వారితో చెప్పించడం జరిగింది. మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు అవుతోందని చెప్పిన గవర్నర్ గారికి మనం చట్టాలు, శాసనాలు చేసుకునే చట్టసభ వున్న ప్రాంతానికి ఒక సంవత్సరం ఆలశ్యంగా స్వాతంత్ర్యం వచ్చిందనే విషయం గమనంలోకి రాకపోవడం దురదృష్టకరం . ఈ శాసనసభ జరిగే తెలంగాణా ప్రాంతానికి 1948లో స్వాతంత్ర్యం వచ్చింది. ఆ విషయం వారు గమనించకపోవడం చాలా బాధాకరం . ఈ స్వాతంత్ర్య పవనాలను మనం గత 60 సంవత్సరాలుగా పీల్చుకుంటున్నా , గత 50 సంవత్సరాలుగా తెలంగాణా ఆంధ్ర రాష్ట్రంలో విలవిల్లాడుతోంది. ముఖ్యంగా తెలంగాణా ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని సహజవనరులతో, సహజ సంపదలతో అలరారుతున్న సశ్యశ్యామలమైన తెలంగాణాను దోచుకునే ఆలోచనతో , సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసిన నాటినుండి గత 50 సంవత్సరాలుగా కుతంత్రం నిరంతరంగా కొనసాగుతోంది. అన్ని రంగాలలో ఆంధ్ర పాలకులు తీవ్ర వివక్ష కనబరుస్తూ తెలంగాణాను వెనకబాటుతనానికి గురి చేస్తూ ఆంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోంది. 1857లో జరిగిన తిరుగుబాటు, అప్పుడు జరిగిన స్వాతంత్ర్య పోరాట సమరం గుర్తుంది గాని, అదే విషయంలో, అదే సారూప్యంతో 1969లో జరిగిన తెలంగాణా ఉద్యమం గుర్తు లేకపోవడం శోచనీయం అధ్యక్షా. తెలంగాణాను ఆంధ్ర ప్రాంతంతో కలిపినప్పుడు ఎన్ని ఒప్పందాలు, ఎన్ని హామీలు, ఎన్ని రక్షణలు? అవన్నీ ఎక్కడికి పోయాయి? ఏవో కాకి లెక్కలు చూపుతున్నారు. తెలంగాణాకు ఎక్కడా రక్షణ లేకుండా పోయింది అధ్యక్షా. తెలంగాణా తన ఆస్థిత్వం కోల్పోయే పరిస్థితి వస్తూ వుంటే , తెలంగాణా ప్రజల పుండు మీద కారం చల్లినట్లుగా గవర్నర్‌తో ఈ ప్రసంగం ద్వారా చెప్పించడం దురదృష్టకరం . దీన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము అధ్యక్షా. మొన్న జరిగిన కరీంనగర్ ఉప ఎన్నిక ద్వారా ఈ ప్రభుత్వానికి తెలంగాణా ప్రజలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థం అయింది. అధ్యక్షా, మేలుకున్న వారిని జాగృతం చేయవచ్చు. నిద్రపోయే వారిని జాగృతపర్చవచ్చు. కానీ నిద్ర నటించే వారిని జాగృతపరచడం కష్టం . కానీ నిద్ర నటించే వారిని జాగృతపరచడం తెలంగాణా ప్రజలకే సాధ్యం అవుతుంది. అది ప్రజలే చూసుకుంటారు. తెలంగాణా తరతరాలుగా నిరంతర దోపిడీకి గురి అవుతోంది. నిజాం పరిపాలనలో ప్రాంతాలవారీగా వివక్ష అన్ని రంగాల్లో చూపించారు. కాంగ్రెస్ పార్టీ డొల్లతనం కూడా మనకు అర్థం అవుతోంది. శంఖంలో పోసినంతమాత్రాన ఏనీరు బడితే ఆ నీరు తీర్థం కాదు గవర్నర్ గారితో చెప్పించిన ప్రసంగంలో స్పష్టత లేదు. ప్రభుత్వ విధి విధానం అందులో కనబడడం లేదు. ఒక దశ లేదు, ఒక నిర్దేశం లేదు. కేవలం అటు మాటలు యిటు, యిటు మాటలు అటు తిప్పడం తప్ప మరేమీ లేదు. గతంలో చెప్పినవే మరలా చెప్పించారు అధ్యక్షా. జియస్‌డిపి వృద్ధి ద్వారా ప్రగతి రేటు పెరిగినట్లుగా కాకి లెక్కలు చెప్పారు. తమ గొప్పదనంగా చెప్పారు. మరి ఆకలిచావుల మాట ఏమిటి? తలసరి ఆదాయం రు. 26,211 అని చెప్పారు.

ఉ.11.00

సత్యం కంప్యూటర్స్, రెడ్డి ల్యాబ్స్ వంటి బడా బడా పారిశ్రామిక వేత్తల ఆదాయాన్ని సామాన్యుని ఆదాయంతో కలిపి తలసరి ఆదాయం గా గుర్తించి, దానిని చూపించి ఈ ప్రభుత్వం వారు సంబరపడిపోతున్నారు. నేషనల్ స్యాంపుల్ సర్వేని కేంద్ర ప్రభుత్వం జరిపించింది. దాని ప్రకారం 30 శాతం మందికి నెలకు జీతం రూ.1500 కంటే మించి లేదు. వీరి రోజు తలసరి ఆదాయం చూస్తే రూ. 9 నుండి రూ.16లు మధ్యగా ఉంది. తిండి, వైద్యం, విద్య, బట్టలు వంటి కనీస సౌకర్యాలు ఈ ఆదాయంతోనే భరించాల్సి వస్తోంది. ఈ ప్రభుత్వానికి ఏ విషయంలోనూ స్పష్టత లేదు. కేవలం కాకి లెక్కలు మాత్రమే ఈ ప్రసంగంద్వారా చెప్పించారని తెలియజేస్తున్నాను.

గౌ. ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి మూడేళ్ల పాలనలోని ప్రతి సమావేశంలో 'ఎద్దు ఏడ్చినా వ్యవసాయం బాగుపడదు, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదని ' ఆయన అంటుంటారు. ఈయన రైతులకి సేవ చేయడానికి వచ్చాడని మేము సంబరపడ్డాము. రాజశేఖరరెడ్డి గార్కి రైతు భాందవుడు అనే పేరు వచ్చింది రైతులకు ఏమి చేస్తాడో చూద్దమని మేమందరం అనుకొన్నాము. కానీ, గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, ఉత్పాదక రంగంగా గుర్తించకపోవడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. వ్యవ సాయ రంగం ఒకటి ఉందని, వ్యవసాయ రంగాన్ని ఉత్పాదక రంగంగా గుర్తించి, రైతులను బాగా చూసుకొని, వారి ద్వారానే ఈ రైతు రాజ్యం ఏర్పడుతుందనే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం గమనార్హమని తెలియజేస్తున్నాను. రైతాంగ సౌలభ్యం కోసం, ప్రతి ఎకరానికి నీరందించే విధంగా, ప్రాంతీయ వివక్షత లేకుండా చర్యలు తీసుకోవాలి. అయితే, కాలువల ద్వారానో, ప్రాజెక్టుల ద్వారానో లేక బోర్సుపై వ్యవసాయం కల్పించే నేపధ్యంలో సరైన, నాణ్యమైన విధ్యుత్ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు తెలంగాణా రైతాంగం వ్యవసాయమంటేనే భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 24 లక్షల బోర్ కనెక్షన్స్ ఉంటే, అందు తెలంగాణాలోనే దాదాపు 17 లక్షల పైచిలుకు కనెక్షన్స్ ఉంటాయి. అటువంట ప్పుడు ప్రాజెక్టుల ద్వారా, కాలువల ద్వారా తెలంగాణా రైతాంగానికి ప్రభుత్వం నీరు అందించలేనప్పుడు, నాణ్యమైన విద్యుత్‌నైనా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతులను ఆదుకొంటామని ప్రభుత్వం చెప్పి 'రైతు చైతన్య యాత్ర' లను నిర్వహించింది. ఇవి కేవలం యాత్రలకే పరిమిత మయ్యాయి. ఇవన్నీ భరించలేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలే శరణ్యమని ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఈ రైతుల ఆత్మహత్యలను గత ప్రభుత్వం అవహేళన చేసింది. ఈ ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలే జరగలేదని చెపుతున్నది. రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నప్పుడు ఒక ప్యాకేజీ ప్రకటించారు. నేడు ఈ ప్రభుత్వం ఆ ప్యాకేజీని అమలు చేయకూడదన్న ఆలోచన చేస్తున్నది. రైతులు ఆత్మహత్యలు వేరే కారణాల వల్ల చేసుకొంటున్నారని, వ్యవసాయం చేసి అప్పులపాలై కాదని, రహస్య నివేదికలు అధికారులచే అందించి రైతుల ఆత్మహత్యలకు ప్యాకేజీ అందకుండా చేసే కుట్ర జరుగుతోందని తెలియజేస్తున్నాను. 'హెల్ప్ లైన్' అనే కార్యక్రమాన్ని పెట్టారు. ఇప్పుడు అది అడ్రస్ లేకుండా పోయింది. హెల్ప్‌లైన్ ప్రోగ్రాం కేవలం అధికారులకే పరిమితమైంది తప్ప, రైతులను ఆదుకోడానికి, వారు ఆత్మహత్యలకు పాల్పడకుండా మనోధైర్యాన్ని చెప్పడానికి ఉపయోగపడకుండా పోయిందని తెలియజేస్తున్నాను. దీనికంతటికి ఈ ప్రభుత్వ వైఫల్యమే కారణమని తెలియజేస్తున్నాను.

(శ్రీమతి జి. కుతూహలమ్మ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

రైతులకు నిరంతరాయంగా 9 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతుంటే, అలా విద్యుత్ సరఫరా చేయకుండా రైతులను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్ వ్యవస్థ ఇంతి నిర్వీర్యం కావడానికి గత ప్రభుత్వ విధానాలు కొంత కారణమైతే, ప్రస్తుత ప్రభుత్వం ఆ కారణాలకు మరింత పాలిష్ కొడుతోందని తెలియజేస్తున్నాను. రైతుల జీవితాలతో చెలగాటమాడే పరిస్థితి నేడు ఉందని తెలియజేస్తున్నాను. ఎ.పి.ఎస్.ఇ.బి. ని నాలుగు సంస్థలుగా విడగొట్టారు. 'జన్‌కో' పై భారం వేసి దానిని నిర్వీర్యం చేశారు. ప్రైవేటు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ చేసుకొని, ప్రైవేటు పవర్ ప్లాంట్స్‌ని పెట్టి ఆ వంకతో ప్రైవేటు పవర్ ప్లాంట్స్‌ని వెలుగులోకి తెచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు గత ప్రభుత్వం చేసుకొన్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌ని సవరిస్తామని చెప్పి, మళ్లీ పవర్‌ను యధావిధిగా కొనసాగిస్తామని చెప్పి, నేడు కాకమ్మ కబుర్లు చెపుతోంది. 2008-09వ సంవత్సరానికి మేము నాణ్యమైన విద్యుత్‌ని, మళ్లీ ఎన్నికల సమయానికి అందిస్తామని, ప్రస్తుతం మా చేతుల్లో ఏమీ లేదని ఇప్పుడు చెపుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి మూడు ఏళ్లు గడిచినా గత ప్రభుత్వం చేసిన దానికే మార్గాలు చూపుతూ వాటినే వెలుగులోకి తీసుకు వస్తూ, కరెంటు 9 గంటలు ఇవ్వమంటే ఇచ్చే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేదని తెలియజేస్తున్నాను. రైతులు ఉద్యమాలుచేస్తున్నారు. సబ్ స్టేషన్స్‌ని ముట్టడి చేస్తున్న సందర్భంలో వారిని అరెస్టు చేస్తూ, వారిని రాజకీయ రైతులుగా ఈ ప్రభుత్వం ఉద్భోదిస్తోంది. రాజకీయ రైతులు ఎక్కడైనా ఉంటారా. తెలంగాణా రైతులే రాజకీయ రైతులా, మిగతా అందరూ రాజకీయరైతులుగా వస్తారా గమనించాలి అధ్యక్షా. మొన్న జరిగిన కరీంనగర్ ఎన్నికల ముందు కరెంటు ఇస్తామని ఇచ్చారు. ఎన్నికలైపోయిన వెంటనే కరెంట్ కట్ చేశారు. ఎన్నికల వరకే హామీలు , ఎన్నికలైపోయిన తరువాత బూటకాలౌతున్నాయి. రైతు ప్రభుత్వంగా అభివర్ణించుకొనే ఈ ముఖ్యమంత్రి గార్కి, రైతుల కరెంటు కష్టాలు కనిపించడం లేదా అని అడుగుతున్నాను. వరి వేసుకోవద్దని అంటారు. వరి వేసుకోకపోతే ఉరి వేసుకొనే పరిస్థితి రైతులకు వస్తోంది. వ్యవసాయానికి రాత్రి వేళల్లో కరెంటు ఇవ్వడం వల్ల పాములు, తేళ్లు కుట్టడం మరియు విద్యుత్‌ఘాతానికి గురై రైతులు చనిపోతున్నారు. ఇదేకాక నక్సలైట్స్, పోలీసుల పోట్లాటల వల్ల కూడా రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు. పొలానికి వెళ్లిన రైతు ఇంటికి తిరిగి వచ్చేంతవరకు నమ్మకం లేకుండా పోయిన పరిస్థితులు ఉన్నాయి. రాత్రిపూట కరెంటు ఇస్తే ఆరు తడి పంటలకు నీరెట్లా పారిస్తారని అడుగుతున్నాను. జిల్లాలవారిగా చూస్తే కరెంటు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నాలుగు గంటలపాటు కూడా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నాము. కరెంటు లో ఓల్టేజీ సమస్యను రైతులు ఎదుర్కొంటున్నారు. మోటర్లు కాలిపోతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. వాటిని రిపేర్స్ చేసే పరిస్థితి లేదు. రోలిగర్ స్టాక్‌ని రిపేర్ సెంటర్స్‌లో పెట్టడం లేదు. ట్రాన్స్‌పార్మర్స్ కాలిపోతే 24 గంటల్లో రిపేర్స్ చేయిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ ఎక్కడా చేయించడం లేదు. రోలింగ్ స్టాక్ విషయమై జిల్లాల వారిగా రెవ్యూ మీటింగ్స్ పెట్టకపోవడం శోచనీయమని తెలియజేస్తున్నాను. రైతులు వ్యవసాయం చేయాలంటేనే భయపడే పరిస్థితుల్లో ఉన్నారని తెలియజేస్తున్నాను. నల్గొండ జిల్లాలో ఎ.పి.ఇ.ఆర్.సి. వారు ఒక రెవ్యూ పెడితే వారి ముందు రామిరెడ్డి అనే రైతు తన 16 ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిని ప్రభుత్వానికి ఇచ్చివేయడానికి సిద్ధంగా ఉన్నానని, దీన్ని తీసుకొని తనకు అటెండరు ఉద్యోగం ఇప్పించాలని కోరుకొన్న పరిస్థితిని చూస్తే, రైతులు ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారో అర్థమౌతుంది. వ్యవసాయం చేయడానికే భయపడే పరిస్థితిలో రైతు ఉన్నాడని తెలియజేస్తున్నాను. అటెండరు ఉద్యోగానికి వచ్చే జీతం సరిపోకపోయినా, చాలీ చాలని జీతంతో బ్రతుకుతున్న అటెండరు మాదిరిగానైనా నాకు

ఇవ్వండి గానీ, రైతుగా ఉండనని చెప్పడం అత్యంత బాధాకరమైన విషయమని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోఏమి జరుగుతోందో అర్థం కాని పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ఇప్పుడు వారికి జీరో అవర్ లాగానే కనిపిస్తోంది. వాళ్లు కళ్లు మూసుకొని ఉన్నారు కాబట్టి వారికి అలాగే కనిపిస్తుంది. ప్రభుత్వం పెట్టే రకరకాల కోతలను భరించలేక వారికి వాతలు పడుతున్నాయి. ఇది జీరో అవరా, లేక గవర్నర్ గారి ప్రసంగమూ వారే (రైతులే) భవిష్యత్తులో చెపుతారు. కరెంటులేక, నీరు లేక కొద్దో గొప్పో పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర లేదు. ప్రత్తి, చెరకు మొదలైన పంటలకు సరైన ధర లేక రైతులు పండించే పంటకు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారు. రైతుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

గవర్నర్ గారి ప్రసంగలో ప్రాజెక్టుల ప్రస్తావన లేదు. ప్రాజెక్టులు ఏ ఏ దశల్లో ఉన్నాయి, ఎంతెంత కేటాయింపులు జరిగాయి, ఎన్ని ప్రాజెక్టులను తీసుకోబోతున్నాము వంటి విషయాల్లో స్పష్టత కనిపించకుండా ఉందని తెలియజేస్తున్నాను. కృష్ణా, గోదావరి నదుల్లోని జలాన్ని తరలించే కార్యక్రమాలు చేస్తున్నారు. అసలు కొన్న జిల్లాలను మర్చేపోతున్నారు. నికర జలాలను తరలించడం అంటే గోదావరి బేసిన్‌లో ఉన్న అన్ని పరీవాహక ప్రాంతాలలోని జిల్లాలకు నీరు ఇచ్చి, నీరు ఇంకా నిల్వ ఉన్నట్లైతే కృష్ణా బేసిన్‌కి అనుసంధానం చేయడం సమంజసమేమో గానీ, గోదావరి పరీవాహక ప్రాంతంలోని జిల్లాలకు నీరు ఇవ్వకుండా కొల్లగొట్టడం, ఆ నీటిని కాజేయాలనుకోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

ఉ. 11.10

అదే విధంగా కృష్ణా బేసిన్‌లో నికర జలాలపై ఆధారపడిన ప్రాజెక్టుల అవసరాలను పూర్తిగా తీర్చి, ఇంకా మిగిలిన జలాలు ఇతర ప్రాజెక్టులకు తరలించే ఆలోచన చేయాలి. ఏం చేయాలన్నా సాంకేతిక నిపుణుల సూచనలతో ప్రజా ప్రతినిధుల సలహాలతో చేపట్టవలసిన కార్యక్రమాలు ఇంతవరకూ ఎక్కడా చేపట్టకపోవడం కేవలం వారు అధికారంలో ఉన్నవారే నిర్ణయం తీసుకుని, రాత్రికి రాత్రే ప్రాజెక్టుల ప్రతిపాదనలు పెట్టి, అనుమతి లేకుండా వాటిని ప్రారంభించడం చాలా దురదృష్టకరం. గౌ. ముఖ్యమంత్రి గారికి తమ ప్రాంతం బాగుపడాలన్న తపన ఉండటంలో తప్పులేదు. కాని ఆ నెపంతో ఇతర ప్రాంతాలు ఇతర జిల్లాలను కొల్లగొట్టడం ఉండకూడదు. ఆ విధంగా ఉండటమే దురదృష్టకరం. ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతానికి రావలసిన హక్కును హరించడమే ఈ రాజ్యంలో తెలంగాణా ప్రజలు చేసుకున్న దురదృష్టం. అదే విధంగా ఏ అనుమతీ లేకుండా పులిచింతల, పోలవరం, పోతిరెడ్డిపాడు మొదలైన ప్రాజెక్టులను కట్టడం చాలా శోచనీయం. నల్గొండ జిల్లాకు సంబంధించి దారుణమైన విషయం ఏమిటంటే, గవర్నరు గారి ప్రసంగంలో ఎక్కడా దీనిని గురించి లేకపోవడం. నల్గొండ జిల్లాలో అత్యంత దారుణమైన పరిస్థితులలో జనులు బ్రతుకుతున్నారు. ఆ జిల్లాలో తల్లులు తమ పిల్లలకు ఫ్లోరైడ్ వాటర్ ద్వారా విషాన్ని తినిపించి, బ్రతుకుతున్నారు. ఈ ప్రసంగంలో ఆ విధంగా ప్రస్తావించకపోవడం చాలా దారుణం. దానిని గురించి ఒక్క ఇన్చ్ కూడా లేకపోవడం చాలా దారుణం. కొత్త విషయం ఏమిటంటే, ఫ్లోరైడ్ వాటర్ తాగడం ద్వారా పిల్లలలో అంగవైకల్యం ఏర్పడుతోందని అనుకునేవారు. కాని ప్రస్తుతం వ్యవసాయం చేయడానికి ఉపయోగించే బోరువెల్స్ ద్వారా వచ్చే నీటిలో కూడా ఫ్లోరైడ్ ఉండటం ద్వారా అక్కడ పండించిన ఆహార ధాన్యాలను తినడం ద్వారా కూడా ఫ్లోరైడ్ ఎఫెక్ట్ అవుతున్నది.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే నడుస్తుంది. కనీసం ప్రతిపక్షం వాళ్లు ఏ సమస్య గురించి మాట్లాడుతున్నారో ఏ విమర్శ చేస్తున్నారో అనేది పట్టించుకునే పరిస్థితి కూడా ఇక్కడ లేదు. హౌస్ ఇలా వుంటే ఏమీ చేయలేము. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ వాటర్ ఉండటం మూలంగా త్రాగే నీటికే కాకుండా వ్యవసాయం ద్వారా కూడా ఆహారంలో ఫ్లోరైడ్ ఎఫెక్ట్ అవుతున్నది అని డబ్ల్యు.సి. వారు నిర్ధారించారు. ఈ విషయం గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదని అడుగుతున్నాను. కృష్ణా జలాల గురించి హక్కు కలిగిన నల్గొండ జిల్లాకు 2.5 టిఎంసిల నీరు ఇస్తే అక్కడ ఆహారధాన్యాలు పండించుకునే సాగునీటిని అందించే కార్యక్రమం ప్రభుత్వం వద్ద లేకపోవడం నిజంగా విచారకరం. అదే విధంగా కృష్ణా నది నుంచి హక్కు కలిగిన పరీవాహక ప్రాంతం అయిన జిల్లాకు నీరు ఇవ్వకుండా దాని ద్వారానే పోతిరెడ్డిపాడుకు నీరు ఎలా తీసుకువెడుతున్నారు? అసలు హక్కు లేనిదానికి, అంటే రాయలసీమకు నీరిస్తారట. హక్కు కలిగిన నల్గొండ జిల్లాకు ఫ్లోరైడ్ ఎఫెక్ట్ కలిగిన భూములకు నీరందించి ఆదుకోవడం లేదు. అలాంటి పరిస్థితులు ఈనాడు అక్కడ నెలకొన్నాయి. నల్గొండ జిల్లా తెలంగాణాలో ఉండటం నిజంగా దురదృష్టకరం. సీమలోనో, కోస్తాలోనో వుంటే ఇంకో పాడు మొదలు పెట్టి, జిల్లాకు నీరు ఇచ్చేవారు. ఈ జిల్లాకు నీరు ఇవ్వలేదు అంటే, అది తెలంగాణాలో ఉండటమే కారణం. దురదృష్టం అన్న అభిప్రాయం కలుగుతున్నది. ఈ పోతిరెడ్డిపాడు ఏ అనుమతీ లేకుండా హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ పెంచి, పోలీసు పహారా పెట్టి 144వ సెక్షన్ కూడా పెట్టి, రాత్రికి రాత్రే పని ప్రారంభించారు. కాని నల్గొండ జిల్లాను మాత్రం విస్మరించారు.

అదే విధంగా ఆదిలాబాదు జిల్లాలో సదర్‌మాటు కడెం పెన్‌గంగ నీటినన్నింటినీ మోడర్నయిజ్ చేసి, గ్రావిటీ ద్వారా నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఎత్తిపోతల అంటూ ఉత్తి మాటలు చెబుతున్నారు. మరి ఆ ఎత్తిపోతలకు కరెంటు ఎక్కడ నుంచి వస్తుంది? ఇక్కడ కూడా వివక్షే కొనసాగుతున్నది. అదే విధంగా హైదరాబాదుకు నీళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. నిజంగా కూడా చాలా బాధ్యతాయుతంగా ప్రవర్తించవలసిన అవసరం ఉంది. హైదరాబాదుకు త్రాగునీటి సమస్య తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాని కృష్ణా పరీవాహక ప్రాంతాలకు త్రాగునీటిని ఇవ్వకుండా అక్కడున్న గోదావరి నీళ్లను తీసుకు వచ్చి, త్రాగునీటిని హైదరాబాదుకు ఇవ్వడం నిజంగా దురదృష్టకరం. మరొకసారి తెలంగాణా ప్రజలను మోసం చేసే విధంగా ఇది ఉంది.

మెదక్ జిల్లాకు సంబంధించి, సింగూరు నుంచి గోదావరి నీళ్లను తరలించి హైదరాబాదుకు నీళ్లిచ్చే బాధ్యత ఉన్నా ఆ జిల్లా వాళ్లను ఎండబెట్టారు. ఇప్పుడు కృష్ణా నదిలో ఉన్న నీళ్లను తీసుకోకుండా మళ్లీ గోదావరి నుంచి ప్రాణ హిత ద్వారా నీళ్లు తీసుకువచ్చి చేయడం అంటే అసలు ఈ ప్రాణహితను ఎప్పుడు మొదలుపెడతారు? ఇంతవరకూ అసలు ప్రతిపాదనే లేదు. ఎపుడు మొదలు పెడతారు? అసలు అవకాశం ఉన్న కృష్ణానదీ నీళ్లు కాకుండా దానికి నీళ్లు లేవని కుంటి సాకులు చెబుతున్నారు. మరి అక్కడ నీళ్లు లేకపోతే, పోతిరెడ్డిపాడుకు నీళ్లు ఎలా తీసుకువెడుతున్నారు? కృష్ణా లో నీళ్లు లేవు గాని, పోతిరెడ్డిపాడుకు మాత్రం ఉంటాయి. హైదరాబాదుకు నీళ్లు ఇవ్వడానికి నదిలో నీళ్లు ఉండవు. ఎందుకంటే గోదావరి జలాలు మలపాలని, గోదావరి జలాలు తెలంగాణా ప్రాంతంలో ఉన్నపుడు ఆ ప్రాణహిత మొదలు పెడతారా అంటే ఇంతవరకూ మొదలు పెట్టలేదు. అసలు దానిని గురించి ప్రసంగంలో లేనే లేదు. ప్రభుత్వం దీనిలో స్పష్టత లేకుండా తెలంగాణా పై వివక్షత చూపడం తప్ప మరొకటి కాదు.

ఎస్.ఆర్.ఎస్.పి. ఫేజ్ –2 30 సంవత్సరాలుగా కాల్వలు అవుతూనే ఉన్నాయి. వాటికి నీళ్లు ఎక్కడ నుంచి వస్తున్నాయి? 160 టిఎమ్‌సిల నీరు లిఫ్ట్ చేస్తేనే ఎల్లం పల్లి ద్వారా నీళ్లు ఇవ్వగలుగుతాము. వాటికి కాల్వల ఇద్వారా నళ్లు ఇస్తారు. అదే విధంగా కేవలం తెలంగాణాను ఎడారిగా మార్చాలన్న ఆలోచన తప్ప మరొకటి లేదు. కృష్ణా నదీ నీటిని సీమకు తరలించడానికి, గోదావరి నీళ్లను కోస్తాకు తరలించడానికి తప్ప, తెలంగాణాను ఎండగట్టడానికి ఈ ప్రభుత్వం చేస్తున్నది తప్ప, తెలంగాణా మీద ప్రేమ అభిమానం దానికి లేదు. ప్రభుత్వానికి తెలంగాణాపై పూర్తి వివక్ష కనబరుస్తున్నది.

మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులకు సంబంధించిన కల్వకుర్తికి 90 రోజులలో లిఫ్ట్ ద్వారా నీళ్లు తీసుకువెళ్తాం అంటున్నారు. అదే నాకు అర్థం కావడం లేదు. 30 రోజులలో పోతిరెడ్డిపాడు కు నీళ్లు ఇస్తారుట. మహబూబ్ నగర్ కల్వ కుర్తికి 90 రోజులు పడుతుంది అంటున్నారు. అది ఏ విధంగా జరుగుతుందో నాకు అర్థం కావడం లేదు. దానికి కూడా కాలువలు పెంచి 30 రోజులలోనే చేయాలి. మీకు చిత్తశుద్ధి లేదు. ఇవి తెలంగాణా జిల్లాలోది కనుక మీరు చేయవలసిన అవసరం లేదని అనుకుంటున్నారు. ఇక్కడ వివక్షత చూపుతున్నారు. మరి మీరు సమతుల్యం, సమతుల్యం, సమతుల్యం అంటున్నారు. ఎక్కడ ఉంది సమతుల్యత?

ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే తెలుగుగంగ కు ఒక టిఎమ్‌సి నీళ్లు ఎన్ని ఎకరాలకు పారుతాయండీ? వాళ్ల లెక్క ప్రకారం 6 వేల ఎకరాలకు పారుతాయి అంటున్నారు. ఎలిమినేటి మాధవ రెడ్డి దాని కింద 17 వేల ఎకరాలు పారుతాయి అంటున్నారు. ప్రాంతానికి ప్రాంతానికి ఎంత వివక్షత ఉందో చూడండి. పోలవరం ప్రాజెక్టు కింద 3,800 ఎకరాల భూమి అని లెక్క కట్టారు. దేవాదుల కింద 39 వేల ఎకరాలని లెక్క కట్టారు. అంటే తెలంగాణా ప్రాంతం అయితే తుంపర, బిందు సేద్యం చేసుకోవాలి అంటున్నారు. రాయలసీమ ప్రాంతానికి కాల్వల ద్వారా చేసుకోవాలి. ఇది ఎక్కడి న్యాయం అధ్యక్షా? ఎంత వివక్షత అధ్యక్షా? ఇలాంటి పరిస్థితిలో సమతుల్యత అంటారా? ఇవి ఏమి లెక్కలు అధ్యక్షా? తెలంగాణాలో నదీ పరీవాహక ప్రాంతం కలిగి ఉండీ , హక్కు కలిగి ఉండీ అక్కడ తుంపర, బిందు సేద్యం చేసుకోవాలి. హక్కు లేని చోట్ల ఆ జిల్లాలలో కాల్వల ద్వారా నీళ్లు ఇస్తున్నారు. అది వారి అదృష్టం . ఇదానికి ఇకూడా టిఎమ్‌సి నీటికి తక్కువ ఎకరాల పారుదల లెక్క చెబుతున్నారు . ఇది చాలా దారుణమైన విషయం . బిందు సేద్యం, తుంపర సేద్యాలకు కరెంటు కావాలి. దానిని ఎక్కడ నుంచి తెస్తారు? మళ్లీ దానికి దేవుణ్ణాడటమే అవుతుంది.

సభలో హోం మంత్రి జానా రెడ్డి గారు లేరు. ఇది పేపర్లో వచ్చిన విషయం . వారు వారి జిల్లాలో వారి గ్రామాలలో వ్యవసాయం చేయాలంటే బిందు సేద్యం, తుంపర సేద్యాలకు చేయాలంటే 5 ఎకరాలకు నీటి పారుదల మనం ఏమి చేస్తామని వారన్నారు. ఎమ్మెల్యేలైన మనమే ఈ విధంగా అంటే, ఇక రైతులు సేద్యం ఏ విధంగా చేయగలుగుతారు అన్న విషయాలను మనం గమనించవలసిన అవసరం ఉంది.

మరొక విషయం ఆదిలాబాదు జిల్లాను మరచిపోయారు. ఈఅత్యంత దయనీయమైన పరిస్థితి కలిగి ఉన్న నల్గొండ జిల్లాను మరచిపోయారు. ప్రపంచంలో వలసలకు ప్రఖ్యాతి గాంచినటువంటి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరును మరచిపోయారు. తమ వద్ద ఉన్న నీటిని హైదరాబాదుకు తరలించేటువంటి మెదక్

జిల్లాను మరచిపోయారు. నిజాంసాగర్‌కు నీళ్లు ఇచ్చే నిజామాబాద్‌ను మరచిపోయారు. భూములను అమ్ముకోవడంలో ఖరీదు కలిగిన భూములు ఉన్న రంగారెడ్డి జిల్లాను మరచిపోయారు. కృష్ణా బేసిన్‌లో, గోదావరి బేసిన్‌లో నీళ్లు పొందడానికి హక్కు కలిగి ఉన్న జిల్లాలను మరచి పోయారు. హక్కు లేని ప్రాంతాలకు మాత్రం నీళ్లు తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయం .
ఉ.11.20

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఈ సంవత్సరం అగష్టు నాటికి 60 సంవత్సరాలు పూర్తి చేసుకొని, ఆంధ్రప్రదేశ్ 2006 నవంబరు నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలుగు వాళ్లను కలిపిన ఘనత ఇదే కావచ్చు . ఒక ప్రాంతానికి నీరు ఇవ్వకుండా దోచుకొనిపోయి ఇంకో ప్రాంతానికి ఇవ్వడం . తెలంగాణా ఆస్తిత్వాన్ని కోల్పోయే విధంగా ఉండడమే ఈ ప్రభుత్వం చేసిన ఘనత అని చెప్పుకుంటుందేమో అర్థం కావడం లేదు. అందుకే ఈ కోతల మోతల ప్రభుత్వం వద్దు అనేది రైతులు కోరుకుంటున్నారు. మైనర్ ఇరిగేషన్ ద్వారా చెరువులు కుంటలు బాగు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. నేడు భారీప్రాజెక్టులు లేని జిల్లాలకు మైనర్ ఇరిగేషన్ ద్వారా ఇస్తామన్న హామీలు అక్కడే ఉన్నాయి. చెరువులు, కుంటలు ఎప్పుడో నిజాం కాలంలో కట్టిన గొలుసు చెరువులు కూడా బాగు చేసి వాటిని పునర్నిర్మించి వాటి క్రింద ఆయకట్టును సాగులోకి తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. ఇంతవరకు అటువైపు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం . ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన డిప్యూటి ఎ.ఇ.లు కాని ఎ.ఇ. కాని ఇంతవరకు లేరు. జిల్లాల వారిగా చూడండి, స్టాఫ్ కొరత వున్నది. మైనర్ ఇరిగేషన్ పరంగా చెరువులు, కుంటులకు ఎస్టిమేషన్ వేద్దామంటే అదికారి దొరకని పరిస్థితిలో ఈ డిపార్టుమెంటును గమనించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ భారీ ప్రాజెక్టులు అన్ని ఆంధ్రకు తరలించుకుపోతావుంటే తెలంగాణాకు లిఫ్టులు పెడతారట, తుంపర సేద్యం, బిందు సేద్యం అట నీరు తెప్పు చేయడానికి మాత్రం తెలంగాణాకు లిఫ్టు అంటున్నారు. తెలంగాణా ప్రాంతానికి హక్కు కల్గిన జిల్లాలకు నీరు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మరొకసారి గుర్తు చేస్తున్నాను. అన్ని రంగాలలో వెనుకబడ్డ తెలంగాణా జిల్లాలకు విద్యా విషయంలోకూడా వెనుకబడి వున్నది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రాధమిక విద్య విషయంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుంది. ఇంకా కాన్‌సెప్టు విద్యను ప్రవేశపెడతారట. కాన్‌సెప్టు విద్య ద్వారా ప్రయివేటు పాఠశాలలను ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకుండా వాటిలో కనీసం పక్కా భవనాలు లేని పాఠశాలలు నెలకొన్నాయి. స్టాఫ్ లేరు, స్టాఫ్ ఉన్నా ప్లెసెస్‌లో అటెండర్లు లేని పరిస్థితి. ప్రధానోపాధ్యాయులు, పిల్లలు నీరు తెచ్చు కొనే పరిస్థితి నెలకొంది. కాంపౌడ్ వాల్సు లేవు, శానిటేషన్ లేదు, కరెంటు లేదు, కొన్ని పాఠశాలలో కంప్యూటర్సు ఇచ్చినారు. కరెంటు కన్షెన్ లేని చోట కంప్యూటర్సు ఇచ్చినారు. కంప్యూటర్సు ఇచ్చిన చోట ఇన్‌స్ట్రక్టర్సు లేరు. అసలు కంప్యూటర్సు ఎందుకు ఇచ్చినారో అర్థం కాని పరిస్థితిలో వుంది. బోజన పథకం అమలు చేయాలంటే కిచన్ షెడ్ అవసరం, పాఠశాలల్లో టీచర్సు లేరు, ఈ బోధన ఎలా జరుగుతుంది . ఒక విద్యార్థిని భావిపౌరులుగా తీర్చిదిద్దాలంటే కనీస మౌలిక సౌకర్యాలు కల్పించవలిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. కాన్‌సెప్టు విద్యను ప్రోత్సహిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయడం దారుణం . విద్య విషయంలో ప్రభుత్వం పట్టించుకోవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలను వెనుకబడివేయవద్దు అని చెప్పి పదే, పదే కోరుకుంటున్నాను.కళాశాల విద్య ముఖ్యంగా కొన్ని మండలాలలో జూనియర్ కళాశాలలు లేవు. డివిజన్లలో డిగ్రీ కళాశాలలు లేవు, మహిళా కళాశాలల చాలా తక్కువ ఉన్నాయి. తెలంగాణా ప్రాంతం చూసినట్లయితే ఎక్కడ కూడా కళాశాలలో బోధకులు లేరు, అటెండర్లు లేరు, పక్కా భవనాలు లేవు, ల్యాబ్స్ లేవు, టెక్నిషియన్సు లేరు, ప్రభుత్వ కళాశాలలో ఎట్లా చదువుకుంటారు

అర్ధం కావడం లేదు. అందుకే ప్రభుత్వ కళాశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థలు నెలకొల్పుకుంటున్నారు. వాళ్లకి రిల్యాక్సేషన్ ఇచ్చి ప్రయివేటు కళాశాలలను ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలను పట్టించుకొని వాటిని నిర్వీర్యం కాకుండా చూస్తే ప్రభుత్వ కళాశాలలు నడుస్తాయి. ప్రభుత్వమే తన విధివిధానలను మార్చుకోకుండా ప్రభుత్వ కళాశాలలను వెలుగులోకి తీసుకురాకుండా వాటిని మృగ్యంలో ఉంచి కార్పొరేటు వ్యవస్థని ముందుకు ఉరికిస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే రాను రాను భవిష్యత్తులో చాలా దారుణమైన విషయాలు ప్రభుత్వం ఎదుర్కోవలసి వస్తుంది. వీటి మీద ప్రభుత్వం తక్షణం స్పందించవలసిన అవసరం వున్నది. మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు 3 యూనవర్సిటీలు ఇచ్చినామని గొప్పగా చెప్పుకోవడం జరిగింది. ఈ మూడు యూనవర్సిటీలు చేపట్టడం జరిగింది. ఆదికవి నన్నయ్య యూనివర్సిటి, రాజమండ్రి, కడపలో యోగివేమన యూనివర్సిటి, నిజామాబాదులో తెలంగాణా యూనివర్సిటి, చాలా సంతోషం , తెలంగాణాకి ఒక యూనివర్శిటి పడేశారు. అసలు గతంలో ఏమి అన్నారు అంటే ఒక ప్రాంతాన్ని మరొక ప్రాంతంతో సమానంగా కల్పడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. అప్పుడు తెలంగాణాకి 2,3 యూనివర్సిటీలు ఇస్తారని అనుకున్నాము. ఆ ప్రాంతతో కలపాలని అనుకుంటే కాని ఒకటి ఇచ్చినారు. ఇంతవరకు దానికి ఆదీ లేదు. ఇచ్చినటువంటి యూనివర్సిటిలకు కూడా ఆదికవి నన్నయ్య యూనివర్సిటి, రాజమండ్రిలో నెలకొల్పడానికి 25 కోట్ల రూపాయలు బడ్జెటు కేటాయించారు. అదే విధంగా యోగివేమన యూనివర్సిటికి, కడపకు, 100 కోట్ల రూపాయలు ఇచ్చినారు. తెలంగాణా యూనివర్సిటికి ఏమైనది? నిజమాబాదులో వివక్ష కనబడం లేదా? సమతుల్యత వుందా?సమతుల్యత ఎక్కడ కనబడుతుంది ఇక్కడ కోటి 50 లక్షలరూపాయలు కేటాయించారు. తెలంగాణా ప్రాంతంలో యూనివర్సిటి ఇవ్వడం ఒకటి అయితే తెలంగాణా ప్రాంత యూనివర్సిటీ కి ఇంత వివక్షచూపడం చాలా దారుణమైన విషయం . ఇప్పుడు పి.జి. విద్యార్ధులు బిల్డింగ్స్ లేక చెట్ల క్రింద చదువుకుంటున్నారు. ఇంత స్పష్టమైన వ్యత్యాసం కనపడితే సమతుల్యత అని చెప్పుకోవడం చాలా దారుణమైన విషయం . ఇది ప్రభుత్వల వైఖరే, ఇది కాకుండా గవర్నర్ ప్రసంగంలో మొదటి పేజీలో అస్తిత్వం అంటే ఇదే కావచ్చు, నాకు అయితే తెలంగాణా అస్థిత్వం మాత్రం ఎక్కడ కనబడడం లేదు. నాగార్జున యూనివర్శిటిలో కాంట్రాక్టు బేసెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్సును నియమించడం జరిగింది. వారికి శాలరీ 12 వేల రూపాయల నుంచి 16 వేలరూపాయలకు పెంచినారు, చాలా సంతోషం . అదే ఉస్మా నియా యూనివర్సిటిలో ఏమి పాపం చేసుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటిలో ప్రొఫెసర్సు కాంట్రాక్టు బేసెస్‌లో పనిచేస్తున్నారు. వాళ్ల శాలరీస్ కూడా పెంచవలసిన అవసరం వున్నది. వాళ్ల శాలరీస్ పెంచకపోవడం శోచనీయం . దీనిని ప్రభుత్వం శ్రద్ద వహించి వెంటనే వారి వేతనం పెంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మరొకసారి గుర్తు చేస్తున్నాను. నిత్యావసర సరుకుల ధరలు ఉల్లిగడ్డ చూసినా , చింతపండు చూసినా చెట్టెక్కికూర్చొంది. పప్పులు కొందామంటే అప్పులు అయ్యేటట్లు ఉన్నాయి. నిత్యావసర సరుకులు కొనలేక సామాన్య మానవుడు జీవనం కొనసాగించేలేని పరిస్థితులు రావడం నేటి ప్రభుత్వ వైఫల్యం కాబట్టి దారుణమైన పరిస్థితులలో నిత్యావసర సరకులు ధరలు పెరిగిపోతున్నాయి పత్రికా విలేఖరులు గౌరవ మంత్రివర్యులు బొత్సా సత్యనారాయణ దగ్గరకు వెళ్లి అడిగితే స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి దరలు పెరుగుతూ వస్తున్నాయని అన్నారు. అంటే అన్ని పెరుగుతున్నాయి కాబట్టి ధరలు కూడా పెరుగుతున్నాయి అంటే నియంత్రణ లేదా? ఏ విధంగా నియంత్రించాలో ప్రభుత్వం దగ్గర కూడా పాలసీ లేకపోతే ఈ ప్రభుత్వం ఉండడం ఎందుకో నాకు అర్ధం కావడం లేదు. నియంత్రణ లేకుంటే ఎట్లా? మంత్రిగారు బాధ్యతారహితంగా సమాధానం చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ప్రతిపక్ష పార్టీలు అన్ని మొత్తుకుంటే వారు బాధ్యతారహితంగా సమాధానం చెప్పడం మంత్రిగారికి తగదని నేను అధ్యక్షుల వారికి విన్నవించుకుంటున్నాను. సామాన్యమానవునికి పరమాన్నం పెట్టకపోయినా సరే పచ్చిపులుసు భోజనం అయినా పెట్టకపోతే ఎట్లా?

పచ్చిపులుసు అన్నం  కూడా తినలేని పరిస్థితి నెలకొన్నది.బీద బలహీన వర్గాలను మర్చిపోయినారు, సంక్షేమ రంగాన్ని మర్చిపోయినారు. అసలు సంక్షేమ రంగం ఒకటి ఉన్నదని మర్చిపోతే ఎట్లా? ఆర్థిక స్థోమత లేని వారు ప్రభుత్వం అయినా ఆదుకుంటుందని  చెప్పి స్కాలర్‌షిప్స్ మీద ఆధారపడిన పిల్లలు అందరు స్కాలర్‌షిప్పు కోసం ఎదురు చూస్తున్నారు.  ఇంతవరకు స్కాలర్‌షిప్పు లేదు.  గత ప్రభుత్వం అదే చేసింది ఆ ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం నడుస్తుంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి.,  మైనారిటీస్, అన్ని కార్పొరేషన్సు నిర్వీర్యం. దాంట్లోని అధికారులు ఏమి చేయలో అర్థం కాక గోళ్లుగిల్లుకుంటున్నారు. వాళ్లకి పనిలేదు. ఈ కార్పొరేషన్సులో నిధులు లేవు. కాబట్టి వాళ్లు గోళ్లుగిల్లుకొనే పరిస్థితి ఈ కార్పొరేషన్సులో నెలకొన్నది.  దీనిని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. పథకాలు అమలులో కూడా మనం ఆలోచించాల్సిన అవసరం వున్నది. ఈ పథకాలు అన్నిటిని కూడా  కార్పొరేషన్ ద్వారా ఇచ్చే పథకాలకు  బ్యాంక్ లింకేజి ఇస్తున్నారు.  బ్యాంక్‌లతో లింకేజి ఇవ్వడం వల్ల సరైన బ్యాంక్‌ల దగ్గర శాంక్షన్ దొరక వెనక్కు తిరిగిపోయి, వినియోగించుకొలోని  పరిస్థితిలో నేడు  కార్పొరేషన్లు ,లబ్దిదారులు ఉన్నారు.

ఉ.11.30

ఇంకొక ముఖ్య విషయం చేనేత కార్మికులు.    ఈ చేనేత కార్మికుల బ్రతుకులు మగ్గాలలో చిద్రమైపోతుంటే నిర్లక్ష్యం వహించి వారిని అవహేళన చేసిన గత ప్రభుత్వ నీడలో ఈ ప్రభుత్వం నడుస్తోంది. గతంలో భూదాన్ పోచంపల్లి, సిరిసిల్ల, దుబ్బాకలలో చాలామంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే ఆ ఆత్మహత్యలను గత ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే కె.సి.ఆర్.గారి ఆధ్వర్యంలో బిచ్చమెత్తి ఇటువంటి కుటుంబాలను ఆదుకోవటం జరిగింది.  ఆ కుటుంబాలను ఆదుకున్న ఘనత కె.సి.ఆర్.గారికి ద క్కుతుంది.  తెలంగాణాలో ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవాలనే ఒక మంచి సంకల్పంతో ఆ కార్యక్రమం చేపట్టటం జరిగింది.  ఆ ప్రభుత్వం పట్టించుకోలేదనే తెలంగాణా ప్రజలందరూ వారిని ఆ వైపు కూర్చోబెట్టారు. విజన్ 2020 అన్నవారు 40 సీట్లకే పరిమితమయ్యారు.  మీరు కూడా పట్టించుకోకపోతే, మీ విధానాలు ఇలాగే కొనసాగితే మీరు కూడా అదే 40కి పరిమితంకాక తప్పదని చెప్పవలసి వస్తున్నది.  తెలంగాణా ప్రజలు ఆవిధంగా కోరుకుంటారేమో!

చేనేత కార్మికులగురించి ఇంకొక విషయం చెప్పాలి.  చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్యాకేజ్ ప్రకటించారు.  ఆ ప్యాకేజ్ తెలంగాణా జిల్లాల్లో ఎంత దారుణంగా ఉందో ఒక్కసారి ఆలోచించాలి.  మెదక్ జిల్లా దుబ్బాక పరిసర ప్రాంతాలలో చేనేత కార్మికులు ఉంటారు.  అక్కడ 150 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేవలం ఒకే ఒక వ్యక్తికి ఆత్మహత్య ప్యాకేజ్ వచ్చింది.  149 మంది వేస్ట్‌గాళ్లని చెప్పారు.  వారు ఆత్మహత్య చేసుకున్న మాట వాస్తవం.  లేని లొసుగులు ఎత్తిచూపి, క్రొత్త నిబంధనలుపెట్టి, ఎప్పుడో చనిపోయిన వారి పోస్ట్‌మార్టం రిపోర్ట్ కావాలనే లేక ఇంకేదో నిబంధన పెట్టి, నిర్లక్ష్యంచేసి వారికి ఈ ప్యాకేజ్ వర్తింపచేయకుండా చేయటం చేశారు.  ఈ ప్యాకేజ్ అనేక కుట్రలతో నిండి ఉన్నది.  రైతుల ఆత్మహత్యలను అవహేళన చేసినట్లుగా ప్రభుత్వం ఈ చేనేత కార్మికుల ఆత్మహత్యలను కూడా అవహేళన చేయవద్దని కోరుతున్నాను.  ఎందుకంటే ఇద్దరూ ప్రభుత్వానికి కావలసిన వారే.  ఆ రెండు రంగాలను మనం ఉద్దరించవలసిన అవసరం ఉన్నది.  ఇవి రెండూ ఉత్పాదక రంగాలే.  వాటిని పట్టించుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.  కరీంనగర్‌లో చేనేత కార్మికులకు సరైన ప్యాకేజ్ ఇవ్వకుండా క్రొత్త నిబంధనలుపెట్టి వాటిని కూడా రిజక్ట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.  అటువంటి నిబంధనలు లేకుండా సరైన ప్యాకేజ్ చేనేత కార్మికులందరికీ వర్తించేవిధంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని మరొక్కసారి కోరుతున్నాను.

క్లస్టర్స్ విషయానికి వస్తే చేనేత కార్మికులు వారి జీవనాన్ని కొనసాగించటం కోసం ఈ క్లస్టర్స్‌ను ఏర్పాటుచేయటం జరిగింది. కేంద్రప్రభుత్వ నిధులతో వీటిని ఏర్పాటుచేశారు. మనకు 6 మంజూరు అయితే తెలంగాణా ప్రాంతంలో ఒకే ఒక్క చోట గద్వాల్‌లో మాత్రమే దీనిని ఏర్పాటుచేయటం శోచనీయం. భూదాన్ పోచంపల్లి, సిరిసిల్ల, దుబ్బాకవంటి ప్రాంతాలలోని చేనేత కార్మికులు ప్రభుత్వానికి కనపడకపోవటం గమనించాలి. తెలంగాణా జిల్లాల్లో ఉన్న మిగతావారు కనపడకుండా ఒక్క గద్వాల్‌లోనే దీనిని ఏర్పాటుచేశారు.

సిమెంట్ మరొక ప్రధాన అంశం. మీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సిమెంట్ బస్తా రేటు రూ.100 ఉండేది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కంపెనీలపై సమగ్రమైన నియంత్రణ లేకపోవటంవలన సిమెంట్ బస్తా రేటు రూ.180 పలుకుతుంది. ఈ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోంది, అభివృద్ధి అంటే ఇదే కావచ్చేమో? ఈ మధ్య కాలంలో ఇంకా పెరిగే అవకాశం కూడా ఉన్నదని చెబుతున్నారు. సిమెంట్ కంపెనీల అధీనంలో ప్రభుత్వం ఉన్నదో లేక ప్రభుత్వం అధీనంలో సిమెంట్ కంపెనీలు ఉన్నాయో అర్థంకాని పరిస్థితి, అగమ్యగోచరంగా కనపడుతుంది. వీటిపై నియంత్రణ పెట్టవలసిన అవసరం ఉన్నది. సున్నపురాళ్ల నిక్షేపాలను పోలవరంలో ముంచటానికి ప్రయత్నం చేస్తున్న విషయం వాస్తవం కాదా? ఇది గమనించాలి. రాజీవ్ గృహకల్ప, ఈ పేరుతో ప్రజలను మభ్యపెట్టటం తప్ప ప్రభుత్వంవద్ద ఏమీలేదు. రాజీవ్ గృహకల్ప ఎక్కడా కూడా ప్రారంభం కాలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు తప్ప ఎక్కడా కూడా రాజీవ్ గృహకల్ప అమలులో లేదు. రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీల పేర్లతో పథకాలు పెడుతున్నారు. ఈ పథకాల అమలు గురించి వారి ఆత్మలు వింటే క్షోభించే పరిస్థితి ఉన్నది. గత ప్రభుత్వం పథకాలతో మొదలుపెడితే ఈ ప్రభుత్వం పథకాలతో ముగించేవిధంగా ఉన్నది. పెద్దపెద్దవారి ఆత్మలు క్షోభకు గురయ్యే విధంగా ఉన్నది. రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీగారు పైన ఉన్నారు. వారి ఆత్మలు క్షోభిస్తాయి.

గతంలో వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏప్రిల్ 13, 2002 నాడు బాబుగారికి ఒక లెటర్ వ్రాశారు. ఏదైతే నిజాం షుగర్ ఫ్యాక్టరీని అమ్మదలచుకున్నారో, ప్రైవేటీకరణ చేయదలచుకున్నారో ఆ విధానం మంచిది కాదని, ఏ విధానంద్వారా అయితే దక్కన్ షుగర్ ఫ్యాక్టరీకి దీనిని ఎలాట్ చేయదలచుకున్నారో అది సరైనది కాదని, తక్కువ ఎమౌంట్‌కు అంటే ఒక్క పైసా కూడా లేకుండా 8 సంవత్సరాల తరువాత డబ్బు ఇచ్చే విధంగా అన్ని రిలాక్సేషన్స్ ఇచ్చి దక్కన్ పేపర్ మిల్స్‌కు కట్టబెట్టటం సరైన విధానం కాదంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు చంద్రబాబునాయుడుగారికి లెటర్ వ్రాశారు. నేడు కొనసాగుతున్నది ఏమిటి? గత ప్రభుత్వం ఒక హౌస్ కమిటి వేసింది. ఆ కమిటి రిపోర్ట్ ఇచ్చింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా హౌస్ కమిటి వేసింది. ఆ సభాసంఘం ఇచ్చిన రికమండేషన్ ఏమంటే దీనిని నడిపించాలనే ఆలోచన చేయాలంటూ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించి సి.ఎమ్.గారికి సమర్పించటం జరిగింది. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ దీని మీద అతీ గతీ లేదు. ఇదివరకు చాలా రిలాక్సేషన్స్ ఇచ్చాము. తెలంగాణాలో ఉన్న ఏకైక పెద్ద పరిశ్రమ ఇది. నిజాం పరిపాలనా కాలంనుండి ఉన్న ఈ పరిశ్రమను అమ్మే అధికారం ఎవరికీ లేదు. ప్రైవేటీకరణ ఉద్దేశ్యంతో కావాలనే ఎన్.ఎస్.ఎల్.ను నిర్వీర్యంచేసి దక్కన్ పేపర్ మిల్స్‌కు కట్టబెట్టటం జరుగుతోంది. దీనిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలని మేము కోరుతున్నాము. అక్కడ ఎంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయంటే షుగర్‌కేన్‌కు సరైన రేటు లేదు, కండసార ఫ్యాక్టరీలన్నీ మూతపడిపోయాయి. షుగర్‌కేన్ రైతులను దక్కన్ పేపర్ మిల్స్ వారు చాలా ఇబ్బందులుపెడుతున్నారు. కనీసం తీసుకుంటామన్న

లేభర్‌ను కూడా తీసుకోని పరిస్థితి ఉన్నది. కాంట్రాక్ట్ లేబర్‌ను తీసుకుంటామని చెప్పారు. బలవంతంగా అందులో పనిచేసే కార్మికులకు వి.ఆర్.ఎస్. ఇప్పించారు. ఇప్పుడు ఎవరినీ తీసుకోలేని పరిస్థితి ఉన్నది. కార్మికులు చనిపోతే కనీసం పట్టించుకోవటం కూడా లేదు. ప్రభుత్వ వాటా 49% ఉన్నప్పటికీ వారు తమ డైరెక్టర్స్‌ను ఎక్కువమందిని పెట్టుకుని వారు అనుకున్నది సాగించుకుంటున్నారు. ప్రభుత్వ నియంత్రణ లేదు కాబట్టి వారు ఈవిధంగా చేస్తున్నారు. వారిపై కంపల్సరీగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. లేకపోతే తెలంగాణా రైతుల కోపానికి, ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికావలసి వస్తుంది.

బస్ డిపోలను ఎత్తివేయంటం దారుణం. ఎందుకు ఎత్తివేస్తున్నారో అర్థం కాదు. క్రొత్త డిపోలు కావాలి. అధికార వికేంద్రీకరణచేసి క్రొత్త బస్సు డిపోలను ఏర్పాటుచేయవలసిన అవసరముందని మనం చెబుతుంటే క్రొత్త వాటిని నిర్మించకుండా ప్రజల సౌకర్యార్థం నిర్మించినటువంటి ఉన్నటువంటి బస్సు డిపోలను ఎత్తివేయటం దురదృష్టకరం. ఆర్టీసి లాభాల్లో లేదు, నష్టాల్లో ఉందనే కుంటిసాకులు చెప్పి ప్రభుత్వం బస్సు డిపోలను ఎత్తివేస్తుంది. ఎలుకలు ఉన్నాయని ఇళ్లు తగలబెట్టుకున్నట్లుగా ఉన్నది. దానికి ప్రణాళిక ఏర్పాటుచేసుకోవాలి. ఆర్టీసిని ఎలా పునరుద్ధరించాలో ఆలోచించాలి. కష్టాలలో ఉందని కూర్చుంటామా? అన్నీ లాభాలలోనే నడుస్తాయా? ప్రజల సౌకర్యార్థం అన్ని ప్రాంతాలకు బస్సులను నడపవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. దానిని లాభాల దృష్టితోనో లేక వ్యాపార దృష్టితోనో చూడటం ఏమిటి? ప్రజల సౌకర్యార్థం నష్టమైనా భరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. వెంటనే ఈ బస్ డిపోలను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాలో ఉన్న నాలుగు బస్సు డిపోలను మూసివేయటం జరిగింది. క్రొత్త బస్సు డిపోలు కావాలంటే ఉన్న డిపోలు మూసివేయటం కాదు. కొండ నాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లుంది.

జి.ఓ. 610 అమలులో దోబూచులాట కనపడుతోంది, చిత్తశుద్ధి లేదు. నామమాత్రంగా హౌస్ కమిటి వేశారు తప్ప చేయాలనే తపన ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడటంలేదు. కేవలం హౌస్ కమిటి వేసి చేతులు దులుపుకున్నారు. ఇంప్లిమెంటేషన్‌లో ఒక్క ఇంచ్ కూడా ముందుకు జరగటంలేదు. ప్రభుత్వరంగ సంస్థలను కూడా జి.ఒ.610 పరిధిలోకి తీసుకురావాలని కోరుతున్నాను. నాన్‌లోకల్స్‌గా ఐడెంటిఫై చేసినవారిని సూపర్ న్యూమరీ పోస్ట్‌లు క్రియేట్‌చేసి ఆంధ్రప్రాంతానికి పంపించాలంటే ఇంతవరకు ఒక్క ఇంచ్ కూడా కదిలించలేని పరిస్థితిలో ఉన్నాము. అన్నీ ఆటంకాలే ఎదురవుతున్నాయి. ఆరు నెలల్లో ఇంప్లిమెంట్ చేస్తాము, జూన్‌లోపల ఇంప్లిమెంట్ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటికి రెండు నెలలు గడచినప్పటికీ ఒక్క ఇంచ్ కూడా కదలకపోవటం దురదృష్టకరం. కాబట్టి దానిపైన చర్యలు తీసుకోవాలి. ఇమ్మీడియెట్‌గా సూపర్ న్యూమరీ పోస్ట్‌లు క్రియేట్‌చేసి తెలంగాణా ప్రాంతవాసులకు ఆ ప్లేస్‌లో ఉద్యోగాలు ఇవ్వాలని మిమ్మల్ని కోరుతున్నాను.
ఉ.11.40

అధ్యక్షా, ఎన్నికలు వస్తున్నాయి. ఎన్నికలొస్తున్నాయి కాబట్టి మళ్లీ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చింది. ఇంతకుముందు స్థానిక సంస్థల ఎన్నికల ముందు పల్లెబాటలు. మునిసిపల్ ఎన్నికల ముందు నగర బాటలు. హైదరాబాదు ఎలెక్షన్స్ వస్తున్నాయి కాబట్టి ఇప్పుడు హైదరాబాదు బాట పడతారు. అందుకే పాతబస్తీ పునరుద్ధరిస్తామని చెప్పి రు.2,024.65 కోట్ల ప్యాకేజీని ప్రకటించడం చాలా సంతోషం. కాని అలాంటి ప్యాకేజీలు, హామీలు గతంలో ఉల్లంఘన జరిగినట్లుగా, ఆచరణలోకి రానట్లుగా హైదరాబాదు విషయంలో కూడా అట్లా చేయకుండా దయచేసి ఆ ప్యాకేజీని తొందరగా ప్రకటించి తొందరగా అమలు చేయండి. ఎలెక్షన్స్ పేరుతో

అయినా తెలంగాణా ప్రాంతం బాగుపడేటట్లు చూడండి. అదేవిధంగా సమతుల్యత పాటిస్తామని చెబుతున్నారు కాని సమతుల్యత ఎక్కడా లేదు. రాజ్యాంగం ప్రకారం సమతుల్యత పాటించాలని ఉన్నప్పటికీ అది ఆచరణలో ఆమడదూరంలో ఉంది తప్ప అది కనపడడం లేదు. మేడిపండు చూడ మేలిమై ఉండు పొట్టవిప్పి చూడ పురుగులుండు అన్నట్లుగా ఎక్కడా సమతుల్యత అనేది కనిపించడం లేదు. అభివృద్ధి బాటలో ప్రభుత్వం నడుస్తున్నదని గత ప్రభుత్వం చెప్పుకుంటే ఈ ప్రభుత్వం కూడా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. అభివృద్ధి సాధించింది దేనిలో అంటే ఆకలి చావులలో, రైతుల ఆత్మహత్యలలో, చేనేత కార్మికుల ఆత్మహత్యలలో, జల దోపిడీలో, ప్రాంతాల హక్కులు కబళించడంలో, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలలో, దళితుల మధ్య రిజర్వేషన్ కొట్లాటలు పెట్టడంలో అభివృద్ధి సాధించింది ఈ ప్రభుత్వం

( బెల్ మోగింది)

ఐఐటి పేరుతో జిల్లాల మధ్య చిచ్చు పెట్టడంలో అభివృద్ధి, మంత్రి పదవుల పేరుతో ఎమ్ఎల్ఏలను ఊరించడంలో అభివృద్ధి, మద్యం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడంలో అభివృద్ధి, కరెంట్ కోతలోఅభివృద్ధి , కరెంట్ బిల్లుల మోతలో అభివృద్ధి, పార్టీల మధ్య చిచ్చు పెట్టడంలో అభివృద్ధి, అనైక్యతలో అభివృద్ధి, తెలంగాణా భూములు చౌకగా కొని అమ్మడంలో అభివృద్ధి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్షంలోకి రావాలని అనేక ప్రమాణాలు చేసి, ఆ ప్రమాణాలు పాటించకపోవడంలో అభివృద్ధి, రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో పథకాలు పెట్టి ఆ పథకాలు అమలుకు నోచుకోక, ఆచరణలోకి రాకపోవడంలో అభివృద్ధి, బాటలలో అభివృద్ధి, హామీలు ఆచరణకి నోచుకోకపోవడంలో అభివృద్ధి, అప్పుల్లో అభివృద్ధి, అధికార దుర్వినియోగంలో అభివృద్ధి, అవినీతిలో అభివృద్ధి, జిల్లాల మధ్య చిచ్చు పెట్టడంలో అభివృద్ధి........ ఈ విధంగా కొన్ని రోజులలో చిచ్చుబుడ్డిలాగా పేలిపోతారు.

అధ్యక్షా, కోట్లలో అభివృద్ధి, రేట్లలో అభివృద్ధి అందమైన మాటలతో రాశారు ఈ పుస్తకం రాశారు ఈ కావ్యం ఈ అంకెల గారడీలు మీరు పలికే పేరడీలు వినడానికి మాత్రమే ఎంతో శ్రావ్యం శ్రావ్యం నిమ్మలంగా బ్రతుకు లేదు మాకు గంజిలోకి మెతుకు లేదు మీరు చెప్పే అభివృద్ధి అంతా మృగ్యం మృగ్యం పెత్తనాలు ఇక వద్దు పొత్తులు ఇక రద్దు ఈ పొత్తులు ఇక రద్దు మా రాజ్యం మాకిస్తే అదే మాకు మహా భాగ్యం భాగ్యం ప్రజల ఆకాంక్షను పరిరక్షిస్తే అదే అసలు సిసలు ప్రజాస్వామ్యం ప్రజల ఆకాంక్షలు పరిరక్షిస్తే అదే అసలు సిసలు ప్రజాస్వామ్యం మా ముక్కోటి గుండెల ఘోష ఇది మా పసికందుల శ్వాస ఇది మా కొద్దు ఈ భాగస్వామ్యం మాకొద్దు ఈ సమైక్య భాగస్వామ్యం నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో సమతుల్యత గురించి లేదు. ప్రాంతాల మధ్య విభేదాలు స్పష్టంగా కనపడుతున్నాయి. తెలంగాణాకు ఎక్కడ కూడా న్యాయం జరిగే పరిస్థితి లేదు కాబట్టి తప్పకుండా తెలంగాణా ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది. ఈ గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి, సభకు, సభ ద్వారా ప్రజలందరికీ మనవి చేసేదేమంటే నిన్న మాట్లాడినవి, ఇప్పుడు మాట్లాడినవి కాకుండా కొత్త విషయాలు మాట్లాడతాను. మాట్లాడినవే నేను మాట్లాడను కాబట్టి కాస్త నాకు ఎక్కువ అవకాశమివ్వడానికి చూడండి. ప్రభుత్వానికి, ప్రజలకు అర్థమయ్యేవిధంగా మాట్లాడతాను.

చైర్మన్‌ః 30 నిమిషాలలో మీరు ముగించాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, పాలసీ డాక్యుమెంట్ మీద, గవర్నర్ గారి ప్రసంగం మీద చర్చ జరుగుతున్నప్పుడు ఈ సమయంలో మంత్రుల సంఖ్య చూడండి. ఈ విషయంలో ప్రభుత్వం యొక్క సీరియస్‌నెస్ చూడండి. గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు.రోశయ్య గారు కూడా సభలో లేరు. వారు పోయిన సభలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఉండి చెప్పేవారు. ఈ ఉపన్యాసం అంకెలగారడీ అని, మయ సభలాగా ఉందని, మరొకటి అని చెప్పేవారు. గవర్నర్ గారి ప్రసంగం ద్వారా ఇంత అధ్వాన్నకర పరిస్థితుల్లో మెజారిటీ ప్రజల మనోభావాలకు సంబంధించిన బాధలు, గాథలు, సమస్యలు ప్రతిబింబించకుండా ప్రసంగం చేయిస్తే పాపం ఆయన ఎంత మనసు నొచ్చుకున్నారో ? పెద్ద మనిషి గవర్నర్ గారు రెండో అంశమేమంటే పాలసీ డాక్యుమెంట్‌కు సంబంధించి గత సంవత్సరం మన సభ ద్వారా బడ్జెట్‌ని ఇచ్చాము. కాకపోతే అప్రాప్రియేషన్ బిల్లు కూడా చర్చకు నోచుకోలేదు. అది ఒక భాగం. కాని ఆ బడ్జెట్‌కు సంబంధించి ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనారిటీస్ వంటి అణగారిన వర్గాల వారికి ఏమైనా లభం జరిగిందా, వారి జీవన విధానంలో మారుప వచ్చిందా, మార్పురాకపోతే ప్రభుత్వం గుణపాఠంగా తీసుకొని దానిని విశ్లేషించుకొని, వివరాలను ఆలోచించుకొని దానికి సంబంధించిన విధంగా గవర్నర్ గారి ప్రసంగాన్ని సంపూర్ణంగా అన్ని వైపులా విశ్లేషించుకొని వచ్చింది అనుకోవడానికి వీలుంటుంది. అంతే తప్ప నిన్నగవర్నర్ గారి ప్రసంగం అంతా ఒకటికి పది సార్లు చూశాము. రాజకీయ విశ్లేషకులు కూడా విశ్లేషించారు. అన్ని ప్రతిపక్ష, ఇతర పక్షాలు మాట్లాడారు. ప్రభుత్వం వైపునుంచి కూడా మాట్లాడారు. చాలా అంశాలున్నాయి ఇందులో. భ్రుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌కు సంబంధించి ప్రిలిమినరీగా ఎలా ఉంటుందో అని చెప్పడానికి గవర్నర్ గారి ప్రసంగం ఒక మచ్చుతునక. కాబట్టి ఆ బడ్జెట్‌లో అగపడకుండానే అగపడే ప్రపంచబ్యాంకు షరతులుంటాయని గవర్నర్ గారి ప్రసంగం చెప్పకనే చెబుతున్నది. దీనిలో మానవ ముఖంలో సంస్కరణలు ఉంటాయట. మానవ ముఖం అంటే ఏమిటి? అది అసలే పులి ఆయె. మేకతోలు కప్పుకున్నంత మాత్రాన మేక అవుతుందా? సంస్కరణలు మానవ ముఖంతో ఉంటాయా? మీరు ఆర్టీసీ డిపోలను మూసేయాలని చూస్తున్నారు. నీటి మీటర్లు పెట్టాలని చూస్తున్నారు. పేదల మీద అనేక భారాలు వేయాలని చూస్తున్నారు. మేం గతంలో గత ప్రభుత్వం వెంటపడితే మాతో పాటు గొంతు కలిపి ప్రపంచబ్యాంకు జీతగాళ్లని మీరు కూడా నినాదాలు చేశారే ! ఏమిటిది? అధికారం కోసమాఅప్పుడు చేసిన నినాదాలు? ఇప్పుడేమో పీఠాన్ని నిలబెట్టుకోవడానికా ఈ అవకాశవాదం? అందుకనే గవర్నర్ గారి ప్రసంగంలో విద్య, వైద్యం, నిత్యావసరవస్తువుల ధరలు పెరిగి అల్లాడుతున్న ప్రజానీకంకు సంబంధించి ఏ రకమైన ఉపశమనాలు లేకపోవడం వంటి లో అత్యంత బాధాకరమైన పరిస్థితులన్నాయని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఇది ఒక్క మాటలో చెప్పాలంటే తలసరి ఆదాయం ఒక్క మనిషికి రు. 26 వేలకు పెరిగిపోయిందని, ఇది జాతీయ స్థాయికంటే అధికమని చెబుతున్నారు. అవునండీ ..... పది శాతమున్న పెద్దల ఆదాయాన్ని 90 శాతమున్న పేద, మధ్యతరగతి వాళ్ల ఆదయాన్ని కలిపి రు. 26 వేల ఆదాయాన్ని వారికి అంటగట్టారా? నేను ఈ ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా అడుగుతున్నాను. ఏ పాలేరుకైనా రు. 26 వేల సంవత్సరం జీతం ఇస్తున్నారేమో చూడండి. అంకెల గారడీ చేసి, భాగహారాలు, హెచ్చింపులు చేసి వారి ఆదాయం కానిది, వారికి రానిది అంటగట్టి మేము పెద్దలమంటే ఇంతకంటే అత్యంత బాధాకరమైన అంశం మరొకటి ఉండదని నేను చెప్పదలచుకున్నాను. పదవ ప్రణాళిక మొత్తం అయిపోయిందట, అది చాలా తగ్గిపోయిందట ఒప్పుకుంటున్నారు. అంతవరకు శంకిచడం లేదు. కాని 11వ ప్రణాళిక మాత్రం మొత్తం ఊహకు అందకుండా పోతుందట. సేవారంగం 8.11 శాతానికి పెరుగుతుందట. పరిశ్రమల రంగం 8.36 శాతం వుంటే 9.30 శాతం అవుతుందట. వ్యవసాయం మాత్రం 2.88 శాతమే ఉందట ఇప్పుడు. పచ్చదనం, పరిశుభ్రత పోయి

హరితవిప్లవ కారులు వచ్చారు. ఆ రకంగా 0.13 శాతానికి మన వ్యవసాయ అభివృద్ధి అగుపడుతుంది. క్షేత్రస్థాయిలో అగుపడతుందా? అగుపడదు. దీనికి కారణమేమిటి? కారణాలు శోధించుకుంటూ దాని వైఫల్యాలను మీరు కనీసం విశ్లేషించుకుంటున్నారా? ఒకాయన ఉదయం నుండి పనిచేసి జానడంత తాడు పేనాడట. రాత్రి అయితే దీపం తీసుకురామ్మా మొత్తం తాడు పేనేసి అవతల పారేస్తా, మొత్తం వ్యవసాయాన్ని చేసేస్తా అన్నాడట ! అట్లే ఉంది కదమ్మా ఇది?

ఉ.11.50

మా రోశయ్యగారు 2009 వరకు రెవిన్యూ లోటు ఉండదని అంటున్నారు. మరల అప్పుడు ఎన్నికలు వస్తాయి. అప్పుడు రెవిన్యూ లోటు లేకపోతే చాలా బాగుంటుంది. మీరు అసలు ఖర్చు పెడితే కదా లోటు ఉండేది? కేటాయించిన దానిని ఖర్చు పెట్టకుండా దాచిపెట్టుకుంటున్నారు. విడుదల చేసిన తీరు గమనిస్తే మీ ఆత్మ క్షోభిస్తుందని ఆర్థిక శాఖకు చెప్పదలచుకున్నాను. 2012వరకు బడ్జెట్ అని చెబుతున్నారు. 2020వరకు అని ప్రతిపక్షంలోని వారు చెప్పేవారు. 2012వరకు అని మీరు ఎలా అనుకుంటారు ? ఇది హాస్యాస్పదం కాదా? వాస్తవాలకు విరుద్ధంగా నేల విడిచి సాము చేసిన వారు చరిత్రలో మిగలలేదు. ఈ రోజు ఉన్న పరిస్థితులలో వ్యవసాయ ఉత్పత్తి వాటా క్రింద 0.13శాతం అని చెబుతున్నారు. అదే గవర్నర్ ప్రసంగంలో ఆహారధాన్యాలు 169 లక్షల టన్నులు ఉత్పత్తి చేశామని అంటారా? కాంట్రడిక్టరీ వర్షన్ ఉంటే మీ నిజాయితీని ఎలా శంకించకుండా ఉండాలో చెప్పండి. నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. వ్యవసాయానికి సంబందించినవి కూడా పెరిగాయి. దానికి కారణం ఏమిటి? దానితో మధ్య దళారులను మేపుతున్నారా? ఈ అంశాలకు బాధ్యత లేదా? రైతుకు రుణభారం దీనిపై పెరిగిందని ఒప్పుకుంటున్నారు. మూడు సంవత్సరాలలో రు.75 కోట్ల రుణాలు ఇస్తామని అంటున్నారు. వ్యవసాయానికి సంబంధించి 40 లక్షల మంది అర్హులు ఉన్నారని బ్యాంకుల వారు ఒప్పుకున్నారు. 24 లక్షల కౌలు రైతులున్నారు. వారికి అప్పు పుట్టక అప్పులపాలై గుంటూరు జిల్లాలోని రెంటచింతల గ్రామంలో 50 మంది కిడ్నీలు అమ్ముకున్నది వాస్తవం కాదా? ఇవన్నీ ప్రాజెక్టు లేకనో, నీరు లేకనో రైతులు ఆత్మహత్యలనో కిడ్నీలు అమ్ముకోవడం జరుగుతుందని రైతు రాజ్యం, రైతు ప్రభుత్వం అని భావిస్తే వారు అజ్ఞానులు తప్ప సుజ్ఞానులు ఎలా అవుతారు? ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను రైతు సమస్యలు తెలిసిన వాడిని రైతులకు మేలు చేస్తానని జయతీఘోష్ కమీషన్‌ను వేశారే? ఆ కమిటీ రిపోర్ట్సు అమలు చేశారా? రైతు మీద జరిగే మార్కెట్ దోపిడీని అరికట్టమని చెప్పింది. రైతు కుటుంబాలకు వైద్యం, విద్య అనేక రకాలుగా వచ్చే ఆపదలలో ఏ రకంగా ఆర్థిక భారం పడకుండా చూడాలని చెప్పింది. పి.ఎ.చౌదరి కమిటీ రిపోర్టు ఇచ్చారు. రామచందర్‌గారి కమీషన్ రిపోర్టు ఇప్పటి వరకు బయటకు తీయలేదు. రైతు పండించిన పంటకు కల్లంలో ధర ఉండదు. రైతు చేతి నుండి పోయిన తరువాత డబ్బు వస్తుంది. ఈ రకంగా అయితే రైతు రాజ్యం అని చెప్పుకోవడానికి ఏ విధంగా అర్హులో చెప్పండి. దీనికి మీరు పెట్టవలసిన పెట్టుబడి ఎంత? మూడు సంవత్సరాలు అయిపోయింది. 2012 వరకు పోతామంటే ఎలా? ఈ రోజు ఉన్న విత్తన సరఫరా రైతాంగం ఆత్మహత్యలకు కారణం అయింది. ప్రతిపక్షాలు చేసే సద్విమర్శలను తీసుకోవడం లేదు. కోర్టులు మందలించినా అర్థం చేసుకోవడం లేదు. కోర్టు తీర్పులు పట్టనే పట్టవు. వ్యవసాయానికి సంబంధించి 2003-4కి 286 లక్షల క్వింటాల్సు విత్తనాలు కావలసి ఉంటే 0.01 శాతం సరఫరా చేశామని చెప్పారు. 2004లో 2.68 కావలసి ఉంటే 0.34 శాతం , 2004-5కి 5.69 అయితే 0.83 శాతం మాత్రమే సరఫరా చేశామని చెప్పారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటే చరిత్ర క్షమించదు. జయంతీఘోష్ కమీషన్ రిపోర్టును ప్రక్కకు పారేశారు. సిఫారసులను అటకెక్కిస్తే ఎలా? ప్రాజెక్ట్సు పూర్తి అయితే ఆత్మహత్యలు తగ్గుతాయా? పంజాబ్‌లో 95 శాతం ఇరిగేషన్ ఉంది. దానికి కారణం ఏమిటి? అక్కడ

ఆత్మహత్యలున్నాయా? అందుకే జయంతీఘోష్ కమీషన్ చెప్పిన దోపిడీ గురించి ఆలోచించకుండా చేస్తున్నారు.

రైతు నాశనం అవడానికి ప్రధానం కారణం విద్యుత్. దానికి సంబంధించి రైతుకు ఉచిత విద్యుత్ ఇచ్చి కొంత ఊరట కలిగించారు. మేము హర్షించాము. బకాయిలు మాఫీ చేసి మరికొంత ఊరట కలిగించారు. మూడు సంవత్సరాలు దాటి పోయింది. వ్యవసాయం మీద వ్యతిరేకం పెరిగిపోయింది. మీ విద్యుత్ సరఫరా ఎలా ఉందంటే రైతులు అల్లాడుతున్నారు. గవర్నర్‌గారి ప్రసంగంలో చేసిన తీరు చూస్తుంటే పేజి నెం . 16లో 1999 సంవత్సంలోనే ఉత్పాదనను ప్రారంభించవలసి ఉన్న స్వల్పకాలిక ఉత్పాదన విద్యుత్ ప్రాజెక్టులు ఇంతవరకు తమ కార్యకలాపాలను ప్రారంభించలేకపోయాయి. ఇటీవల్ ప్రాజెక్టుల అములును పూర్తి చేసుకున్నాయి. తరువాత కూడా వాటికి సహజవాయువును సరఫరా చేయలేకపోవడమే ఇందుకు కారణం . 2008 సంవత్సరం నుండి సహజ వాయువు లభ్యంగా ఉంది. ఆ తరువాత విద్యుత్ పరిస్థితి వెనువెంటనే మెరుగవుతుందని ప్రస్తుతం తెలియచేస్తున్నాము అని ఉంది. దీనికి ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవలసిన అంశం . ఆ రోజుపిపిఎలకు 1993-94లో ఎంటర్ అయ్యారని ఇటువైపు ఉన్నప్పుడు చెప్పారు. సహజవాయువు రాలేదు. కేంద్ర ప్రభుత్వం కంట్రోల్‌లో ఉన్న గెయిల్ సహజవాయువును ఇవ్వవలసి ఉంది. దానికి ప్రతి సంవత్సరం రు.30 వేల కోట్లు ఆదాయం వస్తుంది. మనకు 1200 మెగావాట్సు విద్యుత్ మాత్రమే తక్కువ అయింది. లెక్కప్రకారం వారు 1400 మెగావాట్సు ఇవ్వాలి. ఇంకా మిగిలిన 200 మెగావాట్సు విద్యుత్‌ను అమ్మేవారము. మూడు సంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి ఇంకా దొంగలు దొంగలు అని ప్రతిపక్షం వైపు చూపిస్తే ఎలా? అసలు మిమ్ములను చరిత్ర ఎలా క్షమిస్తుంది? పిపిఎలను రెవ్యూ చేయాలని అనుకున్నాము. గెయిల్ కంపెన్సేషన్ ఇవ్వవలసిన అసరం ఉందా, లేదా? నాఫ్తాతో తయారుచేస్తే రు.6.50, గ్యాస్‌తో చేస్తే రు.1.50 పడుతుంది. రిమెయినింగ్ అమౌంట్ గెయిల్ మీద వేసి రాబట్టవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందా, లేదా? విద్యుత్ లేక రైతు నాశనం అవుతున్నాడు. సంపద పోతుంది. అప్పులపాలౌతున్నాడు. రాష్ట్రం అంతా అతలాకుతలం అవుతుంది. దీనికి కారణం మేము కాదంటే ఎలా? నిమ్మకాయ వాటంగా చాలా ముందుకు పోతున్నాము. అక్కరలేని విమర్శలు చేస్తున్నారని లెజిస్లేటివ్ మినిస్టరుగారు అంటున్నారు. ఇవన్నీ అక్కరలేని విమర్శలా? ఆల్ ఫ్లోర్ లీడర్సును తీసుకొని ప్రధానమంత్రి వద్దకు వెళదాము. గవర్నమెంట్‌లో అప్పుడు వాజ్‌పేయిగారు, ఇప్పుడు మరొకరు ఉన్నారు. ఇక్కడ అధికారంలో చంద్రబాబుగారు ఉన్నా, రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నా అది మీ బాధ్యత . వారు ఎందుకు చేయలేకపోతున్నారో అడుగుదాము. గెయిల్ చేసిన దుర్మార్గానికి మీరు బాధ్యులని చెబుతాము. ఒక్క రిప్రజంటేషన్ కూడా తీసుకోలేకపోయారే?

మ.12.00

ఇది రైతు రాజ్యమా? మీరొకవైపు రూ. 300 కోట్ల వడ్డీ మాఫీ అంటున్నారు, మరొక వైపు రూ. 1400 కోట్లు రీషెడ్యూల్ చేసి ఇస్తామంటున్నారు, ఏ రకంగా మీరు దీన్ని సమర్థించుకుంటారు? రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏమైనా ఇస్తారా? మేము ఇవన్నీ మాట్లాడుతుంటే అవి వారికి సూదుల్లాగా గుచ్చుకుంటున్నాయి. మీరు ఈ వాస్తవాలను గమనించడంలో విఫలమయ్యారని చెప్పదలుచుకున్నాం . మీరు ఈ విషయాల న్నింటినీ గవర్నర్‌గారి నోట చెప్పించలేకపోవడమన్నది ప్రభుత్వం చేతగాని తనం కాదా? వాస్తవాలు ఒప్పుకో వాలి. పరిస్థితులను అధ్యయనం చేయాలి, తప్పు చేసిన వాళ్లు సరిదిద్దుకోవాలి. శాసనసభను విశ్వాసం లోకి తీసుకోవాలి. శాసనసభలో వుండే ప్రతిపక్షాలు, ఇతర పక్షాలు చేసే సూచనలు, విమర్శలను స్వీకరించి పరిశీలన

చేసుకుంటే ప్రభుత్వానికి మంచి ఆలోచనలు వస్తాయి. ప్రభుత్వం తనకు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే ఆమేరకు తప్పకుండా గుణపాఠాలు వస్తాయి.

మేడమ్, ఈ ప్రభుత్వంలో సంక్షేమం చాలా దారుణంగా వుంది. ఎటుచూసినా 80 శాతం ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలున్నారు. వీళ్లు విద్యకు దూరం, వైద్యానికి దూరం, సంక్షేమానికి దూరం . వీళ్లుకు నూటికి 80 శాతం మంది ఉన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా, వీళ్ల సంక్షేమమున్నది ఆ ప్రభుత్వ దయాదాక్షిణ్యాలు కాదు. ఇది మూల పెట్టుబడి. 80 శాతం మంది వున్న వీళ్ల పిల్లలు విజ్ఞానవంతులైతే, వీళ్ల నాసిరకంగా గాకుండా సంపన్నుల పిల్లల్లాగా జన్మిస్తే ఈ దేశానికి మూలస్తంభాలుగా నిలబడుతారు. కనీసం ఆ సోయి, స్పృహ పాలకులకు వుందా? ప్రత్యేకంగా ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వానికి అది ఉండవలసిన అవసరం లేదా? ఈ అంశాలన్నింటినీ మాట్లాడకపోవడం అత్యంత బాధాకరం, మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశారు, వేసిన తర్వాత పొమ్మనలేక పొగపెట్టి టెర్మ్ అయిపోయిన తర్వాత వారిని పంపించేశారు. పంపించేసి మీరేమి చేస్తున్నారు? 108 నుంచి 118 వరకు కమిషన్ రాష్ట్రమంతటా తిరిగి జీ.ఓ.లు ఇచ్చింది. ఆ జీఓ ల ద్వారా, ఎస్ఐ, ఎంఆర్ఓ ల దగ్గర నుంచి కలెక్టర్ల ద్వారా ఇప్పటి వరకు మీరు అన్ని విషయాలను ప్రతి మూడు మాసాలకు ఒకసారి రెవ్యూ చేస్తే దళితుల మీద దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలను అరికట్టే వీలుంది. మీకసలు పాలన మీద, దళితుల మీద సోయి వుందా? చట్టాలను అమలు చేయలేకపోవడం చేతకాని తనం కాదా? అధికారులను నడిపించే బాధ్యత మీది కాదా? అధికారులను దళితులు నడిపిస్తారా? మీకు అవసరం వచ్చిన చోట అధికారులను నడిపిస్తారా? జస్టిస్ పున్నయ్య కమిషన్ రిపోర్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుందా? రిపోర్టు బయటపెట్టరా? ఇంతకంటె బాధాకరమైనది మరొకటి లేదు. ఈరోజున్న పరిస్థితుల్లో ఎన్ని చెప్పినా, మేము చాలా ముందుకు పోతున్నాం, అన్ని రకాలుగా సంక్షేమం చేపడుతున్నామంటే అది వాస్తవం కాదు. కాగ్ చెప్పినా, మరొకరు చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పెద్దలు రాజశేఖర్‌రెడ్డిగారు ఇంతకు ముందు ఇటువైపు ఉన్నపుడు చెప్పారు, చంద్రబాబుగారి ప్రభుత్వం తోలు మందం ప్రభుత్వం, అది ఖడ్గ మృగం లాంటిదని అన్నారు. ఇప్పుడు మీ ప్రభుత్వాన్ని ఏమనాలి? మీరే చెప్పండి. మీరు ప్రతిపక్షంలో ఉన్నపుడు చేసిన బాసలు, చెప్పిన మాటలు అమలు చేయవలసిన బాధ్యత మీమీద ఇప్పుడు లేదా? ఏ రకంగా అమలు చేస్తారు? స్ఫూర్తి, కేటాయింపులు వస్తాయని , గవర్నర్ గారి ప్రసంగంలో చెబుతారని ప్రజలు భావించారు గాని అది రాకుండా చేశారు, దీనికి ఏమి చెబుతారని అడుగుతున్నాను.

ఇకపోతే ఎస్సి ల సంక్షేమం . ఇక్కడున్న మీకు, నాకు, చాలా మందికి తెలుసు . 2006-07 లో మీరు రూ. 1553 కోట్లు కేటాయించి రూ. 500 కోట్లు పెన్షన్స్, ఇళ్ల కోసం పెట్టి, రూ. 300కోట్లు తర్వాత మళ్లిస్తే మిగిలిందేమిటి? పంచపాండవులు మంచం కోళ్లని చెప్పి మూడు వేళ్లు చూపించినట్లుగా , ఆ మూడు వందల కోట్లలో కూడా పాపం రోశయ్యగారు విడుదల చేసింది కూడా అంతంత మాత్రమే . ఇది మీరు నిధులు ఇచ్చిన తీరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో 70 శాతం మంది దళితులు నిరక్షరాస్యులు . 5.5శాతం మంది నిరుద్యోగులుగా అర్హులైన దళితులున్నారు. 45వేల ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు. పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తారు గాని దళితులకు ఇవ్వరు. ఎస్సి, ఎస్టి కార్పోరేషన్‌కు ఇచ్చిన రుణాలన్నింటినీ ఒకసారి పూర్తిగా రద్దు చేయండి, అన్ని బాధ్యతలు తీసుకొని చేయండి. నష్టపోయిన పారిశ్రామికవే

త్తకు ఇస్తారు గాని నష్టపోయిన దళితులకు ఇవ్వరా? పారిశ్రామికవేత్తదే పెట్టుబడా? దళితులకు ఇవ్వవలసింది పెట్టుబడి కాదా? ఈ అంశాలను గమనించకపోవడం అత్యంత బాధాకరం. దళితుల విద్యుత్ బకాయిలను రద్దు చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు గాని క్షేత్ర స్థాయిలో అది జరగడం లేదు, అత్యంత బాధాకరంగా వుంది. 16 లక్షల మంది చర్మకారులకు 94 లెదర్ ఇండస్ట్రీ పార్కులని ఇక్కడ అన్నారు, పెద్ద గోల అయింది. అవి ఎక్కడ వున్నాయో బూతద్దం పెట్టి చూసినా అగుపడడం లేదు. అంటే ఇవన్నీ కేవలం మాటల కోసమేనా? మాటలతో తీపిదనం దళితులకు, చేష్టలతో తీపిదనం పెద్దలకా? ఈవిధంగా వ్యవహరిస్తే ఇక మీరు దళితులకు, పేదలకు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఏమేరకు పాటుపడతారో ఒకసారి ఆలో చించమని కోరుతున్నాను. జోగినీ వ్యవస్థ ఇంకా కొనసాగుతూనే ఉంది. దాన్ని అరికట్టడానికి ఎవ్వరికీ ఏర కంగానూ ఆలోచన రావడం లేదు. న్యాయవ్యవస్థలో దళితులకు, అణగారిన వర్గాలకు ఎంత వాటా వుంది? ప్రభుత్వానికి ఉన్నంత చొరవే వుంది అందులో. ప్రభుత్వానికి ఎంత చొరవ వుందో అంతే వుంది అందులో. ఎండోమెంట్స్ పూజారుల్లో మన దళితులు ఎక్కడ వుండాలి ? ముందు గడప లేక చివరి గడప దగ్గర వుండాలా? చివర్లోనే పెడుతున్నారు, ఇది మనకు దళితుల ఎడల వున్న భావన. రంగారెడ్డి జిల్లాలో మాపార్టీ తరపున సైకిలు యాత్ర చేపడితే నేను కూడా వెళ్లాను. ఇంకా కూడా అక్కడి పెద్దలు దళితులను గుళ్లలోకి రానీయడం లేదు. హైదరాబాదు చుట్టుప్రక్క వుంది అది, ఎవరికి సిగ్గుచేటు ఇది? ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటుగా అని పించడం లేదా? తొమ్మిదేళ్లు వాళ్లు అధికారంలో వున్నారని అంటున్నారు, మీరు అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయిపోంది కదా, ఇప్పుడేమి చేస్తున్నారు మీరు? ఎస్‌సి లకు సంబంధించిన పౌర హక్కులను కాలరాస్తు న్నారు. అనేక రకాలుగా ఎస్‌సి లను హింసిస్తున్నారు, వంచిస్తున్నారు. ఈ విషయాలన్నింటినీ గవర్నర్ ప్రసంగంలో చెప్పించవలసిన అవసరం వుండె.

మ.12.10

ఇక గిరిజనులు, వారికి రాజ్యాంగం కల్పించిన హక్కుల విషయానికి వస్తే – వాళ్లూ మెజారిటీ ప్రజలే. వీళ్లు ఈనాటికీ నాగరికతకు నోచుకోలేదు. కొండల మీద, చెట్ల మీద వీళ్లు బతుకుతున్నారు. రాజ్యాంగం వారికి ప్రత్యేకమైన హక్కులు ఇచ్చింది. అవి ఎక్కడా కాపాడబడడం లేదు. వారికి సహాయం చేయడానికి ప్రభుత్వాలకు చేతులు రావడం లేదు. గిరిజనుల భూములు ఎవ్వరికీ ఇవ్వకూడదనే విషయం తెలుసు. ఈ 1/70 చట్టాన్ని అతిక్రమిస్తే, గిరిజనుల భూములు గిరిజనులకు ఇవ్వమని వారి తరపున మా పార్టీ నాయకులు అడిగితే వాళ్లను నెలల తరబడి జైళ్లలో పెట్టారు ఈ కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలుక పోతుందా? ఇదేనా మీ అభివృద్ధి? గిరిజనుల హక్కుల కోసం అడిగితే జైళ్లలో పెడతారా? ఏజన్సీ ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలి. అది అమలు చేయడం లేదు, దొడ్డిదారిన గిరిజనేతరులకు ఇస్తు న్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు వచ్చింది. గిరిజనుడు కానివాడు సర్టిఫికేట్ తెచ్చుకుంటే దాన్ని బోర్డు అంగీకరిస్తోంది, గిరిజనుడేలే, మేము చూశామని అంగీకరిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించివల సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? దొంగలను సమర్ధించే బాధ్యత ప్రభుత్వానికి వుందా? ఈ అంశాలన్నీ గవ ర్నర్ ప్రసంగంలో రావాల్సివుండె, వీటిని ఆలోచించకపోవడం చాలా బాధాకరం.

ఎల్‌టిఆర్ చట్టానికి సంబంధించి – సమతా కేసులో సుప్రీంకోర్టు ఒక తీర్పునిచ్చింది. ఎక్కడైనా సరే గిరిజనుల భూములను ఇతరులకు ఇవ్వడానికి వీలు లేదని తీర్పు చెప్పింది. లోయర్ సీలేరు వద్ద మినీ హైడల్ ప్రాజెక్టు కోసం సత్య పవర్ ప్రాజెక్ట్స్ అనే ఒక ప్రైవేటు కంపెనీకి అనుమతి మంజూరు చేయడం జరి గింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనులు చేస్తున్నారు మీరు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన, చట్టబద్ధ

మైన ప్రభుత్వమే కదా ఇది? మనం శాసనసభలో వున్నాం, శాసనసభ రాజ్యాంగ నిబంధనలు, సంప్రదాయాలు, పార్లమెంటరీ విధానాలతో సాగుతోంది. ఇక్కడేనా చట్టాలు, ఇక్కడేనా రూల్స్? బయట లేవా? రాజ్యాంగం ఈ ప్రభుత్వానికి పట్టదా? గిరిజనులకు హక్కులకు సంబంధించిన విషయాలు ఈ ప్రభుత్వానికి పట్టవా? వీటన్నింటి గురించి చెప్పాలని కోరుతున్నాను.

ఇకపోతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం . మేము చెప్పిన, చేసిన నేరమేమీ లేదు . మీరు రాష్ట్రపతి నుంచి అనుమతి తెచ్చుకోండి, సుప్రీంకోర్టు చెపిన సాధికారత ఇతర అంశాలు పరిశీలించండి, ఆల్టర్‌నేటివ్‌గా ఆలోచించండి, 274 గ్రామాలు నాశనమవుతున్నాయి, గిరిజన సంపద పోతోంది, వారికిచ్చే ప్రత్యామ్నాయం ఏర కంగా చేస్తారో చెప్పమన్నాం . దానికి తలలు పగులగొట్టడం, వెకిలిగా మాట్లాడడం చేస్తారా? మళ్లీ ఆలోచించి ఒక రిపోర్టు పెట్టండి. మీరు చెబుతున్న దాని వల్ల ఈ రకంగా నష్టం జరుగుతోంది, అందుకే మేము ఈవి ధంగా మాట్లాడుతున్నామని చెప్పలేరా?

బాక్సైట్‌కు సంబంధించి గత ప్రభుత్వం దుబాయి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నపుడు ప్రతిఘ టించడంలో అప్పుడు ప్రతిపక్షంలో వుండి ఇపుడు అధికారంలో వున్న పార్టీ వాళ్లు చాలా ముందున్నారు. ఇప్పుడు మీరు జిందాల్‌తో ఎందుకు ఒప్పందం చేసుకుంటున్నారు? అంటే వారు చేస్తే తప్పు, మీరు చేస్తే ఒప్పా? మీరు సీటు మారగానే మీ మాటలు కూడా మారిపోయాయా? మీరు రాజ్యాంగపరంగా ఆలోచించవల సిన అవసరం వుందని ఈ సందర్భంగా తెలియజేయదలుచుకున్నాను.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి లతోబాటు మైనారిటీలు కూడా వున్నారు. వీళ్లు పది శాతం మంది వున్నారు. రాష్ట్రంలో జనరల్‌గా అక్షరాస్యత దాదాపుగా 62 శాతం వుంటే వీరిది 40 శాతం లోపే వుంది. మహిళలది మరీ తక్కువ, అధ్వాన్నమైన బతుకు . వారు నాగరికులనే పేరు గాని అనాగరికులుగా బతుకుతున్నటువంటి పరి స్థితి . ఒక రూములో పది మంది ఉంటారు, వారి గురించి ఆ రకమైన స్పృహ లేదా ప్రభుత్వానికి? ఆలోచించ వలసిన అవసరం లేదా? రూ. 70 కోట్ల మంజూరు ఇచ్చారు, అది ఉపకార వేతనాలకు సరిపోయింది. చాలా గంభీరంగా చెప్పారు, ఉపకార వేతనాలు పెంచామని. ఆ డబ్బులే ఇచ్చారు. వారిది వారికే కత్తిరించి ముడిపె ట్టారు. ఇదెలా కరెక్టు అవుతుంది? మైనారిటీలకు సంబంధించి ఇక్కడ ఒక బిల్లు తేవడం జరిగింది. మేమందరమూ రాజశేఖర్ రెడ్డిగారిని అభినందిం చాం . కాని దానికి రాజ్యాంగపరమైన చిక్కులున్నాయని చెప్పాం , వినలేదు. మసీదుల నిర్మాణాలకు డబ్బుల రాలేదు, షాదీఖానాల నిర్మాణం లేదు, కార్పోరేషన్ల నుంచి ఐదు పైసల బిళ్ల కూడా బయటకు రాదు. ఇది సుపరిపాలన అందామా? గవర్నర్‌గారి నోట పలికించారే సుప రిపాలన అని . వీళ్లందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చు కదా . పాఠశాలల్లో పిల్లలకు సంబంధించి సౌకర్యాలు కల్పించ కపోవడం చాలా బాధాకరం . మీరు పాతబస్తీకి రూ. 2వేల కోట్ల పైచిలుకు కేటాయించారు, సంతోషిస్తున్నాం, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం . ఖర్చు పెడితే మంచిదే, ఖర్చు పెడతారో లేదో నమ్మకం లేదు. తొమ్మిదేళ్లు అధికారంలో వుండి వాళ్లేమి చేశారని అంటున్నారు కదా, మరి మీరు అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయింది , పాతబస్తీకి మీరేమి చేశారని అడుగుతున్నాను. ఈ మూడు సంవత్సరాల నుంచి మీరు చేస్తున్నది ఆపద మొక్కులా, లేక ఎన్నికల మొక్కులా చెప్పవలసిన అవసరం వుంది.

అసంఘటిత కార్మికులు ఒక కోటి మంది వున్నారు. లారీలు, ఆటోలు తోలేవారు, రిక్షాలు తొక్కే వారు ఇతర అసంఘటిత కార్మికులున్నారు. వ్యవసాయ కార్మికులు మరో కోటి మంది వున్నారు. ఈ రెండు

కోట్ల మందిలో మెజారిటీ ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ పేద వర్గాలు లు మాత్రమే. ఈ రెండు కోట్ల మందికి సమగ్రమైన శాసనాన్ని శాసనసభలో పెట్టాం, మీరు ప్రతిపక్షంలో వున్నపుడు ఒప్పుకున్నారు . మీరు ఆరోజు ఒప్పుకున్నటువంటి సమగ్ర శాసనం ఏమైంది? దానికి సంబంధించి అనేక సార్లు చెప్పినా లాఠీల దెబ్బలు, పోలీసు జులుం తప్ప ఏమీ చేయలేదు. అటువంటపుడు మీకు ఇతరులకు తేడా ఏమిటని అడుగుతున్నాను. మీది ప్రత్యేకమైన పద్ధతి, ప్రత్యేకమైన ప్రభుత్వమనుకుంటే అది మీవరకే మిగిలిపోతుందే తప్ప ప్రజలకు కాదు కదా ! సంఘటిత కార్మికులకు కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలలో చట్టాలున్నాయి. వారికి సంబంధించి అనేక సౌకర్యాలున్నాయి. ఈ విషయాలను ప్రభుత్వం ఆలోచించకపోవడం చాలా బాధాకరంగా వుంది.

విద్య రాష్ట్రంలో దాదాపుగా ప్రైవేటుపరమైపోతోంది. నిన్న మన మంత్రిగారు చెప్పారు, ఏదైనా స్కూలు యాజమాన్యం ఫీజులు వసూలు చేసుకుంటే, దానికింత, దీనికింత అని ఖర్చు పెడతారని చెప్పారు. ప్రభుత్వం ప్రైవేటు కాన్సెప్ట్‌తో విద్యాలయాలు నడిపితే ఎలా? రాజ్యాంగంలోని ఆర్టికల్-28 ఏమి చెబుతోంది? ఎడ్యుకేషన్‌కు సంబంధించి డిస్పారిటీస్ ఉండడం వల్ల విభజన జరుగుతోంది, వివక్షత చోటు చేసుకుంటోంది. చిన్నతనంలోనే వాడు ఆ రకంగా ఆలోచిస్తున్నాడు. ఇది అత్యంత బాధాకరం కాదా? నెహ్రూగారు సోషియలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీ అని రాజ్యాంగంలో క్రోడీకరింపజేస్తే , నెహ్రూ వారసత్వం మాది, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ వారసులమని రకరకాలుగా చెప్పుకుంటున్న మీరు ఈ పద్ధతి అవలంబిస్తే మిమ్ములను చరిత్ర ఏ రకంగా క్షమిస్తుందనుకోవాలి? ఇది ప్రపంచ బ్యాంకు షరతుల్లో భాగం కాదా? ప్రపంచ బ్యాంకుకు మూలస్థంభాలుగా వున్న పెట్టుబడిదారీ దేశాలలో సంక్షేమం చాలా గొప్పగా వుంది. 10 + 2 ఎడ్యుకేషన్ వరకు చాలా గొప్పగా వుందక్కడ . మన దగ్గర నుంచి ఒక టీమును పంపించి చూడండి. వాళ్లు మాత్రం 10 + 2 వరకు ప్రైవేటు సెక్టారు కంటె మంచిగా చెబుతారా? , మనల్ని మాత్రం ఆ రకంగా ఉండడానికి వీలు లేదని అంటారా? మనం వారి కోసం తలలు వంచి పని చేస్తామా? ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను.

ఇకపోతే వసతి గృహాలు – 4765 వసతి గృహాలున్నాయి. ఆరో తరగతి లోపైతే రూ. 9 లు ఇస్తారు, మూడు పూటల భోజనం చేయాలి. ఆరు నుంచి పదో తరగతి వరకైతే రూ. 11 లు, మూడు పూటల భోజనం చేయాలి. ఇది వసతి గృహాలకు సంబంధించినటువంటి కార్యక్రమం ! ఇంతకు ముందున్న పాలకులకంటె మేము ఎక్కువగా పెంచామంటున్నారు. మీరు వచ్చిన తర్వాత నూరు శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఆ మందం డబ్బులు మీరు ఇస్తున్నారా? అని అడుగుతున్నాను. ఏమి తింటారు ఆ పేద పిల్లలు? మీ పిల్లలు మాత్రం చాలా గొప్పవారుగా ఉండాలా? వసతి గృహాలలో వుండే పిల్లల కోసం మేము పెంచామంటున్నారు, ఏమి పెంచారు మీరు? నామమాత్రంగా పెంచి, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచితే ఎక్కడ తింటారు పేద విద్యార్థులు? ఎక్కడి నుంచి తెచ్చి పెడతారు వార్డెన్లు, అధికారులు? మీరు మాత్రం ఇవ్వరు, వారి మీద గుడ్లురిమి చూస్తారు . ఇది వసతి గృహాలకు సంబంధించిన పరిస్థితి .

వసతి గృహాలు అద్దె కొంపల్లో వున్నాయి. ఎంఎల్ఏ డబ్బుల్లోంచి కొంత డబ్బు ఇచ్చి వసతి గృహాలు కట్టాలని చెప్పాం . శాసనసభ్యులు, ఎంపీలు తమ డబ్బుల్లోంచి పది, పదిహేను శాతం వసతి గృహాలకు ఇవ్వండి. అద్దె కొంపల్లో వుంటే మెడబట్టి బయటకు దొబ్బుతున్నారు పేద పిల్లలను . నూటికి 80 శాతం విద్యారంగానికి కావలసిన క్షేత్రం అది . 80 శాతం ప్రజలనుంచి నాసిరకమైన పంట వస్తే ఎక్కడైనా దేశం ముందుకు పోతుందా? నవ భారత నిర్మాణం జరుగుతుందా? లేక శవ భారత నిర్మాణం జరుగుతుందా? ఏమి ఆలోచిస్తు

న్నారు మీరు? ఈ పద్ధతిని మార్చుకోకపోతే ఎట్టిపరిస్థితుల్లోనూ మిమ్ములను చరిత్ర క్షమించదు. ఇతరుల ముచ్చట అవసరం లేదు, మీరు కూడా ఆవిధంగానే వ్యవహరిస్తే మీకూ గుణపాఠం రాబోతోందని ఈ సందర్భంగా హెచ్చరించదలుచుకున్నాను.

ఏ రకంగా చూసినా ప్రభుత్వం తీరు చాలా అధ్వాన్నంగా వుంది. చేతి వృత్తుల వారికి సంబంధించి గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావన లేదు. గీత కార్మికులకు రూ. 2 లక్షల పై చిలుకు బీమా ఇచ్చినట్లుగా చెప్పారు. ఏమిటి మీరు ఇచ్చేది? వాళ్లు కొన్ని సంవత్సరాలు పోరాటం చేసి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం నుంచి తెచ్చుకుంటే, ఐసిఐసిఐ బ్యాంకుకు రెండు లక్షలు ఇవ్వమని చెబుతారా? మీ ఆపద్బంధు పథకం ఏవిధంగా అమలవుతోందో పాపం మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారిని అడగండి. అక్టోబర్ తర్వాత ఎంత మంది మిగిలినా ప్రక్కకు పోవలసిందే. మళ్లీ ఆ తర్వాత అక్టోబరులో చనిపోయిన వారికే వర్తింపజేస్తున్నారు. అంటే గీత కార్మికుని జుట్టు కత్తిరించి వాడినే ప్రక్కకు పంపి దానికి ముద్దు పేరు పెడతారా? ఎలా న్యాయం జరుగుతుంది? 50 లక్షల మంది వుంటే రెండు లక్షల మందికి ఇస్తారా? గీత కార్మికులకు సంబంధించి ఇంకా వెయ్యి మందికి ఎక్స్‌గ్రేషియా పెండింగు వుంది. వీరికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వరా? మీరు ఆరోజు ఇక్కడ ఉన్నపుడు మాతో ప్రదర్శనలో పాల్గొన్నపుడు చెప్పారే ఇస్తామని. అది ఇవ్వరా? 14వందల సొసైటీలను రద్దు చేశారు. వీటికి ప్రత్యామ్నాయంగా ఇస్తామన్నారు, ఎక్కడ ఇచ్చారండీ? మనకు మాత్రం డిస్టెన్స్ అక్కర్లేదా? ఇక్కడికి రావడానికి మనకు మాత్రం వయసుతో నిమిత్తం లేదా ? అదే గీత కార్మికులు తాటి చెట్టు ఉత్పత్తిని పొందడానికి డిస్టెన్స్ కావాలా? మీకు ఆదాయం పెరగవచ్చు గాక . మీరు ఆలోచించినపుడు సంకుచిత బుద్ధితో ఆలోచించారు. గీత కార్మికులను సర్వనాశనం చేశారు. బిసిలలో ప్రధానభాగమైన వీళ్లు నాశనమైపోతారనే విషయాన్ని గమనించకపోవడం అత్యంత బాధాకరం .

ఈరోజు చేతి వృత్తులలో ప్రధానమైనది నేత . రైతుల తర్వాత ప్రధానమైన వాళ్లు వీళ్లే, మనం కప్పుకునే గుడ్డకు మారుపేరు . పాపం, అక్కడ వున్న (సభలో వున్న చిత్రపటాన్ని చూపిస్తూ) స్వర్గీయ మహాత్మా గాంధీగారు రాట్నం కూడా వడికారు.
మ. 12.20

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూదాన్ పోచంపల్లికి వచ్చారు. ఒక సంవత్సరంలో మేము వస్తాము, మేము వచ్చాకా ఏమీ ఇబ్బంది ఉండదని చెప్పారు. మీరు వచ్చాకా ఆత్మహత్యలు పెరిగాయి. 1997 నుండి 2007 వరకు 364 మంది చనిపోతే 124 మందికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా వచ్చింది, మిగిలిన వారికి ఇస్తామని కరీంనగర్‌లో మీరు చెప్పారు. దాని గురించి పట్టదా మీకు? ఆ పూటకు మొక్కిన మొక్కులు చల్లగుండు అని ఒక కథ ఉంది అది నేను చివరికి చెబుతాను. ఆపద మొక్కులలో ఓడిపోయారు. వారు మిమ్మల్ని ఓడగొట్టారని కసి ఉందా మీకు?

అధ్యక్షా, యాభై వేల మందికి పెన్షన్స్ ఇస్తామని అన్నారు. యాభై వేల మందికని ఇరవై నాలుగు వేల మందికి ఇచ్చారు. మా ఊరేమో హనుమంతుని ఊరు, మా చేష్టలేమో కోతి చేష్టలు అని ఇంతకు ముందు నేను చెప్పాను. యాభై వేల మందికి మంజూరు చేసి ఇరవై నాలుగు వేల మందికి ఇస్తారా? రెండు వందల యాభై రూపాయలు ఇస్తామని రెండు వందల రూపాయలు ఇస్తారా? నేత కార్మికులకు మీరిచ్చిన గిఫ్ట్ ఇదా? గాంధీగారి శిష్యులా మీరు? ఈ విషయం పై ఆలోచించకపోవడం అత్యంత బాధాకరం. 2005 నుండి 2007

సంవత్సరం వరకూ 22 లక్షల గొర్రెలు చనిపోయాయి. ముఖ్యమంత్రి గారు పాజిటీవ్‌గా స్పందించారు, అంతవరకూ మేము అభినందించాము. అరపై అయిదు వేల మందికి లోన్స్ ఇస్తామని చెప్పారు. అది ఎటు పోయింది. బీమా ఇస్తామన్నారు, బడ్జెట్‌లో అలకేట్ చెయ్యకపోయినా బీమా ఇచ్చారు. 25 కోట్లు ఇస్తామన్నారు. 5 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ అయ్యాయి, అయిదు కోట్ల రూపాయలు గొర్రెలు కాసుకునే వారివి. పది కోట్ల రూపాయలు ఇచ్చినట్లు చూపిస్తున్నారు, మీవి అయిదు కోట్ల రూపాయలు మాత్రమే! బీమా చేసే ఏజెన్సీ లేదు. మా రఘువీరా రెడ్డి గారు లేరు. పోయినసారి గొర్రెల పంపకందార్ల విషయం వస్తే ఒంటి కాలు మీద వచ్చారు. ఆయన ముఖ్యమంత్రి గారితో చెప్పి బీమా పెట్టించి, ఫెడరేషన్ పెట్టించారు కాని అది అమలు కావడం లేదు. అన్ని పదార్థాలు తయారు చేయించి అవి గదిలో పెట్టి తాళం వేసి నువ్వు తినకుండా ఎందుకున్నావు అని అడిగినట్లు ఉంది. ఎం.ఆర్.ఒలకి ఇతర అధికారులకు చెప్పడం చేత కాదా? అమలు చేయించడం చేత కాదా? గొర్రెల పెంపకందార్లకు 280 కోట్ల రూపాయలు ఇస్తామని పైసా ఇవ్వలేదు. ఏదైనా ఇస్తాం, I will do, I will do అని చెప్పి అన్నారు. I will do, I will do అని అనుకుంటూ పోతారా? బ్యాంకర్స్‌తో మాట్లాడేటప్పుడు మీకు స్పృహ ఉండదా? ఫెడరేషన్ పెట్టి నామమాత్రంగా వదిలేశారు. ఎవరి కోసం ఆలోచిస్తున్నారు మీరు? ఇది అత్యంత బాధాకరం.

అధ్యక్షా, రజకులకు సంబంధించి చెబుతాను. వారి వృత్తి లేకపోతే మన బట్టలు తెల్లగా ఉండవు. మన కోసం వాళ్లు వృత్తి పెట్టుకోలేదు, వాళ్ల పొట్టకోసం వృత్తి పెట్టుకున్నారు. దోభిఘాట్స్‌కి యాభై లక్షల రూపాయలు ఇస్తామని పన్నెండు లక్షల రూపాయలు విడుదల చేశారు. ఇంతకంటే బాధాకరం లేదు. మన మురికి బట్టలు ఉతికి, టి.బి వచ్చి వాళ్లు చనిపోతున్నారు. సంక్షేమానికి సంబంధించి మీరు ఇచ్చింది నామమాత్రం. ఇంక ఎవరికి ఇస్తారు? గవర్నర్స్ అడ్రెస్‌లో ఇది రిఫ్లెక్ట్ కావలసిన అవసరం లేదా? కమ్మరి, కుమ్మరి, వడ్రంగి వృత్తుల వారి పరిస్థితి అధ్వానంగా ఉంది. కళాకారులు చాలా మంది ఉన్నారు. ఒగ్గు కథ చెప్పేవాళ్లు ఈ విధంగా చాలా మంది ఉన్నారు. వాళ్లకు ప్రత్యామ్నాయం లేదు. ఎక్కడికి పడితే అక్కడికి పోతున్నారు. యాచక వృత్తికి సంబంధించి ఆలోచించకపోతే ఎట్లా? ఓట్లప్పుడు మాత్రం లంబాడి తండాలకు వెళ్తాము, అన్ని చోట్లకు వెళ్తాము. ఓట్లు పడ్డాకా వారిని మరచిపోతాము. ఇంత కంటే బాధాకరం లేదు. వీళ్ల అభివృద్ధి కోసం కొంత పనిచేశాము, కొంత చేస్తున్నాము అని చూపించాలి కదా! బి.సి కార్పొరేషన్ అనేది అరణ్యరోదనగా ఉంది. యాభై రెండు శాతం మంది వీళ్లు ఉన్నారు. యాభై కోట్లు కేటాయించి అయిదు కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు, అంతకు ముందు ముప్పై అయిదు కోట్ల రూపాయలు కేటాయించి అయిదు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయిదు కోట్ల రూపాయల బాపతుగాళ్లా వీళ్లు? ఆ విధంగా లెక్కగట్టండి, రేపొద్దున మీకు వచ్చే రిజల్ట్ చూడండి. బి.సి కార్పొరేషన్ నుండి పైసా రిలీజ్ కాలేదు. వీళ్ల పరిస్థితి చూసారా? అభివృద్ధి ఫలాలు ఎవరికి అందుతున్నాయి. మనం సవతి తల్లి పిల్లలుగా మిగిలిపోతున్నాము. అసలు తల్లి పిల్లలం మనం. ఎం.ఎల్.ఏలుగా, ప్రజాప్రతినిధులుగా మనం అవతరించడానికి వాళ్లు ఉన్నారు. కొవ్వొత్తి లాగా కరిగిపోతున్నారు. మరి మనం ఇచ్చింది ఏమిటి? జాబ్‌లెస్ గ్రోత్ ఇచ్చారు. ఎవరికి కావాలి నీ జాబ్‌లెస్ గ్రోత్? ఎక్కడ ఉంది నీ పెట్టుబడి? ఈరోజున్న పరిస్థితులలో ఎక్కడ చూసినా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్. కాంట్రాక్ట్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ టీచర్స్, కాంట్రాక్ట్ బస్సులు, విద్యా వాలంటీర్లు ఏమిటండి ఇది? రాజశేఖర రెడ్డి గారు, సహృదయంతో ఆలోచించండి. రాజశేఖర రెడ్డి గారంటే నాకు గౌరవం. మీడియా ముందు మాట్లాడేటప్పుడు నాకు రాజశేఖర రెడ్డి గారు బ్రెయిన్‌లో తిరుగుతారు, చంద్రబాబు నాయడు గారు ఉన్నారని అనుకోను.

అధ్యక్షా, నిమ్న జాతుల కోసం పనిచెయ్యాలి. కనీసం రెగ్యులేట్ చెయ్యండి. కొంత డబ్బు పెట్టండి. పాశ్చాత్య దేశాలు, పెట్టుబడి పెట్టే దేశాల వారి లైఫ్‌కు గ్యారెంటీ ఉంది. వారిచ్చే డబ్బుకు సకాలంలో ప్రతి నెల ఆదాయం వస్తుంది. వాడు బ్రతుకుతున్నాడు. రెగ్యులేట్ చెయ్యకపోతే ఎటు పోతాడు వీడు. రెగ్యులేట్ చెయ్యడానికి మీరు తీసుకున్న చర్యలేమిటి? మూడు సంవత్సరాలు అయిపోయింది, మిగిలింది రెండు సంవత్సరాలే. మండలి ఏర్పడిన తరువాత ఎవరు వస్తారో, మంత్రులు ఎవరుంటారో, ఎంత తలకాయనొప్పి వస్తుంది మీకు. అప్పుడు అవుతుందా? ఈ అంశాల గురించి ఆలోచించండి. మిమ్మల్ని విమర్శించాలని నేను అనుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో సంపద పోగేసుకున్న వాళ్లు ఎంత మంది? కొంతమంది పెట్టుబడిదారులు పది శాతం పోగేసుకున్నారు. అందరికీ అంటగడితే ఎట్లా? అందరికీ అంటగట్టడం న్యాయం కాదని చెప్పదలచుకున్నాను. ఏ.పి.పి.ఎస్.సి ద్వారా పోస్టులు భర్తీ చేయిస్తామని అన్నారు, ఎక్కడ చేయిస్తున్నారని అడుగుతున్నాను. ప్రతిసంవత్సరం డి.ఎస్.సి పెడతామని అన్నారు. ఒకటి చేశారు, అది కూడా చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు అయ్యింది. ఇప్పుడున్న గ్రామసేవకులకు టి.ఎ, డి.ఎలు ఇస్తామని అన్నారు. మా స్పీకర్ గారు లేరు. తెలంగాణా దేవాదాయ ఉద్యోగులు ముఖ్యమంత్రి గారిని, స్పీకర్ గారిని, దేవాదాయ శాఖ మంత్రి గారిని అందరిని పిలిచారు. సార్, మేము కోట్లు సంపాదిస్తున్నాము, మాకు మాత్రం ట్రెజరీ నుండి జీతాలు రావడం లేదని దేవాదాయ శాఖ ఉద్యోగులంటున్నారు. మేము అక్కడకి వెళ్లి చెప్పాము. మేము స్పీకర్ గారికి కూడా చెప్పాము. కోట్లాది రూపాయలు వస్తున్నా వారికి పేమెంట్స్ చెయ్యడం లేదు. ఇంతకంటే బాధాకరం మరొకటి లేదు. చివరిగా యువతకు సంబంధించి చెప్పదలచుకున్నాను. మీరు కూడా ఉన్నత చదువు చదువుకున్నవారు. డాక్టర్లు, ఇంజనీర్లు వీరంతా ఎక్కడికి పోతున్నారు. పొట్ట చేతబట్టుకొని ఏ ఏ దేశాలకు ఎవరెవరు వెళ్తున్నారో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి చూస్తే తెలుస్తుంది. మేధావులుగా వాళ్లు తయారయ్యారు. మనకు శక్తి లేనందు వల్ల వాళ్లు బయట దేశాలకు వెళ్తున్నారు. నేను ఈ మధ్యకాలంలో ఆస్ట్రేలియాలో పార్లమెంట్ లో ఆ ప్రధానమంత్రి చేసిన ప్రసంగం చూసాను. ఇండియాకు సంబంధించి మాట్లాడుతూ ఫోర్త్ లార్జెస్ట్ ఎకానమీ అని ఆయన అన్నాడు. చైనా సెకెండ్ లార్జెస్ట్ ఎకానమి అని అన్నాడు. చైనాకు మనకు వచ్చిన సంవత్సరం తరువాత స్వాతంత్ర్యం వచ్చింది. వాళ్లకు ఉన్నది మనకు లేనిది ఏమిటి? చిత్తశుద్ధి లేదు, ఒక్యత, లక్ష్యం మనకు లేవు. అనేక అంశాలలో ఇప్పుడున్న పరిస్థితులలో మనకు నష్టం జరుగుతుంది. ఆదర్శ గ్రామాలకు సంబంధించి ఒకే మాట చెబుతాను. 2009 సంవత్సరం నాటికి గుడిసె లేకుండా చేస్తామని పెద్దలు రాజశేఖర రెడ్డి గారు చెబుతున్నారు. 2009 నాటికి అయిపోతుందని చెబుతున్నారు. జానారెడ్డి గారు కాస్త నా వైపు చూడాలి. వారు అటెన్షన్ డ్రా చేస్తే ముఖ్యమంత్రి గారు కూడా అటెన్షన్ డ్రా చేస్తారు. మా జిల్లాకు ఎవరు వస్తారో రండి రేపే వెళ్దాము. లింటల్ లెవల్‌లో ఎన్ని ఉన్నాయి, పూర్తి అయినవి ఎన్ని, పునాదులలో ఉన్నవి ఎన్ని, అసలు పునాదులు మొదలు పెట్టనివి ఎన్ని ఉన్నాయో చూద్దాము.

మ.12-30

అసలు మీరు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో ఇండ్లు చూస్తే ఎలా ఉందంటే తెనాలి రామలింగడి పిల్లి కథలాగా ఉంది. రాజుగారు అందరికి తలకొక పిల్లి, పిల్లి పాలకోసం ఒక గేదెను ఇచ్చారు. ఆ పిల్లులను బాగా సాకమని. కొంత కాలం తర్వాత తెనాలి రామలింగడు పిల్లిని తీసుకొచ్చినప్పుడు చూస్తే చాలా బక్కగా ఉంది. ఎందుకు బక్కగా ఉందంటే అది పాలు త్రాగడంలేదు, నేనేమి చేస్తానన్నాడు. పాలు త్రాగించడానికి తీసుకరాగానే పిల్లి పారిపోయింది. ఇందిరమ్మ గ్రామాలలో ఇండ్ల పరిస్థితి చూస్తే ప్రజలు అలా పారిపోతున్నారు. అబ్దుల్ కలాంగారు లక్ష రూపాయలు కేటాయిస్తేనే ఇల్లు పూర్తవుతుందని చెప్పారు. అసలు ఏజన్సీ ఉందా మీకు. గత ప్రభుత్వం కట్టలేదు, నీవు ఇండ్లు కడుతున్నావు, మీకు అసలు ఏజెన్సీ ఏది? సిమెంట్ ఎంత

పోతుందో మీరు జిల్లా పేపర్లు తీసుకొని చూడండి. ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఆగ్రహం వ్యక్తంచేశారు. అది కూడా తెలియదా మీకు? ఏజెన్సీ లేకుండా తలుపు, తాళం లేకుండా అన్నీ భద్రంగా ఉంచుతానని గొప్పలు చెప్పడమే తప్ప మరొకటి కాదు. అలా ఇండ్లు కట్టడం అత్యంత బాధాకరం . 2009 నాటికి గుడిసె లేకుండా చేస్తానన్నారు, అలా చేయాలంటే ఈ యంత్రాంగంతో చేయలేరు. ఒకటి మాత్రం చెప్పవచ్చు. బుల్‌డోజర్ తీసుకొచ్చి చేస్తే ఏమీ మిగలవు. అలాచేస్తే మాత్రం గుడిసెలు లేకుండా పోతాయి.

ఇకపోతే మంత్రి రోశయ్యగారు ఇన్‌చార్జిగా ఉన్న శాఖలో ఇప్పుడున్న స్థితిలో వైద్యం అత్యంత దారుణంగా ఉంది. కొంతమంది డాక్టర్లను ఈ మధ్య నియమించినందుకు రోశయ్యగారిని అభినందిస్తున్నాను. వారు కొంత ప్రయత్నం చేస్తున్నారు. కానీ, దానివలన పరిస్థితులు మెరుగుపడాలి. మెరుగుపడుతుందని అన్నారు. ఇప్పటికి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నది. ఇప్పటికి ఏమి మార్పు వచ్చింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా , అవసరమైన సిబ్బంది లేకుండా, కనీసం కావలసిన డబ్బు ఇవ్వకుండా ఎలా కనీస సౌకర్యాలు కల్పిస్తారు? మొదటి క్వార్టర్ బడ్జెట్ రెండవ క్వార్టర్ అయిపోయిన తర్వాత వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? పెట్టుబడిదారీ దేశాలలో వారికి కావలసిన సర్‌ప్లస్ అమౌంట్ ఉంటుంది. వారు అందరికంటే ముందు ఇస్తున్నారు. ఈవిధంగా పన్నులు వసూలుచేసినది ఏమి చేస్తున్నారు. మీరు రోజూ పెట్టుబడిదారీ దేశాలకు మొక్కుతున్నారు కదా. కనీసం వైద్యం లేకపోతే ఎట్లా దీనికి 'సెప్" ఒక మాట చెప్పింది. డాక్టర్‌గా మీరు వినాలి. అది ఏమంటే 'ఆంధ్ర దక్షిణాది బీహార్" అంటుంది. ఒకడికి ఏదైనా రోగం, నొప్పి వస్తే, ప్రమాదం జరిగితే ప్రైవేట్ హాస్పిటల్‌కు పోతే వారు బయటికి వచ్చేసరికి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. ఆ మధ్య కాలంలో కాస్తా ఖాళీ సమయం దొరికినప్పుడు టాగూర్ సినిమా చూశాను . ఆ సినిమా చాలా బాగుంది. కానీ ఈ ప్రభుత్వానికి అటువంటిది ఏమీ పట్టడంలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అటువంటివి గమనించవలసిన అవసరముంది. యూజర్ ఛార్జెస్‌మీద గ్రుడ్లు మిక్కించారు. నిమ్స్ హాస్పిటల్‌లో తెల్లకార్డువారు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. మంత్రి శ్రీ డి.శ్రీనివాస్‌గారు నిమ్స్‌కు వెళ్లారని పత్రికల్లో చూశాను. మంత్రిగారు నిమ్స్ వైద్యుల మీద ఆగ్రహం వ్యక్తంచేశారు ఎందుకంటే వారి రోగం కూడా బయటపడకుండా చేశారని. అందుకోసం ఢిల్లీకి వెళ్లినట్లుగా పత్రికల్లో వచ్చింది. ఏమిటిది? ఎవరికోసం ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకుంది? ఆరోగ్యశాఖకు ఇన్‌ఛార్జి మంత్రిగారైన ఆర్థికశాఖామంత్రిగారు సభలో లేరు, వారు సభలో ఉంటే బాగుండేది. దానికి సంబంధించి వైద్యం ఏ రకంగా అందిస్తున్నామనే విషయం ఆలోచించాలి. ఆ రకంగా కనీసం వైద్యం గురించి ఆలోచించకపోవడం అత్యంత బాధాకరం . ఆ శాఖకు ఇన్‌ఛార్జి మంత్రిగారు ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు డాక్టరు కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి లాభం జరుగుతుందని అనుకున్నాను. వారు ముఖ్య మంత్రిగా వచ్చిన తరువాత డాక్టర్లకు సంబంధించి కనీసం ఒక రెవ్యూ చేసి తగిన వైద్యం కల్పించడంలో ఎందుకు విఫలం అవుతున్నారని, ఒకసారి ఆ విషయాన్ని పరిశీలించుకోవలసిన అవసరమున్నదని గుర్తుచేస్తున్నాను. ఈ దిశగా ఖచ్చితంగా ఆలోచించుకోవాలి. మీ వృత్తికి సంబంధించి, మీ డిగ్రీకి సంబంధించింది ఒక ప్రశ్నగా మిగిలిందని, గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే న్యాయస్థానాల విషయంలో ప్రభుత్వ తీరు చూస్తే ఎన్ని మందలింపులు, ఎన్ని ఆవేశాలు, ఎన్నిసార్లు న్యాయస్థానాలు ఆగ్రహం వ్యక్తంచేశాయో? వీటికి సంబంధించిన స్ఫూర్తి మనకు ఉండాలి కదా? ఆరకంగా రాకుండా చూసుకోవాలి.

కాగ్ రిపోర్టు మీకు దిక్సూచి లాంటిది. కాగ్ రిపోర్టులో సడక్ యోజనకు సంబంధించి మన తెలివితక్కువ, చేతకాని తనంవల్ల, సోమరిపోతుతనంవల్ల ఏడువందల ఇరవై ఐదు కోట్ల రూపాయలు రాలేదు. ఈ రిపోర్టు 2005 మార్చి 31నాడు ఇచ్చింది. మీరు ఒకసారి దానిని తీసి చూడండి. నల్గొండ జిల్లాలోని

బీబీనగర్‌లో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పైపులు వేశారు. ఆ పైపులు వేసిన తరువాత నీరు లేకుండా పోయింది. మీకేమైనా జ్ఞానం ఉందా, వారి నుంచి రికవరీ చేయాలని, అవసరమైతే పోలీసు కేసులు పెట్టాలని చెప్పింది. ఇప్పటికి మూడు సంవత్సరాల కాలం పూర్తయింది. అక్కడ పనిచేసిన ఇఇ ఎస్‌ఈగా ప్రమోషన్ పొంది అక్కడే రిటైర్ అయ్యారు. దొంగలు, దొంగలు ఊర్లు పంచుకుంటున్నట్లుగా ఉంది. మీరు కాగ్‌ను పట్టించుకుంటున్నారయ్యా? అందుకోసమని ఇప్పుడున్న పరిస్థితుల్లో పరిపాలనా యంత్రాంగాన్ని చక్కదిద్దాల్సిన అవసరముంది. ఐఐటీ బాసరలో పెట్టాలని, రెండుసార్లు తీర్మానం చేశాం మరి ఎందుకు మారింది. ఇది ప్రజాస్వామ్యయుతమైనది. 73, 74 రాజ్యాంగ సవరణలకు సంబంధించి నిండు శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశాం . 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా క్రిందివారికి అధికారాలుండవు, నిధులు ఉండవు, విధులు ఉండవు. శాసనసభ తీర్మానాలు పక్కనపెట్టారు. ఇదేమి ప్రజాస్వామ్యం . ప్రజాస్వామ్యంపేరుతో మీరు లోపల కపట నాటకమాడుతున్నారా? ఇది ఏమి పద్ధతి? మెదక్ జిల్లా, నిజామాబాద్ జిల్లాలవారు వారి వారి జిల్లాల్లో ఐఐటీ పెట్టాలని నేషనల్ హైవేస్ దిగ్బంధం చేశారు. ఈ రకమైన డిస్పారిటీస్, డిస్ప్యూట్స్ ఎందుకు వస్తున్నాయి? మీ ఆలోచనా రాహిత్యమైన పనుల వల్ల అప్రజాస్వామిక పనులవల్ల వస్తున్నాయని గమనించాలని కోరుతున్నాను.

ఇకపోతే గతంలో రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏమయ్యా నీవు ప్రభుత్వంలో ఉండి అప్పు తెస్తున్నావు, మమ్మల్ని విశ్వాసంలోకి తీసుకోరా అని ప్రభుత్వాన్ని నిలదీసేవారు. నిజమే విశ్వాసంలోకి తీసుకోలేదు. పదిహేనువేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారని అనుకుంటున్నాను. మీరు విశ్వాసంలోకి తీసుకున్నారా? సభను విశ్వాసంలోకి తీసుకున్నారా? ఇంకా ఒకటీ, రెండు ఒప్పందాలు కుదిరాయని అంటున్నారు. వారికి, మీకూ తేడా ఏముంది? అందుకని మీరు గొప్పవారమని చెప్పుకుంటూ, ఇతరులు అధములను చెప్పుకొంటే మీ ప్రభుత్వం అధమాధమంగా తయారవుతుంది తప్ప మరొకటి కాదని గమనించాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇక శాంతి భద్రతల విషయం . శాంతి లేదు, భద్రత లేదు. గవర్నర్‌గారి ప్రసంగంలో మాత్రం ఒక మాట చెప్పారు. ఆయన ఫుల్లీ సాటిస్‌ఫ్యాక్టరీ అట. మాఫియా గ్యాంగులన్నింటినీ పంచుకొని తింటున్నందుకు సంతృప్తా? రియల్టర్స్ వారు ఒకరిని ఒకరు చంపుకొని తింటున్నందుకు సంతృప్తా? నక్సలైట్ల పేరుతో చంపుతున్నందుకా? వారి బాంబుల మోతకు సంతృప్తా? దేనికి సంతృప్తి?

న్యాయస్థానాల తీర్పులమీద ఏరకమైన అవగాహన లేదు. శాంతిభద్రతలు బాగున్నాయా అంటే అదీ లేదు. ఐపీఎస్‌లకు సంబంధించి ఒక్కనాడు బూడిద పడ్డవాడు లేడు. వారి బ్యాగులు మోస్తే తప్ప, లేకపోతే బదిలీయే. దండం పెట్టకపోతే కూడా బదిలీయే. ఎస్పీ వచ్చినప్పుడు దండం పెట్టకపోతే బదిలీ చేయాల్సిందే. అది వారి గొప్పతనం . ఈ రకమైన శాంతిభద్రతలుంటే మీకు మాత్రమే భద్రత. మీ కార్యకర్తలకు మాత్రమే భద్రత తప్ప ఇతరులకు కాదని చెబుతున్నాను. ప్రస్తుత పరిస్థితుల్లో తమరిద్వారా సవినయంగా మనవి చేసేదేమంటే అన్ని వర్గాల, ప్రజల ఆక్రందనలు, బాధలు, గాథలన్నింటినీ ప్రభుత్వం అనుభవంతో గవర్నర్‌గారి ప్రసంగంలో వినిపిస్తే మేం ఖచ్చితంగా ధన్యవాదాలు చెప్పేవారం . అవి చెప్పలేక విఫలమయ్యారు. కాంగ్రెస్ కార్యకర్తలు నియోజక వర్గాలకు ఇన్‌ఛార్జిగా ఉంటే చాలు చేయవలసిన పనులను వారే గుర్తిస్తారు, వారే అమలుచేస్తారని ఒక జీవో ఇచ్చారు. ఇంతకంటె అప్రజాస్వామికం ఏముంటుందని అడుగుతున్నాను. దొంగతనం కూడా చేయడం రాదా, జీవో ఇచ్చి చేయాలా? ఇంతకంటె అప్రజాస్వామికం, మూర్ఖత్వం ఏముంటుందని అడుగుతున్నాను.

మా నల్గొండ జిల్లాలోని పార్లమెంటు సభ్యులు శ్రీ జైపాల్‌రెడ్డిగారు ఉత్తమ పార్లమెంటేరియన్ నియోజకవర్గ నిధులు లక్షల రూపాయల చొప్పున జీవనభృతిలెక్కన ఒక్కొక్కరికి పంచి ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 50 లక్షల రూపాయలకోసం రాస్తే రాష్ట్ర మంత్రిగారు ఇస్తారు. ఆ ని ధులు నాకు అక్కరలేదు. గతంలో ఇంతకంటే వంద రెట్లు చంద్రబాబు నాయుడుగారిని వెంటపడి అప్పుడు మంత్రిగా ఉన్న శ్రీమతి ఉమా మాధవరెడ్డిగారి కంటె ఎక్కువ నియోజకవర్గ నిధులు తెచ్చుకున్నాను. మీ దగ్గర రికార్డులలో ఉన్నాయి చూడండి. మీరుచేస్తున్న అప్రజాస్వామిక చర్యలు ఏవిధంగా కరెక్టని అడుగుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో గవర్నర్‌గారి ప్రసంగానికి నేను ధన్యవాదాలు తెలపడానికి సిద్ధంగా లేను. నేను పదిహేడు సవరణలు ఇచ్చాను.
మ. 12.40

ఈ 17 కు సంబంధించి నేను మాట్లాడిన అనేక అంశాలు ఉన్నాయి. ఈ అంశాలన్నిటినీ కూడా ప్రభుత్వం అంగీకరించి వాటి మీద చర్చించి దానిలో చేస్తే గవర్నరు గారి ప్రసంగానికి ఖచ్చితంగా ధన్యవాదాలు చెప్పడానికి నేను ముందుంటాను అని తమరి ద్వారా తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లా వెంకట రెడ్డి (మునుగోడు):- అధ్యక్షా, మొట్టమొదటిగా గవర్నరుగారి ఉపన్యాసానికి ధన్యవాదాలు తెలియజేయడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పటికి 10 పంచ వర్ష ప్రణాళికలు పూర్తి అయ్యి 11 వ పంచవర్ష ప్రణాళికలోకి అడుగిడబోతున్నామని చెప్పుకుంటున్నాము. వాటిని అన్నిటిని గమనిస్తే మన రాష్ట్ర ఆర్థిక ప్రగతి కూడా సంతృప్తికరంగా ఉన్నట్లు గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరచడం జరిగింది. ఇవ్వాళ 10 వ ప్రణాళికా అంతానికి 6.79 శాతంగా ఉన్నదని 11 వ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి 9 శాతం పెరగనున్నదని అలాగే తలసరి ఆదాయం రు. 26211 లుగా ఉన్నదని, 2005-2006 సంవత్సరంలో 169.5 లక్షల టన్నుల ఆత్యధిక ఆహార ధాన్యాల ఉత్పాదన జరిగిందని, 2009 నాటికి రెవిన్యూ లోటు జీరో స్థాయికి తీసుకువస్తామని ప్రభుత్వం చెప్పుకుంది. సర్వీసుల రంగంలో 8.11 శాతం, పరిశ్రమల రంగంలో 8.36 శాతం అభివృద్ధి రేటును సాధించబోతున్నామని సెలవిచ్చారు. నిజంగా ఈ గణాంకాలు చూస్తే చాలా అభివృద్ధి జరుగుతున్నట్లుగా మనకు అర్థం అవుతోంది. కానీ ఈ అభివృద్ధి ఎవరికి మేలు చేసున్నది? పేద ప్రజల, సామాన్య ప్రజల జీవన పరిస్థితులలో ఏమైనా మార్పు వచ్చిందా? వారికి ఉపాధి సౌకర్యాలు పెంచి కొనుగోలు శక్తి పెంచిందా? ఆహార భద్రత ఏమైనా కలిగిందా అన్న విషయాలను గమనించినప్పుడు ఈ అభివృద్ధి ఎక్కడా మనకు కనిపించడం లేదు. కాగితాల మీద, రిపోర్టులలో కనిపిస్తున్న అభివృద్ధి సామాన్య ప్రజలకు అందినప్పుడే దానికి అర్థం ఉంటుంది తప్ప ఈ కాగితాల మీద కనిపించే అభివృద్ధి వల్ల పేద ప్రజలు, సామాన్య ప్రజలు తృప్తి పడడం లేదని ప్రభుత్వ అధినేతలు గమనంలోకి ఉంచుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడు అభివృద్ధి అనేక రకాలుగా ఉంది. ముఖ్యంగా ఇవ్వాళ ఈ అభివృద్ధికి ప్రధాన కారణం వ్యవసాయ రంగాన్ని పునరుజ్జీవింప చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. ఇవ్వాళ లెక్క చూస్తే 55 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి బ్రతుకుతున్నట్లుగా వారి ఉపాధి కలుగుతున్నట్లుగా మనకు అర్థం అవుతున్నది.

మనం రెండు విషయాలు గమనంలో ఉంచుకోవలసిన అవసరం ఉంది. ఒకటి – గతంలో ఉన్న సంఖ్య కంటే ఈ సంఖ్య తగ్గింది. అంటే వ్యవసాయం పనికి రాదు అనే అభిప్రాయంతో వ్యవసాయ రంగాన్ని వదిలిపెట్టి

నట్లుగా కొంత అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. రెండవ విషయం – ఇంతమందికి ఉపాధి కలిగిస్తున్న ఈ రంగానికి మీరు కొన్ని చర్యలు చేపట్టినా ఇవ్వాళ్టికీ ఈ రంగం నిర్లక్ష్యానికి గురవుతున్న విషయాన్ని మనం ప్రత్యేకంగా గమనించవలసినఅవసరం ఉందని ప్రభుత్వానికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. వ్యవసాయ రంగం పురోభివృద్ధి గమనిస్తే 7 వ ప్రణాళికలో 4.49 శాతం ఉంటే 10 వ ప్రణాళికలో 2.8 శాతం తగ్గింది. ఇన్ని చర్యల తరువాత ఈ వ్యవసాయ పురోభివృద్ధి ఎందుకు తగ్గిందో మనం గమనించవలసిన అవసరం ఉంది. వ్యవసాయ రంగానికి మీరు ప్రధానంగా చెబుతున్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చి మేము వ్యవసాయ రంగాన్ని కాపాడడానికి సకల చర్యలు తీసుకున్నామని అంటున్నారు. చాలా సంతోషం. ఉచిత విద్యుత్తు ఇవ్వడం వలన్నే ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఒక అవకాశం కలిగింది అని మనం గమనించుకోవలసిన అవసరం ఉంది. అధికార పార్టీ సీనియర్ శాసన సభ్యులే వారి నోటి వెంటే నేను విన్నాను ఏమంటే ఈ కరెంటుతోనే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, మళ్లీ ఈ కరెంటుతోనే మా ప్రభుత్వం అధికారం కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ సీనియర్ కాంగ్రెస్‌పార్టీ శాసన సభ్యులు తమ ఆవేదన వెలిబుచ్చారు. మేము మా చెవులారా విన్నాము. ఇదంతా ప్రభుత్వ అధినేతలు గమనించవలసిన అవసరం ఉంది. ఇది వాస్తవం. అవాస్తవమైన విషయం కాదు. మనం ఉచితంగా విద్యుత్ ఇచ్చిన విషయాన్ని గమనంలోకి తీసుకుంటే ఇవ్వాళ ఉచితంగా కరెంటు ఇచ్చారు. మనం అందరమూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోజుకు 9 గంటలు కావాలని ఆనాడు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోరాము. ఇవ్వాళ 7 గంటల కంటే ఎక్కువ ఇవ్వలేమని చెబుతున్నారు. 7 గంటలైనా ఇస్తున్నారా అని ఆలోచన చేయాలి. 7 గంటలు ఇస్తున్నామని అధికారులు ప్రభుత్వానికి చెబుతున్నారు. కానీ అది వాస్తవం కాదు. 7 గంటలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ వారికి తెలియకుండానే పై నుంచి ఇంటరప్షన్ జరుగుతోంది. ఈ ఇంటరప్షన్ వల్ల పంటలు నష్టపోతున్నాయి. బోర్లు ఇంకిపోయి మళ్లీ కరెంటు పెట్టేవరకు పొలాలు పారడం లేదు. ఇది చాలా సీరియస్ సమస్య. తరువాత అధికంగా వినియోగం పెరిగింది. మేము ప్రభుత్వాన్ని కోరేది ఇవ్వాళ కరెంటు డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి చేసి వారికి పంపిణీ చేసే బాధ్యత ప్రభుత్వం చేయాలి అన్న విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధికంగా వినియోగం పెరిగింది. ఆ వినియోగానికి తగినట్లుగా ఉత్పత్తి చేయాలి. పంపిణీ చేయాలి. ఆ రకంగా చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారా, లేదా అన్న విషయాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఇవ్వాళ సబ్‌స్టేషన్ల కొరత నివారించాలి. ట్రాన్స్‌ఫార్మర్ల కొరత నివారించాలి. ట్రాన్స్‌ఫార్మర్లు సప్లయ్ చేస్తున్నారు. ఎ.బి స్విచ్‌లు లేవు. సపోర్టింగ్ మెటీరియల్ లేదు. మేము డిమాండ్ చేస్తే గత సంవత్సరం నల్గొండ జిల్లాలో ఉదాహరణకు 1200 ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేశారు. ఎ.బి స్విచ్‌లు లేవు. వారికి కావలసిన సపోర్టింగ్ మెటీరియల్ లేదు. ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు పెడితే దాని వల్ల ఫలితం ఉన్నదా, లేదా అని ఆలోచించే వారు ఉన్నారా అని నేను అడగదలచుకున్నాను. ఇంతకు ముందు అనేకమంది వక్తలు చెప్పారు. కరెంటు ఉత్పత్తికి అనేక మార్గాలను అన్వేషించాలి. ముఖ్యంగా గ్యాస్ వస్తే తప్ప 2008 చివరినాటి*కి తప్ప కరెంటు మెరుగుపరచే పరిస్థితి లేదని మీరే ఒప్పుకుంటున్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో* ఉచిత కరెంటు వల్ల మీ ప్రభుత్వానికి వచ్చిన పరపతి కోల్పోయే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా తెలియజేయదలచుకున్నాను. ఏ రకంగా చేస్తారు? అదనంగా ఉత్పత్తి చేస్తారా? లేక కొనుగోలు చేస్తారా? కేంద్ర ప్రభుత్వం నుంచి గ్యాస్ తెచ్చుకుంటారా? సహజ వాయువు ద్వారా చేస్తారా, ఏ రకంగా చేస్తారు అన్నది మాకు అనవసరం. గుడ్డి వానికి కావలసింది కళ్లు. కాబట్టి కరెంటు ఉత్పత్తి డిమాండ్‌కు తగినట్లుగా చేస్తే తప్ప కరెంటు వల్ల మీకు వచ్చిన మంచి పేరు పోయే ప్రమాదం ఉంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రెండవది. వ్యవసాయానికి రుణ సదుపాయం. ఇవ్వాళ బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదు. బ్యాంకులలో బకాయిలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా రుణాలు పెరిగిపోవడం వల్ల రైతుల ఆత్మహత్యల పరంపర నేటికీ కొనసాగుతూనే ఉంది. ఇవ్వాళ చనిపోయిన వారి లెక్కలు చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. గతంలో ఒకరో, ఇద్దరో, ముగ్గురో చనిపోతే వారిని పరామర్శించే వారం. వారిని ఆదుకోవడానికి తహతహలాడేవారము. ఇవ్వాళ అది దినచర్యగా మారిపోయింది. మనం ఎన్ని చేసినా వారి చనిపోతూనే ఉంటారులే అని మనం అనుకుంటున్నాము. జయతిఘోష్ సిఫారసు అమలు చేయాలి. అలాగే రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు చెప్పారు. మహిళా సహకార సంఘాలకు ఇచ్చినట్లుగా రైతులకు కూడా నాలుగు శాతం వడ్డీకి అప్పులు ఇస్తాము అన్నారు. ఇవ్వాళ 7 శాతానికి ఇస్తామని చెబుతున్నారు. ఆ రకంగా లెక్క చేసుకుంటే 11 శాతం వరకు రైతుల మీద వడ్డీ మోపబడుతోంది. *త్రగుప్తుని లెక్కల మాదిరిగా కాగితాల మీద ఒకటి ఉంది. వాస్తవం ఒకటి ఉంది. ఇవన్ని పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. రుణ విమోచన చట్టాన్ని అమలు చేయడానికి పూనుకోవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం వద్దకు రాష్ట్రంలోని అన్ని పార్టీలను తీసుకువెళ్లి వారి పైన వత్తిడి తెచ్చి* రైతుల వడ్డీల మీద కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకోవడానికి పూనుకోవలసిన అవసరం ఉంది. రైతుల ఆత్మహత్యల నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీలో రైతులు చెల్లించవలసిన రుణాలపై వడ్డీ మాఫీ నేరుగా రైతుకు చేకూరడం లేదు.
మ. 12.50

2004 సంవత్సరంలో ప్రభుత్వ రుణాలను రిషెడ్యూల్ చేసినందున , వడ్డీకి ప్యాకేజ్ వర్తించనందున రైతులు తీవ్ర నిరాశకు గురియైన విషయం వాస్తవం . పంట రుణాలపై వడ్డీ భారం ఏడు శాతానికి తగ్గినా, రిషెడ్యూల్ రుణాలపై 11 శాతం వడ్డీ వుండడం గమనించవలసిన అవసరం వుంది. 2004 తరువాత తీసుకునే రుణాలకు యధావిధిగా రిషెడ్యూల్ వాయిదాలు చెల్లించవలసిన అవసరం వుంది. మొత్తం రుణం 9000 కోట్లు కాగా అందులో 80 శాతం సహకార రంగంలో వుందనే విషయం తెలుసుకోవలసిన అవసరం వుంది. ఈ సహకార రుణాల మీద మనకు ప్రత్యేకంగా రాయితీలు యిస్తే తప్ప ఈ రాయితీలు రైతులకు డైరెక్ట్‌గా చెందవు. రైతుల ఆత్మహత్యలు జరిగిన 16 జిల్లాలలో అత్యధిక రుణ భారంతో రైతులు కుంగిపోతున్నారు. అందువల్ల ఈ రైతులకు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి లక్ష రూపాయల వరకు వున్న అప్పు రద్దు చేస్తే తప్ప శాశ్వత పరిష్కారం కనుగొనజాలమని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. దీన్ని మనం సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం వుంది. ఈనాడు వ్యవసాయ రంగాన్ని పునరుజ్జీవింపజేయడానికి యిది ప్రత్యేక మార్గంగా ప్రభుత్వం గమనించవలసిన అవసరం వుంది.

మార్కెటింగ్‌కు సంబంధించి మార్కెటింగ్ సౌకర్యాలను మనం గమనించవలసిన అవసరం వుంది. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసే దిక్కు లేదు. రైతులు పంట పండించినప్పుడు ధరలు తగ్గుతున్నాయి. రైతుల నుండి పంటలు బయటకు పోయిన తరువాత ధరలు పెరుగుతున్నాయి. ఈనాడు గిట్టుబాటు ధర కాకపోయినా, మద్దతు ధరను యిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ మద్దతు ధరకు కొనుగోలు చేసే వారు కూడా ఈనాడు మార్కెట్‌లో లేరు. అందువల్ల ప్రభుత్వం గిడ్డంగులను పెంచుకోవాలి. శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసుకోవాలి. కూరగాయలు కానీయండి, పండ్లు కానీయండి, పంటలు కానీయండి, యివన్నీ డైరెక్ట్‌గా మార్కెట్ ద్వారా కొనుగోలు చేయవలసిన అవసరం వుంది. కానీ యిప్పుడు ఆ పరిస్థితి లేదు. వ్యాపారులను కొనుగోలు చేయవలసిందిగా మీరు ఒత్తిడి చేసినా మీ మాటలు వినే పరిస్థితిలో వ్యాపారులు లేరు. రైతు పండించిన పంటను మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు

ధరలు లభించే విధంగా చేయవలసిన అవసరం వుంది. రైతులు పండించిన పండ్లకు ధరలు లేవు. బత్తాయి తోటల దగ్గర ధరలు లేవు. కానీ వాటిని ఎక్స్‌పోర్ట్ చేసిన దగ్గర ధరలు ఎక్కువగా వున్నాయి. సామాన్య మానవుడు పండ్లు కొనే పరిస్థితి లేదు. రైతుల దగ్గర బుట్ట టమేటో ధర రు. 15, రు. 20 కాగా హైదరాబాదులో కిలో రు. 20, రు. 24 కి అమ్ముతున్నారు. చాలామంది రైతులకు ఎక్కువ ధరలు యివ్వండని అంటారు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా నిత్యావసర వస్తువుల ధరలను చూసినట్లయితే పప్పులు, నూనెలు, బియ్యం, కూరగాయలు, పండ్లు వేటి ధరలు చూసినా రెండు, మూడు, నాలుగు రెట్లు ధరలు పెరిగిన విషయం వాస్తవం కాదా అని మేము అడుగుతున్నాము. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల విషయం ఎక్కడా గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచలేదు. నిత్యావసర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పెడుతున్నాయి. గోడౌన్స్‌లో దాచివేయబడి కృత్రిమ కొరత సృష్టించబడుతోంది. భారతీయ కమ్యూనిస్టు పార్టీ అధిక ధరల మీద ప్రత్యేక పోరాటం చేసింది. విశాఖపట్నంలో మా పార్టీ రాష్ట్ర కార్యదర్శిని అరెస్ట్ చేశారు. వేలాదిమంది మా పార్టీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. రెండు మూడు రోజుల నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై రెవ్యూ చేసినట్లుగా పత్రికల్లో చూశాము. విజిలెన్స్ వారు దాడులు చేస్తున్న విషయం కూడా గమనించాము. మేము ఈ విషయం సంవత్సరం క్రితమే చెప్పాము. నిజంగా ఆనాడు ప్రభుత్వం మా మాట విని వుంటే , ఈ కృత్రిమ కొరతను నివారించి వుంటే, ధరల అదుపుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని వుంటే , రైతులు, వినియోగదార్లు, మధ్యతరగతి వారు యిన్ని యిబ్బందులకు గురి కావలసిన పరిస్థితి ం వుండేది కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ కృత్రిమ కొరతను నివారించవలసిందిగా కోరుతున్నాను. బ్లాక్‌మార్కెటీర్స్‌పై చర్య తీసుకోవలసిందిగా ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అప్పుల ఊబిలో చిక్కుకొని బయటపడలేక గిలగిలలాడే రైతాంగం ఆత్మహత్యల కొనసాగింపును నివారించకపోతే ఇది రైతుల ప్రభుత్వం అనబడదు.

వ్యవసాయానికి సంబంధించి భూమి ప్రధానమైన వనరు. కానీ మన రాష్ట్రంలో భూసమస్య ప్రధానమైనది. గతంలో దున్నే వానికేభూమి కావాలని వీరోచిత పోరాటం చేసిన చరిత్ర ఈ రాష్ట్రానికి, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి వుంది. 40, 50 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పంపిణీ చేయడం జరిగిందంటే దానికి మూలం తెలంగాణా సాయుధ పోరాట విలువలతో వచ్చిందనేది మనవి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎసయిన్డ్ భూముల చట్టం తెచ్చారు. వారికి ఆనాడు ధన్యవాదాలు చెప్పాము. ఈనాడు పంపిణీ చేయబడిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయింది. పేద ప్రజలకు పంచిన ప్రభుత్వ భూమి వారి చేతుల్లో లేదనే విషయం మేము గమనించాము, పదేపదే చెబుతున్నాము. ఎసయిన్డ్ భూముల చట్టం తెచ్చిన తరువాత , మరలా 25, 30 లక్షల ఎకరాల భూమిని పునః పంపిణీ చేస్తున్నామని చెప్పినందుకు సంతోషం . 25, 30 లక్షల ఎకరాల భూమి యిన్ని సంవత్సరాలుగా అన్యాక్రాంతం అయింది. కోనేరు రంగారావు గారి నాయకత్వంలో ఒక కమిటీ వేశారు దీనికి సంబంధించి. వారు కొన్ని సూచనలు చేసినట్లుగా మేము గమనించాము. అన్యాక్రాంతం అయిన భూములు ఎవరి చేతుల్లో వున్నా ఆవిధంగా లబ్ది పొందిన వారికి రెట్టింపు జుల్మానా విధించి వారి ద్వారా వసూలు చేయాలని కోనేరు రంగారావు కమిటీ సిఫార్స్ చేస్తున్నది. జయతీఘోష్ కమిషన్ రిపోర్ట్, కోనేరు రంగారావు కమిటీ రిపోర్ట్ విషయంం ఏమిటి? ప్రభుత్వంలో కమిటీలు వేస్తున్నారు. ఆ కమిటీల సిఫార్సులు అమలుజరుగుతేనే కొద్దోగొప్పో మేలు జరుగుతుంది. కమిటీలు వేయడం, అవి రిపోర్టులు యివ్వడం, ఆ రిపోర్టులు ప్రభుత్వం ఆమోదించడం , కానీ అమలుచేయడంలో చిత్తశుద్ధి కనిపించక పోవడం వల్ల అనేక అనుమానాలు ఏర్పడుతున్నాయి. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను తూచా తప్పకుండా అమలుచేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ప్రత్యేక ఆర్థిక మండళ్ల ద్వారా రైతులు భూములను కోల్పోయే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. యస్ఇజడ్‌లలో లక్షా 50 వేల ఎకరాలకు మించి భూమి పోవడం లేదని ప్రభుత్వం చెబుతోంది. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, కేంద్ర ప్రభుత్వం కల్పించే రాయితీల వల్ల మన రాష్ట్రం ఆర్థికంగా పురోగమిస్తుందని చెబుతున్నారు. అధ్యక్షా, మేము అడుగుతున్నాము. కార్పొరేట్ సంస్థల కోసం భూములను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం ఎందుకు తీసుకోవాలి? పేదల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు అమ్మే అవకాశం వారికి ఎందుకు కల్పించడం? నేరుగా రైతుల నుండి సంస్థలను కొనుగోలు చేయమనండి. అలా జరుగుతే ఈనాడున్న మార్కెట్ రేటుకు, వున్న డిమాండ్‌కు అనుగుణంగా రైతుకు డబ్బు వస్తుంది . నిర్బంధంగా రైతుల నుండి కొనుగోలు చేసే పరిస్థితి నుండి బయటపడడానికి అవకాశం వుంటుంది. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు కావలసిన లక్షా 50 వేల ఎకరాల భూమిని మార్కెట్‌లో వున్న డిమాండ్, మార్కెట్ రేట్‌కు అనుగుణంగా కొనుగోలు చేయలేరా అని అడ.గుతున్నాను. వారికి ఆ శక్తి లేదా అని అడుగుతున్నాను. కార్పొరేట్ సంస్థలకు వివిధ రాయితీలు యిస్తున్నారు. ఎక్సయిజ్ ఛార్జెస్ తగ్గిస్తున్నారు. తక్కువ శాతం వడ్డీకి అప్పులు యిస్తున్నారు. ఎవరైనా తాము దివాలా తీసినట్లుగా ప్రకటిస్తే అప్పు రద్దు చేస్తున్నారు. ఇన్ని రాయితీలు యిచ్చినా ఫరవాలేదు. కావాలంటే ప్రభుత్వ భూమి యివ్వండి, మాకు అభ్యంతరం లేదు. రైతుల నుండి కొనుగోలు చేసిన భూమి వల్ల రైతులు నేరుగా లబ్ది పొందాలని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. మేము ప్రత్యేక ఆర్థిక మండళ్లకు వ్యతిరేకం కాదు. పేదల నుండి భూములు కొనుగోలు చేసి వారిని యిబ్బందులకు గురిచేస్తున్నారు. దానినుండి బయటపడే మార్గం ఆలోచించండి. నేరుగా రైతుల నుండి సంస్థలే కొనుగోలు చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేస్తున్నాను. వారికి నష్టపరిహారంగా భూమికి మారుగా భూమినే యివ్వాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు ప్రజల నుండే నేరుగా రావాలని మనవి చేస్తున్నాను.

భూసంస్కరణల విషయంలో దున్నే వాడి చేతికి భూమి వచ్చినప్పుడే ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. గతంలో భూసంస్కరణలు తెచ్చారు. ఈ సంస్కరణలు తెచ్చి 40, 50 సంవత్సరాలు అవుతోంది. ఆనాడు తెచ్చిన చట్టం ఈనాటికి అమలుజరగడం లేదు. ఈనాడు 60 లక్షల ఎకరాల మెట్ట భూమిని మాగాణి భూమిగా మార్చడానికి చర్యలు తీసుకుంటున్నారు. అందువల్ల భూసంస్కరణల చట్టంలో మార్పులు చేయవలసిన అవసరం వుంది. సాలీనా రెండు, మూడు పంటలు పండించే అవకాశం కలిగిన తరువాత భూ గరిష్ట పరిమితికి సంబంధించి పునః పరిశీలన చేయవలసిన అవసరం వుందని, పరిగణన లోనికి తీసుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

మ.1.00

రెండవ విషయం, జలయజ్ఞం ద్వారా మేము వ్యవసాయ రంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. సంతోషం. అయితే కొన్ని ప్రాంతాల్లో జలయజ్ఞం నత్త నడకన నడుస్తోంది. మరి కొన్ని ప్రాంతాల్లో త్వరితగతిన పరిష్కారం కావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే జలయజ్ఞం కింద ఎంత డబ్బు కేటాయించినప్పటికీ, వెనుకబడిన ప్రాంతాల్లో చర్యలు తీసుకోబడటం లేదు. మీరు ఆశించిన స్పీడ్ అక్కడ రైతాంగానికి కనిపించడం లేదు. అది వాస్తవమైన విషయము. ముఖ్యంగా తెలంగాణలో వెనుకబడిన ప్రాంతానికి చెందిన శ్రీశైలం ప్రాజక్టు విషయంలో. భారతీయ కమ్యూనిస్టు పార్టీ తరఫున ఒకే ఒక డిమాండ్ చేస్తున్నాము--వెనుకబడిన ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. పరివాహక ప్రాంతాన్ని

పరిగణనలోకి తీసుకోవాలి. ఆ మేరకు నీటి కేటాయింపు జరగాలి. తదనుగుణంగా నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాలి. ఆ రకంగా జరగడం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనంలో ఉంచుకోవలసిన అవసరం ఉన్నది. మీరు సూచించిన విధంగా మూడేళ్లలోనో, అయిదేళ్లలోనో ఈ ప్రాజక్టులు పరిపూర్తి అయ్యే అవకాశం ఉందా లేదా అని మీరు ఆలోచిస్తున్నారో లేదో మాకు అర్థం కావడం లేదు. అందువల్ల వాటన్నింటిని కూడా అర్థం చేసుకుని ప్రాంతాల వారీగా నీటిని కేటాయించి, తగాదాలు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఆ రకంగా చేయకపోతే ఈ ప్రాజక్టులు పరిపూర్తి కావు. .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) మీలో మార్పు వచ్చిందో లేదో నాకు తెలియదు కాని, గతంలోనే మార్పు వచ్చి ఉండి ఉంటే, ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉండేది కాదు. దురదృష్టం ఏమిటంటే, ఈవేళ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించిన విధానాల్నే మేమూ అనుసరిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే చెపుతోంది. ప్రతి మంత్రివర్యుడు, గౌ.ముఖ్యమంత్రిగారు కూడా చెపుతున్నారు. అయ్యా, వారు చేసిన మంచిని మీరు తీసుకోండి. చెడును వద్దు అని చెప్పాము. అయితే మీరు మంచినీ తీసుకుంటున్నారు, చెడునూ తీసుకుంటున్నారు. అయితే వారిని(తెలుగుదేశం) ఆదర్శంగా తీసుకుంటే కనుక మీరు అయిదు సంవత్సరాల కంటే ఎక్కువ అధికారంలో ఉండరు. కాని మీరు చెడునూ తీసుకుంటున్నారు. ప్రజలు కూడా ఆ విషయాన్ని గమనిస్తున్నారు. అందుకే రెండూ రెండే అనుకునే వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉంది. అటువంటి వాతావరణం రాకుండా చూసుకోవాలని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.....

(తెలుగుదేశం పార్టీ నుండి తిరిగి అంతరాయం )

(తెలుగుదేశంనుద్దేశించి) మీరు అధికారంలోకి రావడానికి ఇంకా కొంత సమయం కావాలి. మీరు తిరిగి అధికారంలోకి రావాలని మేము అనుకోవడం లేదు. ఒకవేళ మీరు అధికారంలోకి వస్తే అది తెలుగుదేశం పార్టీ యొక్క గొప్పతనం వల్ల కాదు, అది కాంగ్రెస్ పార్టీ యొక్క బలహీనతే అని ఈ సందర్భంగా మనవి చేయదలచుకున్నాను. ప్రజలు ఏ విశ్వాసంతో అయితే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చారో , ఆ విశ్వాసాన్ని మీరు నిలబెట్టుకోవాలి. మీరు అనేక వాగ్దానాలు చేస్తున్నారు. ఈవేళ రాజశేఖర్‌రెడ్డిగారి డిక్షనరీలో no అనే పదమే లేదు. వారు అన్నిటికి హామీలు ఇస్తున్నారు. కాని అవన్నీ అమలు జరుగుతున్నాయా లేదా అని చూసుకునే పరిస్థితి లేదు. ఉదాహరణకు చెపుతాను--గవర్నర్‌గారి అడ్రస్‌లో నీటి సమస్యకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఫ్లోరీన్ పీడిత గ్రామాలు అనేకం ఉన్నాయి. అవి నల్గొండ జిల్లాలో ఉండనీయండి, గుంటూరు జిల్లాలో ఉండనీయండి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండనీయండి, అక్కడ మంచి నీటి సరఫరాకు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇవ్వాలి. మేమందరం సంతోషించాము. రెండున్నర సంవత్సరాల కిందట గౌ.ముఖ్యమంత్రిగారు నల్గొండ జిల్లాకు వచ్చి, ఫ్లోరీన్ పీడిత గ్రామాలన్నింటికి నేను వెంటనే విముక్తి కల్గిస్తానని చెప్పారు. మేమందరం సంతోషించాము. ఇంత తొందరగా నిధులు మంజూరు చేస్తారని అనుకోలేదు. కాని రెండున్నర సంవత్సరాల తర్వాత కూడా రకరకాల కారణాల చేత ఫ్లోరీన్ పీడిత గ్రామాలకు మంచి నీరు సరఫరా కాలేదంటే మనమందరం ఆలోచన చేయాలా లేదా అని మనవి చేస్తున్నాను. సంవత్సరం కిందట ఆదర్శ గ్రామాల కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా గౌ.జానారెడ్డిగారు చెప్పారు--ఆరు నెలల్లో నేను మంచి నీళ్లను తీసుకుని వస్తానని. ఆరు నెలలు అయిపోయింది,సంవత్సరం అయిపోయింది. రెండున్నర సంవత్సరాలు అయిపోయింది. మీరు ఇచ్చిన హామి అమలు జరగకపోవడం వల్ల అందరూ నిరాశ

నిస్పృహలకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. అందువల్ల యుద్ధ ప్రాతిపదిక మీద ఫ్లోరీన్ గ్రామాలకు మంచి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

దురదృష్టం ఏమిటంటే, ప్రతి జిల్లాకు ఒక ఇన్‌ఛార్జ్ మంత్రి ఉన్నారు. అయితే ఈవేళ జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేస్తున్నారా లేదా అనేది పెద్ద సంశయంగా ఉంది. జిల్లా మంత్రితోపాటు, ఇన్‌ఛార్జ్ మంత్రి ఎవరూ ప్రభుత్వం యొక్క చర్యల్ని కాని, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును కాని రెవ్యూ చేస్తున్నారా అంటే ఎక్కడా చేయడం లేదని నేను ఘంటాపథంగా చెప్పదలచుకున్నాను. మూడు నెలలకు ఒకసారి జరిగే డిడిఆర్‌సి మీటింగులు మొక్కుబడిగా జరుగుతున్నాయి. ఆ మీటింగుల్లో తీసుకున్న నిర్ణయాలు అమలుకు నోచుకోవడం లేదు. చివరకు ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాకు చెందిన మంత్రికే వదలి పెట్టి వెళ్లిపోతున్నారు. అటువంటప్పుడు ఇక జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు ఎందుకు అని మేము అడుగుతున్నాము. జిల్లా మంత్రులు కాని, ఇన్‌ఛార్జ్ మంత్రులు కాని ఈవేళ ప్రభుత్వం యొక్క పథకాల అమలుతీరును ఏ స్థాయిలోనూ జిల్లా శాసనసభ్యులతో రెవ్యూ చేయడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆచరణకు నోచుకోవడం లేదని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. మీరు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు, మీరు కేటాయించిన బడ్జెట్ కేటాయింపులు అమలుకు నోచుకోవడం లేదు. మీరు అనుకున్న పథకాలు ఆచరణకు నోచుకున్నప్పుడే, వాటి యొక్క ఫలితాలు పేద ప్రజలకు కనిపిస్తాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా సరే యుద్ధ ప్రాతిపదిక మీద తాగు నీటి కోసం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఫ్లోరీన్ పీడిత గ్రామాలన్నింటికి కొన్ని రోజుల్లోనో, కొన్ని నెలల్లోనో వెంటనే నిధులు కేటాయించి, ఒకవేళ సరిపోకపోతే మరిన్ని నిధులు కేటాయించి, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేయదలచుకున్నాను.

ఇక విద్యా రంగం. వైద్యం, సంక్షేమ రంగాలతోపాటు, విద్యా రంగాన్ని గురించి కూడా మనం సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈనాడు రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు చేస్తున్నాము. అందులో భాగంగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నాము. దాని వల్ల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది అనుకుంటున్నాము. అయితే మా కోరిక ఏమిటంటే -- ఈవేళ పౌష్టికాహారం లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. కాబట్టి మధ్యాహ్న భోజనంతోపాటు, హాస్టళ్లో ఉండని విద్యార్థులకు రాత్రిపూట కూడా భోజనం పెట్టి ఇంటికి పంపించే కార్యక్రమం చేపడితే అది ప్రయోజనాత్మకంగా, ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచన చేయదలచుకున్నాను.

రెండవది, హాస్టళ్ల పరిస్థితిని కూడా ప్రభుత్వం గమనించాలి. ఈవేళ ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్ల కొరకు కొత్త భవనాల నిర్మాణం జరగడం లేదు. వందల సంఖ్యలో విద్యార్థులను ప్రయివేట్ భవనాల్లో పెట్టడం వల్ల వారికి ఏ విధంగా వసతులు ఉంటాయో మనం ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం లేదు. నేను ఆ వివరాల్లోకి పోదలచుకోలేదు. ప్రభుత్వ భవనాల్లో నిర్వహించబడుతున్న హాస్టళ్లో ఉంటున్న విద్యార్థులే ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇక ప్రయివేటు అద్దె భవనాల్లో ఉంటున్న వారి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. అనేక ప్రయివేట్ భవనాలకు కాంపౌండ్ వాల్స్ ఉండవు. బయట కుళ్లిపోయిన ఆహార పదార్థాలు పడేయటం వల్ల అక్కడకు పందులు, కుక్కలు వస్తాయి. దాంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. అందువల్ల మేము కోరేదేమిటంటే, యుద్ధ ప్రాతిపదిక మీద రెండు, మూడేళ్ల కాలంలో హాస్టళ్ల

భవనాలన్నింటికి కాంపౌండ్ వాల్స్ కట్టించాలి. అదే విధంగా పాఠశాలలకు అనేక చోట్ల సరైన భవనాలు లేవు. సర్వ శిక్షా అభియాన్ పథకం కింద వచ్చిన నిధుల్ని మనం సంపూర్ణంగా ఉపయోగించుకోవడం లేదు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన మ్యాచింగ్ నిధులు ఇవ్వడం లేదు. అందువల్ల ఆ నిధులన్నింటిని ఉపయోగించుకుని భవనాల నిర్మాణం చేయాలి. అట్లాగే పాఠశాల ఉపాధ్యాయుల కొరత నివారించాలి. డిఎస్సిలో జరుగుతున్న అవినీతిని నివారించాలి. రెగ్యులర్‌గా డిఎస్సిలు జరగాలి. ఉపాధ్యాయులు లేకుండా మంచి విద్యను అందించడం అసాధ్యమైన విషయం. ప్రభుత్వ పాఠశాలల్లో నూటికి తొంభై శాతం, తొంభై కూడా కాదు, నూటికి నూరు శాతం ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థులే. అటువంటి పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు అనేక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. దాని వల్ల బలహీన వర్గాలకు చెందిన ఈ పిల్లలకు సరైన విద్య అందడం లేదు. కొత్త ఉపాధ్యాయుల నియామకం జరగాలి. ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చేయాలి.

మ.1.10

ఈవేళ విద్యా డైరెక్టరేట్‌ని చాలామంది ఉపాధ్యాయులు ముట్టడి చేసి, వాళ్ల సమస్యల పరిష్కారం కోసం డిమాండు చేస్తున్నారు. ఈ సమస్యలు ఏవీ కొత్తవి కావు. గతంలో గుర్తించినవే. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో మద్దతు ప్రకటించినవే. ఉపాధ్యాయుల సమస్యలు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి సంపూర్ణమైన చర్యలు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. జూనియర్ కాలేజీల విషయం చూస్తే ప్రభుత్వపరంగా చాలా తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తున్నది. ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం కొత్త జూనియర్ కాలేజీలను ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం లేదు. అందుకు సిద్ధంగా లేమని ముఖ్యమంత్రి గారు, విద్యా శాఖ మంత్రి గారు చెబుతున్నారు. దయచేసి, ప్రభుత్వం జూనియర్ కాలేజీలను ప్రోత్సహించడానికి కృషి చేయాలి. మా నియోజకవర్గంలో ఒక జూనియర్ కాలేజీ ఉంది. దానికి బిల్డింగు లేదు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు బిల్డింగ్సు లేవు. బిల్డింగ్సు కట్టాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ కాలేజీలలో, జూనియర్ కాలేజీలలో చదువుకోవడం ఆర్థికపరంగా అసాధ్యం అవుతోంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువును ప్రోత్సహించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మరొక విషయం, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కాన్సెప్ట్ చాలా మంచిది. మా పార్టీ ఆ గ్రామాల యోచన వచ్చినపుడు దానిని బలపరిచాము. కాని ఈవేళ అనేక మంది వ్యక్తులు చెప్పినట్లు ఇళ్ల కోసం పరుగులు పెడుతున్న మాట వాస్తవం. 3 సంవత్సరాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, పరిపూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ ఇళ్లు కాగితాల మీద అయితే 17 లక్షల 85 వేలు పూర్తి అయినట్లు ప్రకటిస్తున్నారు. నా అనుమానం 3 వంతులు కూడా పూర్తి కాలేదు. 17 లక్షల 85 వేల ఇళ్లు ప్రారంభించారు. అందులో అవాస్తవం లేదు. పూర్తి కావడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఇందులో 3 లేక 4 వంతులు మాత్రమే పూర్తయ్యాయి. ఇళ్లు ఎక్కువ రావడంతో డిమాండు కారణంగా రాయి, ఇసుక, సిమెంటు, స్టీలు, మేసన్ ఛార్జెస్ పెరిగిపోయాయి. రూ. 50 వేలు ఉంటే తప్ప ఇల్లు పూర్తయ్యే అవకాశం లేదు. అందువల్ల దయచేసి మీరిచ్చే రూ. 30 వేలు లేక 33 వేలను రూ. 50 వేలకు పెంచాలి. లక్ష ఇళ్లు కట్టడానికి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు ధన్యవాదాలు. రూ. 50 వేలకు పెంచితే తప్ప మీ లక్ష్యం, టార్గెట్ నెరవేరదు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అయినా, రూ. 50 వేలకు ఈ బడ్జెట్ సమావేశాలలో పెంచాలని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

రెండవది, గ్రామాలలో  డ్రైనేజ్ సౌకర్యాలు, సిసి రోడ్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. సిసి రోడ్లు వేయడానికి ఇబ్బందులు ఉంటే కొద్ది రోజులు మానుకున్నా ఫర్వాలేదు గాని, ఆదర్శ గ్రామాలలో డ్రైనేజీలను మాత్రం తీసుకోవాలి.  1500 పైగా జనాభా కలిగిన గ్రామాలలోనే బి.టి. రోడ్ల సౌకర్యం కల్పిస్తున్నారు. 1500 లకు తక్కువ ఉంటే బి.టి కాకుండా మట్టి రోడ్లు వేస్తున్నారు.  చిన్న గ్రామాలైనా ఆదర్శ గ్రామాలన్నింటిలో బి.టి. రోడ్లు వేయాలి.  హ్యామ్లెట్ గ్రామాలకు  ఈ సౌకర్యాలను కల్పించాలని మనవి చేస్తున్నాను.

ఆదర్శ గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టడం లేదు.   అన్ని గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉంది.  ఆదర్శ గ్రామాల కొరకు ప్రజలు తహతహలాడుతున్నారు. మౌలిక సమస్యలు పరిష్కారం కావాలి. ఒక సంవత్సరం గడచి పోయి రెండవ సంవత్సరంలో ప్రవేశించారు. మొదటి సంవత్సరం లక్ష్యమే నెరవేరలేదు.   రెండవ సంవత్సరం లక్ష్యం పూర్తి చేయడానికి ఇంకా అదనపు నిధులు కేటాయించేలా చర్యలు  తీసుకోవాలని  మనవి చేస్తున్నాను.  ఈ ఆదర్శ గ్రామాల సెలక్షన్‌లో  కూడా శాసన సభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలి.  ఎక్కువ మంది అధికార పార్టీ సభ్యులే ఉన్నారు.  తక్కువ మంది  ప్రతిపక్ష సభ్యులు ఉన్నారు.   వారందరినీ పరిగణనలోకి తీసుకోవాలి.  ఆ రకంగా తీసుకోకపోతే కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి.  వీటినన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

ఈ వాళ మునిసిపాలిటీలలో అనేక సమస్యలు, మురికివాడలు, పారిశుధ్యం వంటివి ఉన్నాయి. ఆసుపత్రులలో పారిశుధ్యానికి పార్ట్‌టైం ఎంప్లాయీస్ ద్వారా చేస్తున్నాము.  ఏలూరు మునిసిపాలిటీలో 6 నెలల నుంచి జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.  ఆసుపత్రులలో  మధ్య దళారీలు, కాంట్రాక్టు ఉద్యోగుల నియామకం గురించి రిప్రజెంట్ చేశాము.  ఒక ఆసుపత్రిని మీరు మార్గదర్శకంగా పెట్టండి.  ఈవాళ శానిటేషన్‌ని కాంట్రాక్టుకు ఇస్తామని అన్నారు.    దానివల్ల మినిమం వేజ్ అమలు జరగడం లేదు.  దానివల్ల ప్రయోజనం లేదు.  కాంట్రాక్టర్లు భోజనం చేసి కూర్చుంటున్నారు.  రిజిష్టర్ చేసుకున్న
కార్మికులను  ఆసుపత్రుల పారిశుధ్యానికి నియమిస్తే  భవిష్యత్తులో ఇంతకంటే మెరుగైన సేవలందించడానికి అవకాశం ఉంటుంది.  జిల్లాకు ఒక హెడ్ క్వార్టర్‌ను ఆ రకంగా  ఇస్తే కార్మిక సంఘాలకు  సంపూర్ణ  పారిశుధ్య బాధ్యత ఇస్తే  భవిష్యత్తులో  అన్ని ఆసుపత్రులకూ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దానిని  గురించి ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను.

అన్నింటికంటే ముఖ్యమైన విషయం  అభివృద్ధి కార్యక్రమాలతో బాటు చేతి వృత్తుల వారున్నారు. చేనేత వృత్తికి రాయితీ ప్రకటించినప్పటికీ మగ్గాలు వేసి బట్ట నేసే వాడికి బట్టలేదు.  అనేక మందికి ఇళ్లు కట్టిస్తున్నాము.  పెన్షన్స్ ఇస్తున్నాము.  సంక్షేమ కార్యక్రమాలు, వైద్య సౌకర్యాలు  కల్పిస్తున్నాము.  ఇంకా సబ్సిడీ పెంచకపోతే వారికి గిట్టుబాటు కావడంలేదు.  గీత కార్మికులకు  కల్లు గీసే ఆసక్తి తగ్గిపోతున్నది.  చెట్ల మీద నుంచి పడి చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా పెంచడానికి వేలాది దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.  కల్లును శీతల పానీయంగా చేయకపోతే గీత కార్మికులకు భవిష్యత్తు లేదు.  గుడుంబా వంటి  ఇతర  పదార్థాల కంటే కల్లు ఆరోగ్యకరమని,  మా ప్రాంతంలో కల్లు తాగితే ఫ్లోరైడ్ కొంత తగ్గుతుందని డాక్టర్లు చెబుతారు.  నేను తాగను కాబట్టి నాకు తెలియదు.   నేను ప్రయోగం చేయలేదు.   చాలా మంది తాగుతారు.   ఫ్లోరిన్ రాదని చెబుతున్నారు.  అది నిజమో కాదో నాకు తెలియదు.  కల్లును శీతల పానీయంగా చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తే బాగుంటుంది.  గీత కార్మికులకు భవిష్యత్తు ఉంటుంది.  వడ్రంగి, కమ్మరి, కుమ్మరి

చేతి వృత్తుల వారికి అదనపు సబ్సిడీ ఇచ్చి వారిని కాపాడాలని, వారు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని మనవి చేస్తున్నాను.
మ.1.20

అన్ని విధాలుగా అవినీతి విలయ తాండవం చేస్తోంది. అధికారులలోను, రాజకీయ నాయకులలోను, ప్రజా ప్రతినిధులలోను అవినీతిని అరికడితే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుంది. అవినీతి మీద ప్రభుత్వం ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. మరొక విషయం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగాలంటే జిల్లా ఇన్‌ఛార్జ్ మినిష్టర్ల పని విధానం మెరుగు పరచాలి. అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడానికి పూనుకోవాలి.

చర్చల ద్వారా బడ్జెట్ గురించి అన్ని పార్టీల శాసన సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, గవర్నరు గారి ప్రసంగాన్ని పరిపుష్టం చేసి, ఆమోదం పొందాలని మనవి చేస్తూ, నాకిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు): అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే వారు ధన్యవాదాలు తెలియజేస్తే, వ్యతిరేకించే వారు వ్యతిరేకిస్తూ మన హౌసులో ప్రసంగాలు జరుగుతున్నాయి. అధ్యక్షా, మనవాళ్లు మాట్లాడిన విషయాలన్నీ దృష్టిలో తీసుకున్నపుడు గవర్నరు ప్రసంగాన్ని అభినందించలేకపోతున్నాను. ఈ సమయాన్ని ఇచ్చినందుకు మాత్రం మిమ్మల్ని అభినందిస్తున్నాను. గవర్నరు ప్రసంగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తిరస్కరిస్తున్నాను.

అధ్యక్షా, గవర్నరు ప్రసంగంలో ఇంతకు ముందు మాట్లాడిన మన శాసన సభ్యులు సి.పి.ఎం. నాయకులు గాని, సి.పి.ఐ. నాయకులు గాని, టి.ఆర్.ఎస్. నాయకులు గాని చెప్పిన విషయాలను బలపరుస్తూ, ఒక విషయం దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. ఆరోగ్యానికి సంబంధించి, డెంగూ జ్వరాలతో చనిపోయే పరిణామాలు సంతరించుకున్న ఇటువంటి పరిస్థితులలో అవి పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారన్న విషయం ప్రసంగంలో లేదు. ఎంతసేపూ, గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు సంబంధించిన ఒక్క విషయం వీసమంత ఎత్తు కూడా గవర్నరు ప్రసంగంలో లేదు. ఇది ప్రతి సారీ చూస్తున్నదే. ప్రసంగాలు అనుకూలమైన పద్ధతులలో ఎప్పుడూ లేవని సభ దృష్టికి తెస్తున్నాను.

ఇందిరమ్మ గ్రామాలకు సంబంధించి మొట్ట మొదటగా ఇళ్లు, మంచి నీళ్లు ఇస్తామన్నారు. ఇళ్లు ఇస్తే కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇందిరాగాంధీ పేరు పెట్టిన పథకానికి కూడా కావలసిన నిధులు గవర్నమెంటు కేటాయించక పోవడం చాలా శోచనీయం . ఇందిరమ్మ గ్రామాలు ఇండియాలో ఉన్న పేద ప్రజలు వినియోగించుకోలేక పోతున్నారనే విషయం గమనంలో ఉంచుకోవాలి. మంచి నీళ్లు అన్నారు. డ్రైనేజి అన్నారు. లింకు రోడ్లు అన్నారు. ఇందిరమ్మ గ్రామ పంచాయితీలలో, ఆదర్శ గ్రామ పంచాయతీలలో అటువంటి కార్యక్రమాలు అమలు అయినట్లు ఎక్కడా లేదు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు ప్రకటించి ఒక సంవత్సరం గడచి రెండవ సంవత్సరంలోకి వచ్చాము. మూడవ సంవత్సరంలో కూడా ఆదర్శ గ్రామాలుగా ప్రకటించి 100 శాతం గ్రామాలకు అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలూ పూర్తి చేస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం వాటిని

విస్మరించిందా? లేక పోతే ఇష్టం లేదా? ఎందుకు ఈ పద్ధతుల్లో వ్యవహరిస్తోంది? ఆదర్శ గ్రామాలలో వృద్ధి చేయడానికి ఏ స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయో తెలుసుకోవలసిన అవసరం ఉంది.

నీటి వనరులకు కావలసిన నిధులు కేటాయించినపుడు, ఈవేళ మా జిల్లాకు వచ్చిన గోదావరి జలాలను మా జిల్లా నుండి ఇతర జిల్లాలకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు గాని, నిర్మాణ కార్యక్రమం విషయంలో డబ్బులు కేటాయించారా అంటే గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని శంకుస్థాపన చేసి ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ఏమైపోయిందో గవర్నరు గారి ప్రసంగంలో ఎందుకు మెన్షన్ చేయలేదు? మెన్షన్ చేసిన దానిలో అస్తవ్యస్థంగా ఉన్న పరిస్థితి కనిపిస్తున్నది. భూమికి సంబంధించిన విషయానికి వస్తే 3 లక్షలు, 4 లక్షలూ ఎకరాలు పంచామని చెబుతున్నారు. భూమి లేని పేద వారికి హక్కులూ పట్టాలూ అన్నారు గానీ భూమి పంచలేదు. ఉన్నవాడి నుంచి భూమి తీయలేదు. అటువంటి విషయాలేవీ ప్రసంగంలో లేవు. అందువల్ల అటువంటి ప్రసంగాన్ని అభినందించాలంటే మనసు ఒప్పుకోవడం లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఆదర్శ గ్రామాలలో అన్నీ సర్వే చేసి, ఏ ఒక్క వితంతువూ పెన్షన్ లేకుండా ఉండరని, ప్రతి వారికీ పింఛను అందుతుందని ముఖ్యమంత్రి గారు, మంత్రులు బయటకు వెళ్లినపుడు బ్రహ్మాండంగా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ నేను చెబుతున్నాను. మా గిరిజన గ్రామాలలో వృద్ధులు, వితంతువుల విషయంలో చెప్పాలంటే, నీకు కొడుకులు, ఆస్తులు ఉన్నాయని వృద్ధులను, వితంతువుల విషయంలో చిన్న పిల్లవు, నీవు మళ్లీ పెళ్లి చేసుకోవచ్చునని వితంతువులకు పింఛను మంజూరు చేయడం లేదు. ఆ విధంగా వారిని చిన్నబుచ్చుతూ, ఇన్‌సల్ట్ చేసే పరిస్థితి కనబడుతోంది. వారు పిలిచినా దగ్గరకు రారు. దూరంగా తెరచాటుగా ఉంటారు. వారిని ఆదరించి మాట్లాడితే తప్ప దగ్గరకు కూడా రారు. అటువంటి వారికి ఫించను ఇవ్వవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు, సింగరేణి మండలంలో కాంగ్రెసు పార్టీ, తెలుగుదేశం పార్టీ ఉన్న గ్రామాలలో 100 శాతం చిన్న పిల్లలు, ఉద్యోగాలు చేసే కొడుకులు, అస్తులు ఉన్నా వారికి పింఛన్లు ఇచ్చారు. గ్రామ పంచాయతీలలో ఇచ్చేక, ఒక్కరికి కూడా పింఛను లేకుండా పాత వారిని నిరాదరణ చేశారు. ముఖ్యమంత్రి గారు బూర్గుంపహాడ్‌లో మీటింగ్ పెట్టినపుడు నేను లిస్టు తయారు చేసి, కలెక్టరు గారికి, ముఖ్యమంత్రి గారికి ఇచ్చాను. దాని మీద ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. వారికి పింఛను వచ్చే మార్గం చూపించలేదు. ఎవరికి చెప్పుకోవాలి? ఎవరు చెప్పిన మాటలు వినాలి?

ఈ సందర్భంగా మన రాష్ట్ర ప్రజలకు మన అసెంబ్లీ నుంచి ఒక మనవి చేయదలచుకున్నాను. ఇంతకు ముందు 9 సంవత్సరాలు ఏలుబడి చేసిన వాళ్లను చూపించి కాంగ్రెసు ప్రభుత్వం వచ్చింది. మళ్లీ ఈ 3 సంవత్సరాలను, 5 సంవత్సరాలను చూపించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి రావడానికి చూస్తోంది. అటువంటి వాళ్లను ఎవరిని నమ్మినా, ఆశ పడినా మన బ్రతుకులు బాగుపడవని, మనకు ఒరిగేది లేదని గమనంలో ఉంచుకోండని ప్రజలకు చెబుతున్నాను.

చంద్రబాబు నాయుడు గారు నిన్న అప్పులగురించి మాట్లాడారు. రాజశేఖర రెడ్డి గారు కూడా గతంలో చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు ఏజెంట్ అని మాట్లాడారు. ఇద్దరూ అదే దారిలో పోతున్నారు. అదే పద్ధతిలో పోతున్నారు. అప్పులు తెస్తున్నారే గానీ కావలసిన అభివృద్ధికి వాటిని వినియోగించలేకపోతున్నారని గమనంలో ఉంచుకోవాలి.

ఇక అవినీతి విషయానికి వస్తే ఒకరి మీద ఒకరు పోటీ పడుతున్నారు. హద్దు లేని పద్ధతులలో విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. అధికారులా, నాయకులా అంటే ఏమి చెప్పాలో అర్థం కాని పరిస్థితి. ఈ అవినీతి నిర్మూలనకు సంబంధించి కనీసం ఒక్క మాట ఎక్కడా మాట్లాడలేదు. అవినీతికి సంబంధించి కోకొల్లలుగా విమర్శలు వస్తున్నాయి. దానిని అరికట్టడానికి ఆలోచన చేయాలని అంటే, ప్రజలకు ఉపయోగపడే పద్ధతి లేదు. వ్యవసాయ రంగాన్ని ఉద్ధరిస్తామన్నారు. రైతుకి కళ్లంలో రేటు లేదు. కాని రైతులు వ్యాపారస్థుల వద్దకు పోతే బ్రహ్మాండంగా రేటు పెరుగుతోంది. జనం దీనావస్థలో కొనుక్కోలేని పరిస్థితి వస్తే, ప్రజలకు అందుబాటులోకి నిత్యావసర వస్తువులు రావాలని, ధరలు తగ్గించాలని డిమాండుతో ఆందోళన చేస్తే అణచి వేయడమే తప్ప ఆలోచించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని గమనంలో ఉంచుకోవాలి.

మ.1.30

అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అదే పని చేసింది, వారిని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పుడు అదే బాటలో వెళుతోంది. అందువల్ల ఈ గవర్నరు గారి ప్రసంగాన్ని నేను బలపరచలేకపోతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**Sri. Akbaruddin Owaisi** (Chandrayanagutta)**:**

جناب اکبرالدین اویسی۔ ڈپٹی اسپیکر صاحب میں آپ کا ممنون ومشکور رہوں جو آپ نے مجھے آج ہی گورنر کے خطبہ پر بات کرنے کا موقع دیا۔ ساتھ ہی ساتھ میں یہ کہونگا کہ مجھے تھوڑا سا زیادہ وقت دیں گے۔

---

Sir, first of all, I would like to thank the Chair for giving me this opportunity.

Madam, as we know, the Governor's Address to this Assembly is the fourth such address after the Congress Government regained the power during 2004 General Elections.

Madam, the Governor's Address incidentally provides a mid term review of the performance of the Congress Government over the last 33 months.

As far as the minorities are concerned, we expected the Governor to make a mention in his speech about the Government's commitment on Reservation Policy going to be implemented with regard to Muslim Minorities and efforts being made by the Government to overcome legal hurdles. But it is unfortunate that no mention was made with regard to the same in the Governor's Address.

Madam, I would like the Hon'ble Chief Minister to clarify the efforts being made by the Government to implement the decision taken by it on Muslim Reservation and the efforts being made to overcome the legal hurdles. I am sorry about that there is no forward moment on this key issue till this time, with the Hon'ble Supreme Court yet to constitute the Constitutional Bench to hear the State Government's appeal against the High Court's Judgement. Therefore, through you, I would request the Hon'ble Chief Minister to take up the matter with Government of India to implied in the case and the Attorney General of India should be a requested to assist the Government on this issue.

Sir, recently, while inaugurating the National Seminar on "Challenges and Opportunities for Indian Muslims" on the Sachar Committee Report, hosted by the AP United Muslim Action Committee, here at Hyderabad, the Chief Minister had made big announcements like Cent Per cent coverage of Muslim students in Pre and Post-metric scholarships in the State, from the next financial year, opening of 36 new hostels exclusively for Muslim boys and girls and financial assistance for modernization of education in Madarsas. Out of these three announcements made by the Chief Minister, one announcement, namely, the opening of 36 hostels exclusively for the Muslim boys and girls, was in fact, an announcement made during the previous budget session. I do not know the reasons as to why these hostels were not started functioning for the past one year. I hope now, at least, the Hon'ble Chief Minister will fulfil his promise which he had made a year back, in this very august House.

Madam, the Hon'ble Chief Minister had spoken at length about the steps being taken with regard to extending of scholarships to Muslim Minorities. We also share his view and we also appreciate his efforts. So far as the Sachar Committee's recommendations in relation to the State are concerned, the Government will do its best to implement them. I would like to know from the Hon'ble Chief Minister about the follow-up action taken so far with regard to implementation of Sachar Committee Recommendations.

Madam, next, I would like to draw the attention of the Hon'ble Chief Minister to the Prime Minster's new 15 Point Programme with respect to Muslim Minorities. Madam, I would like to go on record and say that the said programme of the Prime Minister is a lovable and beautiful progrmme. This needs to be publicized and implemented in its true spirit, so that real justice could be delivered to poor minority communities, especially, Muslims.

Madam, I would also like to know about the number of Centrally Sponsored Schemes and Programmes being implemented by the State Government. Prime Minister's 15 Point Programme clearly states that the Minorities should be covered under these schemes. These Schemes also include Integrated Child Development Services, SSAP,. Kusthruriba balika Vidyalaya Scheme, Encouraging the language of Urdu and modernizing Madarsa Education, Self-Employment, Wage Employment and schemes such as SGSY, SJSRY, NRDEP, Bank Credit, Indira Awaj Yojana, ISDP, JNNUR,.including recruiting them sufficiently in the police force etc. Through you, I would request the Hon'ble Chief Minister to spell out the Action Plan for implementation of Prime Minister's new 15 Point Programme for the Minorities.

మ.1.40

Madam, the Governor's Address offers some positive signals for minorities. The Governor had stated that the scholarships to the minorities would be doubled during the ensuing financial year. Madam, here, I would like to go on record and say that during my speech at last budget session I had made available certain figures to the Hon'ble Chief Minister about the scholarships being given to BCs and Minorities and the huge difference between them. The Hon'ble Chief Minister had surprised at the figures which were made available by him and came on record on the Floor of the House stating that "Yes, Akbar is saying absolutely right. The Government is going to bring the minority scholarships on par with backward classes." But Madam Speaker, it has been one year now, though the scholarship amount has been increased, still it is not yet on par with the scholarships being given to the BCs. Madam, I hope the Hon'ble Chief Minsiter would at least react positively and bring the minority scholarships on par with BC scholarships.

Madam Speaker, now I will come to Minority Finance Corporation. Many a time, on this Floor of the House I had pointed out that BC Corporation comes under Companies Act whereas Minority Finance Corporation comes under Society's Act. Through you, my request to the Hon'ble Chief Minister is, whatever procedure has been adopted in the case of BC Corporation, the same should be applied in the case of Minority Finance Corporation. Minority Finance Corporation should also come under the same law.

Madam, through you, I would also like to point out that Budgetary Allocation to Minority Finance Corporation need to be enhanced, so as to fulfil the Hon'ble Chief Minister's assurance. Madam, the bureaucrats, I would say, are really not coming forward and are not giving the correct figures as to how much needs to be enhanced to the fulfil the promises made by the Hon'ble Chief Minister. Madam, if those promises

have to be fulfilled, the budget allocation needs to be compulsorily and sufficiently enhanced.

Madam Speaker, our party is also welcoming the Government's announcement with regard to Pre and Post Metric Scholarships, reimbursement of tuition fees for eligible students from next year, as is being done in the case of Scheduled Caste, Scheduled Tribe and other Backward Class students.

Madam, I am sorry to point out that nothing has been mentioned in the Governor's Address about Urdu Education and the steps being taken for its implementation. Madam, Urdu has been declared as the Second Official Language in 15 districts, but the progress being made towards its implementation is not up to the mark. Nothing has been mentioned about modernization of Madarsa Education and also no mention has been made about opening of 36 new hostels meant for Muslim boys and girls. Madam, these are the promises made by the Hon'ble Chief Minister.

Madam, about declaring Urdu as Second Official Language, the previous Government had declared few districts wherein it should be implemented. Then the Congress Government also declared few districts and the recently again, some more districts were added, wherein this second official language policy was expected to be implemented. Madam, though Urdu has been declared as Second Official Language, it is so sad and unfortunate that so far no monitoring cell has been established to see to it as to whether the decision taken by the Government was being implemented properly or not. I am sorry to say, so far, no such cell has been established, with the result, not a single district had an officer who can accept, understands and translates an application given in Urdu. This needs to be taken care of. Just declaring and announcing Urdu as Second Official Language do not going to help the sweetest of sweet languages, Urdu. So, through you, I strongly urge the Hon'ble Chief Minister to take necessary steps to promote Urdu and to appoint Urdu knowing officers in every district.

Madam Speaker, so far, the Government had done great deal to implement the land reforms. It has taken up on a large scale, the distribution of lands to the land less poor. During the last two years, the Government had launched the Second Generation Land Reforms. It is also trying to acquire lands, which are in the illegal possession of influential persons. Madam, I would like to request the Hon'ble Chief Minister to take effective steps to get back the Wakf Lands which are in the illegal possession of influential persons and institutions, including Government Agencies. I request that a drive should be launched in this direction.

Sir, in this House, I had been asking and screaming repeatedly that in and around Hyderabad and Ranga Reddy Districts, nearly 11,000 acres of land belonging to Muslim Wakf had been illegally encroached, taken over and was given to multinationals by the previous Government. Unfortunately, the present Government is also continuing the same attitude. Madam, I would like to remind this House that when the Lidcap Issue came up for discussion, I had mentioned that the Lidcap lands belong to Muslim Wakf. But it was not agreed upon during that time, but later it was proved to be a correct statement. With regard to International School of Business, the land given was a Wakf Land. Similar is the case with the lands of International Air Port and nearly 1900 acres of Wakf Land was given to it. I had also mentioned about Microsoft, Wipro and the upcoming Fab City. In fact, all these lands belong to Wakf.

Madam Speaker, my saying during that time had not taken upon seriously. But after that, during a meeting of Minority Welfare Committee I had once again raised this matter, before the respective district collectors, with the relevant documentary evidence and was able to prove this. Madam, nearly 1630 acres of land located in Manikonda and Gachibouli belongs to Wakf. This has been accepted by the respective District Collectors after going through the Sethuvari Pattas and other related revenue records. Now, I would like to bring to the notice of the Hon'ble Chief Minister, " please make a serious note of this. Now, an acre in Manikonda area is worth Rs.12 crores and you can well imagine the worth of these 1630 acres. It is more than Rs.20,000 crores. Now, these lands are in the hands of APIIC and it has not yet allotted these lands. Therefore, APIIC should be asked to return back the lands, which were not allotted by it, immediately to AP Wakf Board.

Madam, Minorities are being neglected cosntantly. They are striving hard to make their living. They are in fact being discriminated. They do not expect any financial assistance from the Government, provided the Wakf Lands protected properly. The value accrued through its own lands is sufficient enough to change their lives and lifestyles. It is not only Gachibouli, but 200 acres of land belonging to Baba Sharfuddin Pahadi was also subjected to encroachement. Madam, Electronic City is coming up at Alur village on 1250 acres of land and out of that 1200 acres was found to be Wakf Land. This has been proved by way of documentary evidence.

Madam, the Hon'ble Leader of the Opposition during his speech the other day stated that at Visakhapatnam, the Haj House was built during his tenure as Chief Minister and he claimed credit for that. Madam, I would go on record and say that in

Visakhapatnam, Issac Madine Durgah, owns 3000 acres of Wakf Land, out of which 1200 acres was acquired by the Government at a rate of Rs.2.50 per acre lakhs as compensation and a part of that land was sold to Hindujas, and the Haj House was built from that money. But Government did not spend a single paise on that. It was constructed after selling away wakf lands. But it is not the Government's money as claimed the Leader of the Opposition. It was not constructed by either Nara Chandrababu Naidu or the Telugu Desam Party Government.

Madam Speaker, the rate fixed was Rs.2.50 lakhs per acre for 400 acres of land. But I am sorry to say that the compensation given was only Rs.15,000 per acre. What about the difference amount? Where it has gone? Through you, I would like to request the Hon'ble Minister to kindly look into that. Again Madam, in the case of Durgah Hussain Shawali, nearly an extent of 500 acres of land has been encroached.

(శ్రీ నాదెండ్ల మనోహర్‌గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Sir, I want to say a few words with regard to the lands around Hyderabad and Ranga Reddy Districts

మ1.50

It has been established during the Minorities Welfare Committee meeting in which the Collector, Rangareddy District and other revenue officials were present. We got the records from the period of Abul Hassan Tanashah, who wrote on a piece of paper that the entire lands situated in Manikonda village belong to Hussain Shahwali Dargah. This was even confirmed by the Atiyat Court in the year 1951 and when the same was challgned in the Hon'ble A.P. High Court, the High Court while delivering its judgement in the year 1961 had also confirmed that 1600 acres of land in Manikonda Village was a wakf land. But still I fail to understand as to why the government and the revenue department are holding that land. Once again, I would like to come on record and say that we are not against the ongoing activities whether it is ISB, Microsoft, Wipro and Urdu University that have come up in the wakf lands. Only thing that we want is that all these institutions should enter into lease agreement with the Wakf Board and fix up rents. And the Government should also make sure that ten-percent employment is made compulsory for muslim community in Microsoft and Wipro and 10% admissions should be given to muslim students in the Indian School of

Business. Further, I would also like to request that effective steps should be taken immediately to transfer this land in the name of Wakf Board.

The Governor has referred to emerging water challenge in the state capital. There is a need for taking up third phase of Krishna Water Supply Scheme for bringing further ninety million gallons of water per day to twin cities of Hyderabad and Secunderabad. The Chief Minister has announced that 33 TMC of water (i.e., 550 million gallongs per day) would be brought to Hyderabad through Pranahita-Godavari Link Scheme. The Governor in his Address has talked about only bringing 10 TMC of Godavari waters to the twincities but this is not enough to tackle the impending water crisis. The Hon'ble Chief Minister would be surprised to know that after the completion of second phase of Krishna Water Scheme, Hyderabad would not have ample storage capacity to store these waters. This also needs to be addressed. The storage capacity needs to be increased because when we get so much of water, it should not go waste.

In respect of old city of Hyderabad, the Governor has reiterated that the Chief Minister has announced a special package of two thousand crores of rupees to improve the basic infrastructure facilities in the next three years. On behalf of the people of old city and on behalf of my party I would like to thank the Hon'ble Chief Minister for declaring a package for the old city. It is late but I hope that our voice has been heard by the government and once again I thank the Hon'ble Chief Minister for declaring this package. The old city really needs it. Sir, the Hon'ble Chief Minister has declared a package for improvement of basic amenities to old city viz., strom water drains, drinking water facilities etc., but at the same time, through you, I would like to request the Hon'ble Chief Minister to please modify this package and make this package as employment generating scheme also in old city.

I would also like to bring to the kind notice of the Hon'ble Chief Minister that Pearl Park is going to come at Nacharam and Gem and Jwellery Park at Maheshwaram, which is very near to old city. Hundreds of acres of land has been given to Gem and Jwellery park and the Pearl Park and I request the Chief Minister to put a word to these people to give employment in maximum numbers to the local youth of old city.

(INTERRUPTIONS FROM CHALLA RAMAKRISHNA REDDY)

I am not saying that only Muslim people should be given employment. I am requesting that the residents of old city should be provided employment. You should not have reacted like that. I am talking for the people of old city. Everybody is well aware that for zari and embroidery works, Old City is world famous and the Pearl Park at Nacharam needs people with knowledge of this work. If specific instructions could be given that a percentage should be given to the old city Muslim women, it would be very helpful to them. Sir, in Old City we do not have amenities such as play grounds, sports stadia and parks etc. I hope that this package would also include playgrounds, employment generating schemes and some stadia etc. I know that I am asking too much but by including all these in the special package, it would become a complete package for the old city.

Yesterday morning my learned friend Mr. Kirankumar Reddy was mentioning about the loans that were waived for the farmers and he was quoting that nearly Rs. 13887 crores worth farmers' loans were waived by the government. Similarly, he had also mentioned that nearly Rs.180 crores of power tariff bills of SC/ST colonies was also waived by the Congress Government. I would like to bring to the notice of this House that there are many poor people in old city of Hyderabad and I would request that the arrears of electricity bills amounting to Rs.60 crores may also be waived because the people of old city are really suffering and they are very poor people. I had already given a representation to the Government in this respect.

Sir, ration cards have been issued in Hyderabad City left and right. There is an increase of 155% in the ration cards but now the government is on the verge to cancel the white ration cards of all these people, who have gas cylinders. In today's newspaper it has come. I would also like to bring to your notice that the people, who have pink ration cards have not been issued tokens and the pink ration cards are just lying vacant and it is of no use to the people. The ration shops have not increased at the rate at which the ration cards have been issued. Previously each ration shop was having two hundred cardholders and now the same shop is having four thousand cardholders. For getting kerosene, the people of Hyderabad and Secunderabad are standing in the long

lines till late nights and inspite of that they are not getting kerosene. Supply of kerosene is a very serious problem, which has been faced by the residents of Hyderabad and Secunderabad. I hope that this would be taken care by the Government.

Another suggestion, which I would like to make is that Hyderabad District Collector and Commissioner, M.C.H., are overburdened with the implementation of various schemes, programmes and projects in twincities. Therefore, for effective implementation and monitoring of special package in old city, the Quli Qutubshah Development Authority should be strengthened by conferring statutory status of Urban Development Authority and adequate staff and powers of financial allocations should be made for the Quli Qutubshah Development Authority for overseeing the implementation of old city special package.

The Governor has mentioned about the Mass Rapid Transport System to be taken up at an outlay of Rs.7986 crores, 60 kilometres first phase work of MRTS to be commenced in the ensuing financial year. The government should ensure that minimum numbers of properties are effected under this project, particularly in Old City of Hyderabad. The government should also ensure that the property owners are paid compensation at the prevailing market rates for avoiding hardships and litigation. In Governor's Address there is a mention about the traffic jams in Hyderabad. I would not like to go into details of traffic problem that we are facing in Hyderabad. At the same time, I would like to say that the Hyderabad City needs more alternative roads and more parallel roads. The Hon'ble Chief Minister might be completing six fly-overs very soon, out of which one is going to be completed just opposite to the Grand Kakatiya Hotel and another one at Panjagutta. I have seen many developed countries in Europe and the size of the fly-overs at Panjagutta is not congenial for the vehicular movement. The fly-overs in developed countries are used only for the metro or mini trains. The fly-overs are very small and I do not know as to what purpose it would serve. It is just waste of money. I also came to know that B.R.T.S. and M.R.T.S. is also coming up in Hyderabad and I welcome the same. Sir, you would be surprised to note that for taking up one kilometre length of metro train it would cost about Rs.135 crores, whereas it would cost Rs.3-5 crores under B.R.T.S. If you see in Bogota and Colombia B.R.T.S., helped the authorities to

overcome the traffic jams. Even the European experts have said that fly-overs cannot solve the traffic problem and said that it is going to increase the bottleneck from one place to the flyovers. I hope that the Hon'ble Chief Minister would review the upcoming flyovers of Hyderabad and see that we do not waste the money. Again I am sorry to say that the proposed P.V. Narasimha Rao Express Flyover, which is coming up from Shamshabad to Mehdipatnam will not serve any purpose. According to the survey conducted by the Road Management Experts of Hyderabad it was observed that ring road at Mehdipatnam is the most under utilized one and in such circumstances what is the use of spending hundreds of crores of rupees for the Express Flyover on that road. I am sorry to say that the flyover that is coming up at Panjagutta looks like a toy flyover. During the regime of Telugudesam Party the flyover at Secretariat was just hanging in the air for years and years and they were unable to give final shape to the flyover. Therefore, I would like to tell the government that toy flyovers would not serve any purpose. I hope that the government would take serious note of it.

Sir, the Hussainsagar Lake Catchment Area Improvement Project was proposed with an outlay of Rs.310 crores. We have been hearing for several years that Japanese International Corporation Bank has agreed to extend the loan but so far nothing has happened. I hope that this project is taken up and the Lake Water Authority is restored at the earliest. However, there is no movement to the Moosi River Conservation Project. I request the Hon'ble Chief Minister to enlighten the House on this Moosi Scheme also.

I am also happy over the Hon'ble Chief Minister's statement that Hyderabad City residents would be given round the clock water supply. Our party welcomes this move and also would like to request the Chief Minister to ensure that there are no power cuts in the ensuing summer for Hyderabad City and other towns in view of ensuing public examinations of S.S.C., Intermediate, Polytechnic, Professional Degree and Post Graduate courses during March-April.

As regards the Government's decision to set up Regional Development Boards to ensure balanced regional development and development of all districts, I would like to say that it has been a long standing demand of our party. I would like to remind that while replying to my first budget speech, Hon'ble

Finance Minister Sri Rosaiah Saheb had said that the Government is going to revive the Regional Development Boards. This is a very positive approach taken by the Government. I would also like to come on record and say that a special package has to be announced for Telangana as demanded by our party repeatedly, other wise no purpose will be served by reviving these Regional Development Boards, which were abolished in early 80's by Late Sri N.T. Rama Rao.

On the issue of naxalism, I may recall that the Congress Party manifesto has promised to hold peace talks with the Maoists to find a lasting solution to this protracted problem. The Congress Party earlier viewed this problem as socio-ecnomic issue instead of strictly treating it as a law and order problem. But after the aborted peace talks in the year 2004 the Government seems to have been treating the Left Wing Extremism purely as law and order problem. Giving the police free hand for making arrest of maoists, encouraging surrenders and killing of maoists in encounters etc., is not an answer to the problem. The Government should revive peace talks with the maoists.

On the issue of Special Economic Zines, it has been mentioned that the total extent of land required for SEZs' is 1.50 lakh acres. The Governor in his address has assured that the Government would ensure that unless it is absolutely warranted no wet land is acquired for creation of SEZ. By saying so the Government is not ruling out that wet land would not be acquired for the purpose of setting up SEZs. We do not want that the agriculture wet lands should be acquired for setting up SEZs at all, other wise it will cause heart burns for the farmers, who would be deprieved of their livelihood.

Our party welcomes the introduction of noval scheme viz., "Arogya Sree Health Insurance Scheme" for the B.P.L. Families for treating major illness, which would provide coverage of Rs.2 lakhs per annum. I would speak more on this when the Demands for Medical and Health are being moved.

The Government should ensure effective implementation of schemes and programmes meant for improving school education. The Government has announced three hundred Concept Schools under Public-Private partnership,

which is supposed to bridge the rural-urban digital communication skills. I would like the Hon'ble Chief Minister to give more details on the scheme while replying to the debate on the Motion of Thanks to Governor's Address.

With these words I complete my speech and I thank the Hon'ble Panel Speaker for giving me this opportunity. Thank you very much.

మ. 2.00

CHAIRMAN: Now, I request Sri G. Kishan Reddy Garu to be very brief in his speech. You can be very brief and precise and that will certainly help us in saving time.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, మీరు అవకాశం ఇస్తే రేపు మాట్లాడతాను.

CHAIRMAN: You please continue.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఇది గవర్నరు గారు చేసినటువంటి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వారి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంలో మాట్లాడే అవకాశం కల్పించినటువంటి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అధ్యక్షా, గవర్నరు పదవి రాజ్యాంగ బద్ధంగా మరీ చాలా గౌరవమైనటువంటి పదవి. ఇది పవిత్ర మైనటువంటి అసెంబ్లీ. మరి రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి గవర్నరు నడిపేది ఈ ప్రభుత్వం . అనేక విషయాలలో అబద్ధాలు పలికించిందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. గవర్నరు ప్రసంగం అంతా కూడా పేద వాళ్లకు సంబంధించింది కాకుండా హైటెక్ ఉపన్యాసం జరిగింది. ప్రజా సమస్యలకు ఈ ప్రసంగంలో ఎక్కడా తావు లేకపోవడం చాలా బాధాకరం . ఈ ప్రసంగం అంతా కూడా ఈ ప్రభుత్వం వచ్చే సంవత్సరం అవలంభించే విధానానికి అద్దం పట్టాలి, అది ప్రతిబింబించాలి. కాని వచ్చే సంవత్సరం ప్రభుత్వ అవలంభించే అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించలేదు. ఆ విధంగా ఏదయితే గవర్నరు ప్రసంగం జరిగిందో అందులో బలహీన వర్గాలకు సంబంధించి, పేదల గురించి, రైతుల గురించి, రైతు కూలీల గురించి, వారి సంక్షేమం గురించి మరీ నిర్లక్ష్యంగా ఉ న్నట్లు ఆ ప్రసంగం ద్వారా మనకు తెలిసింది.

మ.2.10

అధ్యక్షా, ఇది దశ, దిశ నిర్దేశం లేని గవర్నర్ ప్రసంగం అనేటటువంటిది చాలా స్పష్టంగా కనబడుతుంది. ఇందులో రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ప్యాకేజి ప్రకటించాము తప్ప. 3 సంవత్సరాలు కావస్తుంది, మీ ప్రభుత్వం గుండె మీద చేయివేసుకొని మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆత్మహత్యలు తగ్గించామని ఎందుకు చెప్పలేకపోయారు.రాజశేఖరరెడ్డిగారు లాల్‌బహదూరుస్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీ కారం చేసినప్పుడు బహిరంగ సభలో చెప్పారు. నేను ఉచిత విద్యుత్‌కి సంబంధించి సంతకం పెడుతున్నాను ఈ రాష్ట్రంలో రేపటి నుంచి రైతులకు సంబందించి ఆత్మహత్యలు వుండవు అని చెప్పారు. మీరు ప్రకటించి 3 సంవత్సరాలు కావస్తుంది. అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు, రైతు రాజ్యం అని చెప్పారు. రైతుల సంక్షేమ ప్రభుత్వం అని చెప్పారు. నేను రైతు పక్షపాతి అని చెప్పారు. ఈ రోజు వరకు రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? ఈ అంశాలు ప్రభుత్వం గవర్నర్ ప్రసంగం ద్వారా మాకు తెలియచేస్తుందని,

ప్రజానీకానికి తెలియచేస్తుందని ఆశించాము. ముందు ఒక సంవత్సరం అనుకున్నాము, రెండు సంవత్సరాలు అనుకున్నాము, 3 సంవత్సరాలు అనుకున్నాము, సఫిషియంట్ సమయం వాళ్లకి వ చ్చింది. ఈ 3 సంవత్సరాలలో ఆత్మహత్యలు అరికడతారని చెప్పి మేము ఎక్సెక్టు చేశాము, ప్రజలు ఎక్స్‌క్టుకు చేశారు. ధైర్యంగా ప్రభుత్వం ముందుకు వచ్చి చెబుతుందని అనుకున్నాము. కాని ఆత్మహత్యలు అరికడతామని చెప్పలేదు. ఆత్మహత్మలు అరికట్టడం కోసం ఈ చర్యలు తీసుకుంటామని చెప్పలేదు. ఈ రోజు అప్పుల బాధలు తట్టుకోలేక గుంటూరు జిల్లా చిలకలూరిపేట మండలానికి బొప్పిడికి చెందిన అంబటి సుబ్బారావు ఆత్మహత్య చేసుకున్నాడు. కర్నూలు జిల్లా డోన్ మండలం గుమ్మకుండం చెందిన చిన్న బాలయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలానికి జలగంపల్లికి చెందిన యాదయ్య ఆత్మహత్యకు చేసుకున్నాడు.సోమ, మంగళ వారం, రాష్ట్ర వ్యాప్తంగా 4గురు రైతులు బలి అయ్యారు. చిత్తూరు జిల్లా చిన్నగొట్టుగల్లి మండలంలో చెరుకుమందలపల్లిలో సోమవారం అర్ధరాత్రి విత్తనాలు నాటేందుకు వెళ్లినటువంటి ఎం .లక్ష్మారెడ్డి, ఆయన కుమారుడు విక్రమరెడ్డి కరెంటు షాక్ కొట్టి చనిపోయారు. కడప జిల్లా, ముఖ్యమంత్రిగారి జిల్లాలో రామాపురం మండలంలో మదనగోపాల్ పేరుశనగ పంటకు నీరు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ తీగ తెగిపోయి చనిపోయారు. ఇదే జిల్లాలో జక్కాయి మండలంలో సురభిఅగ్రహారంకు చెందినటువంటి శ్రీనివాసులు పంటకు నీరు పెట్టడానికి వెళ్లి మరణించారు. 2006, జూన్ నుంచి ఇప్పటివరకు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నవారి సంఖ్య 554 మంది. నిన్నటి రోజున ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇదీ రైతుల సంక్షేమ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం రైతుల కోసం ఏమి చేస్తున్నారు? ఉచిత విద్యుత్ ఇచ్చామని చెప్పుకుంటే సరిపోతుందా? అలోచించవలసిన అవసరం వున్నది. రైతులకు గిట్టుబాటు ధర దొరకటం లేదు. ఎప్పుడూ లేని విధంగా లేము పండించిన పంటలను మార్కెట్ యార్డులలో వాళ్లు తగలుపెట్టుకోవలసిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో వస్తే మీరు ఎప్పుడైనా రెవ్యూ చేసుకున్నారా అని నేను అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు, మీ ప్రభుత్వం పట్టించుకోదు. కమర్షియల్ క్రాప్పును ఎంకరేజ్ చేస్తున్నాము. ధాన్యం పెట్టవద్దని చెబుతున్నారు. ధాన్యం పెట్టవద్దు అన్నప్పుడు కమర్షియల్ క్రాప్పు ఎంకరేజ్ చేస్తున్నప్పుడు కమర్షియల్ క్రాప్పుకు గిట్టుబాటు ధర దొరుకుతుందా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? దేశంలో 50 శాతం పసుపు ఆంధ్రప్రదేశ్‌లో పండిస్తున్నాము. అందులో 40శాతం పసుపు ఒక్క నిజామాబాదు జిల్లాలో పండిస్తున్నాము. 10 సంవత్సరాల క్రితం పసుపుకు ఏ రేటు వున్నదో అదే రేటు ఇప్పుడు ఉన్నది. చాలా ఆశ్చర్యకరం . ఇన్‌పుట్సు రేట్సు పెరిగిపోయాయి, ఫర్టిలైజర్సు, పెస్టిసెడ్సు రేట్సు పెరిగిపోయాయి. ఇవాళ మనం 9 నెలలో పంట పండించాలి. ఒక్క ఎకరానికి 15 వేల నుంచి 20 వేలరూపాయలవరకు రైతు నష్టపోతున్నాడు. ఈ విషయం ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. మరి ఏమి చేస్తున్నారు. పసుపు, చెక్కర, మిర్చి, పత్తి, పొగాకు, ఏ పంట చూసినా ఈ రోజు కమర్షియల్ క్రాప్పు అన్ని నష్టపోతున్నాడు. రైతు ధాన్యం పండించిన గిట్టుబాటు ధర రావడం లేదు. ఏ రంగంలో మనం అభివృద్ధి చెందామో మనం ఆలోచించాలి. ఉచిత విద్యుత్ అని మీరు ప్రజలకు ఆశ చూపిస్తున్నారు, అరిచేతులో బెల్లం పెట్టి మోచేతితో నాకిచ్చినట్లుగా ఈ ప్రభుత్వం వ్యవహారం చేస్తుంది. రైతుల విషయంలో ఎక్కువ రోజులు మీరు ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేయలేరు. ఉచిత విద్యుత్ ఒకటే సరిపోదు. రైతులకు సమగ్రమైన టువంటి వ్యవసాయ అభివృద్ధికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రైతులు నష్టపోతారు. వ్యవసాయ రంగం దెబ్బతింటుంది, అన్నపూర్ణగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్ అన్యాయానికి గురౌతుందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ రోజు కరెంటులేదు. నేను కూడా మంత్రిగారి ఇంటికి ధర్నాకు వెళితే నన్ను కూడా పోలీసులు ఆ రోజు పడేశారు. అనేక జిల్లాలో రైతులు ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి " మాకు 9 గంటలు విద్యుత్ కావాలి, నిరవధికమైన

విద్యుత్ కావాలి, నాణ్యమైన విద్యుత్ కావాలి, 3 ఫేజ్‌ల విద్యుత్ కావాలి'' అని అనేక జిల్లాలో అనేక సబ్‌స్టేషన్లు ముట్టడించిన విషయాన్ని ప్రభుత్వానికి తెలుసు, మీకు కూడా తెలుసు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 9 గంటలు కరెంటు కావాలని ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు అడగలేదా? ఈ రోజు విద్యుత్‌కు సంబంధించిన సరైనటువంటి అజమాయిషి మీప్రభుత్వంలో ఉన్నదా? విద్యుత్ ఉత్పత్తి చేయడంలో అనేకమైన యూనిట్స్ మూతపడితే మీ ప్రభుత్వం ఏమి చేస్తుందని అడుగుతున్నాను. ఎన్.టి.పి.సి. మూతపడింది, అనేక యూనిట్స్ మూత పడ్డాయి కోల్ మీద ఆధారపడిన పరిశ్రమలు కాని థర్మల్ విద్యుత్‌కు సంబంధించిన ఉత్పత్తి కేంద్రాలు అనేకమైనటువంటి వాటికి రిపేర్సు కూడా చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాము. ప్రయివేటు రంగంలో, పబ్లిక్ సెక్టార్‌లోను ఒక్క యూనిట్ అడిషనల్‌గా మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రొడక్షన్ చేశారా చెప్పవలసిందిగా కోరుతున్నాను. కేంద్రంలో మేము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి గ్యాస్ ఇచ్చినా తెచ్చుకోలేని పరిస్థితిలో మీ ప్రభుత్వం వున్నది. ఈ రోజు విద్యుత్‌కు సంబంధించిన ప్రాజెక్టుల కోసం ఆ రోజు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్యాస్ తెచ్చుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు రిలయన్సు వాళ్లు తీసుకుపోతున్నారు. గుజరాత్‌కు సంబంధించి గ్యాస్ ఉత్పత్తి జరుగుతుంది. మన ప్రభుత్వం ఎందుకు తెచ్చుకోలేకపోయింది. ఈ విషయం రాజకీయాలకు అతీతంగా ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. అయితే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి జరిగితేనే వ్యవసాయ రంగం బాగుపడుతుంది. మీరు దేనికి కృషి చేయవలసిన అవసరం వున్నది.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మిత్రులు కిషన్‌రెడ్డిగారు బాగా ప్రిపేర్ అయి వచ్చారు. ల్యాప్‌ట్యాప్ కూడా వున్నది. నేను ఒకటి రిక్వెస్టు చేస్తున్నాను. గ్యాస్ ఈ దేశంలో పంపిణీ చేసే విధానం ఇవాళ కొత్తగా 3 సంవత్సరాలలో వచ్చినటువంటి విధానం కాదు. గ్యాస్ ఫైండింగ్స్ ఏ రాష్ట్రంలో ఉన్నా దానిపైన అధికారం కేంద్ర ప్రభుత్వానిది, ఎవరైతే గ్యాస్ ఫైండింగ్స్ కనుక్కొని..............

(అంతరాయం)

నరసింహారెడ్డిగారు కేంద్ర ప్రభుత్వం అన్నాను కాని వేరే పార్టీ వారని అనలేదు, వారు ఎప్పుడో పోతే వాళ్లను ఎందుకు అంటాను? కేంద్ర ప్రభుత్వం ఎవరిది అనలేదు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. మన రాష్ట్ర బడ్జెట్ గురించి రాష్ట్రంలో గ్యాస్ కొరత మంచి చెడ్డా మాట్లాడుకున్నాము. నేను రిక్వెస్టు చేసేది ఏమిటంటే గ్యాస్ అథారిటి ఆఫ్ ఇండియా ఆ రోజున ఎవరు ఉన్నా కూడా ఈ పార్టీ ఆ పార్టీ వుందని నేను అనడం లేదు. వారు కూడా 4 కంపెనీలకు ఆర్డనరీ కాండక్టు సర్టిఫికెట్ ఇచ్చినట్లుగా లెటర్ ఇచ్చారు. కేవలం కాండక్టు సర్టిఫికెట్టు ఇచ్చినట్టు ఇచ్చారు. దానిని ఆధారం చేసుకొని పవర్ పర్చేజ్ అగ్రిమెంటు చేసుకున్నాము. అది కూడా ఫలానా వారి టైమ్‌లో జరిగింది మాకు సంబందం లేదు అని నేను అనడం లేదు. మన రాష్ట్రం గెయిల్ ఇచ్చినటువంటి జస్టు లెటరు ఆధారం మనం పవర్ పర్చేజ్ అగ్రిమెంటు చేసుకున్నాము. తరువాత వాళ్లు ఏమి అంటున్నారు, మీరు ఒత్తిడి చేస్తే లెటరు ఇవ్వమంటే ఇచ్చాము. దేరీజ్ నో గ్యారెంటీ. మేము మార్కెటింగ్ చేసినంతవరకు కూడా ఇవ్వమని అంటున్నారు.

మ.2.20

గుజరాత్ ప్రభుత్వం అదే చెబుతోంది, రిలయన్స్ అదే చెబుతోంది, ఒ.ఎన్.జి.సి. వారి ఫైండింగ్స్ ఉంటే for a better market tomorrow అని వారు కూడా వెయిట్ చేస్తున్నారు. ఇది రాష్ట్రానికి ఎంతో నష్టదాయకంగా ఉంటుందనే దాంట్లో మీకు, నాకు వివాదం ఉంటుందని నేను అనుకోను. ఈ మూడేళ్లుగా ఈ ప్రభుత్వం ఏమి చేస్తుంది, గ్యాస్ ఎందుకు తీసుకురాలేదంటే అదేమైనా నెత్తిన పెట్టి తీసుకుని వచ్చేదా? లేదు

మాకేమైనా సొంత అథారిటీ ఉంటే తీసుకురావచ్చు. గెయిల్‌వారిని ప్రధానమంత్రిగారిష్టదకు పిలిపించి మాట్లాడాము. మోడీగారు ఇటీవల ఇక్కడకు వస్తే మన ముఖ్యమంత్రిగారు పర్సనల్‌గా రిక్వెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫైండింగ్స్ ఉన్నాయి కాబట్టి ఆంధ్రకు కూడా కొంత వాటా ఇవ్వమని ముఖ్యమంత్రిగారు కోరారు. రాష్ట్రప్రభుత్వ ప్రయత్న లోపం లేదు. దయచేసి విధానాన్ని అర్థంచేసుకుని ఏదైనా సూచన చేయండి, తప్పకుండా మన్నిస్తాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం గ్యాస్ తేలేకపోయింది………………………..

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): హౌస్ అంతా ఖాళీగా ఉన్నది. మేమంతా షుగర్ పేషెంట్స్. నిన్న మధ్యాహ్నం 3.15 చేశారు. ఇదేమి అన్యాయం? భోజనం ఏర్పాటుచేయండి. ఇట్లా ఎందుకు చేస్తున్నారు? ఇట్లా నడిపిస్తే ఎట్లా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: సభ్యులు ఆరకంగా భావించినట్లయితే రేపు మాట్లాడటానికి నేను సిద్ధంగా ఉన్నాను, నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): మీకు రైట్ ఉన్నది. కావాలంటే కూర్చోవచ్చు లేదంటే వెళ్లవచ్చు. బి.ఎ.సి.లో మనం మాట్లాడుకున్నాము. ఆ ప్రకారం ఈరోజు డిస్కషన్స్ పూర్తికావాలి, రేపు రిప్లై ఉంటుంది. మీకు ఇబ్బంది అంటే ఎట్లా? మీరు కావాలంటే కూర్చోండి, utmost welcome, మీరు వెళ్లాలంటే వెళ్లండి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: మేము షుగర్ పేషెంట్స్ సర్.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నర్సింహారెడ్డిగారు కోప్పడనంటే వారికి ఒక రిక్వెస్ట్. 1.30కు క్లోజ్ చేద్దామంటే ఒక గౌరవనీయులైన సభ్యుడు లేచి ముఖ్యమంత్రిగారికి 1.30కి ఆకలి వేస్తుంది, 2.00 గంటలవరకు కూర్చోలేరా అని అంటారు. నేను కూడా షుగర్ పేషెంట్‌నే, పర్‌ఫెక్ట్ ఆరోగ్యం ఉన్నవాడను కాను. షుగర్ ఉన్నా కూర్చోవాలి కాబట్టి కూర్చున్నాను. అందరం ఎవరికి ఎంత టైమ్ ఇస్తే అంత టైమ్‌కు మాత్రమే పరిమితమై మాట్లాడితే ఈ సమస్య రాదు. పరిమితి దాటి మాట్లాడుతుంటేనే ఇబ్బంది వస్తుంది. మీకు నా రిక్వెస్ ఏమంటే భోజనం ఇక్కడ ఉంది, ప్లీజ్ రండి.

CHAIRMAN: I request Mr. Kishan Reddy to keep in mind the mood of the House while delivering his speech and confine to the subject.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నాయిని నర్సింహారెడ్డిగారు చెప్పిన ప్రధాన అంశం ఏమంటే నలుగురు మంత్రులు మాత్రమే సభలో ఉన్నారు. 10% ఎమ్.ఎల్.ఎ.లు కూడా లేరు. ఈ రకంగా సభ జరుగుతుంటే, తూతూ మంత్రంగా జరుగుతుంటే…………..

CHAIRMAN: Keeping in mind the mood of the House, please restrict your speech and confine to the subject.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: రోశయ్యగారు చెప్పిన దానికి ఉదాహరణగా మాత్రమే నేను చెప్పాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రనుండి మనకు రావలసిన నిధుల విషయంలో, ఇంకా అనేక విషయాల్లో కాంప్రమైజ్ అవుతున్నాము. పేదప్రజలకు సంబంధించిన కిరోసిన్ విషయంలో కూడా కాంప్రమైజ్ అవుతున్నాము. తమిళనాడు ఒక స్పెషల్ జి.ఓ. ఉన్నది. ప్రైమ్ మినిస్టర్‌గారి ఆదేశాల ప్రకారం తమిళనాడుకు స్పెషల్‌గా ఎక్కువ కిరోసిన్ ఇస్తున్నారు, "I am directed to say that the request from the Chief Minister of Tamil Nadu for raising allocation of PDS Kerosene to the State of Tamil Nadu has been considered in this Ministry and the special allocation of 2000 KL of PDS Kerosene is sanctioned to the State of Tamil Nadu." వారేమో ఈరకంగా కేంద్రప్రభుత్వంనుండి అడిషనల్‌గా తెచ్చుకుంటుంటే మనం ఏమి చేస్తున్నాము? మేడమ్ గుడ్‌లుక్స్‌లో ఉండటానికి మీరు చూస్తున్నారు.

రాష్ట్రానికి సంబంధించిన హక్కుల విషయంలో మీరేమీ అడగలేదు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కిరోసిన్ కోటా తగ్గింది? హైదరాబాద్ ఎలొకేషన్ చెబుతాను. ఈనాడు హైదరాబాద్ నగరానికి 30% కిరోసిన్ ఎలొకేషన్‌ను తగ్గించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైట్ కార్డ్స్ ఎక్కువ ఇచ్చామని ప్రభుత్వం చెబుతోంది. 30% కిరోసిన్ ఎలొకేషన్‌ను తగ్గించారా, లేదా అనేది మంత్రిగారు చెప్పాలి. ఎందుకు తగ్గించారు? కిరోసిన్ తగ్గించారు, గ్యాస్ రావటంలేదు, ఎలక్ట్రిసిటి ప్రాజెక్ట్స్‌కు గ్యాస్ రాలేదు, కరువు ప్రాంతాలకు రావలసిన నిధులు రావు, వరదలు మరియు తుఫానులు వచ్చినప్పుడు కూడా నిధులు రావు. ఏ సందర్భంలో కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో న్యాయం చేశారో చెప్పాలి.

ఈనాడు ఇంత పెద్దయెత్తున జలయజ్ఞం కార్యక్రమం చేస్తున్నామని అంటున్నారు. సాగునీటి ప్రాజెక్ట్‌లకు ఒక్క నయాపైసా అయినా కేంద్రప్రభుత్వంనుండి తెచ్చారా అనేది ఇరిగేషన్ మినిస్టర్‌గారు చెప్పాలి. కేంద్రప్రభుత్వం మనకు ఏమి చేసింది? చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు ఈ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఏమి చేశారో చెప్పాలి. తెలంగాణా విషయంలో మోసం చేశారు. కిరోసిన్ 2005 జనవరిలో హైదరాబాద్ నగరానికి 6,828 కిలో లీటర్ల ఎలొకేషన్ ఉన్నది. ఈరోజు చూస్తే 4,776 కిలో లీటర్ల ఎలొకేషన్ ఉన్నది. ఇది గవర్నమెంట్ ఆర్డర్. ఈరకంగా హైదరాబాద్ నగరానికి కిరోసిన్ తగ్గిస్తే కేంద్రప్రభుత్వంపై ఎందుకు పోరాటంచేసి కిరోసిన్ తెచ్చుకోవటంలేదు? తెల్లకార్డ్‌ల మీద కిరోసిన్ ఇవ్వటంలేదు. గ్యాస్ సిలిండర్స్ ఎవరికైతే ఉంటాయో వారికి జీరో పర్సెంట్ కిరోసిన్. రెండు సిలిండర్స్ ఉంటే వారివద్ద ఉన్న తెల్లకార్డ్స్ తీసుకుని పింక్‌కార్డ్స్ ఇస్తున్నారు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో అధిక ధరల సమస్య విపరీతంగా ఉన్నది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధిక ధరలగురించి పట్టించుకోవటంలేదు.

ఎప్పుడెప్పుడు కాంగ్రెస్‌పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే అప్పుడప్పుడు బ్లాక్‌మార్కెటింగ్ పెరిగిపోతున్నది. మీ అందరకు తెలుసు, మా గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు నో క్యూ, నో వెయిటింగ్ లిస్ట్, నో షార్టేజ్, నో బ్లాక్‌మార్కెట్, నో కమిషన్స్. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈనాడు అన్నీ వెయిటింగ్ లిస్టే. సిలిండర్ కావాలంటే వెయిటింగ్ లిస్ట్, క్రొత్త కనెక్షన్ కావాలంటే వెయింటింగ్ లిస్ట్, కిరోసిన్ కావాలంటే వెయిటింగ్ లిస్ట్, రేషన్‌షాప్స్‌వద్ద క్యూలు. ఎందుకు ఇట్లా జరుగుతోంది? అవినాభావ సంబంధం ఏమిటి? ఈ బ్లాక్‌మార్కెట్, క్యూలతో కాంగ్రెస్‌పార్టీకి ఉన్న అవినాభావ సంబంధం ఏమిటో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈనాడు సిమెంట్ ధరలు ఏవిధంగా ఉన్నాయో ఒక్కసారి గమనించాలి. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.100 ఉన్న సిమెంట్ బస్తా ఈనాడు రూ.220, రూ.210 పలుకుతోంది. దీనినిబట్టే ఈ ప్రభుత్వం ఏవిధంగా పనిచేస్తుందో అర్ధమౌతుంది. రాజశేఖర రెడ్డిగారు పాదయాత్ర చేసినందుకు అభినందిస్తున్నాను. హెలికాప్టర్ యాత్ర వద్దని మరొక్కసారి పాదయాత్ర చేయాలని కోరుతున్నాను. వారి ఆఫీసుకు, సెక్రటేరియట్‌కు కూతవేటు దూరంలో ఉన్నటువంటి నా కాన్‌స్టిట్యుయెన్సీకి రావలసినదిగా రాజశేఖరరెడ్డిగారిని కోరుతున్నాను. స్వాతంత్ర్యం సంపాదించిన 59 సంవత్సరాల మనం పురోగమనంలో ఉన్నామో తిరోగమనంలో ఉన్నామో ఒక్కసారి ఆలోచించాలి. నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఉన్న ఒక్క స్లమ్‌కు రాజశేఖరరెడ్డిగారు రావాలని కోరుతున్నాను. వారు ఏ స్లమ్‌నైనా ఎంచుకుని ఆ స్లమ్‌కు రావాలని కోరుతున్నాను. మ.2.30

అధ్యక్షా, అన్ని స్లమ్స్‌లో ఈ రోజు కట్టెలపొయ్యి వాడుకుంటున్నారు. కాని కట్టెలు కూడా దొరకడం లేదు. కట్టెల ధరలు కూడా పెరిగిపోయాయి. ఈ రోజు కిరోసిన్ ఇవ్వడం లేదు. వంట గ్యాస్ కావాలంటే 21 రోజుల తరువాత బుక్ చేసుకుంటే మళ్లీ 15 రోజుల తరువాత ఇస్తారు. కిరోసిన్ కూడా ఇవ్వకపోతే అన్ని రోజుల పాటు వంట ఎలా చేసుకుంటారు? సిలిండర్ బుక్‌చేసుకున్న తరువాత ముప్పై రోజులు దాటినా సిలెండర్ ఇవ్వకపోతే ఎట్లా? ఇది తిరోగమనమా, పురోగమనమా? ఇది అభివృద్ధి చెందిన దేశమా? టెక్నాలజీ పెరిగిన దేశమా? ఈ దేశంలో, ప్రభుత్వంలో హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వంలో ప్రజలకు కట్టెల పొయ్యి పెట్టుకునే పరిస్థితి దాపురించిందంటే ఇది ఎవరి పొరపాటో ఆలోచించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు హైదరాబాదులో వాటర్‌ఛార్జీలు ఎలక్ట్రిసిటీ ఛార్జీలు ప్రాపర్టీ టాక్స్‌లు ప్రాపర్టీ వాల్యుయేషన్ పెంచారు. పెట్రోలు, డీజిల్ ఏడు సార్లు పెంచారు. వంట గ్యాస్‌ధరలు పెంచారు. సిమెంట్ , స్టీలు, ఇటుక, ఇసుక అన్నీ పెరిగాయి. ఆర్.టి.సి ఛార్జీలు పెరిగాయి, స్కూల్‌ఫీజులు పెరిగాయి, పుస్తకాల ధరలు, కూరగాయల ధరలు పెరిగాయి. సారాయి లేదనుకోండి ఇప్పుడు ఐ.ఎం.ఎఫ్.ఎల్ ధర కూడా పెరిగింది. విజయ డెయిరీ పాల ధరలు కూడా పెంచారు. హైదరాబాద్ నగరంలో సామాన్య వ్యక్తి జీవన వ్యయం గురించి ఈ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈరోజు పేద, మధ్యతరగతి బలహీన వర్గాలు, ఉద్యోగస్తులు మొదలైన వారి జీవన వ్యయం ఎన్నో రెట్లు పెరిగింది. ఇక స్వంత ఇంటి గురించి కలలో కూడా ఊహించలేని పరిస్థితి ఉంది. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లక్షలరూపాయలు విలువ ఉన్న భూమి కోట్ల రూపాయలకు పెరిగింది. చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి కూడా తన జీతంతో స్వంత ఇల్లు కొనలేని పరిస్థితి ఉంది. మీ ప్రభుత్వంలో కృత్రిమంగా ల్యాండ్ గ్రాబర్స్‌తో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో బ్రోకరిజం చేయిస్తూ ఈ రకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఉద్యమిస్తున్న ప్రభుత్వం ఏ విధంగా పేద ప్రజలకు న్యాయం చేకూరుస్తారు? రాజీవ్ గృహకల్ప క్రింద మీరు ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు. దానికోసం లక్ష మంది ప్రజలు అప్లికేషన్‌తో సహా డి.డిలు కూడా చెల్లించారు. ఈరోజున భూముల ధరలు పెరగడం వల్ల వారికి ఇస్తే ఏమి వస్తుందన్న ఉద్దేశ్యంతో ఆ డి.డిలను వాపసు చేస్తున్నారు. హైద్రాబాద్ చుట్టుప్రక్కల అసైన్డ్ ల్యాండ్స్ ప్లస్ పట్టాలిచ్చిన భూములు వ్యాపారస్తులకు ఇస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం? మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూములు అమ్ముతున్నారు, పెద్ద వ్యాపారస్తులకు భూములు అమ్ముతున్నారు. మాల్స్‌కి భూములిస్తున్నారు, ఎస్.ఇ.జెడ్‌లకు భూములిస్తున్నారు. కాని, ఇళ్ల పట్టాలకు భూములు ఇవ్వడం లేదు. హైద్రాబాద్ సిటీ మరియు రంగారెడ్డి జిల్లాలలో పట్టాలు ఇవ్వరట. అందుకు సంబంధించిన జి.ఒ నా దగ్గర ఉంది. ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా ఎందుకు బ్యాన్ చేశారని

అడుగుతున్నాను. రాజీవ్ గృహ కల్ క్రింద ఇళ్లకు ప్రభుత్వం ఒక్క నయా పైసాకూడా సబ్సిడీ ఇవ్వడం లేదు. టోటల్‌గా లబ్ధిదారుల ఖర్చుతోనే ప్లాన్ చేశారు. హైద్రాబాద్‌నగర ప్రజల కోసం మీరు కనీసం ఇళ్ల పట్టాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఈరోజు రాష్ట్రంలో 17 లక్షల ఇళ్లు కడతామన్నారు. అందులో హైద్రాబాద్‌సిటీ ప్రజల కోసం ఎన్ని ఇళ్లు కట్టిస్తున్నారు? నా నియోజకవర్గంలో అయితే సింగిల్ ఇల్లు కూడా లేదు. మొత్తం రాష్ట్ర జనాభాలో 15 శాతం ఉన్న హైద్రాబాద్ సిటీప్రజలకు ఎన్ని ఇళ్లు ఇవ్వాలో మీరే ఆలోచించుకోండి. ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయ్యింది. ఈరోజు ఇళ్ల విషయంలో మూడు లక్షల ఇళ్లు హైద్రాబాద్‌నగరంలో ఇవ్వవలసి ఉంది. అదే విధంగా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఆరు లక్షల ఇళ్ల పట్టాలు ఇస్తే అందులో హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు ఎన్ని ఇస్తున్నారు? మీరు పేద వారికి పట్టాలు ఇవ్వరు. ఎస్.ఇ.జెడ్ల కోసం పెద్దల కోసం మీరు భూములను దారాధత్తం చెయ్యడం ఎంతవరకూ న్యాయం? కాబట్టి ఇది ప్రజల వ్యతిరేకతను ప్రతిబింబించే విధంగా ఉందని చెప్పడానికి కొన్ని ఉదాహరణలు చెబుతాను. మీరు పట్టాలు ఇవ్వరు, ఇళ్లు ఇవ్వరు, గ్యాస్ ఇవ్వరు, కిరోసిన్ ఇవ్వరు, పేద ప్రజలకు ఏవిధంగా న్యాయం చేస్తారు? ఈ మధ్యన పింక్ కార్డ్స్ ఇచ్చారు. ప్రపంచంలో ఇంతకంటే వింత మరొకటి లేదు. అది ఈ ప్రభుత్వంలో జరిగింది. పింక్ కార్డ్స్ ఎందుకు, నాలుగు గీచుకోడానికి కూడా పనికిరాదు.

ఛైర్మన్: కిషన్‌రెడ్డి గారు ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సార్, నేను డీవియేట్ కావడం లేదు, అబద్ధాలు మాట్లాడడం లేదు. వార్త పేపర్‌లో కూడా వచ్చింది. అభివృద్ధి కాదు రియల్ దందా, భూముల ధరలు పెరిగితే మన రాష్ట్రం అభివృద్ధి చెందింది. విశాఖపట్నంలో, విజయవాడలో ధరలు పెరిగాయి. మహబూబ్‌నగర్‌లో కూడా ధరలు పెరిగాయి. ఇది అభివృద్ధి కాదు. రియల్ దందా. ఈ ధరల పెరుగుదల విషయంలో, భూముల పెరుగుదల విషయంలో దళిత బి.సి విద్యార్థుల స్కాలర్‌షిప్స్ విషయంలో కాని పేదప్రజలకు అనుకూలంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందా చెప్పవలసిందిగా కోరుతున్నాను. పౌరసరఫరాల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిపోయింది. పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు, పేదవారి గురించి ఆలోచించే పరిస్థితి లేదు.

ఛైర్మన్: దయచేసి కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను మాట్లాడే మాటల్లో ఒక తప్పు ఉన్నా నేను కూర్చుంటాను. ఇది పేద ప్రజల ప్రభుత్వమా? పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేసే ప్రభుత్వమా చెప్పాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టి పెద్దలకు పెట్టే ప్రభుత్వం. మాటలు పేదల గురించి, చేతలు మాత్రం పెద్దల గురించి ఆలోచన చేస్తుంది ఈ ప్రభుత్వం.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: సార్, టైం డిసైడ్ చేసింది సభ్యుల సంఖ్యను బట్టి. వారి పార్టీలో ఉంది ఇద్దరు సభ్యులు. వారి పార్టీకి కేటాయించిన సమయం పదిహేను నిమిషాలు. అందులో ఒక సభ్యుడు లేడు. కాబట్టి ఆయనకు ఏడున్నర నిమిషాలు మాత్రమే వస్తుంది. ఇప్పటికే మీరు అరగంట పైన టైం ఇచ్చారు. కాబట్టి వారిని త్వరగా ముగించమని కోరుతున్నాను. ఇంకా మిగతా సభ్యులు కూడా ఉన్నారు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: సార్, పది నిమిషాలలో పూర్తి చేస్తాను.

CHAIRMAN: Please conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, నాల్గవ పేజీలో రాసారు. రాష్ట్రంలో రెవెన్యూ లోటును చివరికి అదిగమించగలిగినంతవరకూ 2005 ఎఫ్.ఆర్.బి.ఎం చట్టం ఉండి అట్టి రెవెన్యూ లోటును తగ్గింపుకు నిర్ణయించిన తేదీ అయిన 30.3.2009కి ఈ రెవెన్యూ లోటును సున్న శాతానికి తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.

మ.2.40

పేదలను తొలగిస్తామని ఇంతకు ముందు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చెప్పారు. గరీబీ హఠావో అన్నారు గాని గరీబోంకా హఠావో చేస్తున్నారు మీరు. పేదలను తొలగించకండి, పేదరికాన్ని తొలగించాలి. ఈరోజు రెవెన్యూ లోటు తగ్గిందని అంటున్నారు. ఈరోజు మీరు సబ్సిడీ తగ్గిస్తున్నారు, కిరోసిన్ కోటా తగ్గిస్తున్నారు, డాక్టర్ పోస్టులను, ఇతర ఉద్యోగాలను భర్తీ చేయడం లేదు, బిసి స్కాలర్‌షిప్స్ ఇవ్వడం లేదు, ఈ విధంగా చేస్తే రెవెన్యూ లోటు తప్పకుండా తగ్గుతుంది. ఈరోజు పొదుపు సంఘాలలోని మహిళలకు ఆర్థిక సహాయం చేయడం మానేశారు, రోడ్లు వేయడం లేదు, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం చేయడం లేదు. పేదలకు సబ్సిడీ ఆగిపోయింది, పేదల పొట్ట కొడుతున్నారు . ఈవిధంగా చేస్తే రెవెన్యూ లోటు జీరో పర్సెంటుకు తప్ప కుండా వస్తుంది.

తలసరి ఆదాయం పెరిగిందని చెప్పారు. ప్రక్కన వున్నటువంటి గుజరాతు, కేరళ, తమిళనాడు కర్నా టక , మహారాష్ట్ర లకు వెళ్లండి, ఈ తలసరి ఆదాయం పెరిగిందో లేదో తెలుసుకోవచ్చు . రూ. 500 ల వరకు తలసరి ఆదాయం పెరిగిందని చెబుతున్నారు, అది పాప్యులేషన్ కంట్రోలు మెజర్స్ తీసుకోవడం వల్ల పెరిగింది. పొన్నాల లక్ష్మయ్యగారు సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి శాఖకు సంబంధించి ఒక దిన పత్రికలో జనవరి ఒకటో తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఒక అడ్వర్టయిజ్‌మెంటు ఇచ్చారు, రూ. 50వేల కోట్లతో ప్రాజెక్టులు కడుతున్నామని అందులో చెప్పారు. మళ్లీ అదే దినపత్రికలో పదిహేను రోజుల తేడాతో సంక్రాంతికి మరొక అడ్వర్టయిజ్‌మెంటు ఇస్తూ, రూ. 60వేల కోట్లతో కడుతున్నామన్నారు. ఒకసారి రూ. 50 వేల కోట్లన్నారు, మరొకసారి రూ. 60 వేల కోట్లన్నారు. వేల కోట్లంటే ఈ ప్రభుత్వానికి లెక్కే లేదు. పదిహేను రోజుల్లోనే రూ. 10 వేల కోట్లు పెరిగింది. దీన్ని బట్టి ఈ ప్రభుత్వం ఏవిధంగా పని చేస్తోందో గమనించమని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైపోయింది, ఇది పేదల వ్యతిరేక ప్రభుత్వం ..............

(ఈ దశలో మైక్ కట్ అయింది. )

ఛైర్మన్ : కిషన్‌రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి, మీకు ఇచ్చిన సమయం అయిపోయింది . శశిధర్‌రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : అధ్యక్షా, ఈ రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగం ఈనాడు ముఖ్యమంత్రి రాజ శేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం యొక్క పనితీరుకు అద్దం పట్టే విధంగా వుంది. ముఖ్యంగా ఈ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం . అన్ని వర్గాల ప్రజలు, అన్ని వర్ణాల ప్రజల అభ్యున్నతిని ఆకాంక్షించే ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం

. గవర్నర్ గారి ప్రసంగం పూర్తిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పని తీరుకు అద్దం పట్టే విధంగా వుందని కొత్తగా చెప్పనవసరం లేదు. ఈ రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంతో పయనిస్తోందని చెప్పడానికి నేను, నాతో బాటు ఈ 12వ శాసన సభలో వున్న 294 మంది సభ్యులందరూ కూడా గర్వపడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మొత్తం భారతదేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తోంది. The entire India is looking at Andhra Pradesh. అన్ని రంగాలలో కూడా రాష్ట్రంలో ర్యాపిడ్ డెవలప్‌మెంటు చోటుచేసుకుందని మరొకసారి మీదృష్టికి తీసుకొస్తున్నాను. 1983 నుంచి 2004 వరకు, మధ్యలో ఒక ఐదు సంవత్సరాలు తప్ప, ఈ రాష్ట్రాన్ని ఏలిన తెలుగుదేశం పార్టీ అశ్రద్ధ వల్ల, నిర్లక్ష్యం వల్ల .............

(తనకు మైకు ఇవ్వమని శ్రీ జి. కిషన్ రెడ్డిగారు ఛైర్మన్‌ను కోరుతున్నారు. )

ఛైర్మన్ ః కిషన్‌రెడ్డిగారూ, మీకు కేటాయించిన సమయం పదిహేను నిముషాలే. You have already taken more than thirty minutes. It is not correct. Sashidher Reddy has already begun his speech.

శ్రీ పి. శశిధర్ రెడ్డి ః ఈవిధంగా గత పాలకులు నిర్లక్ష్యం చేసినందు వల్ల కరవుకాటకాలు ఏర్పడి, పంటల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయిందనే విషయాన్ని మరొకసారి రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. అందుకే డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు అపోజిషన్‌లో వుండగా దాదాపు 1700 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, ఆ పాద యాత్ర ద్వారా బీడుబారిన భూములను, కంట తడి కూడా కరవైన రైతులను చూసి చలించి పోయి, ఈ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టవంతం చేయడానికి, వెన్నెముకైన రైతును నిలబెట్టే లక్ష్యంతో, అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ నీటిపారుదల రంగాలను బలోపేతం చేయడానికి...........

(తనకు కొంతసేపు మైకు ఇవ్వాలని శ్రీ జి. కిషన్‌రెడ్డి ఇంకా ఛైర్మన్‌ను కోరుతున్నారు. )

CHAIRMAN : I am not giving you an opportunity. You can only express your views. Please, conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అలాగే సార్, ఒక విషయం చెప్పి, మీకు ధన్యవాదాలు తెలిపి సెలవు తీసుకుంటాను. మీరే మార్గదర్శి, ఈ దేశమంతా మిమ్ములను ఫాలో కావాలి, మీరే ఈ దేశానికి మార్గదర్శి అని సోనియాగాంధీ గారు రాజశేఖర్ రెడ్డిగారిని ఉద్దేశించి అనడం జరిగింది. దేనికి మార్గదర్శి ? అంత మార్గదర్శి అయితే ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి చేయండి, ఎందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలను చంపుతున్నారు? కడప జిల్లాకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కూడా రాజశేఖర్‌రెడ్డిగారు ఆదర్శమూర్తి అని చెప్పారు. దేంట్లో ఆదర్శం? అవినీతిలో ఆదర్శమా, భూములు అమ్మడంలో ఆదర్శమా?, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు అన్యాయం చేయడంలో ఆదర్శమా? అటవీ భూములను, దేవాలయ భూములను అక్రమంగా అనుభవించడంలో ఆదర్శమా? దేనికి ఆదర్శమో రాజశేఖర్ రెడ్డిగారే చెప్పాలి. కిరోసిన్ తగ్గించి పేదల పొట్ట కొట్టడంలో ఆయన ఆదర్శమా? అధ్యక్షా, ఒక విషయంలో మాత్రం ఆదర్శం, అవినీతిలో, కేంద్రానికి కప్పం కట్టడంలో ఆయన ఆదర్శం . ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఈరోజు రాజశేఖర్‌రెడ్డిగారి పాలన నుంచి విముక్తి చేయవలసిందిగా కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI KOMIREDDY RAMULU: Mr. Chairman, Sir, an issue was raised in the morning. Yesterday I have registered my protest against the Walk-out of the Major Opposition Party. Reacting to my protest, they have made a remark against me that we were expelled from our Party. In this connection, I would like to inform that as a matter of fact we were not expelled from our Party. We are very much in the Party. However, we have requested our Party's President Sri Subramanya Swamy to support the

Congress Party Government under the leadership of Dr. Y.S. Rajasekhara Reddy in the State of Andhra Pradesh.

శ్రీ యన్ . కిరణ్ కుమార్ రెడ్డి : కిషన్‌రెడ్డి గారూ, ప్రజలు కాంగ్రెస్ పార్టీని వదలి వెళ్లరు. అధ్యక్షా, వాళ్లు 12 నుంచి ఇద్దరు సభ్యులకు వచ్చారు . వచ్చే ఎన్నికలలో మీరిద్దరు వున్నా బెటరే కిషన్‌రెడ్డిగారూ!
మ.2.50

శ్రీ పి. శశిధర్ రెడ్డి: గవర్నర్‌గారి ప్రసంగంలో అన్ని విషయాలు ప్రస్తావించడం జరిగింది. ఈ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయానికి మరియు నీటిపారుదల రంగానికి పూర్తి ప్రాధాన్యత ఇస్తూ , ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాజశేఖర్ రెడ్డిగారికి రాష్ట్ర ప్రజలు జేజేలు పలుకుతున్నారు. మిత్రపక్ష సోదరుల చెవులు వినిపించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ఉచిత విద్యుత్ సరఫరా కోసం తొలిసంతకం చేసి చరిత్ర పుటలలో నూతన అధ్యాయాన్ని సృష్టించింది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కాదా? ప్రభుత్వం రైతులకు ఏడు గంటలు కరెంటు ఇస్తుంది. దానిని ఇంకో రెండు గంటలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పూర్వకాలంలో యజ్ఞాలు చేసేటప్పుడు రాక్షసులు అవరోధం కలిగించే విషయం మీకు గుర్తు చేస్తున్నాను. ఈ ప్రజారంజక రైతు ప్రభుత్వం , జలయజ్ఞ భూయజ్ఞ ప్రభుత్వం చలించకుండా, వెనుకంజ వేయకుండా యజ్ఞానికి పూర్తిగా నడుం బిగించవలసిందిగా , రైతు సంక్షేమానికి పాటుపడాలని కోరుకుంటున్నాను. దానికి ప్రతిపక్ష సోదరులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అధికారపక్షం, రైతు పక్షం, ప్రజాపక్షం, జనం మెచ్చిన పక్షం ప్రజలు పూర్తిగా సుఖ సంతోషాలతో చిరునవ్వులు చిందిస్తూ ఉండాలంటే గ్రామసీమలు పచ్చని పైరులతో కళకళలాడుతూ ఉండాలంటే గల గలా నీరు ప్రవహించవలసిందే. పంట యొక్క చివరి భూముల వరకు నీరు అందించాలంటే ప్రాజెక్టులు అవసరం . లక్షలాది ఎకరాలకు నీరు అందించాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యం . అందుకే రు.60వేల కోట్లు వ్యయం చేసి 41 ప్రాజెక్టులు నిర్మించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. దివి నుండి భువికి గంగను తెచ్చిన భగీరథుని కంటే – ఆ గంగదూకుడుకు తన జటాజూటంతో అడ్డుకట్టవేసిన పరమ శివుడు గొప్పవాడు – అతడే ఈ రాజశేఖరుడు. అతను కాలు మోపిన వెనువెంటనే కుంటలు, చెరువులు నిండిన విషయం మరొక్కసారి గుర్తించాలి. ప్రకృతి ప్రసాదించిన ఈ సంపద సాగరంలో కలిసిపోకుండా ఎక్కడికక్కడే నియంత్రించి ఆనకట్టలు కట్టి ప్రతి నీటి బొట్టును రక్షించి చివరి భూముల వరకు నీటిని అందించాలనే ఈ ప్రభుత్వ ఆరాటం, ఈ రాజశేఖరుని పోరాటం . వారి పేరు పూర్తిగా చరిత్రలో సుస్థిర స్థాయిగా నిలచిపోతుందని మిగతా వారి ఆక్రోశం . వారి ఆక్రోశాన్ని అణచిపెట్టుకోవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో నీటిపారుదల రంగంలో జలయజ్ఞాన్ని ఆవిష్కరించి నూతన శకానికి నాంది పలికింది. రాష్ట్రంలో మరో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టింది. 40కి పైగా ఉన్న జల వనరుల ద్వారా 2748 టిఎమ్‌సిల నీటిలో 1700 టిఎమ్‌సి నీరు వాడుతూ 1045 టిఎమ్‌సి నీరు వృధాగా సముద్ర గర్భంలో కలిసి పోతుంది. వరదల వల్ల , వర్షాల వల్ల మరో నాలుగువేల టిఎమ్‌సిల నీరు సముద్రం పాలవుతుంది. ఈ సత్యాన్ని గ్రహించిన మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ . ఆయన నీటిపారుదల రంగాన్ని ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారని మీకు మరొకసారి గుర్తు చేస్తున్నాను. దానికి స్ఫూర్తిగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చేపట్టిన కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరుతున్నాను. మీరు అయిన దానికి కాని దానికి రచ్చకు ఎక్కవద్దని కోరుతున్నాను. దేశ చరిత్రలో ఒక మహత్తర ఘట్టం, నభూతో నభవిష్యత్ అనే రీతిలో జరుగుతున్న ఈ మహా జలయజ్ఞం రైతులకు ఒక అద్భుత వరం .

తెలంగాణా విషయానికి వస్తే ప్రభుత్వం ఆ ప్రాంతానికి పెద్దపీట వేసింది. తెలంగాణాలోని అన్ని ప్రాజెక్టులు ఒక ఎత్తు, ప్రాణహిత, చేవెళ్ల మాత్రం వజ్ర కిరీటము. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే దాదాపు 16 లక్షల హెక్టార్ల భూమిని నాలుగైదు జిల్లాలకు అదనంగా సాగులోకి తేగలము. ఆ విధంగా చేయాలంటే లక్షల కోట్ల రూపాయలు అవసరం . సాగులోకి తెచ్చే ఆయకట్టు అధిక భాగం 32 లక్షల ఎకరాల భూమి తెలంగాణాలోనే ఉంది. మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రిగారు రు.200 కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు పెట్టారు. సింగూరుకు రు.100కోట్లు మహబూబ్‌నగర్‌కు రు.10 కోట్లు వెచ్చించిన విషయం మీకు గుర్తు చేస్తున్నాను.

ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి ల్యాండ్ అంటే ఒక స్టేటస్‌కు సింబల్. ప్రతి ఒక పేద వానికి ఈ స్టేటస్ కల్పించవలసిందే. అది ప్రభుత్వం యొక్క బాధ్యత . 1969 నుండి 2004 వరకు ఒకే ప్రభుత్వంలో మూడుసార్లు భూ పంపిణీ చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డిగారికే దక్కింది. ఇప్పటి వరకు 4.37 లక్షల ఎకరాల భూమిని కేవలం రెండు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కింది. బంజరు భూములలో బంగారం పండించాలని ఈ ప్రభుత్వ లక్ష్యం . అందుకే ఇందిరమ్మ కార్యక్రమం తీసుకువచ్చి భూములను సాగులోకి తేవాలని ఈ ప్రభుత్వ లక్ష్యం . ఇందిరమ్మ పథకం భారతదేశంలోనే ఎక్కడా లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు గాలికి వదలివేయబడిన గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆ గ్రామాలలో పెన్షన్లు, ఇళ్లు, విద్యుత్, ఇతరత్రా అనేక సౌకర్యాలు కల్పించేదే ఈ కార్యక్రమం . పెన్షన్లు విషయంలో రు.50 నుండి రు.75లు పెంచడం జరిగింది. పెన్షన్లు ఎల్లమ్మకు రావాలంటే, ఆమె ముందున్న మల్లమ్మ చనిపోతే కాని ఎల్లమ్మకు వచ్చేది కాదు. ఈ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం గ్రామాలలో పార్టీలకు అతీతంగా పేదలకు, నిరుపేదలకు అవిటి వారికి, మూగ వారికి, చెవిటి వారికి, గుడ్డి వారికి, గూని వారిని ఈ పెన్షన్ ఇచ్చింది. గతంలో ఇళ్లు ఇచ్చే కార్యక్రమం అంటే పాత గోడలకు పూత రేకులు వేసి బిల్లులు అయ్యేవి. ఈ పార్టీ వచ్చిన తరువాత నిరుపేదలందరికీ ఇళ్లు ఉండాలని 200 నుండి 300 ఇళ్లు ఇచ్చిన ఘనత, పూరి గుడిసెల స్థానంలో పక్కా ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. ఎన్‌ఆర్‌ఇజిలో వలసల నివారణకు ప్రపంచంలో ఎక్కడా యాక్ట్ లేదు. దీని విషయంలో మిత్రపక్షాలు, వామ పక్షాలు పూర్తిగా సమర్థించడం చాలా హర్షణీయం . అనేక సంవత్సరాలుగా చెరువులు, కుంటలు భారతదేశంలో అత్యధికంగా ఉన్న ప్రాంతం ఆంధ్రప్రదేశ్. దాదాపు పదివేల చెరువులు, కుంటలు ఉన్నాయి. ఇందిరమ్మ చెరువులు అనే పేరిట అనేక సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని వాటికి రు.900 కోట్లు వెచ్చించడం అనేది అభివృద్ధి కాదా?

మ. 3.00

అదే విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు పావలా వడ్డీకి రుణాలు యిస్తున్నారు. మన రాష్ట్రానికి ఐఐటి రావడం అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైన విషయం . భారతదేశంలో మొట్టమొదటి ఐఐటిని 1951లో స్థాపించారు. 1958, 59 ప్రాంతంలో అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మన రాష్ట్రానికి ఐఐటి యివ్వాలని ప్రతిపాదించారు. కానీ స్థలవివాదం కారణంగా అది మరుగున పడింది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కష్టపడి కేంద్రాన్ని ఒప్పించి శ్రీమతి సోనియా గాంధీ నాయకత్వంలో ని యుపిఎ ప్రభుత్వంలో, ప్రధాని మన్మోహన్ సింగ్ గారిని ఒప్పించి , ఇందిరా గాంధీ ప్రధానిగా ఎన్నికైన మెదక్ జిల్లాలో స్థలం యివ్వడానికి ప్రతిపాదించడం అనేది కేవలం మెదక్ జిల్లాకే కాదు యావత్ రాష్ట్రానికే గర్వ కారణం . దీన్ని స్వాగతించవలసిందిగా సభ్యులందరినీ కోరుతున్నాను.

చైర్మన్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: ఎడ్యుకేషన్‌కి సంబంధించి రాజమండ్రి, నిజామాబాద్, కడప జిల్లాలతోబాటు తిరుపతి, నల్గొండ, మెదక్ జిల్లాలలో కొత్త యూనివర్సిటీస్ స్థాపిస్తున్నందుకు నేను హర్షం ప్రకటిస్తున్నాను.

ముఖ్యమంత్రి సహాయనిధి గురించి చెప్పవలసిన అవసరం వుంది దాదాపు రు. 125 కోట్లతో యిప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 44 వేలమందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందించడం జరిగింది. ఇది హర్షదాయకం అయిన విషయం .

భూయజ్ఞానికి సంబంధించి 1300 ఎకరాల భూమిని నిరుపేదలకు పంచి, దేశ వ్యాప్తంగా వున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలచిన వ్యక్తి మన ముఖ్య మంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి. వారి దయాగుణాన్ని అందరూ హర్షించాలి. బిసిలకు యిచ్చే స్కాలర్‌షిప్స్ యింకా పెంచవలసిందిగా సూచిస్తున్నాను. మార్కెట్ కమిటీలలో, కోఆపరేటివ్ సెక్టార్‌లో , మునిసిపాలిటీస్‌లో నామినేటెడ్ పోస్టులు యిచ్చిన విధంగా మైనారిటీస్ విషయంలో నామినేటెడ్ పోస్టులు యివ్వవలసిందిగా కోరుతున్నాను. వారి యిన్‌కం పెంచవలసిందిగా కూడా కోరుతున్నాను. యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీస్‌కు సంబంధించి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కల్పించడంలో యింకా కొంచెం ప్రభుత్వం చొరవ చూపించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో మూడవ స్థానం ఆక్రమించి, దేశంలో 9వ స్థానం ఆక్రమించిన మెదక్ జిల్లాకు ఏడుపాయల వనదుర్గ చాలా ముఖ్యమైన దేవత. విజయవాడలో కనకదుర్గా భవాని వెలసినట్లుగా తెలంగాణాలో ఏడుపాయల వనదుర్గ వెలిసింది. ఆ దేవాలయంలో వసతుల కల్పనకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. 610 జీవో అమలు విషయంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో వున్న విషయం గుర్తు చేస్తున్నాను.

.తెలంగాణాలో ఎక్కువగా గొలుసుకట్టు చెరువులు వున్నాయి. అందువల్ల మైనర్ యిరిగేషన్ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించవలసిందిగా కోరుతూ, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ , ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీమతి డి. కె. అరుణ (గద్వాల): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందుబ యిచ్చిన వాగ్దానాలకు, మేనిఫెస్టోకు అనుగుణంగా, ప్రభుత్వ విధానాలకు అద్దం పట్టే విధంగా వుంది.

అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణా జిల్లాలన్నింటిలోనే వెనుకబడిన జిల్లా . అటువంటి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ముఖ్యమంత్రిని మెచ్చుకోకుండా ఎలా వుండగలం? మా పనులు చేయించుకొని, చేయించుకోలేదు అనడం మాకు సాధ్యం కాదు. వారు చేసినవి చెప్పవలసిన అవసరం వుంది అధ్యక్షా. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న విషయాలు చెబుతున్నాను. నేను రాష్ట్రం మొత్తం విషయాలు చెప్పడం లేదు. ఎక్కడెక్కడ ఏమి అభివృద్ధి జరిగిందనేది చాలామంది చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యత యిచ్చి జలయజ్ఞం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అధ్యక్షా. 30 భారీ ప్రాజెక్టులను, 18 మధ్యతరహా ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. అందులో మొదటి రెండున్నర సంవత్సరాల కాలంలో 12 లక్షల ఎకరాల భూమికి నీరు అందించడం అత్యంత హర్షదాయకం . ఎన్నికల వాగ్దానం మేరకు

కరవు జిల్లా అయినటువంటి మహబూబ్‌నగర్ జిల్లాకు అత్యంత ప్రాధాన్యత యిచ్చి దాదాపు రు. 71 కోట్లతో నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, భీమా ప్రాజెక్టులకు ఒకేసారి అనుమతి యిచ్చి , ఒకేసారి శంఖుస్థాపన చేసింది. ఈనాడు 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వచ్చే విధంగా చురుకుగా పనులు జరుగుతున్నాయి. ఈ నాలుగు ప్రాజెక్టుల పనులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయి. 2008 ఖరీఫ్ నాటికి నాలుగు లక్షల ఎకరాలకు నీరు అందించే విధంగా పనులు జరుగుతున్నాయి. కల్వకుర్తి ప్రాజెక్టుకు ఒ60 టియంసి నీటిని కేటాయించవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. గతంలో 25 టియంసి నీటిని కేటాయించడం జరిగింది. మహబూబ్‌నగర్ ఎంఎల్ఏలు అందరం 60 టియంసిల నీరుయివ్వాలని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి గారికి రిప్రెజెంట్ చేశాము. అంతే కాకుండా నాలుగు లిఫ్ట్‌లకు సర్వే పూర్తి చేయించవలసిందిగా కోరుతున్నాను. గత ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకున్నారు అధ్యక్షా. తాము వున్నట్లో పోయినట్లో ప్రజలకు అర్థం కాలేదు. వారు అధికారంలో వున్నప్పుడు ఆర్‌డియస్ పెద్ద సమస్య అధ్యక్షా. ఆర్‌డియస్ కాల్వకు స్లూయిసెస్ మూయించే సమస్య . గత 50 సంవత్సరాలుగా ఆ వివాదం కొనసాగుతోంది. కాని గత ప్రభుత్వ హయాంలో రాళ్ల దెబ్బలు తినిపించారు కానీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. ఈ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్‌డియస్ సమస్యను పరిష్కరించి గత 50 సంవత్సరాలుగా వున్న వివాదానికి తెర దించడం జరిగింది. చెరువుల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తూ వుంది. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ చెరువుల పేరిట డెవలప్‌మెంట్ కార్యక్రమం తీసుకోవడం జరుగుతోంది. ఈ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాలలో వున్న చిన్న నీటి వనరులు మెరుగుపడడమే కాకుండా భూగర్భ జలాలు కూడా అభివృద్ధి చెంది సాగునీటి సమస్యతోబాటు త్రాగునీటి సమస్య కూడా పరిష్కారం అవుతుంది. పశు సంపద, పాడి పరిశ్రమ అభివృద్ధి చెందే అవకాశం కూడా వుంది. సాగునీటికి ప్రధాన్యత యిచ్చిన విధంగా విద్యుత్తుకు కూడా అధిక ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షన్నర మందికి విద్యుత్ కనెక్షన్స్, 7 గంటలపాటు రోజుకు ఉచిత విద్యుత్ అందడమే కాకుండా , వీరు అధికారంలోకి రాగానే రు. 100 కోట్లు పైచిలుకువున్న విద్యుత్ బకాయిలను మాఫీ చేయడం జరిగింది. గత ప్రభుత్వం రైతుల పైన మోపిన రుణ భారం నుండి ఈ ప్రభుత్వం విముక్తులను చేయడమే కాకుండా , మాజిల్లాలోని రైతులకు ఎన్నో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను యివ్వడం జరిగింది.

మ. 3.10

గత ప్రభుత్వంలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వక రైతులు ఇబ్బందులకు గురయ్యారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత వివిధ ప్రాంతాల నుండి ట్రాన్స్‌ఫార్మర్స్ తెప్పించి రైతులకు ఇచ్చి, పెద్ద ఎత్తున వారికి చేయూతనిచ్చిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఇచ్చారు. ఇంకా ఈ జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ పంపు సెట్ల మీద ఆధారపడే జిల్లా కాబట్టి ఇంకా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వాలి. ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యను పరిష్కరించాలని, లో ఓల్టేజ్ సమస్య ఎక్కడా లేకుండా చూడాలని కోరుతున్నాను. విద్యుత్ బకాయిలు కట్టలేదని గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కరెంటును కట్ చేసింది. మూత పడిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, బకాయిలను మాఫీ చేసి ,16 గంటలు ఉచితంగా కరెంట్ ఇవ్వడానికి పూనుకుంది. సెపరేట్‌గా డెడికేటెడ్ లైన్స్ వేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కరెంట్ ఇస్తుంది. ఎస్.సి, ఎస్.టి లకు గృహ విద్యుత్ బకాయిలకు, 168 కోట్ల రూపాయలు రాష్ట్ర వ్యాప్తంగా మాఫీ చేసినటువంటి పేదల ప్రభుత్వం ఇది. ఒక్క మెగావాట్ కొత్తగా ఉత్పత్తి చెయ్యలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి . మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల నియోజకవర్గంలో జూరాల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌కు పనులు ప్రారంభించి

మూడు సంవత్సరాల లోపు అంటే ఈ మార్చికి పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఆ పనులు పూర్తి కావచ్చాయి. ఏప్రిల్‌లో దీనిని ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. లోయర్ జూరాలలో గుండాల దగ్గర ఇంకొక హైడల్ ప్రాజెక్ట్‌కు అవకాశం ఉందని గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాము. చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు అయ్యింది. ఎన్ని సార్లు చెప్పినా ఆ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 240 మెగావాట్స్‌తో లోయర్ జూరాల ప్రాజెక్టుకు శాంక్షన్ ఇచ్చింది. ఎనిమిది వందల కోట్ల రూపాయలతో ఆ ప్రాజెక్ట్ చేపట్టబోతున్నారని మనవి చేస్తున్నాను. ఈ రెండు జల విద్యుత్ ప్రాజెక్టులు మా ప్రాంతంలో చేపట్టడం చాలా సంతోషకరమైన విషయం. మా ప్రాంతంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు అవకాశం ఉంది. ల్యాండ్, వాటర్, రైల్వే లైన్ అన్ని సదుపాయాలు ఉన్నాయి. థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి గారు వెంటనే అనుమతినిచ్చి చేపట్టవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

అధ్యక్షా, మా జిల్లాలో చేపడుతున్నటువంటి నాలుగు ప్రాజెక్టులకు ఈ విద్యుత్ ఉపయోగపడుతుందని అదే విధంగా విధంగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు వాడుకునే అవకాశం ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలించి అనుమతినిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సాగునీటికిస్తున్న ప్రాముఖ్యతను త్రాగునీటికి కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది. ఫ్లోరైడ్ కంటెంట్‌తో చాలా ప్రాంతాలు మంచినీటి ఎద్దడికి గురవుతున్నాయి. మా జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో త్రాగునీటి ప్రాజెక్టులు చాలావరకూ తీసుకోవడం జరిగింది. ఉదాహరణకు నా నియోజకవర్గంలో 69 కోట్ల రూపాయలతో జూరాల ప్రాజెక్టు దగ్గర నుండి ప్రతి గ్రామానికి పైప్‌లైన్ ద్వారా నీళ్లు అందించే కార్యక్రమం జరుగుతోంది. ఈ త్రాగునీటి ప్రాజెక్టులను వచ్చే సంవత్సరం లోగా పూర్తి చేసే విధంగా ముఖ్యమంత్రి గారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇందిరమ్మ గ్రామాలు ఒక రకమైన కార్యక్రమం. ఈ ఇందిరమ్మ గ్రామాల ద్వారా ప్రతి పేద వాడికి ఇల్లు నిర్మించే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది. గత ప్రభుత్వంలో కేవలం వారి పార్టీకి చెందినటువంటి వారికి, వారి కార్యకర్తలకు మాత్రమే ఇళ్లు ఇచ్చారు. మా ప్రభుత్వంలో పెద్ద ఎత్తున లక్షల ఇళ్లు నిర్మించే కార్యక్రమం జరుగుతుంది. మా జిల్లాలో ఈ సంక్రాంతి తరువాత పెద్దఎత్తున ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. అదే విధంగా పెన్షన్స్. సాచురేషన్ లెవల్‌కి పెన్షన్స్ ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంకా కొన్ని గ్రామాలలో వలస వెళ్లిన వారికి, వితంతువులకి ఈ విధంగా చాలా మందికి పెన్షన్స్ రాలేదు. కాబట్టి మిగిలిపోయిన వారికి సర్వే నిర్వహించి పూర్తి స్థాయిలో పెన్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇందిరమ్మ గ్రామాలలో ఎలక్ట్రిఫికేషన్‌కి పూర్తి స్థాయిలో చెయ్యడం లేదు. హ్యామ్లెట్ విలేజెస్ అట్లాగే మిగిలిపోతున్నాయి. ప్రతి గ్రామాలలో వీధి దీపాలు పెట్టించి పూర్తి స్థాయిలో ఎలక్ట్రిఫికేషన్ జరిపించాలని కోరుతున్నాను. త్రాగునీటికి ఒ.హెచ్.ఎస్.ఆర్స్ నిర్మించి, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. అదే విధంగా ఎస్.సి, ఎస్.టి వంటి పేద వాళ్లు ఇళ్లు నిర్మించుకునే పరిస్థితిలో లేరు. వారికి ఇళ్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేసే అవకాశం ఏదైనా ఉంటే పరిశీలించాలని కోరుతున్నాను. ఇందిరమ్మ గ్రామాలలో డ్రెయిన్స్, సి.సి రోడ్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఆ దిశగా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వంలో ప్రతి గృహానికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వంలో పక్షపాత ధోరణి అవలంభించి కొంతమందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. పచ్చా చొక్కాల వారికి మాత్రమే ఇచ్చారని శ్రీ నాయని నర్సింహారెడ్డి గారు చెప్పమంటున్నారు. ఇప్పుడు ఎలాంటి బేధాలు లేకుండా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఉపాధి హామి పథకం ద్వారా పనిచేసిన వారికి అకౌంట్స్ ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరినీ ఆదుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేసింది. గత ప్రభుత్వంలో ఈ కార్యక్రమాన్ని నామమాత్రంగా చేశారు. ఉపాధి హామి పథకంలో లక్షలాది మంది కూలీలు ఉపాధి పొందుతున్నారు. ఈరోజు కూలీకి పిలిస్తే

పనికి వచ్చేవారు ఎవరూ లేరు. ఉపాధి హామికి వెళ్తున్నారు తప్ప మా పనికి రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి హామి పథకం చాలా సక్సెస్‌ఫుల్‌గా వెళ్తుంది. ఈ ఉపధి హామి పథకం వల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో వలసలు ఆగిపోయాయి. ఆరోగ్య శ్రీ పథకం వల్ల తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి రెండు లక్షల రూపాయల బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. ఇది ఆనందదాయకమని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఎడ్యుకేషన్ పరంగా సర్వశిక్ష అభియాన్‌లో అదనపు గదులను నిర్మించడం జరుగుతోంది. చాలా గ్రామాలలో తరగతి గదులు లేకపోవడం వల్ల చెట్ల క్రింద కూర్చొని చదువుకుంటున్న పరిస్థితి ఉంది. అదే విధంగా స్కూల్స్‌లో టీచర్స్‌ను నియమించవలసిన అవసరం ఉంది. స్ట్రెంగ్త్‌కు తగిన టీచర్స్ లేకపోవడం వల్ల గవర్నమెంట్ స్కూల్‌లో చదువుకునే విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వాలంటరీ టీచర్స్ తో క్లాసులు నడుస్తున్నాయి. కాబట్టి స్కూల్స్‌లో టీచర్స్‌ను నియమించాలని కోరుతున్నాను. హాస్పటల్స్‌లో తగినన్ని వసతులు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

మ.3-20

ఏరియా ఆసుపత్రులను ఆధునికీకరించవలసిన అవసరముంది. వంద పడకల హాస్పిటల్ అనే పేరే గానీ, వాస్తవంగా వంద పడకలు లేవు కాబట్టి వంద పడకల స్థాయికి పెంచాలని కోరుతున్నాను.

ఛైర్మన్ః అరుణగారూ, కంప్లీట్ చేయండి.

శ్రీమతి డి.కె.అరుణః అధ్యక్షా, మా జిల్లాలోని రైల్వే లైన్ల విషయం ప్రోగ్రెస్‌లో ఉంది. గద్వాల – రాయచూరు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మాచెర్ల – గద్వాల – రాయచూరు లైను పనులు కూడా తొందరలోనే చేపట్టే విధంగా మన ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇందిరమ్మ క్రాంతి పథకంలో మహిళలకు వేల కోట్ల రూపాయలు పావలా వడ్డీకే కేటాయించి, మహిళలు వారి కాళ్లమీద వారు సొంతంగా నిలబడి ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేయడం సాటి మహిళగా మహిళల తరపున నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను.

రాజీవ్ యువశక్తిలో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది కానీ బ్యాంకర్స్ మాత్రం కన్సెంట్ ఇవ్వడంలేదు. ఇరవై ఐదు వేల రూపాయలు గానీ, యాభై వేల రూపాయల లోను గానీ కావాలంటే సెక్యూరిటీ అడుగుతున్నాను. ప్రభుత్వం దీనిపైన బ్యాంకర్స్‌తో మీటింగ్ పెట్టి ఒక నియమంలాగా తీసుకొచ్చి ఇరవై ఐదు వేల రూపాయలకు గానీ, యాభై వేల రూపాయలకు గానీ రాజీవ్ యువశక్తి పథకం ద్వారా ఇచ్చే లోన్లకు సెక్యూరిటీ అడగకుండా లోన్ ఇచ్చే ఏర్పాట్లు చేయవలసిన అవసరముంది. ఈ ప్రభుత్వం వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య, వైద్య, సంక్షేమ రంగాలన్నింటికి నిధుల కేటాయింపులో సమతుల్యత పాటిస్తూ ఈనాడు దేశానికి ఆదర్శంగా ముందుకు వెళుతున్నందుకు ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకరించాల్సింది పోయి ప్రభుత్వాన్ని ప్రతి నిత్యం విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకొని అన్నింటిని అడ్డుకోవడానికి ప్రయత్నించడం విచారకరం . ఈరోజు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇదే మాదిరిగా కొనసాగితే తాము రాజకీయ మనుగడ కోల్పోతామనే ఆందోళన చెందుతూ ప్రతిపక్షాలవారు అభివృద్ధికి మోకాలొడ్డుతున్నారు. అధికార పక్షాన్ని ప్రతిపక్షాలు విమర్శించడం సహజమే. మరి ఈ విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి. సద్విమర్శగా

ఉండాలి. వ్యక్తిగతంగా ఉండకూడదు. ముఖ్యమంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మీకు మా మద్ధతు సంపూర్ణంగా ఉంటుంది. ఈ రాష్ట్ర ప్రజల మద్ధతు, ప్రత్యేకంగా మహిళల దీవెనలు మీకు ఉన్నాయని, ఈ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం మీకుందని, వచ్చే రెండు సంవత్సరాలలో రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా, ఆదర్శాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని చెప్పి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The house is adjourned to meet again at 8-30am tomorrow, the 15th February, 2007.

(Then the House is adjourned at 3.20 P.M. to meet again at 8.30 am on 15th february, 2007).